
తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

14-7-2023 శుక్రవారం సంపుటి : 29
సంచిక : 164, పేజీలు : 10+6 వెల : 6.50

## మామ.. చందమామ!

### 'చంద్రయానం' నేడే

### గగనతలంలో అద్భుత ప్రయోగం

**శ్రీహరికోట (తడ), జులై 13 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత్ మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధమైంది. శ్రీహరికోటనుంచి చంద్రయాన్-3 ప్రయోగం శుక్రవారం మధ్యాహ్నం జరగనుంది. భారత బాహుబలి రాకెట్ ఎల్‌విఎం3-ఎం4 ఈ ఉపగ్రహాన్ని అంతరిక్షానికి మోసుకెళ్లనుంది. 642 టన్నుల బలశాలిఅయిన ఈ రాకెట్ 3894కిలోల బరువు ఉన్న చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని భూమికి 170 కిలోమీటర్ల దగ్గర దూరం పెరిజి, 36500 కిలోమీటర్ల ఎక్కువ దూరం అపోజిలలోని జియో ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టాల్సి ఉంది. మొత్తం రాకెట్ ప్రయాణం సుమారు 16 నిమిషాలు కాగా, రాకెట్ చివరి దశలో వేగం సెకనుకు 10 కిలోమీటర్లు పైనే ఉంటుంది. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్షకేంద్రం చంద్రయాన్-3 రాకెట్ ప్రయోగంతో అదు ≫2

**ముహూర్తం: మధ్యాహ్నం 2.35 గంటలకు**

**వేదిక: షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్**

**బరువు మోసేది 642 టన్నుల బలశాలి రాకెట్**

**అంతరిక్షంలో ఉపగ్రహాన్ని వదిలే దూరం భూమికి దగ్గరగా 170 కిలోమీటర్లు**

### చంద్ర పరిశోధనలు సూపర్‌హిట్టేనా! 2లో



### 'శ్రీచైతన్య' అధినేత డా. బిఎస్ రావు

## కన్నుమూత

**అమరావతి, జులై 13, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ విద్యా సంస్థలు శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బిఎస్‌రావు (75) గురువారం సాయంత్రం ఆకస్మికంగా కన్నుమూశారు. అనారోగ్యంతో ఆయన హైదరాబాద్‌లో మృతిచెందారు. ≫2

## ఓపెన్ బుక్ పద్ధతిలో పరీక్షా విధానం!

### ఉన్నతవిద్యా వ్యవస్థలో సంస్కరణలు

### వర్సిటీ విసిలు, విద్యాశాఖ అధికారులతో సిఎం జగన్ సమీక్ష



**విజయవాడ,జులై13,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని, మేధోసంపత్తిని అత్యంత బలీయంగా పటిష్టం చేసే దిశలో ఉన్నత విద్యావ్యవస్థలో సంస్కరణలను అమలు చేయాలని ఎపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఓపెన్ బుక్ విధానంలో పరీక్షా విధానం అమలును పరిశీలించాలని ≫5

### తెలంగాణలో పరీక్షా విధానాలు సక్రమంగా లేవు: బొత్స 2లో


epaper.vaartha.com WWW.VAARTHA.COM f: fb.com/vaartha






14-07Pg2exHMNWJQE:Layout 1 7/14/23 12:12 AM Page 1





గురువాం పారిస్ విమానాశ్రయంలో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న ఫ్రాన్స్ ప్రధాని ఎలిజబెత్ బార్న్

# డా. బిఎస్ రావు కన్నుమూత

గురువారం సాయంత్రం డాక్టర్ బిఎస్‌రావు భౌతిక కాయాన్ని విజయవాడకు తరలించారు. విజయవాడలోనే ఆయన అంత్యక్రియలు జరుగుతాయని తెలిసింది. డాక్టర్ బిఎస్ రావు పూర్తిపేరు బొప్పన సత్యనారాయణరావు. ఇంగ్లండ్, ఇరాన్‌లో వైద్యులుగా బిఎస్‌రావు సేవలు అందించారు. కాగా 1986లో శ్రీచైతన్య విద్యాసంస్థలను నెలకొల్పారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో తొలుత విజయవాడలో శ్రీచైతన్య బాలికల జూనియర్ కళాశాలను డాక్టర్ బిఎస్‌రావు ప్రారంభించారు. తదనంతరం విజయవాడ నుంచి కళాశాలలను అంచెలంచెలుగా ఆయన విస్తరింపజేశారు. ప్రస్తుతం శ్రీచైతన్య 321 జూనియర్ కళాశాలలు, 322 టెక్నో స్కూల్స్,107 సిబిఎస్ఇ సూల్స్‌ను డాక్టర్ బిఎస్‌రావు స్థాపించారు. శ్రీచైతన్య విద్యా సంస్థల్లో 8.5 లక్షల మంది విద్యాభ్యాసం చేశారు. 38 సంవత్సరాలుగా విద్యాయజ్ఞం చేస్తూ లక్షలాదిమందికి ఆ యజ్ఞఫలాలను ఫలితల రూపంలో అందిస్తున్న ఈ సంస్థ వ్యవస్థాపకులు, మార్గనిర్దేశకులు అయిన డాక్టర్ బిఎస్‌రావు, డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి వైద్య వృత్తిలో బాగా రాణించి, ఇంటర్మీడియెట్ విద్య కోసం ఒక నూతన ఒరవడిపై దృష్టిసారించాలని నిర్ణయించుకున్నారు. వీరు ప్రవేశపెట్టిన ప్రణాళికా బద్ధమైన విధానం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విద్యాముఖ చిత్రాన్ని మార్చివేసింది.. బోధనలోనూ, సిబ్బంది నిర్వహణలోనూ మరింత మెరుగైన విధానాన్ని ప్రవేశపెట్టటంతో రాష్ట్రంలోని ప్రీయూనివర్సిటీ స్థాయి విద్యలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైంది.

**56 మంది విద్యార్థులతో తొలి బ్రాంచి:**

డాక్టర్ బొప్పన సత్యనారాయణరావు (బిఎస్ రావు) శ్రీచైతన్య జూనియర్ కళాశాలను కేవలం 56 మంది విద్యార్థులతో విజయవాడలో 1986లో ప్రారంభించారు. తొమ్మిదేళ్ల వరకు ఈ విద్యాసంస్థ ఎలాంటి విస్తరణకు నోచుకోలేదు.. విద్యార్థులు మాత్రం వెయ్యిమందికి పెరిగారు. 1995నుంచే ఈ విద్యాసంస్థ విస్తరించటం ఆరంభమైంది..ఒక బ్రాంచ్‌తో ఆరంభమైన ఈవిద్యాసంస్థ నేడు 321బ్రాంచ్‌లతో దేశవ్యాప్తంగా విస్తరించింది.

**కూతుళ్లకు ఉన్నత చదువుల కోసం చేసిన నిరీక్షణ.. ఆ ఫలితమే.. 'శ్రీచైతన్య'కు అంకురార్పణ**

డాక్టర్ రావుకు ఈసంస్థను ఏర్పాటుచేయాలనే ఆలోచన ఎలావచ్చిందంటే..ఆయన ఇరాన్ నుంచి ఇండియాకు వచ్చి తన కుమార్తెలు సీమ, సుష్మల ఉన్నత చదువుల కోసం బాలికల కాలేజీని వెతికారు.. సరైన కాలేజీ ఒక్కటీ కూడ కన్పించలేదు.అలాంటి నిరీక్షణ నుంచే ఆయన ఈ విద్యాసంస్థను ఏర్పాటుచేయటం జరిగింది. ఇంటర్ నుంచి విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేయటం అనేది శ్రీచైతన్య విద్యాసంస్థలు తన ప్రత్యేకతగా నిలుపుకుంది.. పదవ తరగతిలో మంచి మార్కులు స్కోర్ చేసిన విద్యార్థులను గుర్తించి, వారికి ఇంటర్ నుంచి చక్కటి పునాది వేసేందుకు సమాయత్తమయ్యేటట్లు ఈ విద్యాసంస్థను ఆయన తీర్చిదిద్దారు. పదవ తరగతి నుంచి ఇంటర్‌కు వెళ్లటం అనేది విద్యార్థి దశలో కీలక మలుపు. అందుకే ఈ మలుపునే ఆయన వ్యాపార విస్తరణకు అవకాశంగా మలచుకున్నారు. .

**సరిహద్దులు దాటి విస్తరణ:**

శ్రీచైతన్య విద్యాసంస్థలు ఆంధ్రప్రదేశ్ సరిహద్దులు దాటి విస్తరించటం 2004 నుంచి ప్రారంభమైంది.. ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో దీని బ్రాంచ్‌లు ఏర్పడ్డాయి. 2006 నుంచి ఐఐటి-జెఇఇ, ఎఐఇఇఇ, పిఎంటి కోచింగ్ సెంటరుల హిమాచల్ ప్రదేశ్, చండీగఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఏర్పాటు చేశారు.

# మామ.. చందమామ!

గడుగునా పోలీసులు, సిఐఎస్ఎఫ్ దళాల తనిఖీలతో నిండి ఉంది. 9 వేల మందికి పైగా వీక్షకులు ఇక్కడి విజిటర్స్ గ్యాలరీ నుంచి ఈ రాకెట్ ప్రయోగాన్ని సందర్శించనున్నారు. ఈ ప్రయోగ వీక్షణకు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజి శాఖమంత్రి జితేంద్రసింగ్, నేషనల్ పోలీస్ అకాడమి డైరెక్టర్ అమిత్‌గార్గ్ తదితరులు వస్తున్నట్లు సమాచారం.

**గంటన్నర ముందే మొదలైన కౌంట్‌డౌన్**

చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని మోసుకెళ్లే ఎల్‌విఎం3-ఎం4 రాకెట్‌కు ఇస్రో శాస్త్రవేత్తలు ముందుగా చెప్పినట్లు కాకుండా గంటన్నర ముందే కౌంట్‌డౌన్ మొదలుపెట్టారు. గురువారం మధ్యాహ్నం 1 గంట 5 నిమిషాలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. మొత్తం 25 గంటల 30 నిమిషాల పాటు కౌంట్‌డౌన్ కొనసాగనుంది. ఈ ప్రక్రియలో ద్రవ ఇంధనం నింపడంతో పాటు ఆఖరి నిమిషాలలో అత్యంత క్లిష్టమైన క్రయోజనిక్ ఇంధనాన్ని కూడా నింపుతారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ గత రెండురోజులుగా షార్‌లోనే ఉంటూ రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఇదిలావుంటే శ్రీహరికోటపై ప్రపంచ శాస్త్రవేత్తల దృష్టి కేంద్రీకృతమైంది. విశ్వ పరిశోధనల కోసం ఎన్ని రాకెట్ల ద్వారా మరెన్నో శాటిలైట్లు ప్రయోగించినప్పటికీ చంద్రయాన్ ప్రయోగాలు ఎప్పటికప్పుడు ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయి. చంద్రుని దక్షిణ ధ్రువంపై మన ఉపగ్రహం మాత్రమే పరిశోధన చేస్తున్న కారణంగా ప్రపంచ శాస్త్రవేత్తలు ఈ ప్రయోగ విజయం కోసం ఎదురు చూస్తున్నారు.శ్రీహరికోట ఇటీవల వరుస విజయాలతో దూసుకుపోతున్న కారణంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3 కూడా నిర్ణీత కక్ష్యకు చేరుకొని అనంతరం 41 రోజుల పాటు మూడున్నర లక్షల కిలోమీటర్లు ప్రయాణించి చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగాలని ఒక లూనార్ డే అంటే 14 రోజుల పరిశోధన విజయవంతంగా నిర్వహించి శాస్త్రవేత్తల నమ్మకాన్ని నిలబెట్టాలని యావత్ భారత ప్రజలు కోరుకుంటున్నారు.

**ఇస్రో చరిత్రలో సరికొత్త అధ్యాయం**

చంద్రయాన్-3 ప్రయోగాన్ని ఇస్రో చరిత్రలోనే సరికొత్త అధ్యాయంగా భావిస్తున్నారు. ఆగస్టు 23వ తేదీ చంద్రయాన్-3 ఉపగ్రహం, ఉపగ్రహంలోని ల్యాండర్ అత్యంత భద్రంగా సున్నితంగా చంద్రుని దక్షిణ ధ్రువంపై వాలుతుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అంతకుముందే శుక్రవారం మధ్యాహ్నం 16 నిమిషాలలో ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని నిర్ణీత కక్ష్యలో చేర్చాల్సి ఉంది. అలా చేరిన తర్వాత భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు ఈ ఉపగ్రహాన్ని నియంత్రించి మొదట భూమి చుట్టూ తక్కువ దూరం నుంచి ఎక్కువ దూరానికి నడిపించిన అనంతరం ఒక్కసారిగా చంద్రునికి సమీపానికి చేరుకుంటుంది. అక్కడ ఎక్కువదూరం నుంచి తక్కువ దూరం నడిపించి ఈ ఉపగ్రహాన్ని చంద్ర కక్ష్య సమీపానికి చేరుస్తారు. చంద్రయాన్-3లో ప్రవేశపెట్టిన మూడు కీలక పరికరాలు చంద్ర గ్రహంపై పరిశోధనలకు ఉపయోగపడతాయి. ఇందులో మొదటిది మాడ్యూల్. ఇది రాకెట్ పైభాగంలో అమర్చి ఉన్నారు. దీనిపైన ల్యాండర్, ల్యాండర్ లోపల రోవర్ అమర్చారు. మాడ్యూల్ ప్రధానంగా ల్యాండర్, రోవర్‌లను చంద్రుని దగ్గరకు తీసుకెళ్లే పరికరంగా చెప్పుకోవాల్సి ఉంటుంది. అంటే ఇది చంద్ర కక్ష్యకు దగ్గరగా ల్యాండర్, రోవర్‌లను విడిచిపెడుతుంది. అనంతరం ల్యాండర్ చంద్రునికి సమీపంలో విడిపోయిన తర్వాత దాంతో పాటు ఉన్న రోవర్‌తో సహా మెల్లగా చంద్రుని దక్షిణ ధ్రువంపై దిగుతుంది. దీనినే సాఫ్ట్ ల్యాండింగ్ అంటారు. ఎటువంటి కుదుపులు లేకుండా అత్యంత సున్నితంగా ఇది చంద్రునిపైన దిగిన అనంతరం ల్యాండర్ నుంచి రోవర్ విడిపోతుంది. ఇక్కడ కొన్ని ప్రత్యేకతలు ఈ సారి ఉన్నాయి. అటు ల్యాండర్‌కు ఇటు రోవర్‌కు ప్రత్యేక కెమెరాలు అమర్చి ఉంచారు. ల్యాండర్‌లో ఉన్న కెమెరాల ద్వారా రోవర్ చేస్తున్న పరిశోధనలను ఇస్రో శాస్త్రవేత్తలు అంచనాలు వేస్తారు. అదే విధంగా రోవర్‌కు ఉన్న కెమెరా ద్వారా ల్యాండర్ చేసే పరిశోధనలు అంచనాలు వేస్తారు. ఈ విధంగా ఒక లూనార్‌డే అంటే 14 రోజుల పాటు చంద్రునిపై పరిశోధనలు కొనసాగబోతున్నాయి. అది జరిగితే మనం మరోసారి ప్రపంచ వ్యాప్తంగా తల ఎత్తుకొని తిరిగే సమయం వస్తుంది.



గురువారం ఢిల్లీలోని ఎర్రకోటను తాకిన యమునానది నీరు

# తెలంగాణలో పరీక్షా విధానాలు సక్రమంగా లేవు: బొత్స

## సర్వీస్ కమిషన్ పరీక్షలైనా నిర్వహించలేరా అని ప్రశ్న

**విజయవాడ,జులై 13,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ విద్యావ్యవస్థపై ఎపి విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేసారు.తెలంగాణలో అమలులో వున్న పరీక్షా విధానాలు బాగోలేదన్నారు.అప్పొల్ సర్వీస్ కమీషన్ పరీక్షలను నిర్వహించుకోలేని పరిస్థితిల్లో తెలంగాణ ఉందన్నారు.విజయవాడలో మీడియా సమావేశంలో గురువారం మాట్లాడిన మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ సర్వీస్ కమీషన్ పరీక్షల్లోనే ఏ రకంగా,ఎన్ని విధాలుగా అవతవకలు, స్కాంలు జరిగాయో గమనించాలన్నారు. రోజు మనం గమనిస్తుంటే తెలంగాణ పోటీ పరీక్షల స్కాంలో ఎంతమంది అరెస్టులు అవుతున్నారో వార్తలు వస్తూనే ఉన్నాయన్నారు. ఉపాధ్యాయులను బదిలీ చేసుకోలేని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందన్నారు.అందుకే ఒక రాష్ట్రాన్ని ఇంకో రాష్ట్రంతో పోల్చకూడదన్నారు. విద్యా విధానంలో మనం తీసుకుని వస్తున్న మార్పులు జాతీయ స్థాయిలో గుర్తింపులోకి వస్తున్నాయన్నారు. పవన్ కల్యాణ్ వలంటరీ వ్యవస్థపై చేసిన విమర్శలకు బొత్స సత్యనారాయణ ఘాటుగా బదులిచ్చారు.పవన్ కల్యాణ్ ముందు వలంటీర్ల విధివిధానాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. పవన్ కల్యాణ్ ఆడపిల్లలపై అసభ్యకరంగా మాట్లాడటం కరెక్టా అన్నారు. ఈ వ్యవస్థ వలన సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయన్నారు. టిడిపి హయంలో సర్వేపేరుతో వ్యక్తిగత సమాచారం తీసుకుని ఓటర్లు జాబితాలో పేర్లు తొలిగించారన్నారు. అప్పుడు తానే డిజిపికి ఫిర్యాదు చేసానన్నారు.పవన్ కల్యాణ్ ఆయన పార్టనర్ మాత్రమే హైదరాబాద్‌లో ఉంటారన్నారు. వాళ్లలాగా ప్రజల డేటాను హైదారాబాద్‌లో ఉంచాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదని మంత్రి అన్నారు చంద్రబాబు సన్నిహిత సింగపూర్ మంత్రిని అరెస్ట్ చేసారన్నారు.ఆ మంత్రినే తీసుకుని వచ్చి అమరావతిలో చంద్రబాబు అట్టహాసంగా ప్రచారం చేసిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. పవన్ కల్యాణ్ గాలి కబుర్లు చెబుతున్నారన్నారు.ఆయన మాటలను పట్టించుకోనవసరం లేదన్నారు. ఏ నిఘా వర్గాలు సమాచారం ఇచ్చాయో పవన్ కల్యాణ్ చెప్పాలన్నారు.నిఘా వర్గాలు ఇచ్చినట్లు ఆధారాలు ఉంటే పవన్ కల్యాణ్ చూపించాలని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి 341 డిమాండ్లు పరిష్కారం: సిఎస్ జవహార్‌రెడ్డి

**విజయవాడ,జూలై13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి 341 డిమాండ్లను పరిష్కరించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహార్‌రెడ్డి,జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో స్పష్టం చేసారు. సచివాలయం మొదటి బ్లాక్‌లో ఉద్యోగ సంఘాల నేతలతో సిఎస్ సహా వివిధశాఖల అధికారులు సమావేశమయ్యారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కరోనాతో చనిపోయిన ఉద్యోగుల స్థానంలో వారి కుటుంబాలకు చెందిన వారికి కారుణ్య విధానంలో 1042 ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది, ఆ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు కుడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సంఘం నేత వెంకట్రామిరెడ్డి సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించే వరకు నోటిఫికేషన్లు ఇవ్వొద్దని కోరామన్నారు. జిపిఎస్ ఉత్తర్వులు వచ్చే ముందు చర్చలు జరపాలని, ఉద్యోగుల ఇళ్ల స్థలాల కోసం జిల్లా కేంద్రాల్లో 100 ఎకరాలు కేటాయించాలని కోరామన్నారు.ఔట్ సోర్సింగ్ ఉద్యోగు జీతాలు పెంచాలని, పథకాలు అందించాలని కోరినట్లు చెప్పారు.పెన్షరుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరినట్లు ఏపీ ఎన్జీవో నేత బండిశ్రీనివాసరావు తెలిపారు.40 రోజుల్లో కాంట్రాక్టు ఉద్యోగు లను క్రమబద్ధీకరిస్తామని ప్రభుత్వం చెప్పిందని వెల్లడించారు. పోలీసులు, ఉద్యోగులకు సరెండర్ లీవ్‌లు రూ.800 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని ఆగస్టు, సెప్టెంబరుల్లో బకాయిలు ఇస్తామని చెప్పారని తెలిపారు.2004 ముందు చేరిన వారికి ఓపిఎస్ అమలు చేయాలని కోరామన్నారు.

```
SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:13/07/23
DAY - SINGAM SERIES  Dr No:195
1st Prize Rs.100000/- 957425
2nd Prize Rs.7000/- 04430
3rd Prize Rs.3500/-
13404 16944 17178 25581 38175
71382 81624 91572 93872 94258
4th Prize Rs.200/-
0297 1320 1434 1928 4279 4610 4907
7119 9280 9671
5th Prize Rs.100/-
0670 1003 1267 3319 3747 4010 5335
6694 8459 8669
6th Prize Rs.50/-
0056 1130 2509 4440 5552 6871 8588
0092 1261 2557 4548 5564 7078 8829
0193 1290 2625 4764 5608 7129 9190
0203 1511 2689 4775 5706 7182 9247
0221 1623 2720 4804 6045 7396 9543
0286 1662 2738 4844 6064 7573 9566
0572 1692 2795 5036 6175 7592 9587
0605 1923 3336 5037 6479 7917 9744
0626 2007 3425 5148 6548 7938 9840
0713 2031 3545 5166 6597 7954 9928
0780 2067 3706 5217 6610 7978
0903 2155 3755 5300 6643 8143
1074 2186 4234 5354 6704 8442
1098 2263 4252 5448 6762 8515
1120 2355 4315 5513 6803 8524

DAY - KUIL SERIES  Dr No:195
1st Prize Rs.100000/- 336182
2nd Prize Rs.7000/- 06021
3rd Prize Rs.3500/-
28623 33526 49544 57289 63416
67895 77208 79122 91190 94403
4th Prize Rs.200/-
0985 1090 1101 2146 5956 6631 7401
7500 8049 9023
5th Prize Rs.100/-
1106 1249 2685 4189 4911 5099 5269
6499 8678 9655
6th Prize Rs.50/-
0059 1878 3462 4787 6759 8190 9296
0159 1966 3590 5221 6792 8197 9359
0216 1991 3685 5380 6951 8271 9409
0312 2016 3728 5401 7040 8274 9632
0445 2043 3742 5481 7048 8398 9672
0516 2044 3807 5540 7178 8571 9708
0633 2466 3901 5622 7239 8643 9747
0667 2669 3957 5708 7288 8788 9810
0911 2688 4016 5726 7338 8794 9811
0945 2710 4036 5766 7509 8812 9877
1000 2716 4160 5867 7607 8818
1027 2843 4274 5923 7680 9017
1209 2949 4472 6462 7699 9220
1584 2962 4486 6488 7710 9244
1801 3224 4677 6594 7830 9250

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:13/07/23
DAY - ROSA SERIES  Dr No:195
1st Prize Rs.100000/- 479759
2nd Prize Rs.7000/- 36587
3rd Prize Rs.3500/-
04391 08791 11276 39610 43638
50577 56760 67909 77638 98676
4th Prize Rs.200/-
2664 3458 4536 5013 7448 8440 8549
8888 9171 9181
5th Prize Rs.100/-
0189 0408 1981 3926 4163 4191 7660
9780 9828 9974
6th Prize Rs.50/-
0000 2360 3499 5316 6322 7938 9190
0050 2366 3692 5324 6416 7947 9478
0164 2371 3728 5364 6787 8001 9484
0272 2412 3756 5423 6986 8111 9556
0367 2424 3943 5457 7073 8185 9618
0512 2503 4177 5567 7082 8431 9630
0566 2795 4311 5663 7083 8587 9801
0656 2847 4579 5777 7143 8600 9849
0665 2855 4671 5789 7356 8660 9865
0895 2865 4679 5867 7472 8701 9970
0997 2879 4766 5895 7509 8970
1213 3033 4939 5900 7513 9051
1386 3118 5031 5994 7587 9167
1488 3334 5179 6193 7672 9169
1649 3496 5258 6228 7936 9187

DAY - DEAR SERIES  Dr No:195
1st Prize Rs.100000/- 876310
2nd Prize Rs.7000/- 03738
3rd Prize Rs.3500/-
08113 10795 36135 37752 38432
62692 69225 70184 70821 80248
4th Prize Rs.200/-
2776 2813 3529 4212 6828 7764 8020
8052 8252 9640
5th Prize Rs.100/-
0402 0525 1628 2572 3940 4486 5266
7961 9485 9875
6th Prize Rs.50/-
0043 1223 2513 4325 5899 7718 8814
0175 1307 2535 4388 6040 7748 8959
0185 1320 2647 4505 6129 7766 9159
0253 1331 2670 4551 6139 7811 9439
0255 1378 2990 4615 6302 7866 9591
0339 1401 3091 4866 6308 7916 9630
0345 1414 3231 4912 6319 8196 9651
0367 1463 3235 5064 6489 8230 9692
0572 1617 3240 5197 6743 8292 9715
0675 1650 3299 5340 6754 8296 9995
0722 1969 3809 5455 7105 8371
0726 2054 3889 5573 7135 8525
0733 2098 3992 5583 7258 8534
1174 2222 4036 5686 7306 8634
1203 2370 4199 5726 7652 8643

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:13/07/23
DAY - THANGAM SERIES  Dr No:195
1st Prize Rs.100000/- 456441
2nd Prize Rs.7000/- 99328
3rd Prize Rs.3500/-
07372 50788 52592 73832 77490
77610 83077 84384 91444 98478
4th Prize Rs.200/-
0737 1006 1282 1923 4247 4490 5282
6648 7497 9873
5th Prize Rs.100/-
0875 1519 2587 3232 3786 4058 4661
4752 5798 7939
6th Prize Rs.50/-
0148 1624 3034 4844 5770 6592 8583
0290 1744 3357 4904 5779 6723 8723
0305 1865 3360 5022 5823 6844 8892
0404 1934 3448 5030 5852 7089 8968
0687 1971 3678 5084 5861 7614 9039
0755 1972 3736 5094 5990 7715 9230
0834 2143 3867 5098 6039 7826 9258
0936 2180 3978 5156 6189 7937 9271
0973 2312 4002 5159 6205 8287 9615
1016 2415 4053 5329 6355 8310 9672
1188 2426 4055 5418 6361 8323
1265 2503 4138 5495 6465 8348
1283 2843 4362 5653 6539 8366
1499 2947 4554 5663 6543 8381
1577 3025 4558 5769 6587 8445

DAY - VAIRAM SERIES  Dr No:54
1st Prize Rs.50000/- 158634
2nd Prize Rs.7000/- 19349
3rd Prize Rs.3500/-
00598 16171 26194 44274 45628
46236 75129 81768 92985 93590
4th Prize Rs.200/-
2049 3470 3529 4708 5204 6272 7112
7291 7304 9750
5th Prize Rs.100/-
0162 2634 2877 3539 5207 5743 6251
7515 8078 8878
6th Prize Rs.50/-
0010 2633 3680 4984 6820 7976 9152
0098 2867 3692 5402 6833 8062 9170
0513 2910 3724 5434 6901 8127 9353
0714 2939 3726 5704 6933 8152 9447
0790 3005 4004 5705 7072 8364 9457
0949 3081 4014 5767 7073 8419 9458
1105 3133 4292 5795 7150 8451 9624
1211 3185 4373 5995 7233 8467 9652
1392 3297 4431 6078 7268 8529 9828
1480 3300 4468 6320 7390 8618 9893
1765 3413 4557 6380 7429 8629
1857 3511 4676 6447 7703 8751
1869 3596 4742 6519 7895 8833
2224 3598 4802 6783 7948 8836
2406 3638 4857 6803 7960 9149

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:13/07/23
DAY - NALLANERAM SERIES  Dr No:195
1st Prize Rs.50000/- 473152
2nd Prize Rs.7000/- 71931
3rd Prize Rs.3500/-
00949 30438 35645 43906 51404
60443 63176 86214 96184 97797
4th Prize Rs.200/-
0610 1728 2510 3736 4986 6193 7517
7949 8762 9601
5th Prize Rs.100/-
0880 1154 1572 2525 5557 5638 6560
8759 9480 9540
6th Prize Rs.50/-
0029 0786 2769 4552 5942 7272 8366
0090 1053 2926 4573 5975 7531 8746
0095 1308 3136 4688 6142 7677 8825
0227 1504 3351 5083 6249 7737 8866
0238 1596 3536 5162 6264 7840 8992
0247 1678 3610 5336 6361 7868 9113
0255 1773 3632 5366 6370 7900 9425
0323 1776 3910 5370 6540 7901 9636
0380 1812 3948 5416 6609 8004 9752
0400 1965 4030 5480 6615 8005 9774
0446 2221 4052 5535 6680 8027
0522 2291 4227 5832 6931 8164
0534 2402 4383 5887 7098 8218
0581 2486 4491 5907 7107 8241
0712 2505 4492 5908 7248 8355

DAY - MANI SERIES  Dr No:54
1st Prize Rs.50000/- 583206
2nd Prize Rs.7000/- 65729
3rd Prize Rs.3500/-
06365 09367 30160 42321 44169
55697 88258 90624 95137 95138
4th Prize Rs.200/-
0299 2828 3302 3950 5080 5516 5887
7608 8224 9432
5th Prize Rs.100/-
1480 1691 2510 2961 5629 5805 7907
8863 9006 9584
6th Prize Rs.50/-
0060 1581 3423 4696 5967 7324 9104
0061 1797 3613 4714 6004 7563 9184
0199 1895 3672 4899 6267 7644 9213
0271 1947 3673 4904 6348 7717 9407
0343 1959 3695 5022 6413 7747 9471
0394 2211 3751 5082 6524 7768 9488
0452 2232 3959 5083 6573 7787 9543
0492 2349 4025 5110 6604 8030 9757
0836 2549 4061 5300 6877 8090 9786
0893 2629 4203 5366 6900 8190 9955
0907 2911 4231 5476 6982 8193
1143 2921 4265 5559 7102 8592
1158 3165 4358 5618 7185 8677
1201 3212 4369 5736 7308 8782
1385 3321 4627 5764 7310 8864

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:13/07/23
DAY - KUMARAN SERIES  Dr No:195
1st Prize Rs.50000/- 326633
2nd Prize Rs.7000/- 47472
3rd Prize Rs.3500/-
08609 28654 41409 51525 68545
75264 81659 89644 94486 99262
4th Prize Rs.200/-
0497 1399 3138 3674 4748 5818 6181
6208 6613 7654
5th Prize Rs.100/-
2091 4674 5432 6501 7148 7630 8537
8592 9015 9649
6th Prize Rs.50/-
0032 1292 3034 4403 5805 7336 8528
0376 1306 3355 4568 5992 7427 8631
0526 1375 3370 4583 6075 7432 8880
0639 1520 3371 4648 6271 7492 9044
0666 1908 3546 4680 6355 7497 9076
0685 1988 3560 4776 6398 7818 9252
0699 1990 3723 4834 6420 7824 9506
0753 2030 3822 4898 6600 7969 9771
0799 2119 3837 5111 6674 8008 9905
1002 2290 3893 5151 6799 8099 9954
1067 2427 4092 5285 7049 8165
1123 2481 4194 5288 7075 8265
1142 2679 4287 5494 7169 8323
1144 2835 4303 5674 7217 8345
1251 2996 4312 5705 7258 8414

DAY - VISHNU SERIES  Dr No:195
1st Prize Rs.50000/- 635527
2nd Prize Rs.7000/- 72303
3rd Prize Rs.3500/-
28923 38773 46367 47458 56405
56851 69724 80937 85193 87146
4th Prize Rs.200/-
0775 3983 5982 5989 6431 6620 8571
9240 9732 9887
5th Prize Rs.100/-
0306 0551 1293 2031 3666 5392 5721
6636 6800 7837
6th Prize Rs.50/-
0019 1172 3112 4429 5793 7720 9047
0035 1469 3216 4440 5815 7874 9097
0076 1472 3310 4579 5899 7915 9100
0152 1511 3410 4613 5927 7969 9332
0545 1731 3497 4664 6357 8013 9418
0571 2044 3546 4686 6507 8064 9426
0610 2134 3655 4741 6708 8433 9466
0724 2256 3673 5003 6799 8507 9587
0738 2412 3820 5054 6826 8537 9729
0739 2622 3874 5065 6957 8577 9990
0750 2944 3993 5512 7082 8753
0961 2968 4086 5555 7177 8783
0973 3044 4227 5599 7315 8835
0979 3066 4379 5697 7343 8843
1063 3110 4388 5710 7467 8898

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:13/07/23
SWARNALAXMI SERIES  Dr No:195
1st Prize Rs.50000/- 965389
2nd Prize Rs.7000/- 32204
3rd Prize Rs.3500/-
19290 21616 32888 54119 54794
65501 76436 87640 98100 98310
4th Prize Rs.200/-
0328 1625 2625 3530 3999 4916 5108
5531 7235 9219
5th Prize Rs.100/-
2494 2515 4305 4432 5263 5703 5933
6551 7392 8969
6th Prize Rs.50/-
0515 1820 3514 4638 6278 8125 9116
0551 1839 3556 4705 6366 8255 9189
0617 2015 3606 4981 6472 8420 9257
0751 2260 3633 4992 6838 8492 9422
0808 2266 3897 5033 6857 8566 9533
0893 2288 3947 5129 6874 8677 9568
1026 2405 4014 5220 7032 8724 9569
1093 2422 4065 5267 7046 8816 9596
1163 2514 4198 5343 7186 8818 9725
1258 2527 4210 5365 7453 8864 9756
1315 2528 4283 5394 7459 8871
1377 2799 4325 5527 7732 8882
1449 3094 4473 5568 7860 8894
1630 3243 4480 5686 7985 8925
1735 3502 4551 5725 8009 9080

DAY - LION SERIES  Dr No:54
1st Prize Rs.50000/- 742837
2nd Prize Rs.7000/- 64108
3rd Prize Rs.3500/-
18851 29627 31370 42320 53413
64338 75249 75753 86528 97387
4th Prize Rs.200/-
0389 0563 0728 5233 5834 6690 6833
7324 7474 8176
5th Prize Rs.100/-
0195 0790 1863 1960 2618 4758 5777
6908 8551 8951
6th Prize Rs.50/-
0010 1592 3130 4531 6128 7943 9135
0025 1685 3134 4536 6225 7962 9168
0074 1754 3230 4583 6551 8011 9229
0206 1823 3274 4627 6650 8225 9257
0229 1875 3275 4649 7082 8276 9320
0314 2079 3346 4967 7412 8451 9484
0520 2123 3494 5377 7448 8592 9595
0564 2125 3611 5411 7574 8628 9740
0777 2292 3672 5543 7634 8644 9752
0853 2364 3963 5580 7646 8676 9864
0993 2375 4041 5622 7710 8823
1061 2648 4082 5786 7745 8845
1382 3072 4090 5912 7754 8916
1418 3074 4156 5921 7926 9080
1540 3085 4252 6079 7938 9111
```

# చంద్ర పరిశోధనలు సూపర్‌హిట్టేనా!

## చంద్రయాన్-3 ప్రపంచ దేశాల భవిష్యత్ ప్రయోగాలకు దారి చూపించనుందా!

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి /శ్రీహరికోట**

చంద్రయాన్.. భారత ప్రజల నోళ్లలో ప్రస్తుతం నానుతున్న పేరు. చంద్రునిపై పరిశోధనలు చేయడం వల్ల మన భారత దేశం వంటి ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న దేశానికి ప్రయోజనం ఉందా.. ఐదారు వంటల కోట్ల రూపాయలు వెచ్చించడం వల్ల అంత ఉప యోగం ఉంటుందా ? ఇది కొందరి ప్రశ్న. అయితే పరిశోధనలు ఎప్పుడూ ఏదో ఒక ఫలితాన్ని ఇస్తూనే ఉంటాయి. ముఖ్యంగా అంతరిక్ష పరిశోధనలు ప్రపంచ మానవాళి భవిష్యత్తును మార్చేశాయి. నేడు చంద్రునిపై, రేపు సూర్యునిపై జరిగే పరిశోధనలు కూడా విశ్వానికి ఎంతో మేలు చేసేవే అని విజ్ఞానులు అంటున్నారు. శుక్రవారం ప్రయోగిస్తున్న చంద్రయాన్-3 గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంటే ప్రపంచ వ్యాప్తంగా మన స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి మొదలైంది. ఒక విధంగా చెప్పాలంటే అందరూ మన తెలుగు నేల శ్రీహరి కోటపైనే దృష్టి సారించారు. ఒకటికి రెండుసార్లు చంద్రునిపై పరిశోధనలకు మూన్ మిషన్లు పంపించిన భారత్ ఏమి సాధించిందన్నది ఒక వైపు ప్రశ్న. అయితే దాన్ని శాస్త్రవేత్తలు కొట్టిపారేస్తున్నారు. ముఖ్యంగా ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఈ ప్రశ్నలకు ధీటుగానే సమాధానమిచ్చారు. గతంలో తాము ప్రయోగించిన రెండు చంద్రయాన్‌లు సూపర్ హిట్ అయ్యాయని గురువారం సూళ్లూరు పేటలో స్పష్టం చేశారు. అవి రెండూ యావరేజ్ ఫలితాలు సాధించాయన్న పాత్రికేయుల ప్రశ్నను కొట్టిపారేశారు. రెండు ఫలితాల్లో తాము సాధించిన పరిశోధనలను గర్వంగా పేర్కొన్నారు. చంద్రయాన్-1తో చంద్రునిపై నీటి జాడలు ఉన్నాయని మనమే తెలుసుకున్నట్లు చెప్పారు. చంద్రయాన్-2తో చంద్రునిపై ద్రవరూపంలో నీరు దొరుకుతుందని నిర్ధారణ చేశామని కూడా చెప్పారు. అయితే అప్పట్లో చంద్రునిపై మనం ప్రయోగించిన ఉపగ్రహాలతో పంపించిన ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ కాకపోవడమే కొంత ఇబ్బంది కలిగించిందని చెప్పారు. ఈ కారణంగానే చంద్రయాన్-3 ప్రయోగంలో కొన్ని కీలక మార్పులు చేశామని, సాఫ్ట్ ల్యాండింగ్ జరిగి తీరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ఆశించిన మేరకు ఒక మూన్‌డే అంటే 14 రోజుల పరిశోధనలు పూర్తవుతాయని ధీమా వ్యక్తం చేశారు.

**'మంగళ'కరంగా ఆ ప్రయోగాలు**

మన ఇస్రో శాస్త్రవేత్తల సత్తాను ఎవరూ తక్కువగా అంచనా వేయడం లేదు. మంగళయాన్ ప్రయోగంతో తొలిసారే గురితప్పకుండా సత్తా చాటిన విషయాన్ని మెజారిటీ ప్రజలు గుర్తు చేస్తున్నారు. ఇస్రో పరిశోధనల కోసం విభిన్న రాకెట్లు తయారు చేసి ఎప్పటికప్పుడు డిజైన్లు మార్చుకుంటూ మనం ముందుకు వెళుతున్నామని వీరి వాదన. బరువు ఎక్కువైన ఉపగ్రహాలతో పాటు అతి తేలికైన ఉపగ్రహాలను కూడా అలవోకగా అంతరిక్షంలోని నిర్దేశిత కక్ష్యలకు పంపిస్తున్నామని, ఇది ఇటీవల ఇస్రోలోనే ఎక్కువగా కనిపిస్తోందని చెప్తున్నారు. నేడు చంద్రయాన్-3 ఆశించిన విధంగా విజయం సాధిస్తే ఆ వెంటనే ఆదిత్య ఎల్1 పేరుతో సూర్య పరిశోధనల కోసం ఆగస్టు ఆఖరులోనే రాకెట్‌ప్రయోగం ఉంటుందని ఇస్రో ఛైర్మన్ సైతం పేర్కొన్నారు.

చంద్రయాన్-3 విజయం యావత్ ప్రపంచానికి ఎంతో అవసరమని ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు పలువురు ఇస్రో రిటైర్డ్ ఉద్యోగులు కూడా గట్టిగా చెప్తున్నారు. అమెరికా, రష్యా, చైనా, జపాన్ వంటి అన్ని విధాలుగా అభివృద్ధి సాధించిన దేశాలు కూడా చంద్రయాన్-3పై ఆసక్తి ప్రదర్శిస్తున్నట్లు చెప్తున్నారు. ముఖ్యంగా చంద్రుని దక్షిణ ధ్రువం ఎలా ఉంటుందో, అక్కడ ఏముందో, సహజ వనరులు దొరుకుతాయా అన్నదానిపై అంతా దృష్టి పెట్టారు. చంద్రుని దక్షిణ ధ్రువంపై మనమే మొదట పరిశోధనలు చేయబోతున్నామని మరోసారి గర్వంగా సౌత్ పోల్‌కు చేరుకొని చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ మనకూ సాధ్యమవుతుందని నమ్ముతున్నారు. గతంలో ఎదురైన అనుభవాలను గుర్తు చేసుకుంటూ చంద్రయాన్-1లో మూన్ ఇంపాక్ట్ ప్రోబ్, చంద్రయాన్-2లో విక్రమ్‌ల్యాండర్, ప్రజ్ఞాన రోవర్‌లు క్రాష్ ల్యాండింగ్ అవడం మాత్రమే పొరపాటు జరిగిందని, ప్రస్తుతం అలా కాకుండా చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగడం, చంద్రుని పైకి ఒక రోవర్‌ను పంపించడం, చంద్రుని ఉపరితలంపై పరిశోధన చేయడం మనకు మాత్రమే సాధ్యమైన పనిగా నిరూపించాలని ఉవ్విళ్లూరుతున్నారు.

# మొదటిఘాట్‌లో మళ్లీ చిరుతప్రత్యక్షం

**తిరుమల,జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి దిగివెళ్లే మొదటిఘాట్‌లో మళ్లీ చిరుతపులి ప్రత్యక్షమైంది. బుధవారం రాత్రి తిరుమల నుంచి కారులో దిగుతున్న భక్తులకు ఘాట్‌లో 56వ మలుపువద్ద చిరుత ఉండటాన్ని గమనించారు. వాహనదారులు హారన్ మోగించుకుంటూ రావడంతో భయపడిన చిరుత ఘాట్‌లో పరుగెత్తి అడవిలోకి వెళ్లింది. గతంలో చిరుత ఏకంగా కాలినడక మార్గంలో బాలుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన విషయం విదితమే. మళ్లీ చిరుతపులి కదలికలు ఉండటంతో భక్తులు భయందోళన చెందుతున్నారు.

## వారం - వర్జ్యం

**14-7-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
ద్వాదశి రా.07-48; రోహిణి రా.11-38
వర్జ్యం మ.03-25 ల 05-03
తిరిగి వర్జ్యం తె.05-29 ల
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు సమస్యలుంటాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**వృషభం:** వాహన యోగం. ఉద్యోగులు సంయమనం పాటించడం మంచిది.

**మిథునం:** రుణాలు తీరుస్తారు వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**కర్కాటకం:** ప్రతికూలంగా ఉంటుంది. ప్రశాంతత కరువవుతుంది.

**సింహం:** విద్యార్థులకు అధిక శ్రమ. ధన లాభ సూచనలున్నాయి.

**కన్య:** శత్రు బాధలు సమసిపోతాయి. రుణాలు తీరుస్తారు. చర్చలు వాయిదా.

**తుల:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆర్యోగం కుదుట పడుతుంది.

**వృశ్చికం:** సామాన్య ధన లాభం. సమస్యలు తీరి ప్రశాంతత ఏర్పడుతుంది.

**ధనుస్సు:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మకరం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కుంభం:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. శుభ వార్తలు వింటారు.

**మీనం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు ఉంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# యుసిసిపై ఆ పార్టీలు తమ వైఖరి వెల్లడించాలి



గురువారం అనంతపురంలో మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

## ద్రోహం చేసిన పార్టీలతో స్నేహం చేస్తున్నాయి
## భూ పంపిణీలో చిత్తశుద్ధి ప్రకటించుకోవాలి
### మీడియాతో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

**అనంతపురం, జులై 13 ప్రభాతవార్త బ్యూరో:** యూనియన్ సివిల్ కోడ్ (యుసిసి)పై రాష్ట్రంలో మూడు ప్రధాన పార్టీలైన వైఎస్సార్సీ, టిడిపి, జనసేన తమ వైఖరిని స్పష్టం చేయాలని సిపిఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి.రాఘవులు డిమాండ్ చేశారు. అనంతపురం నగరంలో జరుగుతున్న రాష్ట్ర కమిటీ సమావేశాలకు బివి.రాఘవులు, ఎంఎ.బేబి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం రేడియెంట్ ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బివి.రాఘవులు, ఎంఎ.బేబి, అనంతపురం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బివి.రాఘవులు మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో యూనియన్ సివిల్ కోడ్ అంశాన్ని కేంద్రం ముందుకు తీసుకొస్తోం దని తెలిపారు. దేశంలో ప్రతి మతానికి ఒక పర్సనల్ లా ఉందని పేర్కొన్నారు. ఇందులో మహిళలకు వ్యతిరేకంగానున్న వాటిని మొదట సమీక్షించి, అన్నింటిలోనూ సమానత్వాన్ని తీసుకొచ్చాక దీన్ని అమలు చేయాలని తమ పార్టీ సూచిస్తోందన్నారు. మొదటి లా కమిషన్ ఇది వరకే దీనిపై రిపోర్టును ఇచ్చియుందని గుర్తు చేశారు. ఆ రిపోర్టును ఇంత వరకు బయట పెట్టకుండా, మరో లా కమిషన్ వేసి హడావుడి చేయడం వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే అని విమర్శించారు. ఒక క్రమ పద్ధతిలో అన్ని పర్సనల్ లాలను సమీక్షిస్తూ ముందుకుపోవాలని మొదటి లా కమిషన్‌యే సూచించి ఉందని గుర్తు చేశారు. ఆ రకంగానే అమలు చేయాలని తాము భావిస్తున్నట్లు చెప్పారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయ న్నారు. ద్రవ్యోల్బణం 4.8శాతం నమోదైందని చెప్పారు. ఈ ధరల నియం త్రణకు కేంద్రం ఎటువంటిచర్యలు తీసుకోకపోవడం లేదని విమర్శిం చారు. ఇక రాష్ట్రంలో పేదలకు 60 వేల ఎకరాలు పంచుతామని మంత్రి వర్గంలో తీసుకున్న నిర్ణయం చిత్తశుద్ధితో అమలు చేసేదా లేక ఎన్నికల కోసం చేస్తున్నదా అన్నది ప్రశ్నార్థకంగా ఉందనన్న సందేహాన్ని వ్యక్తం చేశారు. వాలెంటీర్ల వ్యవస్థపై మీడియా ప్రతినిధులు అడిగిన దానికి ఆయన స్పందిస్తూ ప్రజలకు సేవలను దగ్గర చేడానికి ఒక వ్యవస్థ ఏర్పాటు చేయడం సరైంది. కానీ దాన్ని ఆచరణలో ఏమి చేస్తున్నారన్నది ప్రధానమైన అంశమన్నారు. రాష్ట్రంలో ఈవ్యవస్థద్వారా స్థానిక సంస్థలు అధికారాలను, నిధులను నాశనం చేసే విధంగా ఉందన్నారు. పంచాయితీల పరిధిలోకి వీటికి తీసుకొచ్చి సక్రమంగా సేవలందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**యుసిసి అంటే అల్ట్రా కమ్యునికల్ కాల్యుకులేషన్ మారింది : ఎంఎ.బేబి**

యూనిఫాం సివిల్ కోడ్ కాకుండా అల్ట్రా కమ్యునికల్ కాల్యులేషన్స్ అనే అర్థం వచ్చే విధంగా కేంద్రంలోని బిజెపి మార్చి వస్తోందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి విమర్శించారు. యూనిఫాం సివిల్ కోడ్ అంటూ ఈ శాన్య రాష్ట్రాలకు, గిరిజనులకు, క్రిష్టియన్స్, దీని పరిధిలోకి రావన్న మాటలను బిజెపి నాయకులు చెబుతున్నారని గుర్తు చేశారు.



## ఉచిత గుండెమార్పిడి శస్త్రచికిత్సలు అమోఘం
### పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో కేంద్రమంత్రి గడ్కరీ

**తిరుమల,జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిరుపేద పిల్లలకు ఉచితంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేయడం అభినందనీయమని కేంద్రరోడ్లురవాణారహదారుల మంత్రి నితిన్‌గడ్కరీ చెప్పారు. ఎంతో ఖర్చుతో కూడుకున్న ఈ వైద్యసేవలను భగవంతుని సేవగా అభివర్ణించారు. ఇంతటి బృహత్తర కార్యక్రమం చేస్తున్న టిటిడి యాజమాన్యానికి, ఆస్పత్రి వైద్యబృందానికి కేంద్రమంత్రి అభినందనలు తెలియజేశారు. గుండె, ఊపిరితిత్తులు తదితర అవయవమార్పిడి శస్త్రచికిత్సలు చెన్నై, హైదరాబాద్, బెంగుళూరు వంటి పెద్దనగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయని, ఇప్పుడు తిరుపతి పద్మావతి హృదయాలయంలో అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామమన్నారు. ఈ ఆస్పత్రిలో ఇప్పటి వరకు దాదాపు 1,600వరకు గుండె సంబంధిత శస్త్రచికిత్సలు ఉచితంగా చేశారని, దేశవ్యాప్తంగా అవయవమార్పిడికి సంబంధించిన వైద్యుల కొరత ఉందని, మరింతమందికి శిక్షణ అవసరమని అన్నారు. పేదలకు ఉచితంగా గుండె శస్త్రచికిత్సలతోబాటు గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేయడం అభినందనీయమని కేంద్రమంత్రి అన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానంతరం గురువారం ఉదయం కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ తిరుపతిలోని టిటిడి పద్మావతి హృదయాలయంను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో కలసి సందర్శించారు. ఇక్కడ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి, ఆర్ఎంఒ డాక్టర్ భరత్ ఆస్పత్రిలోని ఐసియు,ఔట్‌పేషెంట్ విభాగం, ఆపరేషన్ థియేటర్లు, వార్డులను కేంద్రమంత్రికి వివరించారు. వీటిని ఆయన పరిశీలించి నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఉభయజిల్లాల్లో రహదారుల అభివృద్ధికి సహకరించండి
### కేంద్రమంత్రి గడ్కరీకి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి వినతి



**తిరుమల,జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో రహదారుల అభివృద్ధిచేపట్టాలని, జాతీయ రహదారుల అనుసంధానంపై తగిన సహకారం అందించాలని రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోరారు. తిరుమలలో ఉన్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని గురువారం ఉదయం మంత్రి పెద్దిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పారిశ్రామికంగా ఉన్న ప్రాధాన్యత, రహదారుల నిర్మాణం తదితర అంశాలపై వివరించారు. ఈ విషయ ంపై కేంద్రమంత్రి గడ్కరీ సానుకూలంగా స్పందించారు.

## శ్రీకాళహస్తిలోనే తేల్చుకుంటా!పవన్ కల్యాణ్
### నిష్కారణంగా మా కార్యకర్తలను కొడతారా? కేసులు పెడతారా?

**శ్రీకాళహస్తి,జులై 13 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ధర్నా చేయటానికి ప్రయత్నించిన తమ పార్టీ కార్యకర్తలపై పోలీసుల తీరును నిశితంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ఖండించారు.పోలీసుల కథేంటో శ్రీకాళహస్తిలోనే తేల్చుకుంటానని ఛాలెంజ్ విసిరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అధికార పార్టీ ఆగడాలను నిశితంగా విమర్శిస్తున్న జనసేన పార్టీకి చెందిన కోట వినూత, ఆమె భర్త చంద్రబాబులపై పోలీసులు దృష్టి పెట్టారు. ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామానికి ఓ ఫ్యాక్టరీ దారికి అడ్డంగా రోడ్డు నిర్మించినందుకు స్పందించిన జనసేన పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయటమే కాకుండా వారిపై అక్రమ కేసులు బనాయించారనే ఆరోపణ ఉంది. ఈ నేపథ్యంలో చంద్రబాబును విజయవాడలో అరెస్టు చేసి ఏర్పేడు పోలీసులకు అప్పగించారు. బుధవారం రాష్ట్రంలో ప్రభుత్వం వాలంటీర్లముసుగులో పార్టీపై సాగిస్తున్న దాడికి నిరసనగా రావణాసురుని రూపంలో జగన్ పది తలల రూపాన్ని తయారు చేసిన బొమ్మను దగ్ధం చేయటానికి ప్రయత్నించిన జనసేన నాయకులను హౌస్ అరెస్టుచేయగా కార్యకర్తలపై సిఐ అంజూ యాదవ్ విరుచుకుపడ్డారు.వారిని అరెస్టు అంటూ పోలీసు స్టేషన్‌కు లాక్కెళ్లారు. అక్కడ కొట్టే సాయి అనే కార్యకర్తను సిఐ అంజూ యాదవ్ చెంపలు వాయించారు



**శ్రీకాళహస్తిలోనే తేల్చుకుంటాను: పవన్**

శ్రీకాళహస్తిలో జనసేన నాయకులపై పోలీసులు సాగిస్తున్న దాడులకు పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. గురువారం ఆయన మాట్లాడుతూ తమ కార్యకర్తలపై నిష్కారణంగా కేసులు బనాయిస్తూ, అక్రమ అరెస్టులు అంతేకాక లాఠీ చార్జిలు చేయికున్న సంఘటనలతో శ్రీకాళహస్తిలోనే తేల్చుకుంటామని పవన్ కల్యాణ్ ప్రకటించారు.పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న తమ పార్టీ కార్యకర్త కొట్టే సాయిపై సిఐ చేయిచేసుకోవటాన్ని తీవ్రంగా పరిగణించారు. ప్రజాస్వామ్యంలో అందోళన చేసుకునేది ప్రాథమిక హక్కు. దానిని కాదనటానికి పోలీసులుఎవరు? అని ప్రశ్నించారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న వారిపై చేయిచేసుకోవటం న్యాయమా? ఎంతైనా పోలీసులు కావచ్చు. ఎందుకు కొడతారు? శ్రీకాళహస్తి వచ్చి తేల్చుకుంటానని పవన్ కళ్యాణ్ ప్రకటించటంతో కార్యకర్తలు, పార్టీ నాయకుల్లో ఉత్సాహం చోటు చేసుకుంది.




## కామన్‌వెల్త్ దేశాల యూత్ గేమ్స్‌లో మెరిసిన హారిక
### వెయిట్‌లిఫ్టింగ్‌లో బంగారు పతకం కైవశం

**నెల్లిమర్ల, జులై 13 ప్రభాతవార్త :** గ్రేటర్ నొయిడాలోని గౌతమ్‌బుద్ధ యూనివర్శిటీలో జరుగుతున్న కామన్‌వెల్త్ దేశాల యూత్ గేమ్స్ 2023 వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో విజయ నగరం జిల్లా నెల్లిమర్ల మండలం కొండవెలగాడ గ్రామానికి చెందిన బెల్లాన హారిక 59కిలోల కేటగిరీలో పాల్గొని 172 కిలోల బరువును ఎత్తి గురువారం ఈ బంగారుపతకం సాధించింది. గతంలోకూడా జాతీయ స్థాయిలో ఇండియా పోటీల్లోనూ, రాష్ట్ర స్థాయివెయిట్ లిఫ్టింగ్ పోటీల్లోనూ పాల్గొని పలు బహుమతులను సాధించింది. ఈమె తండ్రి బెల్లాన శ్రీను రోజు వారి కార్మికుడు, తల్లి గౌరి గృహిణి. అంతర్జాతీయ స్థాయిలోజరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించడంపట్ల ఎపిఎస్ ఆర్‌టిసి విజయ నగరం రీజియన్ ఛైర్‌పర్సన్ గదల బంగారమ్మ, జెడ్‌పిటిసి సన్యాసినాయుడు, అభినందించారు.

## పంచకర్ల రమేష్‌బాబు వైఎస్సార్సీకి రాజీనామా
### సిఎం దృష్టికి ఎన్నో సమస్యలు తీసుకెళ్లాలని ప్రయత్నించాను
### అధ్యక్షుడు అంటే స్వేచ్ఛయుత పరిస్థితులు ఇవ్వలేదు



**విశాఖపట్నం, జులై 13, ప్రభాతవార్త :** విశాఖ జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ఆ పార్టీకి పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గురు వారం ఆయన స్పష్టంచేశారు. రాజీనామా విష యాన్ని పార్టీ అధిష్టానానికి ఫ్యాక్స్ పంపిస్తానని తానేం చేయదల్చుకున్నానో త్వరలోనే చెబుతానని వివరించారు. దీంతో విశాఖ వైఎస్సార్సీకి షాక్ తగిలినట్టయింది. ఈ సందర్భంగా తానెందుకు పార్టీ పదవుల్ని వీడాలి ్స వచ్చిందో కూడా పంచకర్ల వివరించారు. ప్రజా సంక్షేమ పనుల్లో ఎవరూ ఖాళీ ఉండరని అయితే ఏడాదిగా తన దృష్టికి వచ్చిన సమస్యల్ని సిఎం జగన్ దృష్టికి తీసుకువెళ్దా మని ప్రయత్నించినా వీలు పడలేదన్నారు. సిఎం ఖాళీ ఉండరని తనకు తెలుసునని, అయితే పార్టీ కార్యకర్తలుమాత్రం నిరాశ నిస్పృహలతో ఉన్నారని మాత్రం చెప్పగలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్ష పదవిలో ఉన్నప్పటికి తానేమీ చేయలేకపోయాననే బాధ ఉందని అందుకే పార్టీలో ఉండకూడదని నిర్ణయించుకున్నానన్నారు.తనకు మంచి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు అన్నారు. తాను టిడిపిని వీడి 7నెలలు ఖాళీగా ఉన్నప్పుడు వైఎస్సార్సీ నేతల నుంచి ఫోన్లు వచ్చేవని అయితే తానేమీ మాట్లాడలేదని చివరికి వైఎస్సార్సీ అగ్రనేత విజయసాయిరెడ్డి మాట్లాడగా పార్టీలో 151మంది ఉంటుండగా తానెందుకు అని మాత్రం అడిగానని అయితే జగన్ మిమ్మల్ని తీసుకోమన్నారని విజయసాయిరెడ్డి చెప్పడంతో తాను వైఎస్సార్సీకి వచ్చానని పంచకర్ల గుర్తు చేశారు. వైఎస్సార్సీ సామాజిక వర్గ సమావేశాలేవీ వద్దని అధిష్టానం చెప్పడంతో తానే సమావేశానికి వెళ్లలేదన్నారు. అదే విధంగా తనకు వైవి సుబ్బారెడ్డికి వ్యక్తిగత ఇబ్బందులేవీ లేవని తెలిపారు. ఇటీవల జరిగిన పలు పరిణామాలపై విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన ఓపిగ్గా సమాధానమిచ్చారు. టిడిపిలో కీలక నేత ఆదేశాలతోనే ప్రెస్ మీట్ పెట్టారా అని ఒకరు అడగ్గా ఆయన సీరియస్ అయ్యారు. ప్రతి రాజకీయ పార్టీ ఇప్పుడు సర్వేలపై ఆధారపడుతోందని తనకు రాజకీయ విమర్శలు చేయడం తప్పితే వ్యక్తిగత విమర్శలు చేయడం రాదని తేల్చి చెప్పారు. ఏ నియోజకవర్గంలోకి వెళ్లిన అక్కడి ఎమ్మెల్యేకు అనుకూలంగా సుబ్బారెడ్డి మాట్లాడుతారని తెలిపారు. నాకు సుబ్బారెడ్డికి ఏ విధమైన విభేదం లేదని వివరించారు.



## రూ.2.5లక్షల నానో ఎరువులు విరాళం

**తిరుమల, జులై 13 ప్రభాతవార్త ప్రతినిధి:** హైదరాబాద్‌కు చెందిన ఫెర్టిలైజర్స్ తయారీ సంస్థ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ యాజమాన్యం తమ నూతన ఉత్పత్తులైన నానో ఎరువులను తిరుమల తిరుపతి దేవస్థానానికి విరాళంగా అందించారు. 2.5క్షలు రూపాయలు విలువైన నానో డిఎపి, ఆక్యూమిస్ట్‌కాల్షియం,గార్డిన వంటి నానో ఫెర్టిలైజర్స్ ఉన్నాయి. వీటిని గురువారం ఉదయం తిరుమల పాపవినాశనంమార్గంలోని టిటిడి గార్డెన్ కార్యాలయం వద్ద సూపరింటెండెంట్ శ్రీనివాసులుకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ వైస్‌ప్రెసిడెంట్ జివి సుబ్బారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శంకర్‌సుబ్రమణ్యం అందజేశారు. ఆ సంస్థ తమ కొత్త ఉత్పత్తులను మొదట శ్రీవేంకటేశ్వరస్వామికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వైస్‌ప్రెసిడెంట్లు సత్యనారాయణ, మాదట్ అధికారి హరీష్‌మాత,మార్కెటింగ్ అధికారి మురళి పాల్గొన్నారు.

## మనిషి తలరాతను మార్చడం చదువుకే సాధ్యం


గురువారం మదనపల్లెలో అమ్మఒడి పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి మిథున్ రెడ్డి

### పేద విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
### అమ్మఒడి చెక్కు పంపిణీలో ఎంపి మిథున్‌రెడ్డి

**మదనపల్లె, జులై 13 ప్రభాతవార్త :** మనిషి తలరాతను మార్చడం చదువుకే సాధ్యమని, పేద విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాజంపేట ఎంపి, లోకసభ పక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని టిప్పుసుల్తాన్ మైదానం నందు మదనపల్లెకు సంబంధించి అమ్మఒడి మెగా చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తున్నారన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చడం జరిగిందన్నారు. పేద పిల్లలు బాగా చదవాలన్న మంచి ఆశయంతో అమ్మఒడి పథకాన్ని శ్రీకారం చుట్టి ఏటా రూ.15వేలు తల్లులు ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. విద్యార్థులు బాగా చదివి డాక్టర్లు, ఇంజనీర్లు కావాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకోసం ఇంగ్లీష్‌మీడియం తీసుకొచ్చారన్నారు. విద్యాదీవెన, వసతిదీవెన, విద్యాకానుకల్లో యూనిఫామ్, పుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా ఇస్తోందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం విద్యకు ఇంత ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. వాలెంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శమన్నారు. చివరి అమ్మఒడి కార్యక్రమం ఇదేనన్నారు. జగనన్న సురక్షతో ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ పేద విద్యార్థుల సంక్షేమంకోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. విద్యార్థులు బాగా చదివి, ఇంజనీర్లు, డాక్టర్లు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 14ఏళ్లల్లో చేయని అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ నాలుగేళ్లల్లో చేసి చూపించారన్నారు. జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి ఒక్కరికి ఉచితంగా నాణ్యమైన విద్యను అందజేయాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు. అనంతరం ఎంపి, ఎమ్మెల్యే, కలెక్టర్ల చేతుల మీదుగా మెగా చెక్కును అందజేశారు. తొలుత కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపచేశాయి.

ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపి రెడ్డప్ప, జడ్పి ఛైర్మెన్ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, పిడిఎండిసి ఛైర్మెన్ షమీంఅస్లాం, మున్సిపల్ ఛైర్మెన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్‌లు జింకాచలపతి, నూర్‌అజాం, ఆర్డీఓ మురళి, మున్సిపల్ కమీషనర్ ప్రమీల, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, ఎంపిపి రెడ్డప్ప, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్‌పై కృష్ణలంక పోలీసులు కేసు నమోదు

**విజయవాడ,జులై13,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై విజయవాడ కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేసారు.పవన్ కల్యాణ్ ఇటీవల ఏలూరు నిర్వహించిన వారాహి యాత్రలో గ్రామసచివాలయాల వలంటీర్ వ్యవస్థపై ఆరోపణలు చేసారు.ఒంటరి మహిళ సమాచారాన్ని వలంటీర్లు అసాంఘిక శక్తులకు సమాచారం అంది స్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.పవన్ వ్యాఖ్య లపై తీవ్ర దుమారం చేలరేగింది.పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలంటూ వలంటీర్లు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్నారు.ఈ క్రమంలో కొందరు వలంటీర్లు పవన్ వ్యాఖ్యలపై డిజిపి రాజేంద్ర నాథ్‌రెడ్డికి ఫిర్యాదు చేసారు. నిన్న వలంటీరు సురేష్ ఇచ్చిన ఫిర్యాదు ఎ ం ర ం విజయవాడలోని కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేసారు.వలంటీర్ల వ్యవస్థపై అసత్య ఆరోపణలు చేసారని, సమాజంలోని తమను తలెత్తుకోలేకుండా ఆరోపణలు చేసారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రోడ్లు మరియు భవనముల శాఖ

నిట్ నెం.46 & 47/2023-24, **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన** తేది: 10.07.2023

అనకాపల్లి (R&B) డివిజన్‌లో 2023-24 సంవత్సరానికి 2 వార్షిక నిర్వహణ రోడ్ పనులకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. అంచనా విలువ: రూ.5,82,226/-, ఆన్‌లైన్ బిడ్స్ యొక్క జారీ తేదీ: 17.07.2023 మ.3.00 గం.కు 31.07.2023 మ.3.30 గం.వరకు, బిడ్స్ దాఖలుకు చివరి తేదీ, సమయం: 17.07.2023 మ.3.30 గం. నుండి 31.07.2023 మ.3.30 గం. వరకు, టెక్నికల్ బిడ్ తెరుచు తేది: 31.07.2023 సా.4.30 గం., ప్రైస్ బిడ్ తెరుచు తేది: 02.08.2023 ఉ.11.00 గం. తదుపరి వివరాలకు http://www.apeprocurement.gov.in దర్శించండి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) విశాఖపట్నం @ అనకాపల్లి

DIPR.No.10185/CL/Advt/1/1/2022-23, తేది: 13.07.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రోడ్లు మరియు భవనముల శాఖ


నెం.01 & 02/2023-24, **చిట్ టెండరు ప్రకటన** తేది: 11.07.2023

అనకాపల్లి (R&B) డివిజన్‌లో 2 పనుల కొరకు రూ.1.74 లక్షలతో టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ షెడ్యూల్స్ కావాలని కోరే స్వీకరణకు తేది: 17.07.2023 నుండి 31.07.2023 మ.3.00 గం. వరకు, టెండర్ షెడ్యూల్స్ జారీ మరియు టెండర్‌ల స్వీకరణకు తేది: 17.02.2023కు 31.07.2023 మ.3.00 గం. వరకు, టెండర్లు తెరుచు తేది: 31.07.2023 మ.3.30 గం. తదుపరి వివరాలు దిగువ సంతకందారుని నుండి పొందవచ్చును. ఫోన్ నెం.08912558365.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) విశాఖపట్నం @ అనకాపల్లి

DIPR.No.10184/CL/Advt/1/1/2022-23, తేది: 13.07.2023

## ‘క్రమబద్ధీకరణ’ ముసుగులో పేదల భూములు హాంఫట్
### 25లక్షల ఎకరాలను వైఎస్సార్సీ భూబకాసురుల పరం చేయటానికి సిఎం జగన్నాటకం
### క్రమబద్ధీకరించే భూముల వివరాలు, సర్వేనెంబర్లతో ప్రజల ముందు పెట్టాలి
### టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి డిమాండ్



**అమరావతి, జులై 13, ప్రభాతవార్త ప్రతినిధి:** క్రమబద్ధీకరణ ముసుగులో పేదల భూములను జగన్‌రెడ్డి ప్రభుత్వం అన్యాక్రాంతం చేస్తోందని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి విమర్శించారు. నాలుగేళ్లుగా అడ్డగోలుగా కొట్టేసిన 26 లక్షల ఎకరాలను వైఎస్సార్సీ భూబకా సురుల పరం చేయటానికి సిఎం జగన్నాటకానికి తీరతీశారని దుయ్యబట్టారు. గురువారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో పట్టాభి మీడి యాతో మాట్లాడారు. ప్రభుత్వానికి నిజంగా పేదలకు భూములపై హక్కులు కల్పించే ఆలోచన చేస్తే, తక్షణమే రాష్ట్రంలోని అసైన్డ్ భూములు, ఇతర భూములు ఎవరి స్వాధీనంలో ఉన్నాయో, ఏప జిల్లాల్లో ఎంతెంత భూమి ఎవరిపేరుతో ఉందో సర్వే నెంబర్లతో సహా బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 22ఏ జాబితాలోని భూములు సహా అన్ని రకాల భూముల వివరాలకు సంబంధించి పూర్తివాస్తవాలతో తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. పేదలకు భూములిచ్చే ఆలోచన జగన్‌కు ఉంటే, గతంలో ఇళ్లపట్టాల పేరుతో పేదల సాగులోని అసైన్డ్ భూముల్లో ఉన్నవారిని పోలీ సులతో కొట్టించి బలవంతంగా ఎందుకు లాక్కున్నా రని ప్రశ్నించారు. భూముల క్రమబద్ధీకరణ ముసుగులో పేదలపేరు చెప్పి, రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల ఎకరాలభూములను తన పార్టీవారికి దోచి పెట్టటమే జగన్ ప్రధానలక్ష్యం అని విమర్శించారు. తాజాగా జరిగిన రాష్ట్ర కేబినేట్ సమావేశంలో అసైన్డ్ భూములను పేదలకు పంచటానికి తమ ప్రభుత్వం సిద్ధమైందని చెప్పిన సిఎం, ఎన్నికలకు 6,7 నెలల ముందు నయా స్కామ్‌కు పథక రచన చేస్తున్నారని ఆరోపించారు.. పేదలకు భూములు ఇవ్వాలని, భూములపై వారికి హక్కులు కల్పించాలన్న గొప్ప ఆలోచన సిఎంకు ఇపుడే ఎందుకొచ్చిందో ప్రజలు ఆలోచించాలని అన్నారు. అధికారం లోకి వచ్చేది లేదు కాబట్టి, దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకుందాం.. మీరు కబ్జా చేసిన భూములపై సర్వాధికారులు మీకే కట్టబెడతానని చెప్పి, తన కబ్జాదారుల ముఠాపై దయతో ఆయనకు రావా ల్సిన వాటాలు లెక్కలు తేల్చుకుని, నిన్నటి కేబినేట్ సమావేశంలో అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణకు చట్టసవరణ చేశారని దుయ్యబట్టారు. కాగా చట్టసవరణకు సంబంధించి నిర్ణయం తీసుకోవటానికి సిఎం కమిటీ వేశారని, ఆ కమిటీకి అధ్యక్షుడిగా ధర్మాన ప్రసాదరావుకు అప్పగించారని అన్నారు. దొంగచేతికి తాళాలు ఇచ్చినట్టు, భూకబ్జా దారుల్లో అగ్రస్థానంలో నిలిచిన వ్యక్తికి కమిటీ అధ్యక్షుడిని చేశారని అన్నారు. విశాఖపట్నం శివారులో మాజీసైనికుల భూమిని కొల్లగొట్టింది మొదలు, అనేక భూఆక్రమణల ఆరోపణలు ‘ధర్మాన’పై ఉన్నాయన్నారు. పేదలకు ఇళ్లపట్టాల పేరుతో అసైన్డ్ భూములు సేకరించటానికి ఆ భూములను సాగుచేసుకుంటన్న వారిని ఈడ్చి పడేసి, ఆభూములను లాక్కున్నారని, పేదల సాగులోఉన్న అసైన్డ్ భూములు లాక్కొని, పేదలకు ఇళ్లపట్టాలు పంచేబదులు, ఆ భూములపై హక్కుల్ని సాగుచేసుకుంటున్నవారికి ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. అధికారంలో కోల్పోయే సమయంలోనే పేదలు వీరికి గుర్తొస్తారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి పేదలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే క్రమబద్ధీకరించే భూముల వివాలన్నీ సర్వేనెంబర్లతో సహా ప్రజల ముందు ఉంచాలన్నారు. పేదల నోట్లో మట్టికొట్టి, వారి స్వాధీనంలోని భూముల్ని తనపార్టీ వారికి కట్టబెట్టాలని సిఎం జగన్ చూస్తుంటే గనుక, తగిన మూల్యం చెల్లించుకోవటం ఖాయమని అన్నారు.

pnb Housing Finance Limited

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి.మార్గ్, న్యూఢిల్లీ-110001
ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com
బ్రాంచి చిరునామా: సవితా ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక గుడి రోడ్,అల్లెన్ సొల్లీ షోరూమ్ పైన, విశాఖపట్నం 530003

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ క్రింద మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002లోని నిబంధనలు 8(1) అనుసరిసూ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదుబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు ప్రతి ఖాతాకు ఎదురుగా తెలిపిన మొత్తాలను సదరు నోటీసు/లు అందిన తేదీ/నోటీసు(లు) తేదీ నుంచి 60రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా ఆయా రుణగ్రహీత/లను కోరుతూ ప్రతి ఖాతాకెదురుగా తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు/లు జారీ చేశారు.
సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత/లు విఫలమైనందున, సదరు నిబంధనలలోని నిబంధన 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తి/ఆస్తులను ప్రతిఖాతాకెదురుగా పేర్కొన్న తేదీలనాడు దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తి/ఆస్తులతో వ్యవహరించరాదని, ఆస్తులతో జరిపే ఏ వ్యవహారమైనా రుణ ఒప్పందం ప్రకారం మొత్తానికి, దానిపై వడ్డీకి PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. ఆస్తులు విడిపించుకోవడానికి, లభించు సమయం విషయంలో చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8లో గల అంశాలు రుణగ్రహీత దృష్టికి తీసుకురాబడినది.

| క్రమ సంఖ్య | రుణ ఖాతా నం. | రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ గ్యారంటర్ పేరు | డిమాండ్ నోటీసు తేదీ | బకాయి మొత్తం | స్వాధీనం చేసుకొన్న తేదీ | తనఖాపెట్టిన ఆస్తి వివరణ |
|---|---|---|---|---|---|---|
| 1. | NHL/VSKP/ 0818/565366 B.O.: విశాఖపట్నం | M/s. లక్ష్మి దేవి ట్రాన్స్‌పోర్ట్స్, శ్రీ/శ్రీమతి పన్నాన శ్రీ లావణ్య, శ్రీ సతీష్ కుమార్ పన్నాన. | 26-10-2021 | రూ. 46,72,504.51 (రూపాయలు నలభై ఆరు లక్షల డెబ్బై రెండు వేల ఐదు వందలు మరియు నాలుగు మరియు యాభై ఒక్క పైసలు మాత్రమే) 26-10-2021 నాటికి | 10-07-2023 స్వాధీనం చేసుకున్న స్వభావం ప్రతీకాత్మకం | విశాఖపట్నం, గాజువాక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ యొక్క పరిధిలోని గుల్లల పాలెం గ్రామం యొక్క సర్వే నం.38లో కవర్ చేయబడిన మాజీ-సైనికోద్యోగుల కాలనీలో కరెంట్ మీటర్ సర్వీస్ నెం. 2899,4803, 4172, అసెస్‌మెంట్ నం. 75823, ఇం.నం.65-3-401 కలిగిన ఆర్‌సిసి భవనంతో సహా ప్లాట్ నం.31 అయి వుండి 167.266 చ.మీటర్లు లేదా 200 చ.గజాల విస్తీర్ణం స్థలం మొత్తం అంతా. మొత్తం ఆస్తి సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.32, దక్షిణం: ప్లాట్ నం.42, పడమర: ప్లాట్ నం.30. ఉత్తరం: 30.0" వెడల్పు రోడ్. కొలతలు: తూర్పు వింగ్: 45 అడుగులు లేదా 13.71 మీటర్లు, దక్షిణం వింగ్: 40 అడుగులు లేదా 12.19 మీటర్లు, పడమర వింగ్: 45 అడుగులు లేదా 13.71 మీటర్లు, ఉత్తరం వింగ్: 40 అడుగులు లేదా 12.19 మీటర్లు. |

ప్రదేశం : విశాఖపట్నం, తేది: 13.07.2023 అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

14-7Pg4 :Layout 1 7/14/23 12:17 AM Page 1



వార్త

మతం మానవుని కోసమే కానీ, మానవుడు మతం కోసం కాదు.
-అంబేద్కర్

# విస్తరిస్తున్న పేదరికం!

ధనిక, పేదల మధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అందుకోసం పేదల అభ్యున్నతికి గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు పాలకులు పదేపదే చెప్పుకుంటున్నా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా భారతదేశంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. మొత్తం సంపదలో దాదాపు యాభై ఎనిమిది శాతంపైగా వేళ్లమీద లెక్కపెట్టగలిగిన పిడికెడు మంది గుప్పిట్లో చిక్కుకుపోయిందనే విస్తుపోయే విషయాలు అనేక అధ్యయనాల్లో వెల్లడవుతున్నాయి. పేదల ఆదాయం సంగతి అటుంచి కనీసం మూడుపూటల తిండికి నోచుకోలేని వారు కోట్ల సంఖ్యలో ఉన్నారు. పేదరిక నిర్మూలనకు పథకాలతో సాధించామని చెప్పుకుంటున్న ప్రగతి కరోనాతో పాతాళలోకానికి పడిపోయిందనే చెప్పొచ్చు. కొవిడ్ కారణంగా కోట్లాది మంది భారతీయులు పేదరికంలోకి జారిపోయారని అమెరికాకు చెందిన ఒక పరిశోధనా కేంద్రం విస్పష్టంగా ప్రకటించింది. ధనికులు, పేదల మధ్య ఆదాయవ్యత్యాసాలు కొవిడ్ కారణంగా మరింతగా పెరిగాయని ఆక్స్‌ఫామ్ నివేదిక స్పష్టం చేస్తున్నది. లాక్‌డౌన్ అమలులోకి వచ్చిన తర్వాత దాదాపు పదిహేను కోట్ల మందికిపైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పోగొట్టుకున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలతోపాటు అసంఘటితరంగాల్లో పనిచేస్తున్నవారు ఒక్కసారిగా పేదరికంలోకి జారిపోయారు. నిరుద్యోగం అప్పటికే తాండవిస్తున్నా కరోనా తర్వాత మరింతగా పెరిగిపోయింది. కరోనాతో దేశంలో పెరిగిన పేదరికంపై అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవడానికి నిర్మాణాత్మకమైన ప్రయత్నం జరగలేదనే చెప్పొచ్చు. ప్రపంచవ్యాప్తంగా కూడా పేదరికం పెరిగినట్లు ఐక్యరాజ్యసమితి గణాంకాలు చెబుతున్నాయి. కరోనా తీవ్రంగా ఉన్న 2021లో ప్రపంచవ్యాప్తంగా ఏడు కోట్ల డెబ్భైలక్షల మంది తీవ్రమైన పేదరికంలోకి జారిపోయారని ఐక్యరాజ్యసమితి నివేదిక విశ్లేషించింది. ఆకలితో అలమటించే పరిస్థితులను రూపుమాపాలనే లక్ష్యాన్ని అందుకోవడం ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చని కూడా ఆ నివేదికలో ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది. 2030 నాటికి ఆకలిసమస్యను అధిగమించాలని ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేరడానికి మరో ఏడేళ్లుమాత్రమే మిగిలి ఉన్నా ఆకలితో అలమటించేవారి సంఖ్య యేడాది యేడాదికి పెరుగుతుండడంతో లక్ష్యానికిచేరువయ్యే అవకాశాలు కన్పించడం లేదు. వాస్తవంగా పేదరికం ఆకలి సమస్యను ప్రపంచంనుంచి తరిమివేయాలని 2015లో ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాన్ని (ఎస్‌డిజీ) నిర్దేశించుకున్నది. కానీ అప్పటికంటే ప్రస్తుతం అదనంగా పద్దెనిమిది కోట్లమంది పెరిగారు. దీనికితోడు ప్రపంచంలో ప్రతిముగ్గురిలో ఒకరు అంటే దాదాపు రెండు వందల ముప్పైఒకకోట్ల మంది ఒక మోస్తరు నుండి తీవ్రమైన ఆహారభద్రత సమస్యను ఎదుర్కొంటున్నారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని భరించేస్థితిలో లేనివారి సంఖ్య కూడా రోజురోజుకీ పెరిగిపోతున్నదని ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోనే ఫుడ్‌అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ విడుదల చేసిన నివేదికలో స్పష్టంచేసింది. ఈపరిస్థితి ఇలాగే కొనసాగితే 2030 నాటికి ప్రపంచజనాభాలో ఎనిమిది శాతం మంది పౌష్టికాహారలోపానికి గురవుతారని అంటే 2015లో ఉన్న స్థాయికే మళ్లీ చేరుకుంటామని నివేదికలో హెచ్చరించారు. ఇండోనేషియా, చైనా, లావోస్, బంగ్లాదేశ్ తదితరదేశాల్లోని పదిశాతం ధనికుల సంపద గతరెండు దశాబ్దాల్లో పదిహేను శాతంపెరిగింది. అదే సమయంలో దేశంలో ఆర్థికంగా అట్టడుగున ఉన్న పదిశాతం ప్రజలసంపాదన దాదాపు పదిహేడు శాతానికి మించి పడిపోయింది. కూలీల చెల్లింపుల విషయంలో ఆసియాదేశాల్లో మహిళలపై వివక్షతీవ్రంగానే ఉంది. ఒకే పనిచేస్తున్నా పురుషులకు ఇచ్చే కూలీలు మహిళలకు ఇవ్వడంలేదు. వేతనాల చెల్లింపుల్లో ఈ వివక్ష భారత్‌లోనే ఎక్కువగాఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారతదేశానికి సంబంధించి పేదరికంపై ఏనాటి నుంచో పోరాటం చేస్తున్నారు. లక్షలాదికోట్ల రూపాయల ప్రజాధనంతో వివిధరకాల పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారు. కానీ వాటి ఫలితాలు ఆశించిన స్థాయిలో కన్పించడం లేదు. స్వల్పవృద్ధి తప్పిస్తే పేదరికాన్ని నిర్మూలించలేకపోతున్నారు. పేదకుటుంబాలకు ఆకలిబాధ లేకుండా చేయాలనే లక్ష్యంతో ఎన్నోసబ్సిడీ పథకాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నది. ప్రజాపంపిణీ వ్యవస్థ అందులో అతిపెద్దది. దేశంలో సగానికిపైగా ప్రజలు ఈ పథకం కిందలబ్ధిపొందుతున్నారు. ఈ లబ్ధిపొందే వారిసంఖ్య అంతకంతకు పెరుగుతుండడం పేదలసంఖ్య పెరుగుతుందనే సంకేతాలు ఇస్తున్నది. మరోకపక్క గ్రామీణాభివృద్ధి సంస్థ చెబుతున్న లెక్కలకు ప్రజాపంపిణీవ్యవస్థ లెక్కలకు పొంతనఉండడం లేదు. ఆ లెక్కల ప్రకారం పేదల సంఖ్య తగ్గిపోతుంటే ప్రజాపంపిణీ సంస్థ లెక్కల్లో పేదరికం ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. ఎన్నిపథకాలు రూపొందించినా, మరెన్ని నిధులు వెచ్చించినా పేదరికంపై పోరాటం ఆశించిన ఫలితాలు ఇవ్వకపో వడానికి మూలాలపై అన్వేషణ జరగాలి. దానంతట అదే తగ్గిపోతుందనుకుంటే భ్రమ. ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్ర పోషిస్తూనే పేదరికాన్ని నిర్మూ లించడం సాధ్యపడుతుందనే విషయాన్ని టాంజేనియా అనుభవం చెబుతున్నది. ప్రభుత్వ విధానాలు అందుకు అనుగుణంగా ఉండాలి. ఆర్థికాభివృద్ధితోపాటు సంపద, పంపిణీ, వ్యవసాయరంగంలో సంస్కరణలు, వైద్య, విద్య తదితర అంశాలపై కేంద్రీకరించాలి.

> రామా అంటూ హిందువులు, అల్లా అంటూ ముస్లింలు మరణిస్తారు. ఆ ఇద్దరి మధ్య తేడా చూడనివాడే ధన్యజీవి.
>
> 
>
> కబీర్

> మతాలన్నీ చేరి మతిచెడి కలహిస్తే, ప్రేమ అనేమాట పారిపోతుంది. ప్రేమలేని మతం పిచ్చిగా మారుతుంది.
>
> 
>
> విశ్వయోగి విశ్వంజీ

# ప్రజావాక్కు

### కఠిన చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో ఓటర్ల నమోదులోనూ, తొలగించడంలోనూ అనేక అవకతవకలు చోటు చేసుకుంటున్నాయి. చాలావరకు బూత్ లెవెల్ అధికారులు లాలూచీతో అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేస్తున్నారు. వృద్ధులు, నిరక్షరాస్యులు వారి ఓట్లు ఉన్నాయా లేదా చూసుకోలేరు. ఎన్నికల సంఘం క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని ఓటరుజాబితాల ప్రక్రియనురాష్ట్ర ప్రభుత్వ అధికారుల నుంచి తొలగించాలి. తప్పులు జరిగిన చోట ఆయా అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తిరుపతిలోజరిగిన అవకతవకలు అలసత్వంతో చేసినవి కావు. జిల్లా కలెక్టర్‌స్థాయి నుంచి పోలీసుల వరకు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించారు. కేవలం కొద్దిమందిపై సస్పెన్షన్ చర్యలతో సరిపెట్టడం సరికాదు. దొంగఓట్ల విషయంలో అధికారులువక్రభాష్యాలు చెబుతూ సమర్థించుకుంటున్నారంటే ఎంత లాలూచీగా వ్యవహరిస్తున్నారో అర్థం అవుతున్నది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ఆహార పదార్థాల కల్తీ

తెలుగు రాష్ట్రాల్లో ఆహారపదార్థాల కల్తీ విపరీతంగా పెరిగిపోతూ ఉన్నది. ముఖ్యంగాహోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్స్‌లో ఎక్కువగా కల్తీపదార్థాలు విక్రయిస్తూ ఉన్నారు. ఆహార పదార్థాల్లో రుచికోసం రంగులుకలపడం, మసాలాలు అధికంగా వాడటంవల్ల అవి తిన్నవారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చిజీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్, కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాతపడుతూ ఉన్నారు. సంబంధితఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడం వల్ల వారు ఇష్టానుసారం పదార్థాలు తయారు చేసి విక్రయిస్తున్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీరిబారిన పడి అనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చుపెడుతున్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సమస్యలను పరిష్కరించండి

పంచాయతీరాజ్ విభాగంలో నెలకొన్న సమస్యలను పూర్తిగా పరిష్కరించే ప్రయత్నం ప్రభుత్వ యంత్రాంగంచేయాలి. జిల్లా పరిషత్‌లకు పోస్టులనుపెంచాలి. అలాగే చాలాస్కూళ్లలో జూనియర్ అసిస్టెంట్ పోస్టులు అసలులేవు. పాఠశాలలకు జూనియర్ అసిస్టెంట్ పోస్టులను తప్పకుండా మంజూరు చేయాలి. అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### పాతపెన్షన్ అమలు చేయాలి

రెండువేల మూడు డియస్సీ ఫలితాలొచ్చినా, రాజకీయంగా ఆలస్యమై నియామకాలు రెండుసంవత్సరాలు ఆలస్యంగా ఇవ్వడం వలన పాతపెన్షన్ కోల్పోయి అన్యాయంగా నూతన పెన్షన్‌లోకి నెట్టేయడం జరిగింది. ఇట్టి విషయమై సుప్రీంకోర్టు ఈ మధ్య రాజకీయ కారణాలతో ఫలితాలొచ్చినా నియామకాలు ఆలస్యమైనవారికి పాతపెన్షన్ వర్తింపచేయాలని చాలాస్పష్టమైన తీర్పునిచ్చింది. 2003నోటిఫికేషన్ వెలువడ్డప్పుడు దాంట్లో సిపియస్ ప్రస్తావనఎక్కడాలేదు. సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పును కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నా, మన రాష్ట్రంలో అమలు చేయడం లేదు. జి.ఓనవంబర్ 57ను అర్హులందరికి వర్తింపచేయాలని స్పష్టంగా చెప్పడం జరిగింది. పెన్షన్ అనేది ప్రతి ఉద్యోగి హక్కు. ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజాక్షేమమే తమక్షేమమనే ఈ ప్రభుత్వం ఈ పాతపెన్షన్ 2003 డియస్సీ, పోలీసు శాఖవారికి అదే సమయంలో విడుదలైన గ్రూప్-2 అభ్యర్థులందరికీ జి.ఓ.నంబర్ 57 ఇంప్లిమెంటేషన్ చేసి ఓ.పి.యస్ వర్తింపచేయాలి.

-సి.శేఖర్, పాలమూరు

### ఓటు కోసమే అవినీతి ప్రచారం

తెలంగాణ శాసనసభ ఎన్నికలలో బిజెపి చేతిలో ఓడిపోయేంత బలహీనంగా ఏమీలేదు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ వ్యతిరేకత ఉన్నా అది బిజెపి గెలుపునకు మాత్రం ఉపయోగపడదు. మరోవంక కాంగ్రెస్‌పార్టీకి గ్రామీణప్రాంతాల్లో మంచి క్యాడర్‌ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆపార్టీని అభిమానించేవారు చాలామంది ఉన్నారు. కర్ణాటకలో విజయం తరువాత ఆ సంఖ్య మరింత పెరిగింది. బలమైన ఈ రెండు పార్టీలను వెనక్కినెట్టి బిజెపి మొదటి స్థానంలోకి రావడం అనేది జరగని పని. ఎంత ప్రయత్నించినా నాయకత్వ మార్పులు చేసినా పెద్ద తలలు ఎన్నివచ్చి ప్రచారం చేసినా ఆ పార్టీకి మిగిలేది పెద్ద సున్నాయే.

-రాశి, హైదరాబాద్

### పంట బీమా చెల్లించాలి

పంటబీమా మొత్తంప్రభుత్వమే చెల్లిస్తుందని ఎన్నికల వాగ్దానం చేసి, పంటనష్టపోయిన రైతులకు మొండి చేయి చూపించడం దుర్మార్గం. బాధతో దిక్కుతోచని స్థితిలో న్యాయం చేయమని రోడ్లెక్కిన రైతులపై కేసులు పెట్టడం పాలకులకు ప్రజారంజకంగా పాలించడం చేతకాదని మరోసారిరుజువైంది. నమ్మి భూములిచ్చిన అమరావతి రైతులను పోలీసులు లాఠీలతో వేధిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు సంఘటితమై పాలకులు నిరంకుశ పోకడలను గట్టిగాఎదుర్కోవాలి. ఇందుకు రైతు సంఘాలు మరింత చురుకైన పాత్ర పోషించాలి.

-గడ్డిపాటి శ్రీహరి, పోతునూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ట్రిబ్యునల్స్ కాలహరణ కహానీ!

**ఆంధ్రప్రదేశ్ వంశధార నాగావళి నదులు అనుసంధానం చేస్తే శ్రీకాకుళం వాసుల ఇక్కట్లు తప్పుతాయి. 2021లో వంశధార ట్రిబ్యునల్ తీర్పు కూడా ఇచ్చింది. వంశధార నాగావళి నదుల అనుసంధానం చేసుకోవచ్చుని, నేరెడు బ్యారేజీ నిర్మించుకోవచ్చని చెప్పింది. అయితే ఒడిశా సుప్రీం కోర్టుకెక్కి వంశధార ట్రిబ్యునల్ తీర్పు నోటీఫై చేయకుండా స్టే తెచ్చింది. కొసమెరుపు ఏమంటే అటు ఉత్తరాంధ్ర ఒడిశాతో ఇటు రాయలసీమ తెలంగాణతో గల వివాదంలో చిక్కుకొని గొంతెండిపోతున్నా గుక్కెడు నీటి కోసం తపించవలసి వస్తోంది. బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు ఎంత ఆలస్యమైనా శ్రీశైలం జలాశయం దిగువ ప్రాంతాలకు వచ్చేనష్టం ఏమీ లేదు. ఎటొచ్చీ గోడదెబ్బ చెంపదెబ్బ రెండూ రాయలసీమ వాసులకే తగులుతుంది.**

వి.శంకరయ్య

దేశంలో అంతర్ రాష్ట్ర నదీజలాల వివాద పరిష్కారానికి నియమింపబడే ట్రిబ్యునళ్ల తీర్పులు ఇవ్వడంలో కాలహరణ జరుగుతోందని ఫలితంగా వ్యయం పెరగడంతోపాటు ఆలస్యం కావడంతో వివాదాలు కూడా మరింత జటిలం అవుతున్నాయని ప్రస్తుతం అమలులో ఉన్న విధానం మార్పుచేసిఒకే ట్రిబ్యునల్ నియమించాలని కేంద్రప్రభుత్వం భావిస్తున్నట్లు ఆ మధ్య వార్తలు వచ్చాయి. కాని ఆ తర్వాత ఏమైందో తెలియలేదు. 1956 అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాల చట్టం అమలులోనికి వచ్చిన తర్వాత ఈ జలాల వివాదాలను సుప్రీంకోర్టు కూడా పరిష్కరించే అవకాశం లేకుండాపోయింది. ట్రిబ్యునళ్ల తీర్పు కేంద్ర ప్రభుత్వం నోటీఫై చేస్తే మంచైనా, చెడైనా సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకొనే అవకాశం లేదు. తిరిగి మరోక ట్రిబ్యునల్ తీర్పు వచ్చేవరకు అమలు జరుగవలసిందే. అప్పటివరకు ఏ రాష్ట్రమైనా కట్టుబడి ఉండాల్సిందే. అయితే బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు తమకు సమ్మతం కాదని తుది తీర్పు వచ్చిన 2013లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సుప్రీంకోర్టుకెక్కి స్టే తెచ్చింది. పదేళ్లు గడుస్తున్నా ఈ కేసు ఈ నాటికీ పరిష్కారం కాలేదు. ఆ తీర్పు అమలులోనికి రాలేదు. ఫలితంగా బచావత్‌ట్రిబ్యునల్ ఇచ్చినతీర్పే కృష్ణ బేసిన్‌లో అమలు జరుగుతోంది. నదీజలాలను రాష్ట్రాల మధ్య పంపిణీ చేసే అవకాశం ఎటూ కేంద్ర ప్రభుత్వానికి లేదు. కావేరి జలాల వివాదంలో మాత్రం ఒకదఫా ప్రత్యేక పరిస్థితుల్లో సుప్రీంకోర్టు జోక్యం చేసుకొన్నది. ఇంత కథనం ఎందుకంటే రాష్ట్ర విభజన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణజలాల వివాద పరిష్కారానికి బాధ్యత అప్పగించబడిన బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ ఏళ్లు గడుస్తున్నా ఇంకా విచారణ సాగిస్తోంది. ట్రిబ్యునల్ కాలపరిమితి ముగిసినందున తాజాగా కేంద్ర జలవనరుల శాఖ 2024 మార్చి వరకు గడువు పొడగించినట్లు వార్తలు వెలువడ్డాయి. ట్రిబ్యునళ్ల తీర్పులు ఎంత ఆలస్యమయ్యే కొద్దీ అంతకు మించి వివాదం మరింత పెరుగుతోంది. ఫలితంగా ప్రాజెక్టుల నిర్మాణం ఆగిపోవడంతో వాటి వ్యయం కూడా పెరిగి తడిసి మోపెడు అవుతుంది. ఇదంతా ఒక చైన్ రియాక్షన్ లాగా సాగుతుంది. వాస్తవంలో రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 మేరకు విచారణ సాగిస్తున్న బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పుతో సంబంధంలేకున్నా ప్రతి అంశానికి తెలంగాణ ప్రభుత్వం ట్రిబ్యునల్ తీర్పువచ్చేవరకు ఆగమని అడ్డగోలు వాదన చేస్తోంది. అదే సమయంలో మరో ట్రిబ్యునల్ వేయమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతోంది. గతంలో కృష్ణగోదావరి నదులపై నియమింపబడిన ట్రిబ్యునళ్లు తుదకు కృష్ణ నదిపై రెండవ ట్రిబ్యునల్‌గా విచారణ జరిపిన ఇదే బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కూడా తీర్పు చెప్పేందుకు ఇంతకాలం తీసుకోలేదు. ప్రస్తుతం విచారణ జరుపుతున్న బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌లో ఒక సభ్యుణ్ణి నియమించడానికి కేంద్ర ప్రభుత్వం కొంత కాలం గడిపినా విచారణకు తీసుకొనే సమయం రికార్డు బ్రేక్ చేస్తుందేమో. గతంలో ఇదే ట్రిబ్యునల్ కృష్ణజలాల వివాద పరిష్కారానికి 2004లో నియమింపబడితే మధ్యంతర నివేదిక 2010లోనూ తుది నివేదిక 2013లో సమర్పించింది. అప్పట్లో కర్ణాటక, మహారాష్ట్ర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రాల మధ్య కృష్ణ జలాలను పంపిణీ చేసింది. ఇప్పుడు కేవలంరెండు రాష్ట్రాల మధ్య పంపిణీకి ఇన్నేళ్లు తీసుకోవడం ఒకింత ఆశ్చర్యమే. ప్రస్తుతం విచారణ జరుపుతున్న బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌కు రాష్ట్రవిభజనచట్టమే కరదీపిక. రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89మేరకు గడువు పొడిగించారు. సెక్షన్ 89 సబ్‌సెక్షన్ (ఎ) ప్రకారం 1956 అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం కింద నియమింపబడిన ట్రిబ్యునల్ తీర్పు అమలులో ఉంటే అది ప్రాజెక్టుల వారీగా నీళ్ల పంపకం చేయకుండా మిగులు నీళ్లు ఉంటే రెండు రాష్ట్రాల మధ్య పంపకం



చేయాలని, నీటి ఎద్దడిరోజుల్లో ప్రొటోకోల్ నిర్ణయించాలని మాత్రమే ట్రిబ్యునల్‌కు బాధ్యత అప్పగించారు. వాస్తవంలో ప్రస్తుతం బచావత్ అవార్డు అమలులో ఉంది. బచావత్ ట్రిబ్యునల్ ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు చేసి ఉంది. అంతేకాదు బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ గతంలో కృష్ణబేసిన్‌లో రెండవ ట్రిబ్యునల్‌గా (సుప్రీంకోర్టు స్టేతో నోటీఫై చేయబడలేదు) నీటి కేటాయింపులు చేసినప్పుడు బచావత్ ట్రిబ్యునల్ ప్రాజెక్టుల వారీగా చేసిన కేటాయింపుల జోలికి ఏమాత్రం పోలేదు. నికర మిగులు జలాలను లెక్కగట్టి, భాగస్వామ్య రాష్ట్రాలమధ్య పంపిణీ చేసింది. ప్రస్తుతం బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు ఆలస్యమయ్యే కొద్దీ రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అంతర్‌రాష్ట్ర జల వివాదాలు మరింత పీటముడి పడకతప్పదు. ప్రస్తుతం తెలంగాణ వాదన పక్కన బెడితే ట్రిబ్యునల్ తీర్పు వెలువడితే గోదావరి మిగులు జలాలను పోలవరం నీళ్లను కృష్ణడెల్టాతోపాటు సాగర్ కుడి కాలువకు తరలించి తద్వారా కృష్ణలో మిగిలే నికర జలాలను రాయలసీమ తదితర మెట్ట ప్రాంతాలకు అధికారయుతంగా తరలించుకొనే వెసులుబాటు ఆంధ్రప్రదేశ్‌కు ఉంటుంది. ఇప్పుడు కూడా గోదావరి బేసిన్ నుండి కృష్ణ బేసిన్‌కు తెలంగాణ నీటిని తరలించుతోంది. ఎపి అంశానికొస్తే కృష్ణ బేసిన్ నుండి మరొక బేసిన్‌కు నీళ్లు తరలించకూడదని గగ్గోలు పెడుతోంది. అదే బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు వచ్చిన తర్వాత ఎపి గోదావరి బేసిన్ నుండి కృష్ణబేసిన్‌కు, కృష్ణ బేసిన్ నుండి పెన్నా బేసిన్‌కు బేషుగ్గా నీటిని అధికారయుతంగా బదలీ చేయవచ్చు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణబేసిన్‌లో తమకు సరైన వాటా దక్కలేదని తెలంగాణ చేసే వాదనకు బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పుతో ఫుల్‌స్టాప్ పడవచ్చు. ఆంధ్రప్రదేశ్ ఒక బేసిన్ నుండి మరొక బేసిన్‌కు అధికారయుతంగా నీటిని తరలించేందుకు న్యాయపరమైన చిక్కులు తొలగిపోతాయి. కృష్ణడెల్టాకు పట్టిసీమ లేక పోలవరం నీళ్లు వస్తాయి కాబట్టి ఆ నీటిని తమకు కేటాయించాలని తెలంగాణ కోరుతోంది. వాస్తవంలో ఆ పరిధి ట్రిబ్యునల్‌కు లేదు. అయినా తీర్పు కోసం వేచి ఉండకతప్పదు. ట్రిబ్యునల్ తీర్పు రాకమునుపే ఇలాంటి కేటాయింపులు చేస్తే తెలంగాణ చేతికి ఆయుధం ఇచ్చిన వారమవుతాం. గతంలో కూడా బచావత్ ట్రిబ్యునల్‌ను 1969లో నియమించితే 1973కల్లా నివేదిక సమర్పించింది. అప్పట్లో బచావత్ ట్రిబ్యునల్‌నే గోదావరి ట్రిబ్యునల్‌గా నియమించినందున కృష్ణజలాల పంపిణీ బాధ్యత ముగియగానే గోదావరి జలాల వివాదాన్ని విచారణ చేపట్టి 1980 కల్లా తీర్పు వెలువరించింది. ఏదిఏమైనా ట్రిబ్యునల్‌లు తీర్పులు ఇవ్వడంలో కాలహరణం జరిగినా సర్వోన్నత న్యాయస్థానంలో నదీ జలాల కేసులు సత్వరం పరిష్కారం కాకున్నా అంతర్‌రాష్ట్ర జలవివాదాల్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల వివాదాలు ముదిరి పరిష్కార దశ దాటిపోతాయి. ఆంధ్రప్రదేశ్‌కుచెందిన నిత్య క్షామపీడిత ప్రాంతమైన రాయలసీమ కృష్ణజలాల వివాదంలో చిక్కుకొనగా ఉత్తరాంధ్రకు చెందిన జిల్లాలు ఒడిశా రాష్ట్ర పేచీలతో సతమతమవుతున్నాయి. వంశధార నదికి చెంది గతంలో జరిగిన ఒప్పందం మేరకు గొట్టా బ్యారేజీ నిర్మింపబడింది. చెరి యాభై టియంసిలు నీళ్లు పంచుకోవాలి. ఇప్పుడు ఎపి 30 టియంసిలు నీళ్లు కూడా వాడుకోవడం లేదు. పైగా ఒడిశా ఒక్క చుక్క వినియోగించుకోవడం లేదు. మరో నదికి నీటిని మళ్లించుతోంది. ఇందులోభాగంగా ఆంధ్రప్రదేశ్ వంశధార నాగావళి నదులు అనుసంధానం చేస్తే శ్రీకాకుళం వాసుల ఇక్కట్లు తప్పుతాయి. 2021లో వంశధార ట్రిబ్యునల్ తీర్పు కూడా ఇచ్చింది. వంశధార నాగావళి నదుల అనుసంధానం చేసుకోవచ్చుని నేరెడు బ్యారేజీ నిర్మించుకోవచ్చని చెప్పింది. అయితే ఒడిశా సుప్రీంకోర్టుకెక్కి వంశధార ట్రిబ్యునల్ తీర్పు నోటీఫై చేయకుండా స్టే తెచ్చింది. కొసమెరుపు ఏమంటే అటు ఉత్తరాంధ్ర ఒడిశాతో ఇటు రాయలసీమ తెలంగాణతో గల వివాదంలో చిక్కుకొని గొంతెండిపోతున్నా గుక్కెడు నీటి కోసం తపించవలసి వస్తోంది. బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు ఎంత ఆలస్యమైనా శ్రీశైలం జలాశయం దిగువ ప్రాంతాలకు వచ్చేనష్టం ఏమీ లేదు. ఎటొచ్చీ గోడ దెబ్బ చెంపదెబ్బ రెండూ రాయలసీమ వాసులకే తగులుతుంది. ●

# ప్రభుత్వ ఆరోగ్య సేవలు మెరుగుపడేనా?

దండంరాజు రాంచందర్ రావు

తెలంగాణ రాష్ట్రం దేశంలో అత్యుత్తమ వైద్యసేవలందిస్తూ గొప్ప ప్రగతిని సాధించింది. పేద ప్రజలకు ఉత్తమమైన వైద్యసేవలందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో మూడోస్థానంలో నిలిచిందని నీతి ఆయోగ్ పేర్కొన్నది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి వల్ల 2014 సంవత్సరంలో 92గా ఉన్న మాతృమరణాల రేటు 2022 నాటికి గణనీయంగా తగ్గి 43కు చేరింది. ఈరోజు దేశంలో అతి తక్కువ మాతృమరణాలు జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ మూడోస్థానంలో ఉన్నది. ప్రతి లక్ష జనాభాకు సగటున 19 ఎంబిబిఎస్ సీట్లతో వైద్యవిద్యలో తెలంగాణ ప్రప్రథమ స్థానంలోఉన్నది. అదే విధంగా మెడికల్ పీజీ సీట్లలో ప్రతి లక్ష జనాభాకు 7 సీట్లతో దేశంలో రెండో స్థానంలో ఉన్నది. రాష్ట్రం ఏర్పడినప్పుడు కేవలం 1400 ఆక్సిజన్ బెడ్‌లు ఉండేవి. వాటి సంఖ్యను ఇరవై రెట్లుపెంచి 27,966 బెడ్‌లకు పెంచడం జరిగింది. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని ఆర్యోక్తి. చూపు తగ్గితే జీవితం మసకబారిపోతుంది. రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్నవారి కష్టాలు తీర్చడం కోసం ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని అమలు చేస్తున్నది. మొదటి దశ విజయ స్ఫూర్తితో రెండవ దశ కంటివెలుగు నేత్రవైద్యం నిరాటంకంగా కొనసాగింది. కంటిచూపు సమస్యల నివారణ కోసం రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున ఉచితకంటి పరీక్షలు జరిపి కళ్లద్దాలను సైతం అందిస్తున్న కంటి వెలుగు పథకం దేశానికి మార్గదర్శకంగా నిలిచింది. 2018లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన తెలంగాణ ప్రభుత్వం ఒక కోటి 54 లక్షల మందికి పరీక్షలు నిర్వహించి, 40 లక్షలకుపైగా కళ్లద్దాలను పంపిణీ చేసిరికార్డు సృష్టించింది. ఈ కంటి వెలుగు కార్యక్రమం చూసి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌సింగ్‌మాన్ తమతమ రాష్ట్రాల్లోనూ కంటివెలుగును అమలు చేస్తామని ప్రకటించడం గర్వకారణం. తెలంగాణ ప్రభుత్వం వరంగల్‌నగరంలో అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలతో హెల్త్‌సిటీ నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా 1100 కోట్ల ఖర్చుతో రెండువేల బెడ్ల సామర్థ్యంతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే దీన్ని పూర్తి చేసి ప్రారంభించాలని ప్రభుత్వం బలమైన సంకల్పంతో ఉంది. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలని, అందుకు తగిన స్థాయిలో భవనాలు, వసతులుఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలకు వైద్యవిద్యను చేరువచేస్తూ వైద్య సేవలను మరింత విస్తృత పరిచేందుకు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయడం జరిగింది. సమైక్యపాలనలో తెలంగాణ ప్రాంతంలో కేవలం మూడే మెడికల్ కాలేజీలు ఉండేవి. రాష్ట్రంలో వైద్యసేవలను మరింత విస్తరించాలని పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో పెద్దఎత్తున సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లను నిర్మిస్తున్నది. రాజధాని నగరం హైదరాబాద్ నలువైపులా గచ్చిబౌలి, ఎల్బీనగర్, అల్వాల్, సనత్‌నగర్ ప్రాంతాల్లో ప్రభుత్వం భారీఎత్తున సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రుల నిర్మాణం చేపట్టింది. వీటి నిర్మాణంలో 4,200 పడకలు అందుబాటులోకి వస్తాయి. వీటితోపాటు నిమ్స్‌లో మరో రెండువేల పడకలు కోసం అదనంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీవలనే శంకుస్థాపన చేశారు. ఉమ్మడిరాష్ట్రంలో తెలంగాణలో కేవలం మూడంటే మూడే డయాలసిస్ సెంటర్లు ఉండేవి. తెలంగాణ ప్రభుత్వం పేషంట్లు పడుతున్న బాధలను గుర్తించి 104 డయాలసిస్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చింది. కెసిఆర్ ఉదారహృదయంతో డయాలసిస్ పేషంట్లకు ఆసరా పింఛన్లు సైతం అందిస్తుండడంతో వారికెంతో ఊరట లభించింది. వీరికి ఉచిత బస్‌పాస్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. గర్భం ధరించిన దశలో రెక్కాడితే కానీ డొక్కాడని నిత్యంకష్టపడే మహిళలు కోల్పోయే ఆదాయాన్ని ప్రభుత్వమే అందించి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో కెసిఆర్ కిట్‌పథకం ప్రారంభించినారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మహిళలు సురక్షితంగా ప్రసవించాలనే లక్ష్యంకూడా ఈ పథకంలో ఒక భాగం. కెసిఆర్ కిట్‌లో తల్లీబిడ్డలకు ఉపయోగపడే 16 వస్తువులతో కూడిన ప్రత్యేక కిట్‌ను ప్రభుత్వం అందిస్తున్నది. కెసిఆర్ కిట్‌పథకం అమలుతోపాటు ఎంసిహెచ్ హాస్పిటళ్లను బలోపేతం చేయడంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యరెట్టింపు అయి 61 శాతానికి పెరిగింది. గర్భవతులలో పోషకాహారలోపం తలెత్తకుండా ఉండేందుకు న్యూట్రిషన్ కిట్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. గర్భిణుల్లో రక్తహీనత సమస్య అధికంగా ఉన్న ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జోగులాంబ గద్వాల, కొమురం బీమ్ ఆసిఫాబాద్, ములుగు, నాగర్‌కర్నూలు, వికారాబాద్‌లలో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ●

# తెలంగాణలో బిజెపికి భవిష్యత్ ఉందా?

డాక్టర్ కోలాహాలం రామ్‌కిశోర్

ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలను బట్టి ఇప్పుడు తెలంగాణలో బిజెపిలో నాయకుల మధ్య ఆధిపత్య పోరు మొదలైంది. బిజెపిలో ప్రధానంగా మూడు వర్గాల వారు ఉన్నారు. మొదటి వర్గంలో ఆర్‌ఎస్‌ఎస్ మూలాలు ఉండి, మొదటి నుండి బిజెపి నియమావళికి కట్టుబడ్డ కిషన్‌రెడ్డి, కె.లక్ష్మణ్, రామచందర్‌రావు, అరవింద్, రాజాసింగ్ వంటి నాయకులు ఉన్నారు. రెండవ వర్గంలో ఇతర పార్టీల నుండి వచ్చి చేరిన వారు. వారిలో ప్రముఖులు విజయశాంతి, రఘునందనరావ్ మొదలైనవారు ఉన్నారు. ఇక మూడవ వర్గంలో డి.కె అరుణ, ఈటెల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మొదలైన నాయకులు ఉన్నారు. రెండవ వర్గం, మూడవ వర్గాల నుండి వచ్చిన నాయకులను ఆర్‌ఎస్‌ఎస్‌లో బిజెపిలో ఉన్న అంతర్గత కఠినమైన క్రమశిక్షణ, వారికి లేదు. వారుకేవలం కెసిఆర్‌తో వ్యక్తిగతంగా ఏర్పడిన విభేదాల కారణంగా కెసిర్‌పై వ్యక్తిగత కక్షతో ఆయనను ఎలాగైనా గద్దె దింపాలన్నది వారి ఏకైక లక్ష్యం. పనిలో పనిగా తమకు బిజెపిలో ఏదైన తమ హోదాకు అనుభవానికి, గౌరవానికి తగిన గుర్తింపునిస్తూ పదవులు దక్కాలని వారు ఆశిస్తున్నారు. ఇలాంటి డిమాండులు చేసేవారంటే బిజెపి పార్టీకి గిట్టదు. కానీ కెసిఆర్‌ను తెలంగాణలో బలహీనపరచడానికి వారిని పార్టీలో కలుపుకుంది బిజెపి. బిజెపిలో చేరిన వారు 'వ్రతం చెడి' వచ్చినందుకు, తమకు తగిన ఫలితం దక్కాలిగా? కానీ బిజెపి కేంద్ర నాయకత్వం వారిపట్ల ఉదాసీనంగా ఉంది. దానితో తమకు తగిన గుర్తింపు, పదవులు, హోదా దక్కకపోవడంతో వారు తీవ్ర నిరాశకు లోనైనారు. లోలోపల రగిలిపోతున్నారు. కాంగ్రెస్ పార్టీలోవలె ఏదిపడితే అది మీడియా ముందు మాట్లాడటానికి బిజెపిలో అనుమతి, స్వేచ్ఛ ఉండదు. పైగా తాము రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కంటే సమర్థులం అనే నమ్మకం వారికి ఉంది. పైగా బండి సంజయ్ మాటతీరు, తమను లక్ష్యపెట్టని వ్యవహారశైలి, వారికి నచ్చడం లేదు. పైగా 'మునుగోడు' ఉప ఎన్నికల్లో పార్టీ ఓడిపోవడంతో రాష్ట్ర అధ్యక్షుడిగా బండిసంజయ్‌ని దించాలనే గూడుపుఠాని రహస్య సమావేశాలు అసంతృప్తులు నిర్వహించారు. పైకి తామంతా ఒక్కటే అని చెబుతున్నా వివిధ సందర్భాల్లో వారు మీడియా ముందు వ్యక్తపరిచిన, భావాలు నిజాలు తెలుపుతున్నాయి. వాస్తవానికి బిఆర్‌యస్‌పై వ్యతిరేకతతోపాటు రఘునందన్‌రావు, ఈటెల రాజేందర్ వ్యక్తిగత పలుకుబడితో వారు ఉప ఎన్నికలలోగెలిచారు. బిజెపి పార్టీకి ప్రజల్లో ఉన్న బలం మీద కాదు. బిఆర్‌యస్‌లో రెండవ స్థానంలో కొనసాగిన ఈటెల రాజేందర్‌కు తగిన గౌరవం



పార్టీలో దక్కలేదు. పైగా తన బద్ధశత్రువు కెసిఆర్‌పై ఆయన కుటుంబంపై అవినీతి ఆరోపణలు ఉన్నా వారిపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఊరికే కెసిఆర్‌నూ, కవితలను జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారు అంతే. రాజేందర్ సూచనలను, సలహాలను కేంద్ర నాయకత్వం పట్టించుకోవడం లేదు. ఇక రఘునందనరావు, విజయశాంతి విషయానికివస్తే వారికి ప్రజల్లో బాగా పలుకుబడి ఉన్న నేతలు. కానీ వాళ్ల శక్తి సామర్థ్యాలను పార్టీ సక్రమంగా వినియోగించుకోవడం లేదు. పార్టీ కీలక సమావేశాల్లో ప్రసంగించే అవకాశం ఇవ్వడం లేదు. బహిరంగ సభల్లో జనాన్ని రంజింప చేయగలరు. ప్రజలను సమ్మోహనపరచగలరని పేరుపడ్డ మంచి వాగ్ధాటి ఉన్న వక్తలు వారు. అయినా వారిని స్టేజిపైకి కూడా ఆహ్వానించడం లేదు. ఒకవేళ పిలిచినా ప్రసంగించే అవకాశం రావడం లేదు. కనీసం రఘునందన రావుకు అసెంబ్లీలో ఫ్లోర్ లీడరు పదవి కూడా ఇవ్వలేదు. దీంతో వారు లోలోపల అసంతృప్తి అవమానంతో కుమిలిపోతున్నారు. అలాగే కాంగ్రెస్‌లో సీనియర్ నాయకురాలు, మాజీమంత్రి అయిన డికె అరుణకు కూడా రాష్ట్రంలో కీలకపదవి ఏమీదక్కలేదు. ఏదో నామమాత్రపు జాతీయ ఉపాధ్యక్ష పదవి ఇచ్చారు. దీనికితోడు కర్ణాటక రాష్ట్రంలో బిజెపి ఘోరంగా ఓడిపోవడంతో రాష్ట్రంలో పార్టీపై తీవ్ర అపనమ్మకం ఏర్పడింది. ఇతర పార్టీల నుండి కొత్త చేరికలు లేకపోగా, రాబోయే ఎన్నికల్లో తమ భవిష్యత్తు ఏమిటనే బెంగ వారిలో కలిగింది. ఏదో రోజు వారు కాంగ్రెస్ వైపో లేదా బిఆర్‌యస్‌వైపో గోడదూకే అవకాశం ఉంది. రఘునందన్ రావు, ఈటెల రాజేందర్ ఉపఎన్నికలలో గెలవడం, జిహెచ్‌యంసి ఎన్నికలలో కొన్ని సీట్లు గెలుచుకున్నంత మాత్రాన, తెలంగాణలో అధికారంలోకి రాగలం అని అనుకోవడం సత్యదూరమే. విశ్లేషకుల అంచనా ప్రకారం కాంగ్రెస్, బిజెపికి రెండు, మూడవ స్థానాలు దక్కవచ్చునని అనుకుంటున్నారు. బిఆర్‌యస్‌కు గతంలో కంటే ఓట్లశాతం, సీట్లు తగ్గినా తిరిగి అధికారంలోకి వస్తుందని మీడియాసమావేశాల్లో బిజెపి నాయకులు ముఖ్యంగా గడ్కరీ, ఈటెల రాజేందర్ మాటల్లో చూడవచ్చు. రాహుల్ గాంధీకి ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో మంచి స్వాగతం లభించింది. పార్టీకితిరిగి పునర్జీవం వచ్చేఅవకాశం ఉందని ప్రజలు అనుకుంటున్నారు. రేవంత్‌రెడ్డి మంచి ఊపుమీద ఉన్నారు. ఇటీవల తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బిఆర్‌యస్ తన ప్రభుత్వం నిర్మించిన అనేకప్రభుత్వ కట్టడాలు, పాలనా విధానం, వివిధ సంక్షేమ పథకాలపై పెట్టిన ఖర్చు, జరిగిన అభివృద్ధిపై గణాంకాలతో సహా ప్రజలకు వివరించింది. దాదాపు జూన్ 2 నుండి 22 వరకు ప్రతిరోజూ అనేక బహిరంగ సభలు ఏర్పాటు చేసింది. కెసిఆర్, కెటిఆర్‌లు అనేక బహిరంగసభల్లో ప్రజలకు తాము ఏమీచేసామో వివరించారు. లక్షల్లో ప్రజలు జాతరలా తరలివచ్చారు. ప్రతి సమావేశం ఓఎన్నికల ప్రచార సభలాతలపించింది. వేచిచూద్దాం. ఫలితాలు ఎలాఉంటాయో. ప్రజలు ఎవరికి పట్టం కడతారో. ●

# ఓపెన్ బుక్ పద్ధతిలో పరీక్షా విధానం!

≫సిఎం జగన్ స్పష్టం చేసారు. తాడేపల్లి కార్యాలయంలో విద్యాశాఖ అధికారులు, విశ్వవిద్యాలయాల ఉప సంచాలకులతో ఉన్నత విద్యలో సంస్కరణలపై ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు. బోధన, నైపుణ్యాభివృద్ధి, ఎమర్జింగ్ టెక్నాలజీస్ అనుసంధానంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మనం ఉన్నత విద్యారంగంలో మార్పులను తీసుకుని రావడం వలన విద్యార్థి మారుతున్న శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సంసిద్ధుడవుతారన్నారు. ఏఐ, వర్చువల్ రియాల్టీ, అగ్‌మెంటేషన్ రియాల్టీలపై మనం దృష్టి పెట్టాలన్నారు. ఈ విద్యార్థులు నూతన ఆలోచనా విధానాలకు అనుగుణంగా, నూతన ఆవిష్కరణలు చేసే విధంగా వారి విద్యాబోధన, విధానాలుండాలన్నారు. ఆయా రంగాల్లో సృజనాత్మక ఆలోచన విధానాలతో నూతన ఆవిష్కరణలను సృష్టించే దిశలో విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. ఇది అత్యంత అవసరమన్నారు. ఇప్పటికే మన విద్యార్థులపై అంతర్జాతీయ స్థాయిలో దృష్టి ఉందన్నారు. మనం పాఠశాలల స్థాయి నుంచే ప్రపంచస్థాయిలో విద్యను అందిస్తున్నామన్నారు. అంతర్జాతీయ పరీక్షా విధానంలోనే అనుహ్యంగా మార్పులు ఉంటాయన్నారు. అంతర్జాతీయ స్థాయి పరీక్షా విధానాలను మనం మన విద్యావ్యవస్థలో తీసుకుని రావాలన్నారు. ఇప్పుడు ప్రపంచ విద్యారంగంలో పోటీని సృష్టించే దిశలో మన విద్యావిధానంలో మార్పు రావాలన్నారు. విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లు తమ యూనివర్శిటీకే పరిమితం కాకుండా ఇతర వర్శిటీలతో తరచు అనుసంధానం కావాలన్నారు. సాంకేతిక విద్యలో వస్తున్న మార్పులు ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. కొత్త కోర్సులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు., కోర్సుల విషయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వర్చువల్‌గా విద్యను అందించే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. కృతిమ మేధోవిధానంపై మనం తీసుకుంటున్న విధానాలు ఇతరులకు ఆదర్శంగా ఉండాలన్నారు. మనం పరీక్షా విధానంలో తీసుకునే మార్పుల్లో కచ్చితంగా ఓపెన్ బుక్ విధానంలో పరీక్షలు అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. జాతీయ విద్యావిధానంలో కావాల్సిన కోర్సుల, లెర్నింగ్ ఆప్షన్లపై చర్చించాలన్నారు. గ్లోబల్‌గా ఎడ్యుకేషన్ మాప్‌లో ఏపీ ఉండాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించాలన్నారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధి జరగాలని, అందుకు విధానంలో మార్పులు కావాలన్నారు. విద్యావ్యవస్థలో వ్యవసాయరంగంలో లోయర్, హయ్యర్ ఎడ్యుకేషన్‌లో టెక్నాలజీని వినియోగించి మార్పులు తీసుకుని రావాలన్నారు, అంతర్జాతీయ స్థాయిలో విద్యాసంస్థలతో ఎంవోయూలు పెంచుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు. అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన విద్యావిధానం తీసుకుని రావాలని సీఎం జగన్ కోరారు. వైద్య విద్యలో కృతిమ మేధో సంపత్తి ద్వారా మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు. వైద్య విధానంలో తీసుకుని వచ్చే మార్పులు రోగులకు ఆధునాతన పద్ధతుల్లో మెరుగైన వైద్యం అందించేలా వైద్యవిద్యార్థులకు విద్యాబోధన అందించాలని సిఎం జగన్ ఆదేశించారు, మన విద్యార్థులు క్రియేటర్లుగా ఉండాలన్నారు. అంతే తప్పించి ఫాలోవర్లుగా ఉండకూడదన్నారు. ఉన్నత విద్యలో నాలెడ్జి క్రియేటర్లుగా ఉండాలని సిఎం జగన్ సూచించారు. రానున్న రోజుల్లో పరీక్షా విధానంలో సమూలరీతిలో మార్పులు తీసుకుని వచ్చే అవకాశం ఉందన్నారు. ఉన్నత విద్యా వ్యవస్థలో మన ఆలోచనా విధానంలో ఎటువంటి మార్పులుండాలనే అంశంపై ఆయా విశ్వవిద్యాలయాల ఉప సంచాలకులతో సీఎం జగన్ ముఖాముఖిగా అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ స్థాయిలో మన విశ్వవిద్యాలయాలు టాప్ టెన్‌లో ఉండే విధంగా ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై వారి నుంచి సూచనలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ఇప్పటి విశ్వవిద్యాలయాల పరిస్థితులపై ఆలోచన చేయాలన్నారు. మనం ఎలా ఉన్నత విద్యా ప్రమాణాలు సాధించాలనే విషయంపై అవగాహన అవసరమన్నారు. ఉన్నత విద్యాలయాలను విద్యార్థి బయటకు రాగానే ఉపాధి లభించేదిశలో మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీటంటిన్నింటిని కార్యచరణలో సఫలం చేయాలన్నారు. మనం అందుకే ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యను పూర్వ ప్రాథమిక విద్యా స్థాయి నుంచి అందిస్తున్న అంశాన్ని గమనించాలన్నారు. ప్రతి ప్రణాళికయుతంగా ఉండాలన్నారు. విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ విద్యావిధానంలో మన ప్రభుత్వం సిఎం జగన్ నేతృత్వంలో తీసుకుని వస్తున్న మార్పులను ఇతర రాష్ట్రాలు ఆసక్తిగా చూస్తున్నాయన్నారు. పేద వర్గాలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారు జాతీయ అంతర్జాతీయ రంగాల్లో ఉన్న పోటీని తట్టుకునే దిశలో తీర్చిదిద్దాలన్నదే సీఎం జగన్ లక్ష్యమన్నారు. సీఎం జగన్ ఆదేశాలు, ఆలోచనలకు అనుగుణంగా పాఠశాలలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో తీసుకు వచ్చిన మార్పులు అనుహ్య ఫలితాలను సాధించాయన్నారు. ఇంటర్ విద్యలోను ప్రభుత్వ సంస్థలు మంచి ఫలితాలను చూసామన్నారు. ఈ ఫలితాలను ఉన్నత విద్యస్థాయిలో సాధించాలన్నారు. ఉన్నత విద్యారంగంలో భోదన, బోధనేతర సిబ్బందిని పూర్తి స్థాయిలో భర్తీ చేస్తున్నామన్నారు. విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, ఆంధ్రా విశ్వవిద్యాలయం వైఎస్ చాన్సలర్లు ప్రసాదరెడ్డి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విసి విష్ణువర్ధన్‌రెడ్డి, పద్మావతి విశ్వవిద్యాలయం విసి ఆచార్య భారతీ, వైఎస్సార్ వైద్యఆరోగ్య విశ్వవిద్యాలయం విసి బాబ్జి, జెఎన్టీయూ విశ్వవిద్యాలయం వీసీ ప్రసాదరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు

**సీతారామపురం(నెల్లూరు) జులై 13 ప్రభాతవార్త:** ఏపి ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా ప్రతాప్‌రెడ్డి గురువారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సీతారామపురం మండలంలో విస్తృతంగా పర్యటించారు. సీతారామపురంలోని బెస్తాపాళెం, కోటవీధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాధమిక పాఠశాలలను, బిసి బాలుర వసతిగృహం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రేషన్‌షాపు తనిఖీచేశారు. రేషన్ అందించే వాహనాన్ని తనీః చేశారు. అదే విధంగా గుండుపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాలను ,సీతారామపురం ఎస్‌సి కాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులకు వండిన భోజనాలను పరిశీలించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలులోపాలు ఉన్న పాఠశాలలోని సిబ్బందికి ఆదేశాలు, సూచనలు చేశారు. మరికొన్ని చోట్ల సిబ్బంది ప్రవర్తన సరిచేసుకోవాలని హెచ్చరించారు. విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అనేక పథకాలను ప్రవేశపెట్టి నిధులను కేటాయిస్తుందని, వంటలలో ఎటువంటి నాణ్యత లోపం కన్పించినా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రికార్డులు సరిగాలేని విధినిర్వహణలో అలసత్వం వహించిన పలువురికి మెమోలు జారిచేయాలని అధికారులను ఆదేశించారు. రేషన్ సరుకులలో బియ్యం తప్ప మిగిలినవి ఏమి రావడంలేదని పలువురు ఆయనకు ఫిర్యాదు చేశారు. మరి కొంతమంది ప్రజలు వారివారి పరిధిలోని సమస్యలను ఆయనకు తెలిపారు.

## మా విద్యావ్యవస్థపై ఎపి మంత్రికి మాట్లాడే హక్కు లేదు

- ఎపి విద్యామంత్రి బొత్స తీరుపై మంత్రి సబితారెడ్డి ధ్వజం




**కందుకూరు, జులై 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర విద్యావ్యవస్థపైన ఎపి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడిన తీరు అక్షేపణీయమని, బాధ్యతారహితమని విద్యామంత్రి పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఎపి మంత్రి బొత్స మాటలను ఖండిస్తూ గురువారం కందుకూరు మండలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డా అనితాహరినాథ్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. సమైక్య రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన బొత్స సత్యనారాయణ అవగాహనతో మాట్లాడాలన్నారు. తెలంగాణ విడిపోగానే ఆయన అఫ్టాల్ అని పేర్కొనడం అవివేకమన్నారు. తెలంగాణ విద్యా వ్యవస్థ పట్ల ఎపి విద్యాశాఖ మంత్రిగా ఉండి అవాకులు, చెవాకులు మాట్లాడడం బాధాకరమన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తరువాత కూడ విషం చిమ్మడమే కాకుండా అభివృద్ధిని చూసి ఒర్వలేకపోవడం దుర్మార మన్నారు. తెలంగాణతో ఏ విషయంలోనూ ఎపి పోటీ పడలేదన్నారు. మీ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్రంపైన పడి ఏడుస్తూ అక్కడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. మీ చదువులు బాగుంటే ఈ యేడాది మీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గిందన్నారు. మా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎందుకు పెరిగిందని ప్రశ్నించారు. ప్రతి యేడాది రూ 2500 కోట్లను గురుకులాల కోసం ఖర్చు చేస్తున్నామని గురుకులాల్లో ప్రతి విద్యార్థిపైన యేడాదికి రూ లక్షా ఇరువై వేల రూపాయలు ఖర్చు చేస్తున్నామని మంత్రి ఐబిత పేర్కొన్నారు. టిఎస్‌పిఎస్‌సిలో జరిగిన స్కాంలో నిందితులను పట్టుకున్నామని, వారిని శిక్షి స్తామని అన్నారు. ఉపాధ్యాయుల బదలీ విషయంలో తెలంగాణ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి జంగారెడ్డి. ఎఎంసి చైర్మన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డి చంద్రశేఖర్, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మన్నె జయేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీల ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల

### విజయవాడలో జాబితాను విడుదల చేసిన మంత్రి బొత్స

**విజయవాడ, జూలై 13, ప్రబాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రాజీవ్‌గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర వ్వహించిన నాలుగు ట్రిపుల్ ఐటీలకు ఎంపికై అభ్యర్థుల జాబితాను గురువారం విజయవాడలోని ఓ హోటల్ సభా మందిరంలో మంత్రి బొత్స సత్యనారాయణ విడుదల చేసారు. మొత్తం నాలుగు ట్రిపుల్ ఐటీలకు 4400మంది విద్యార్థులు ఎంపికైనట్లు మంత్రి బొత్స ఈ సందర్భంగా తెలిపారు. వీరిలో టాప్-20లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే నిలిచారన్నారు. 2023-24 విద్యా సంవత్సరం ప్రవేశాలకు రాష్ట్ర వ్యాప్తంగా 38,355 మంది దరఖాస్తు చేసుకున్నారి వివరించారు. రాష్ట్రంలని నాలుగు ట్రిపుల్ ఐటి విద్యాసంస్థలైన నూజివీడు, ఆర్‌కె వ్యాలీ(ఈడుపులపాయ), ఒంగోలు, శ్రీకాకుళం క్యాంపస్‌లలో మొత్తం సీట్లు భర్తీ చేసామన్నారు. వీటికి భారీ స్పందన వచ్చిందన్నారు. మెరిట్ ప్రకాంం చూస్తే 10వ తరగతిలో 599 మార్కులు వచ్చిన విద్యార్థి ట్రిపుల్ ఐటీలో మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడం గర్వకారణమన్నారు. ట్రిపుల్ ఐటీల్లో పీజీ, పీహెచ్‌డీ కోర్సులు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం సంచాలకులు కెసిరెడ్డి, వీసీ ఎం. విజయకుమార్, ప్రొపెసర్లు సంధ్యారాణి, జయరామిరెడ్డి, జగదీశ్వరరావు, గోపాలరాజు, జీవీఆర్ శ్రీనివాసరావు, ఆర్‌జెకెటి ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.





## భారతదేశం శక్తివంతమైన దేశంగా ఎదగాలి

### - తిరుమలలో కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ

**తిరుమల, జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశం సుసంపన్న, శక్తివంతమైన దేశంగా అవతరించాలని కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు కేంద్ర రోడ్డురవాణా రహదారులశాఖలమంత్రి నితిన్‌గడ్కరీ తెలిపారు. నా దేశ ప్రజలకు సేవచేయడానికి నాకు మరింత శక్తిని ప్రసాదించాలని వేడుకున్నానన్నారు. దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరినట్లు చెప్పారు. దేవదేవుని ఆశీస్సులతో దేశం త్వరలో అతిపెద్ద శక్తివంతమైన దేశంగా అవిర్భవిస్తుందని ఆయన తెలిపారు. రెండురోజుల తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా గురువారం వేకువజామున కుటుంబసభ్యులతో కలసి కేంద్రమంత్రి గడ్కరీ తిరుమలేశుని ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్ అర్చకులు స్వాగతం పలికారు. తొలుత ఆలయంలోపల ధ్వజస్తంభం మొక్కి అనంతరం వేకువజామున వెంకన్న తోమాలసేవలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి కేంద్రమంత్రికి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. డ్రైఫ్లవర్స్‌తో రూపొందించిన శ్రీవారి చిత్రపటాన్ని బహుకరించారు.

## మోతె శోభన్‌రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి

### తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ డిమాండ్

**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** రెండు దశాబ్దాలుగా కెసిఆర్ వెంటనే నడుస్తున్న తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ (టిటియూసి) వ్యవస్థాపక అధ్యక్షుడు ఉద్యమ నేత మోతె శోభన్‌రెడ్డికి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని ట్రేడ్‌యూనియన్ సెల్ కార్మికనేతలు, కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నాను నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ జూపల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు పంజాల సురేష్‌గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ పవన్‌కళ్యాణ్ తదితరులు మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తార్నాకలో టిఆర్ఎస్ తొలిజెండా ఎగురవేసి వేలాదిమందితో అనాడే సభ నిర్వహించిన వ్యక్తి శోభన్‌రెడ్డి అనిగుర్తుచేశారు. గత 23ఏళ్లుగా పార్టీ బలోపేతం కోసమే పనిచేశారని ఏనాడు పదవులు ఆశించలేదన్నారు.

## అన్ని పార్టీలు సెటిలర్లకు 40 సీట్లు కేటాయించాలి

### మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన

**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సెటిలర్లకు 40 అసెంబ్లీ స్థానాలు, ఉపముఖ్యమంత్రి పదవి కేటాయించాలని తెలంగాణ సెటిలర్స్ ఫోరం కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన పోరాటానికి పూర్తిగా మద్దతు తెలపడమే కాకుండా, సెటిలర్లు కూడా ఉద్యమంలో టిజేఏసీతో కలిసి పోరాడారన్నారు. తమ మూలాలు సీమాంధ్ర, ఇతర రాష్ట్రాలకు చెందినప్పటికీ తెలంగాణ సంస్కృతి ,సంప్రదాయాలతో మమేకమయ్యా మన్నారు. రాష్ట్రంలో సుమారు కోటివరకు సెటిలర్ల జనాభా ఉంటుందని, కానీ తమకు రాజకీయ ప్రయోజనాలు అందడం లేదన్నారు.

రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాల్లో 59నియోజకవర్గాలల్లో గెలుపోటములను శాసించే స్థాయిలో ఉన్నామని అందుకే సెటిలర్లకు 40సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈవిషయంపై త్వరలోనే అన్ని రాజకీయ పార్టీల రాష్ట్ర అధ్యక్షులను కలిసి వినతిపత్రాలు అందజేస్తామని ఆమె పేర్కొన్నారు.




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రసూన

## ఎమ్మెల్యే టికెట్లు అడుగుతుంటే.. రాయితీలు ఇస్తారా?

### 15న జరిగే 'బిసిల రాజకీయ ప్లీనరీ' విజయవంతం చేయాలి : జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** బిసిలకు యాభైశాతం టికెట్లు కేటాయించాలని తాము డిమాండ్ చేస్తుంటే గొర్లు, బర్రెలు, రాయితీలు ఇస్తామని అన్ని అపార్టీలు బిసిలను మోసం చేస్తున్నామని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరో నాలుగు నెలల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలు రాజకీయంగా అనుసరించాల్సిన విధానంపై చర్చించి ,భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడానికి ఈనెల 15న ఎల్బీనగర్‌లోని కెబిఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించే"బిసిల రాజకీయ ప్లీనరీ"ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిలకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం టికెట్లు ఇస్తామని చెప్పకుండా రాయితీలు, సంక్షేమ పథకాలతో బిసి డిక్లరేషన్ పేరుతో అన్ని ప్రధాన పార్టీలు బిసిలను మోసం చేయాలని చూస్తున్నాయన్నారు. బిసిలను మోసం చేసే పార్టీలను ఎండగట్టి వచ్చే ఎన్నికల్లో వారిని ఓడించడానికి అలాగే బిసిలలో రాజకీయ చైతన్యం రగిలించడానికి ఈప్లీనరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్లీనరీలో విస్తృతంగా చర్చించి అవసరమైతే బిసిలకు కూడా ఒక రాజకీయ వేదికను ఏర్పాటు చేయడానికి ప్రణాళిక రూపొందిస్తామన్నారు. పార్టీలకు అంతీతంగా ఈ ప్లీనరీలో వేలాదిమంది పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మీడియాపై హీరో మోహన్‌బాబు చిందులు

### లోగోలు లాక్కోండంటూ బౌన్సర్లకు ఆదేశం

**షాద్‌నగర్, జులై 13, ప్రభాతవార్త :** సినీహీరో మంచు మోహన్‌బాబు షాద్‌నగర్ మీడియాపై కాసేపు చిందులు తొక్కారు. ఓ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో ఆయన గురువారం స్థానిక సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చారు. అయితే మోహన్‌బాబు వచ్చిన విషయాన్ని తెలుసుకున్న స్థానిక మీడియా ప్రతినిధులు కొందరు కవరేజ్‌కు వెళ్లారు. మీడియాను చూడగానే మోహన్‌బాబు చిందులు తొక్కారు. ఆ లోగోలు లాక్కొండయ్యా అంటూ తన బౌన్సర్లకు సూచించారు. మీడియా ప్రతినిధులకు బుద్ది లేదా...? అంటూ తన నోటికి పని చెప్పారు. సీనియర్ నటుడైన మోహన్ బాబు తన ఆస్తికి సంబంధించిన వీలునామా కోసం వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ఈ వ్యవహారం మీడియా దృష్టి పడకుండా ఆయన వ్యవహరించడంతో అక్కడ ఉన్న వారు ఏ జరుగుతుందోనని చూస్తు ఉండిపోయారు. మీడియాపై చిందులు తొక్కిన వ్యవహారం బౌన్సర్లు అత్యుత్సాహం ప్రదర్శించిన తీరు రాద్ధాంతం అయింది.



మీడియాపై చిందులు తొక్కుతున్న సినీ హీరో మోహన్‌బాబు

## హిమాన్షును చూసి కెసిఆర్, కెటిఆర్ నేర్చుకోవాలి

- 45 రోజుల్లో టెట్ పరీక్షలు జరపకుంటే ప్రగతిభవన్ ముట్టడి
- రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి విషయంలో సిఎం కెసిఆర్ మనవడు హిమాన్షును చూసి సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ నేర్చుకోవాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. 45 రోజుల్లోగా ప్రభుత్వం పాఠశాలల్లో టీచర్ పోస్టులు భర్తీ చేయాలని లేదా లక్షలాదిమంది నిరుద్యోగులతో ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. టెట్ పరీక్షలు 45 రోజుల్లోగా పూర్తిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయడానికి నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం వందలాది మంది నిరుద్యోగ ఉపాధ్యా యులు విద్యాశాఖ కమిషనర్ కార్యాలయా న్ని ముట్టడించారు. తెలంగాణ నిరుద్యోగ జెఎసి ఇచ్చిన పిలుపు మేరకు వివిధ జిల్లాల నుంచి వచ్చిన వందలాది మంది నిరుద్యోగులు ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జెఎసి చైర్మన్ నీల వెంకటేష్, జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ నాయకత్వం వహించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో 24 వేల డిఎస్సీ టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, ఎయిడెడ్ పాఠశాలల్లో 4,900, ఆదర్శ పాఠశాలల్లో 2 వేలు, కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో 1500 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇవిగాక ప్రభుత్వ పాఠశాలో 4 కంప్యూటర్ టీచర్ పోస్టులు, 10 వేలు పిఇటి పోస్టులు, 5 వేలు ఆర్ ట్, క్రాఫ్ట్, డ్రాయింగ్ పోస్టులు, 3 వేలు లైబ్రేరియన్ పోస్టులు, 4 వేలు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 10 వేలు అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. ఈ పెద్ద ఎత్తున పోస్టులు ఖాళీగా ఉంటే ప్రభుత్వం భర్తీ చేయకుండా ఇటు విద్యార్థుల భవిష్యత్తు, అటు నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతున్న దని ఆర్.కృష్ణయ్య ధ్వజమెత్తారు. ప్రజా ప్రతినిధులు, రాజకీయ నేతలు తమ పిల్లలను కార్పోరేట్, ప్రైవేటు విద్యా సంస్థలలో చదివించుకుంటూ, నిరుపేదలైన బిసి, ఎస్సీ, ఎస్టీ కుటుంబాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లను నియమించ కుండా, వారి అభివృద్ధికి అడ్డు తగులు తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ నీరుగార్చు తున్నదని, కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలను ప్రోత్స హిస్తున్నదని అగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం 44 వేల టీచర్ పోస్టుల భర్తీకి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతతో సచివాలయాన్ని, ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఈ ముట్టడిలో బిసి నేతలు సి.రాజేందర్, నర్సింహ్మగౌడ్, అనంతయ్య, భూపేష్‌సాగర్, వేముల రామకృష్ణ, నందగోపాల్, రాజ్‌కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



నిరుద్యోగ ఉపాధ్యాయులతో విద్యా కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య

## పాలమూరుకు పర్యావరణ అనమతులు వాయిదా

### రూ.142 కోట్ల పర్యావరణ పునరుద్ధరణకు కేటాయించిన ప్రభుత్వం

**హైదరాబాద్, జులై 13 ప్రభాతవార్త :** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోత పథకానికి పర్యావరణ అనుమతుల ఇచ్చేవిషయంలో మళ్లీ ప్రతిబంధకం ఏర్పడింది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ నేతృత్వంలోని పర్యావరణ మదింపు నిపుణుల కమిటి నిర్ణయం వాయిదా వేసింది. జున్ 27 సమావేశంకు సంబందించిన తీర్మాణాలు విడుదల చేసింది. ప్రభుత్వం పర్యావరణ పునరుద్దరణకు రూ.142కోట్లు కేటాయించడంతో పాటు ప్రణాళికను సిద్ధం చేసినట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ కేంద్రంకు నివేదించింది. అయితే నష్ట నివవారణకు వ్యయాన్ని లెక్కించడంలో స్టాండర్ ఆపరేషన్ ప్రొసీజర్ ను నీటి పారుదల శాఖ అనుసరించలేదని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. పర్యావరణానికి జరిగిగిన నష్టం విలువ ,నష్టనివారణ చర్యల వ్యం సామాజిక ప్రభావ నివారణ చర్యలు ఎస్‌వోపి ఆధారంగా మళ్ళీ లెక్కించి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు రూ. 55,086.57కోట్ల అంచనా వ్యయంగా లెక్కించారు. ఇప్పటికే 21,200 కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఖర్చుచేసింది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 8,83,945 హెక్టార్లకు సాగునీరు అందుతుంది. సుమూరు 6 జిల్లాలలోనని 70 మండలాలకు సాగు నీరు తాగునీరు అందించేందుకు వీలవుతుంది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రతిపాదనలను సైతం ఎస్ఓపి ఆధారంగా నిర్వహించాలని నిపుణుల కమిటీ నిర్ణయించింది. ఎస్ఓపి అనుమతులు లేకండానే పనులు చేపట్టడంతో పర్యావరణ పరిరక్షణకు రాష్ట్రప్రభుత్వం 6124.36 కోట్లరూపాయల ప్రణాళిక చేసి రూ 149.49 కేటాయించింది. ఎస్ ఓపి పాటించలేదని కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. పర్యావరణ అనుమతి లేకుండా 90శాతం పనులు పూర్తిచేయడం కూడా అనుమతులు వాయిదా వేయడానికి కారణం అయింది. రూ.528కోట్లను పర్యావరణ పరిహారంగా కృష్ణాబోర్డుకు చెల్లించాలని ఆదేశించింది. అయితే సుప్రీంకోర్టు తెలంగాణ ప్రభుత్వంకు స్టే ఇచ్చి ఊరట కలిగించింది.

## ఓబీసీ ప్రక్రియ వేగవంతం అయ్యేలా కృషి చేయాలి



పీఎం పాలెం, జూలై 13, ప్రభాతవార్త

శిష్టకరణాలను ఓబీసీలో చేర్చాలనే లక్ష్యంతో తమ వంతుగా పనిచేస్తున్న శిష్టకరణ ఓబిసి సాధన సమితి, శిష్ట కరణం సంఘం కుల పెద్దలు వారు రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్.నరసింహారావు కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో శిష్ట కరణం కులం ఓబీసీ జాబితాలో రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్. నరసింహా రావు కుల పెద్దలు ఓబీసీ సమాచారాన్ని అందజేసినప్పటికీ తమ తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. మన ఓబీసీ సాధన సమితి, కుల పెద్దలు అభిప్రాయాలను తెలుసుకున్న జి.వి.ఎల్. నరసింహారావు కేంద్ర స్థాయిలో ఓబీసీ ప్రక్రియ వేగవంతం అయ్యేలా కృషి చేసి ఓబీసీ సాకారం అయ్యేలా పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఈనిర్ణయం అఖిల భారత శిష్ట కరణం సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర బెనర్జీ రాష్ట్ర సంఘ నాయకులు పోలుమహంతి ఉమామహేశ్వరరావు, ఆరికతోట చంద్రమౌళి, కూరాడ పావని, పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ సాలివాహన సన్మూర్తి, డొంకాడ అనిల్, దదిరావు హరనాథ్, సదాశివుని లక్ష్మణరావు, డి.కృష్ణ, దశమంతరావు, శిష్ట కరణ పెద్దలు ఒ.బి.సి. సాధనలో భాగంగా అందరూ కలిసి ఐకమత్యంగా సమావేశంలో పాల్గొన్నారు.

## టీ.నగరపాలెం మట్టి వంతెన నిర్మాణంలో నిబంధనలను అతిక్ర మిస్తున్న ఇరిగేషన్ అధికారులు

భీమునిపట్నం, జూలై 13, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం, టీ నగరపాలెంలో గోస్తనిపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణంలో ఇరిగేషన్ అధికారులు నిబంధనలను అతిక్రమిస్తూ కాంట్రాక్టర్‌కు అనుకూలంగా వ్యవహారిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. టీ నగరపాలెం నుండి తగరపువలసకు నిర్మించే వంతెన నిర్మాణంకు గోస్తని నది గర్భంలో మట్టి తీసి వినియోగించడం స్థానికులు వ్యతిరేకస్తున్నారు. గోస్తని గర్భంలో లోతుగా గొయ్యలు తవ్వి మట్టి తీయడం వలన ప్రజలకు, పశువులకు ప్రాణహాని వున్నదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పెద్ద గొయ్యలు తవ్వడం వలన తెలియక వెళ్లిన వారు, పశువులు అందులో పడి మృతి చెందే సంఘటనలు జరగకుండా జిల్లా అధికారులు మేలుకోవాలని స్థానికులు కోరుతున్నారు. వంతెనకు సంబంధించి మట్టి బయట నుండి తీసుకురాకుండ అక్కడ నది గర్భం తవ్వి వేయడం అనేది ఇరిగేషన్ అధికారులు అమోదించడం పలు అనుమానాలకు దారి తీస్తుందని కాంట్రాక్టర్ కొన్ని లక్షలు లబ్ది పొందే విధంగా నిబంధనలు అతిక్రమించి ఇరిగేషన్ అధికారులు కాంట్రాక్టర్‌కు అనుకూలంగా వ్యవహారిస్తున్న దానిపై ఆరోపణలు గుప్పుమంటున్నాయి. దీంతో జిల్లా కలెక్టర్ సమగ్ర దర్యాప్తు జరిపించాలని తెలుగు దేశం పార్టీ నాయకులు, దళిత కులాల సంక్షేమ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పతివాడ రాంబాబు డిమాండ్ చేశారు.



## వేములవలస హెచ్‌ఎంకు సన్మానం

భీమునిపట్నం, జూలై 13, ప్రభాతవార్త

ఎంపీపీ స్కూల్, వేములవలస హెచ్‌ఎం స్వర్ణలత ప్రమోషన్ వచ్చి ట్రాన్స్‌ఫర్ అయిపోయిన సందర్భంగా గత పది సంవత్సరాలుగా టీచర్‌గా ఉత్తమ సేవలు అందించినందుకు గుర్తించి వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు కోరాడ అప్పలస్వామి నాయుడు, మాజీ సర్పంచ్ గౌరవప్రదంగా పూలమాల, దుశ్శాలువాతో సన్మానించడం జరిగింది. మాట్లాడుతూ నాకన్న ఇప్పుడు టీచర్స్ బాగా చదువు చెప్పి మంచి పేరు తీసుకురావాలని కోరారు. పిల్లలందరికీ దీవెనలు ఆశీర్వాదాలు అందించారు. హెచ్‌ఎం సుభాషిణి, టీచర్ రమణమ్మ, స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనాదు దీక్షిత, గ్రామ కమిటీ అధ్యక్షుడు బోద నారాయణప్పుడు, పిల్లలు, తలిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం అందరికీ మిఠాయిలు స్వీట్లు పంపిణీ చేశారు.

## నేడు చిట్టివలస, తగరపువలస పరిధిలో విద్యుత్ అంతరాయం

భీమునిపట్నం, జూలై 13, ప్రభాతవార్త

33/11కేవీ, చిట్టివలస సబ్‌స్టేషన్ నందు గల 11 కె.వి ఫీడర్‌లపై మరమ్మత్తుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9గం.ల నుండి మధ్యహ్నం 3గం.ల వరకు విద్యుత్ నిలుపుదల చేయబడునని అందువల్ల చిట్టివలస సబ్‌స్టేషన్ పరిధిలో గల తగరపువలస, చిట్టివలస, ఆదర్శనగర్, చిల్లపేట, సంగివలస, సామ్యవలస, తాటితూరు, నగరంపాలెం, బాలాజీనగర్ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్-3, విశాఖ పట్నం తెలిపారు. కావున వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

## కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

చింతపల్లి, జూన్ 13, ప్రభాతవార్త



మండలంలోని బలపం పంచాయితీ కోరుకొండ గ్రామంలో రూ.90 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పాడేరు ప్రాజెక్ట్ అధికారి అభిషేక్, ఎఎస్‌పి ప్రతాప్ కిశోర్‌తో కలిసి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోరుకొండ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని ఇక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కావాలనే డిమాండ్ చాలా రోజుల నుండి ఉన్నదని, మొట్టమొదటిసారిగా నేను ఎన్నికైనప్పుడు టిఆర్‌సి మీటింగ్‌లో చెప్పడం జరిగిందని తక్షణమే కలెక్టర్ ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేశారన్నారు. ఇక్కడ ఆరోగ్య కేంద్రంను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. సుమారు బలపం పంచాయితీలో ఉన్నటువంటి 35 గ్రామాలతో పాటు ఒరిస్సాని ఆనుకుని ఉన్న 60 గ్రామాల ప్రజలు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉపయోగపడతాదన్నారు. జగన్ మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ మీద దృష్టి పెట్టారు. అలాగే ప్రతి ఆరోగ్య కేంద్రానికి ఇద్దరు డాక్టర్లు మందులు అందుబాటులో ఉండేలాగున చర్యలు తీసుకొన్నారు. చిన్న చిన్న ఆపరేషన్ నుండి డెలివరీ కేసులు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేస్తారు. ప్రజలందరూ ఆరోగ్య కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఆశా వర్కర్లు సిహెచ్‌డబ్ల్యూలు ఆరోగ్య కేంద్రం గురించి ప్రజల్లో చైతన్యం తీసుకు రావడానికి ప్రయత్నించాలన్నారు. ఆడవాళ్ళకు డెలివరి రెండు వారాలు ఉండగానే ముందుగా పిహెచ్‌సికి రావాలని తెలిపారు. గిరిజన ప్రాంతంలో ఆరోగ్యపరంగా ప్రభుత్వము తనవంతు కృషి చేస్తుందని భాగ్యలక్ష్మి తెలిపారు. అనంతరం పాడేరు ఐటిడిఏ పిఓ. అభిషేక్ మాట్లాడుతూ ప్రభుత్వం మారుమూల గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించాలని సంకల్పించిందని, అందుకు నిదర్శనమే ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అని తెలిపారు. ఒరిస్సా నుంచి కూడా ఈ ఆరోగ్య కేంద్రానికి రోగులు వస్తారు కాబట్టి బలపం పంచాయితీకి నాలుగు కోట్ల రూపాయలు రహదారులు వేయటానికి మంజూరు చేశామన్నారు. త్వరలో ఆ పనులు ప్రారంభిస్తారని తెలిపారు. ఇక్కడ డాక్టర్లు అందుబాటులో ఉంటటానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పైన క్వార్టర్లు నిర్మిస్తున్నాము. అనంతరం ఆరోగ్య కేంద్రంలో కలిసి కల్యార్డును పరిశీలించారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి బాలయ్య, ఎంపిపి అనూషాదేవి, గూడెము ఎంపిపి కుమారి, అరకు పార్లమెంటు కార్యదర్శి గబ్బాలు, సర్పంచ్ రమేష్ ఎంపిటిసిలు, ఎంపిడిఒ ఆశా జ్యోతి, ఎ. రవీందర్, జిల్లా వైద్యశాఖ అధికారి జమాల్ భాషా స్థానిక పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.



## ఇద్దరు వైద్యాధికారులు బాధ్యతలు స్వీకరణ

చింతపల్లి, జూలై 13, ప్రభాతవార్త

స్థానిక ప్రాంతీయ వైద్యాలయంలో ఇద్దరు వైద్యాధికారిణిలు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఇఎన్‌టి (చెవి, ముక్కు, గొంతు) వైద్యాధికారిణి ఆర్.వర ప్రసన్న నర్సీపట్నం ప్రాంతీయ వైద్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో లాలం చంద్రకళ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. అలాగే ఫతాలాజిస్ట్ వైద్యాధికారిణి (రోగ నిపుణులు)గా జి.శాంతి ప్రియ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు.

## రైతులకు రాగి విత్తనాలు పంపిణీ... చిరుధాన్యాల ప్రాధాన్యతపై అవగాహన

అడ్డతీగల, జూలై13, ప్రభాతవార్త



అడ్డతీగల మండలంలో గల రాయపల్లి, వీరవరం, ధాన్యంపాలెం, తుంగమడుగుల సచివాలయ పరిధిలో ఉన్న గిరిజన రైతులకు అంతర్జాతీయ చిరుధాన్యాల ప్రోత్సాహం 2023 పథకంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి ఎం.సువర్ణ కుమారి ఆధ్వర్యంలో రాగి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎం.సువర్ణ కుమారి మాట్లాడుతూ రైతులకు చిరుధాన్యాల ప్రాధాన్యతను వివరిస్తూ యాజమాన్య పద్ధతులపై ప్రతి ఒక్క రైతు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వ్యవసాయ సహాయకులు మౌనిక, భవాని, తరుణ్, ఉమా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష



పీఎం పాలెం, జూలై 13, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు ఆకస్మికంగా పీఎం పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పెద్దిపాలెం గ్రామంను కుటుంబ డాక్టర్ విధానంలో భాగంగా సందర్శించి అక్కడ సిబ్బందితో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈహెచ్ఆర్, ఓపీ రిజిస్టర్ ను పరిశీలించారు. ఎన్‌సిడి సర్వే, గర్భిణీ (ఎఎన్‌సి)లను గుర్తించి టి.బి. అందచేయాలని, బర్త్ ప్లానింగ్ గురించి, హైరిస్క్ గర్భిణులను గుర్తించి డాక్టర్ల సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలి. ఎఎన్ఎంలు ఎన్‌సిడి సిడి సర్వే శతశాతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. గర్భిణులు ఆభా ఐడీ మార్పింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని తెలియచేశారు. తదుపరి ఫార్మసీ స్టాక్ రిజిస్టర్, పరిశీలించి పలు సూచనలు చేశారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శనకి వెళ్ళినప్పుడు మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేసి వెళ్ళవలెనని ఆదేశించారు. తదుపరి కొత్తగా నియమితులైన వైద్యాధికారులకు అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై సంబంధిత ప్రోగ్రాం అధికారులు తమ తమ ఆరోగ్య కార్యక్రమాల గురించి వివరించాలని విధానాన్ని డా.పి.జగదీశ్వర రావు పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంలో డా.ఎన్.రామా రెడ్డి, డిపిఎంఓ -ఎన్‌హెచ్ఎం, ప్రోగ్రాం అధికారులు, ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ శాతం పెరిగి మనుగడ కష్టతరంగా మారింది

### మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు శ్రీధర్



హుకుంపేట, జూలై 13, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన నిరుద్యోగ శాతం పెరిగి సాధారణ ప్రజల మనుగడ కష్టతరంగా మారి ఆర్థిక సంక్షోభంలో గిరిజనులు చిక్కుకున్నారని, హుకుంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు శ్రీధర్ రాధాలక్ష్మి తెలిపారు. గురువారం మండలంలోని తీగల వలస పంచాయితీ పంతల చింత గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముదిరించిన కరపత్రాలు పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసి కాంగ్రెస్ చైర్పర్సన్ పాచిపెంట సంతకుమారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపడుతున్నామని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వలన నిత్యావసర సరుకులు ధరలు భారీగా పెరిగిపోయింది నిరుద్యోగం బాగా పెరిగింది ఆర్థిక సంక్షోభంలో గిరిజనులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ వైసిపి పార్టీ విధానాలు వలన రాష్ట్రంలో గిరిజనులకు అన్యాయం చేస్తూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బోయా బెంతు ఒరియా బీసీ.ఏ కులస్తులను గిరిజనుల జాబితాలో కలపడానికి తీర్మానం చేసిందని జిఓ.నెం.3 రద్దు చేసి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న సుప్రీంకోర్టులో రివిపిటిషన్ దాఖలు చేయలేని వైసిపి రాష్ట్ర ప్రభుత్వము గిరిజనులకు అన్యాయం చేసిందని అదే కాక ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్లను రెవెన్యూ వాల్ చేయకపోవడం వలన రాష్ట్రంలో సుమారు 150 మంది విద్యార్థులు మరణించడం చాలా దురదృష్టకరమని తెలిపారు. వైసీపీ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు గిరిజన హక్కులు చట్టాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. వైసిపి పార్టీ ప్రజాప్రతినిధులు దీనిపైన నోరు మెదప కుండా ఉండడం ఎంతవరకు సమంజసమని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా గిరిజనులు మేలుకోవాలని లేకపోతే గిరిజనుల మనుగడ కష్టతరంగా మారే ప్రమాదముందని హెచ్చరించారు. గిరిజన హక్కులు చట్టాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన సుమారు 25 సమస్యలతో ముద్రించిన కరపత్రాలను పంచుతూ యువతీ యువకులకు వైసీపీ పార్టీ వలన గిరిజనులు చాలా మోసపోతు తీవ్ర అన్యాయానికి గురి అవుతున్నామని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకొవాలని కోరారు. రాబోయే రోజుల్లో వైసిపి పార్టీకి ఓటు వేస్తే గిరిజనులు అధోగతి పాలవుతారని హెచ్చరించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సీదరి లింగన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి చిట్టిబాబు పాంగి జగ్గారావు సిదారి మంగరాజు పాల్గొన్నారు.

## హుకుంపేట పంచాయితీకి నిధులు కేటాయించాలి

హుకుంపేట, జూలై 13, ప్రభాతవార్త



హుకుంపేట పంచాయితీకి నిధులు కేటాయించాలని కోరుతూ ఎంపీ గొడ్డేటి మాధవిని కలిసి విన్నవించామని హుకుంపేట సర్పంచ్ సమీడా వెంకట పూర్ణిమ తెలిపారు. గురువారం విశాఖపట్నంలో ఎంపీ, నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి హుకుంపేట పంచాయితీ అభివృద్ధికి ఎంపీ నిధుల నుండి నిధులు కేటాయించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ బస్ షెల్టర్ ఏర్పాటుకు నిధులు కేటాయిస్తామని, అలాగే సిసి రోడ్లకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని సర్పంచ్ వెంకట పూర్ణిమ మీడియాకు తెలిపారు. అలాగే ఎంపీ మాధవి మండలంలో వైసిపి పార్టీ అభివృద్ధికి, 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించడానికి ప్రతి ఒక్క కార్యకర్త పనిచేసేలా కృషి చేశారని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని కాబట్టి గృహ సారథులు కన్వీనర్లు కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేసేలా కృషి చేయాలని ఆమె కోరారు.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థి కుంభా రవిబాబు దృష్టికి అరకు నియోజకవర్గ సమస్యలు



అరకులోయ, జూలై 13, ప్రభాతవార్త

గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థి డా.కుంభా రవిబాబును గురువారం విశాఖపట్నంలో అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు నియోజకవర్గం, వైఎస్సార్ టీమ్ వర్కింగ్ అధ్యక్షులు, అరకు నియోజకవర్గం సీనియర్ నాయకులు, మాజీ పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్, వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి చైర్మన్, సమర్ది రఘునాథ్, అరకులోయ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, పద్మాపురం మేజర్ పంచాయితీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెట్టెలి సుక్ర మర్యాదపూర్వకంగా కలుసుకొని, అరకు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై చర్చించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్, సుక్ర విలేకరులతో మాట్లాడుతూ గవర్నర్ కోట ఎమ్మెల్సీ అభ్యర్థి డా.కుంభా రవిబాబును మర్యాదపూర్వకంగా కలుసుకొని అరకులోయ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించాలని కోరినట్లు వారు తెలియజేశారు. ఇందుకు ఎమ్మెల్సీ అభ్యర్థి డా.కుంభా రవిబాబు సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## పద్మపురం పంచాయితీ సమస్యలపై ప్రత్యేక సమావేశం

అరకులోయ, జూలై 13, ప్రభాతవార్త



మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయితీ సచివాలయం-2 పరిధిలో నెలకొన్న సమస్యలపై గురువారం ఆ పంచాయితీ సర్పంచ్ పెట్టేది సుస్మిత పాలక వర్గ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ పంచాయితీ సచివాలయం-2 పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై పంచాయితీ పాలకవర్గ సభ్యులతో చర్చించినట్లు తెలిపారు. గ్రామాల్లోని సమస్యల పరిష్కరించడమే తమ లక్ష్యమని, ఆ దిశగా పాలకవర్గంతో చర్చించి చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె చెప్పారు. ఈ సమావేశంలో పంచాయితీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత నిబంధనలను ఉల్లంఘించిన వారు వెంటనే అపరాధ రుసుమును చెల్లించండి



మాధవధార, జూలై 13, ప్రభాతవార్త

రహదారి భద్రత నిబంధనలను ఉల్లంఘించిన వాహనాలపై జిల్లాలో కేసులు నమోదు చేయడం జరిగింది. హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడపడం, అధిక వేగంతో వాహనాన్ని నడపడం, ఇతర నిబంధలను పాటించకుండా వాహనాన్ని నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుం విధించడం జరిగిందని అయితే వాహనదారుల అపరాధ రుసుం చెల్లించకుండా వాహనాన్ని నడపడం గుర్తించడమైందని దానికి సంబంధించి సదరు వాహనదారులకు ఎస్ఎంఎస్‌లు పంపడం జరిగిందని కనుక వాహనదారులు ఇది గమనించి వెంటనే అపరాధ రుసుమును ఎస్.ఎం.ఎస్.లో పొందుపర్చిన లింక్ ద్వారా చెల్లించవలసినడిగా తెలియజేయడమైనదని ఈ నెల 20వ తేదీ స్రుండి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అపరాధ రుసుము చెల్లించని వారి వాహనాలను సీజు చేస్తామని తెలియజేయడమైనదని ఉప రవాణా కమీషనర్ తెలిపారు.

## అంగరంగ వైభవంగా కనకమహాలక్ష్మి అమ్మవారి పండుగ

మాధవధార, జూలై 13, ప్రభాతవార్త



అంగరంగ వైభవంగా కనకమహాలక్ష్మి అమ్మవారి పండుగ గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు. గంటా శ్రీనివాసరావు కళ హాస్పిటల్ ఎండి డా.పైడి వెంకటరమణమూర్తి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయ ధర్మకర్త, 51వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు సనపల కీర్తి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి పట్టు వస్త్రాలను సమర్పించారు. అదేవిధంగా ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులుకు ఎటువంటి ఇబ్బం దులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాధవధార గ్రామ ప్రజలు. సనపల బంగారు రాజు, సనపల స్వామి బాబు, బిజెపి నాయకురాలు తమ్మినేని పద్మజ, మూల గోవిందరావు పాల్గొన్నారు.



## ఘనంగా కనకమహాలక్ష్మి పండుగ

మాధవధార, జూలై 13, ప్రభాతవార్త

ఉత్తర నియోజకవర్గం 51వ వార్డులో సీతన్న గార్డెన్‌లో కనక మహాలక్ష్మి పండుగ వేడుకలో ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు పండుగ వేడుకల్లో పాల్గొ న్నారు. ఇన్‌చార్జి చిక్కాల విజయ బాబు ఆహ్వానం పలికిన సనపల కీర్తి ఉత్తర నియోజకవర్గ కార్పొరేటర్లు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎంఎన్ఆర్ పార్క్ రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

మాధవధార, జూలై 13, ప్రభాతవార్త

సీతన్న గార్డెన్స్ 11 కెవి తెన్నేటి నగర్ ఫీడర్లో మరమ్మత్తులు చేయు నిమిత్తం 14న ఉదయం 9గం. నుంచి 1గం. వరకు సీతన్న గార్డెన్స్ 11కెవి ఫీడర్‌లో ఎంఎన్ఆర్ పార్క్ రోడ్డు, సాయిరామ్ పార్లర్ జంక్షన్, వాటర్ ట్యాంక్ రోడ్డు, 11 కెవి తెన్నేటి నగర్ ఫీడర్‌లో కనకదుర్గా ఫంక్షన్ హాల్ జంక్షన్, మాధవధార, గాయత్రి విద్యా మందిర్ రోడ్డు, జనతా గ్యారేజ్ జంక్షన్, గ్యాస్ గోదాం జంక్షన్ తదితర ప్రాంతాల్లో ఏపిఈపిడిసిఎల్ జోన్-2, ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

యలమంచిలి, జూలై 13, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో 12వ వార్డు రైల్వే స్టేషన్ జంక్షన్ నుండి పరమేశ్వరి థియేటర్ సమీపంలో రోడ్డు గోతులమ యంగా ఉండడంతో 15పే కమిషన్ నుండి సుమారు రూ. 20 లక్షలు రోడ్డు నిర్మాణం చేయటానికి గురువారం మున్సి పల్ వైస్ చైర్మన్ గుప్తా పనులను ప్రారంభించారు. కొన్నాళ్లగా ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించిన ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు చైర్‌పర్సన్ రమాకుమారి ఆదేశాలతో ఈ రహదారి నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలో ప్రధాన రహదారుల్లో ఒకటైన ఈ రోడ్డు మీదుగా సుమారు ఏడు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తు న్నారు. కొన్నాళ్లుగా ఈ రోడ్లు పూర్తిస్థాయిలో గోతులమయంగా ఉండడంతో మున్సిపల్ అధికారులు మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా స్థానిక కౌన్సిలర్ వైసీపీ నాయకులు పిల్లా త్రినాథ్ ఒత్తిడి మేరకు మున్సిపల్ అధికారులు 15పే కమిషన్ నుండి నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వీరయ్య ఏఈ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభం

యలమంచిలి, జూలై 13, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ మెప్మా ఆధ్వర్యంలో గురువారం మెప్మా అర్బన్ మార్కెట్ కనకమాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేశారు. దీనిని ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ఎంపీపీ బోదుపు గోవింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మహిళలు తమంతట తాము ఆర్థికంగా పరిపుష్టిత సాధించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మెప్మా అర్బన్ మార్కెట్‌లోని ఏర్పాటు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం ఉత్పత్తుల ఏర్పాటు చేసిన గ్రూప్ సభ్యులను ఆదాయం ఏ విధంగా వస్తుందో అడిగి తెలుసు కున్నారు. సుమారు ఎస్ఎస్సి సంఘాలు 45 గ్రూపుల నుండి 52 ఉత్పత్తి ఉత్పత్తులను స్టాల్స్‌ను ప్రదర్శిం చారు. త్వరలోనే యలమంచిలి మున్సిపాలిటీలో జగనన్న మార్పు ప్రారంభించేందుకు పీవీ కాంప్లెక్స్‌పైన ఏర్పాటు జరుగుతున్నాయని ఇది ప్రారంభిస్తే మహిళలు ఉత్పత్తులను పెంచి తమ జీవనోపాధిని కొనసా గించవచ్చునని ఈ మార్పు ద్వారా వచ్చే లాభాలతో మహిళ సంఘాల నిర్ణయంపై పేదరికంలో ఉన్న బాలికల వివాహాలు అత్యవసర పరిస్థితుల్లో వైద్య ఖర్చులకు సహాయం చేసి వారిని ఆదుకోవచ్చునని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ సరోజిని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నాగేశ్వరరావు గుప్తా పట్టణ వైసిపి అధ్యక్షుడు దొర మున్సిపల్ కమిషనర్ వీరయ్య కౌన్సిలర్లు మెప్మా సిఎంఎం పద్మావతి మెప్మా సిబ్బంది వరలక్ష్మి సందీప్ సరోజినీ సత్య కృష్ణవేణి ఆర్పీలు ఓబీలు ఎస్‌హెచ్‌జి సభ్యులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది

యలమంచిలి, జూలై 13, ప్రభాతవార్త



సమయం వృధా కాకుండా అనుకున్న సమయంలో ధృవపత్రాలను పొందేందుకు జగనన్న సురక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే యువి రమణమూర్తి అన్నారు. గురువారం ఆరవ వార్డు సచివాలయం పరిధిలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల కోసం జగనన్న సురక్ష కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. లబ్ధిదారులకు పూర్తయిన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ గోవింద్, బెజవాడ నాగేశ్వరావు, మున్సిపల్ కమిషనర్ వీరయ్య, డిప్యూటీ తహశీల్దార్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు కట్టా సుజాత, వైసిపి నాయకులు కొఠారి కొండబాబు, బాలిక ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ, త్రినాథ్, గొర్ల వెంకట్, శివ, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.



## డ్రోన్ రీ సర్వే పనుల పరిశీలన

యలమంచిలి, జూలై 13, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 25 వార్డులను రీ సర్వే నిమిత్తం సిడిఎంఏ కార్యాలయం విజయవాడ ఐదుగురు గల బృందాన్ని యలమంచిలి మున్సిపాలిటీకి నియమించారు. గురువారం యలమంచిలి మున్సిపాలిటీ కార్యాలయంలో యువి రమణ మూర్తి రాజు డ్రోన్ రీ సర్వే పనులను పరిశీలించారు. అనంతరం ఎన్ని రోజుల్లో రీ సర్వే పూర్తిచేస్తారని అడగగా మూడు రోజుల్లో పూర్తి చేస్తామని బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ బోదుపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా కమిషనర్ వీరయ్య టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## యాదాద్రి కాలువను పరిశీలించిన వైస్ చైర్మన్ గుప్త

యలమంచిలి, జూలై 13, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో కొన్ని సంవత్సరాలుగా ప్రధాన కాలువ అయినా యాదాద్రి కాలువ ప్రధాన సమస్యగా యల మంచిలి పట్టణ ప్రజలను చిన్న వర్షాలకి పొంగిపొరడం వల్ల వీధులన్నీ జలమవుతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని రాబోయే వర్షాకాలంలో పట్టణంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు యాదాద్రి కాలువను వైస్ చైర్మన్ గుప్త మున్సిపల్ కమిషనర్ వీరయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గుప్త మున్సిపల్ అధికారులకు కొన్ని సూచనలు చేశారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని యాదాద్రి కాలవ సాధ్యమైనంత వరకు సిల్టును తీయడానికి ఎస్టిమేషన్‌లో తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ వీరయ్యకు సూచించారు. పట్టణంలో గల యాదాద్రి కాలువను గురువారం నాడు కమిషనర్ వీరయ్యతో గుప్త పరిశీలించారు. వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత త్వరలో యాదాద్రి కాలువ లోగల సిల్ట్‌ను తీసివేసే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. కాలవలో సిల్క్ తొలగించడం వల్ల వర్షాకాలంలో పట్టణంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని అన్నారు. సుమారు రెండు కిలోమీటర్ల పొడవున యాదాద్రి కాలవలో సిల్ట్ తొలగించడానికి నిష్ణాతులైన సిబ్బందిని తీసుకుంటున్నామని వారి ద్వారా సుమారు రెండు కిలోమీటర్ల యాదాద్రి కాలవలో సిల్ట్ తీయించడానికి ఎస్టిమేషన్ తయారు చేస్తున్నామని తెలిపారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, వైసీపీ సీనియర్ నాయకులు పిల్లా త్రినాథ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించండి

### 1723 ధృవ పత్రాలు మంజూరు 1267 -ధృవపత్రాలు పంపిణీ -మండల ప్రత్యేకాధికారి గోవింద రాజులు

పాడేరు, జూలై 13,ప్రభాతవార్త



వాలంటీర్లు వారి పరిధిలో ఉన్న ప్రతి ఇంటిని సందర్శించి పథకాల పట్ల ఆరా తీయాలని మండల ప్రత్యేకాధికారి, డిపిఆర్ఓ పి.గోవింద రాజులు సూచించారు. శుక్రవారం జి.మాడుగుల మండలం కోరాపల్లి, పెద లువ్వాసింగి సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గూర్చి వాలంటీర్లు ప్రతి ఇంటికి తెలియజేయాలని ఏ ఒక్క కుటుంబ సభ్యులు అర్హత కలిగి ఉన్నప్పటికీ ప్రభుత్వ పథకాలు పొందలేని వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించాలని, పథకాలు వారికి అందేవిధంగా సహకరించాలని కోరారు. ఈ రెండు సచివాలయాల పరిధిలో సుమారు 2,800 టోకెన్లు జారీ చేశారని, సచివాలయ సిబ్బంది 1775 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయటంతో పాటు సంబంధిత అధికారుల ఆమోదం కూడా పొందటం జరిగిందన్నారు. ఈ రెండు సచివాలయాల పరిధిలో 955 ధృవపత్రాలు పంపిణీ చేయటం జరిగిందని, ఆమోదం పొంది మిగిలిపోయిన 779 ధృవపత్రాలను రెండు రోజుల్లో ప్రింట్ చేసి లబ్దిదారుల ఇంటికే పంపించటం జరుగుతుందని వివరించారు. కాగా వివిధ కారణాలతో 41 దరఖాస్తులను తిరస్కరించటం జరిగిందన్నారు. తదుపరి ఈ నెల 15న జి.మాడుగుల-1, సింగర్భ సచివాలయాల ఫరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో తహశీల్దార్ అప్పలస్వామి, ఎంపిడిఓ సిహెచ్.చంద్ర శేఖర్, వైస్ ఎంపిపి సత్యనారాయణ, సర్పంచ్లు ఎస్.రాజులమ్మ, ఎస్.రామక్రిష్ణ, కె.రాంబాబు, కొండ బాబు, ఎంపిటిసిలు నానాజీ, సన్యాసి దొర, పిఎసిఎస్ చైర్మన్ మత్స్యకొండ నాయుడు, జేఎస్ఎస్ ఇన్‌చార్జ్ లెంకల కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.


## పెదలువ్వాసింగిలో మొక్కలు పంపిణీ : ఎంపిడిఓ చంద్రశేఖర్

పాడేరు, జూలై 13, ప్రభాతవార్త



జి.మాడుగుల మండలం పెద లువ్వాసింగి సచివాలయ పరిధిలో 80 మంది రైతులకు ఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద వివిధ రకాల మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు ఎంపిడిఓ సిహెచ్.చంద్రశేఖర రావు తెలిపారు. గురువారం పెదలువ్వాసింగిలో జగనన్న సురక్ష సమావేశంలో ఎంపిడిఓ మండల ప్రత్యేక అధికారి, డిపిఆర్ఓ గోవింద రాజులతో కలసి కడయం నుండి తెప్పించిన మొక్కలు పరిశీలించారు. మొక్కలు తీసుకు వచ్చిన వాహనం పెదలువ్వాసింగి ఘాట్ ఎక్కలేనందున పాలకొండ ఘాట్ వద్ద మొక్కలు దింపించి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఎంపిడిఓ ఆదేశించారు. పెదలువ్వాసింగి సచివాలయ పరిధిలో 9 ఎకరాల్లో కమలా, 8 ఎకరాల్లో నిమ్మ, ఒక ఎకరంలో సపోట, ఆరు ఎకరాల్లో చింత పండు మొక్కలు పెంపకానికి సుమారు 50 మంది రైతులను ఎంపిక చేయడం జరిగిందని, అందుకోసం రెండు వేల మొక్కలను కడయం నర్సరీ నుండి తెప్పించడం జరిగిందని ఎన్ఆర్ఇజిఎస్ సాంకేతిక సహాయకులు వరప్రసాద్ ప్రత్యేక అధికారి, ఎంపిడిఒలకు వివరించారు. అదేవిధంగా మరో ఐదు ఎకరాల్లో టేకు, ఎనిమిది ఎకరాల్లో సిల్వర్ ఓక్ వేయడానికి 30 మంది రైతులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ చంద్ర శేఖరరావు మాట్లాడుతూ ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా మొక్కలు పంపిణీ జరగాలని, సైజు, నాణ్యత లోపాలున్న మొక్కలను త్రిప్పి పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, జూలై 13, ప్రభాతవార్త

మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. గురువారం నర్సీపట్నం మున్సిపాలిటీ 4వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతీ గడపకు వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. అనంతరం పొందిన లబ్ధిని వివరిస్తూ బుక్ లెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన రాజకీయాలు, పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను నేరుగా వారి వారి ఖాతాల్లోకి జమ చేస్తున్నామన్నారు. ఇంకా ఎవరికైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే తెలియజేస్తే సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మాజీ వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, వార్డు కౌన్సిలర్ కృష్ణవేణి, కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, గణమ్మ, నాయకులు దాడి బుజ్జి, యాదగిరి శేషు, ధనిమిరెడ్డి ప్రసాద్, కమిషనర్ కనకారావు, తహశీల్దార్ అన్నాజిరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2022-23 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభా పురస్కారాలు

## 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

విశాఖపట్నం, జూలై 13, ప్రభాతవార్త

విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం పరిధిలో 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ఆడారి ఆనంద్‌కుమార్ చైర్మన్ ఏపిఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్, సమన్వయకర్త విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఏటిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను సన్మానించి నగదు ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించుకున్నారు. కావున అర్హత కలిగిన విద్యార్థులు వారి మార్కులు జాబితా ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీలను కింద తెలిపిన తేదీ ఈనెల 22 శనివారం లోగా అందజేయాలని తెలిపారు. ఈ సదవకాశాన్ని అర్హులైన విద్యార్థులు అందరూ వినియోగించుకోవాల్సిందిగా అర్హతలు 10వ తరగతి ఉత్తీర్ణత 500 మార్కులు పైబడి వచ్చినవారు, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత 900 మార్కులు పైబడినవారు.


**సంప్రదించవలసిన వారు:**

వార్డు కార్పొరేటర్, వార్డు పార్టీ అధ్యక్షులు (వైఎస్ఆర్‌సిపి పార్టీ), సచివాలయం కన్వీనర్లు వారి ద్వారా, విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ పార్టీ కార్యాలయం, మర్రిపాలెం వుడా లేఅవుట్ నందు అందజేయవలెను. ఈ విషయమై ఏమైనా సందేహాలు వుంటే ఈ దిగువ నెంబర్ నందు సంప్రదించాలని కోరారు. ఫోన్‌నెంబర్ 9000818467.

# ప్రజల ముంగిటకే పాలనను తెచ్చిన ఏపీ వలంటీర్ల వ్యవస్థ

### - ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారిన ఆంధ్రా కొత్త వ్యవస్థలు

**ఎంపీ విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, జూలై 13, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం నుంచి సహాయం సంక్షేమ పథకాల ప్రయోజనాలు, సేవలను ప్రజలకు అందిస్తున్న గ్రామ వార్డు వలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజల ముందుకు పాలన తెచ్చిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. వలంటీర్ వ్యవస్థ ఏర్పాటుతో పరిపాలనతో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. సోషల్ మీడియాలో గురువారం ఈ అంశంపై రాసిన వ్యాసంలో ఆయన అనేక విషయాలు వెల్లడించారు ప్రభుత్వానికీ ప్రజలకు వారధిగా నిలుస్తున్న వలంటీర్ వ్యవస్థ గురించి జనం ఇప్పుడు అందరూ మాట్లాడుతున్నారని అన్నారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని సేవలను మధ్యదళారుల అవసరం లేకుండా అవినీతికి ఆస్కారం లేకుండా అవినీతికి ఆస్కారం లేకుండా ఈ వలంటీర్లు చక్కగా నిర్వహిస్తున్నారని లంచాలకు పైరవీలకు తావు లేకుండా మిగతా 11లో

# పంచకర్ల రమేష్‌బాబు పార్టీకి రాజీనామా

### -సీఎం దృష్టికి ఎన్నో సమస్యలు తీసుకుని వెళ్ళాలని ప్రయత్నించాను

### -అధ్యక్షుడు అంటే స్వేచ్ఛయుత పరిస్థితులు ఇవ్వలేదు



విశాఖపట్నం, జూలై 13, ప్రభాతవార్త

విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ఆ పార్టీకి పదవికి రాజీనామా చేశారు. ఈమేరకు నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గురువారం ఆయన స్పష్టం చేశారు. రాజీనామా విషాయాన్ని పార్టీ అధిష్టానానికి ఫ్యాక్స్ పంపిస్తానని తానేం చేయదల్చుకున్నానో త్వరలోనే చెబుతానని వివరించారు. దీంతో విశాఖ వైసీపీకి షాక్ తగిలినట్టయింది. ఈ సందర్భంగా తానెందుకు పార్టీ పదవుల్ని వీడాల్సివచ్చిందో కూడా పంచకర్ల వివరించారు. ప్రజాసంక్షేమ పనుల్లో ఎవరూ ఖాళీ ఉండరని అయితే ఏడాదిగా తన దృష్టికి వచ్చిన సమస్యల్ని సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని ప్రయత్నించినా వీలు పడలేదన్నారు. సీఎం ఖాళీ ఉండరని తనకు తెలుసునని, అయితే పార్టీ కార్యకర్తలు మాత్రం నిరాశ నిష్ప్రుహలతో ఉన్నారని మాత్రం చెప్పగలన్నారు. వాళ్లను మనం పరిగణలోకి తీసుకోవాల్సిందేని తన మీద తానే జాలి పడాల్సి వస్తోందని వివరించారు. పార్టీ జిల్లా అధ్యక్ష పదవిలో ఉన్నప్పటికి తానేమీ చేయలేకపోయాననే బాధ ఉందని అందుకే పార్టీలో ఉండకూడదని నిర్ణయించుకున్నానన్నారు. తనకు మంచి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కృత్తలు అని, అయితే తనవారి మనస్సునూ నొప్పించడం లేదని పార్టీలో మాత్రం కొన్ని వేల మందికి గౌరవం దక్కాల్సిన అవసరం మాత్రం ఉందన్నారు. తాను టీడీపీని వీడి 7నెలలు ఖాళీగా ఉన్నప్పుడు వైసీపీ నేతల నుంచి ఫోన్లు వచ్చేవని అయితే తానేమీ మాట్లాడలేదని చివరికి వైసీపీ అగ్రనేత విజయసాయిరెడ్డి మాట్లాడగా పార్టీలో 151మంది ఉంటుండగా తానెందుకు అని మాత్రం అడిగానని అయితే జగన్ మిమ్మల్ని తీసుకోమన్నారని మిగతా 11లో

# వైసీపీ పార్టీకి రాజీనామా చేసిన పంచకర్ల

### -ఉలిక్కిపడిని వైసీపీ శ్రేణులు.... - నాడు వైసీపీలో చేరికలు? నేడు రాజీనామాలకు సిద్ధమవుతున్న కొంతమంది



విశాఖపట్నం, జూలై 13, ప్రభాతవార్త

వైఎస్సార్ పార్టీకి జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు గురువారం రాజీనామ చేశారు. ఒక్కసారిగా జిల్లాలో వైసీపీ శ్రేణులు ఉలిక్కిపడ్డారు. మరో మూడు నెలల విశాఖ రాజధానిగా ఇప్పటినుంచి ముఖ్యమంత్రి పరిపాలన చేస్తానని చెప్పి ఉన్నారు. వైసీపీ పార్టీ పెద్దలు పార్టీ శ్రేణులకు విలువట్లేదని ఆయన రాజీనామా చేస్తున్నప్పుడు బహిరంగం గానే చెప్పారు. పార్టీలో మాజీ ఎమ్మెల్యేలు మళ్ల విజయ్ కుమార్ గురుమూర్తి రెడ్డి చింతలపూడి వెంకటరామయ్య బాలరాజు, విజయ్‌కుమార్, ఇలాంటి ముఖ్యమైన నాయకులు నేడు మౌనంగా ఉంటున్నారు. పార్టీలో చురుగ్గా ఉండవలసిన వ్యక్తులు మౌనంగా ఉండడం పట్ల రానున్న రోజుల్లో పార్టీ మనుగడికే కష్టమని పలువురు వాపోతున్నారు. పార్టీ పెద్దలు పార్టీ రెవరెపలాడానికి చర్యలు చేపట్టడం లేదని, పార్టీలో ఉన్న వ్యక్తులకు విలువలు లేవని సమస్యల పరిష్కరించడంలో చొరవ చూపించడం లేదని మదన పడుతున్నారు. నాడు వైసీపీలో వచ్చేందుకు నాయకులు క్యూ కడితే నేడు రాజీనామాలు చేసేందకు సిద్ధపడుతున్నారు. రానున్నది 8 నెలలు కాలంలో రాష్ట్రంలో ఎన్నికలు ఆసన్నమైనది రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 175/175 సీట్లు రావాలని ప్రతి మీటింగ్‌లోని నాయకులకు పదేపదే చెబుతున్నారు. విశాఖ జిల్లాలో మాత్రం పార్టీ రెపరెపలు కాకుండా రాజీనామాలకు సిద్ధమవుతున్న పట్ల ఆందోళన మొదలైంది. పార్టీలో ఉన్న వ్యక్తలకు విలువకపోతే పార్టీయే నష్టపోయే దుస్థితి ఏర్పడుతుందని రాజకీయ విశ్లేషకులు ప్రజాసంఘాలు వాపోతున్నాయి. ఇప్పటికైనా వైసీపీలో మిగతా 11లో

# పాలనను ప్రజల ముంగిటకు తెచ్చిన ఏపీ వలంటీర్ల వ్యవస్థ

### ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారిన ఆంధ్రా కొత్త వ్యవస్థలు



విశాఖపట్నం, జూలై 13, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం నుంచి సహాయం సంక్షేమ పథకాల ప్రయోజనాలు సేవలను ప్రజలకు అందిస్తున్న గ్రామ వార్డు వాలంటీర్ల వ్యవస్థ గురించి జనం ఇప్పుడు అందరూ మాట్లాడుతున్నారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని సేవలను మధ్యదళారులు అవసరం అవినీతికి ఆస్కారం లేకుండా ఈ వలంటీర్లు చక్కగా నిర్వహిస్తున్నారు. లంచాలకు వైరవీలకు తావు లేకుండా సామాన్య ప్రజానీకానికి ఈ వాలంటీర్ల వ్యవస్థ ఎనలేని మేలు చేస్తోంది దీంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై పేద మధ్యతరగతి మిగతా 11లో

# పోలీస్ కస్టడీకి ఎఆర్ సిఐ స్వర్ణలత బృందం

### -ఎంవిపి పోలీస్ స్టేషన్లో సాగిన విచారణ -పలు కీలక అంశాలపై ఆరా



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

సెన్సేషన్ క్రియేట్ చేసిన విశాఖ రిజర్వ్ మహిళా ఇన్‌స్పెక్టర్ బి.స్వర్ణలత రూ.2 వేల నోట్ల మార్పిడి కేసులో సినిమాను మించిన ట్విస్టులు జరుగుతున్నాయి. తాజాగా నోట్లుమార్పిడి కేసులో రిజర్వ్ మహిళా ఇన్‌స్పెక్టర్ బి.స్వర్ణలతను న్యాయస్థానం పోలీస్ కస్టడీకి అప్పగించింది. ఎఆర్ ఇన్‌స్పెక్టర్ స్వర్ణలతను ఒక్కరోజు విచారణ కోసం పోలీస్‌కస్టడీకి అనుమతి ఇచ్చినట్టు కోర్టు పేర్కొంది. సిఐ స్వర్ణలతతో పాటు మరో ముగ్గురిని పోలీసులు విచారిస్తున్నారు. ఎంవిపిపోలీస్ స్టేషన్‌లో విచారణ సాగించారు. మాజీ నేవి అధికారులతో ఎలా పరిచయం ఏర్పడింది? మోసం చెయ్యాలనిపిలిచారా? అని స్వర్ణలతను పోలీసులు ప్రశ్నించినట్టు తెల్సింది. సూరితో స్వర్ణలతకు ఉన్న పరిచయంపై కూడా పోలీసులు ఆరా తీసినట్టు సమాచారం.

**కేసులో మరో ట్విస్ట్... రిమాండ్ రిపోర్టులో షాకింగ్ విషయాలు:**

సంచలనం సృష్టించిన వైజాగ్ సిఐ స్వర్ణలత కేసులో మరో ట్విస్ట్ చోటుచేసుకుంది. రూ.కోటి విలువచేసే రూ.2 వేల నోట్లను తీసుకుని రూ,90 లక్షలు విలువచేసే రూ.500 నోట్లను ఇచ్చేందుకు రిటైర్డ్ నేవీ అధికారులతో స వ్ర్ణలత ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబందించి పోలీసులు కోర్టుకు అందించిన రిమాండ్ రిపోర్టులో షాకింగ్ విషయాలను పేర్కొన్నారు. రిటైర్డ్ నేవీ అధికారులు కేవలం రూ.12 లక్షలు మాత్రమే ఇచ్చారని రిమాండ్ రిపోర్టులో పోలీసులు వెల్లడించారు. ఎక్కడా కూడా రూ.90 లక్షల గురించి ప్రస్తావించలేదు. ఆ 12 లక్షల్లో సిఐ స్వర్ణలత, సూరిబాబు చెరో ఐదు లక్షలు, హోంగార్డు శ్రీనివాసరావు రూ.2 లక్షలు తీసుకున్నట్టు రిపోర్టులో ప్రస్తావించారు. ఇక ఎఆర్‌కానిస్టేబుల్ హేమసుందర్‌కువాటా దక్కకపోవడంతో విశ్రాంతి నేవీ అధికారి కొల్లి శ్రీను ఫోన్ పే ద్వారా రూ.10 వేలు పంపించినట్టు పేర్కొన్నారు. రిపోర్టులో ఎక్కడా కూడా 90 లక్షలు ఎవరివి? ఎక్కడి నుంచి వచ్చాయి? అనేది ప్రస్తావించలేదు. అసలు రూ.90 లక్షలు గురించి స్పష్టత రాలేదు. అలాగే నోట్ల మార్పిడికి రూ.కోటి విలువచేసే రూ.రెండువేల నోట్లు తీసుకెళ్ళారా? లేదా? అనేదానిపై కూడా క్లారిటీ రాలేదు. మరోవైపు కేసు తీవ్రతను తగ్గించి సిఐ స్వర్ణలతను బయటపడేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక ఈ కేసులో నిందితులను కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టును కోరగా ఒక్కరోజు విచారణకు కోర్టు అనుమతి ఇచ్చింది. దీంతో పోలీస్ ఉన్నతాధికారులు విచారణలో పలు కీలక అంశాలపై ఆరా తీశారు.

# గంగవరం పోర్టు కార్మికుల దీక్షకు వైసీపీ మహిళల సంఘీభావం

### గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి






# సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండండి

### కార్యదర్శులకు అవగాహన, శిక్షణ తరగతులలో జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం జూలై 13, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ వార్డు సచివాలయ శానిటరీ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం ఆయన సిరిపురంలోని విఎంఆర్డిఏ చిల్డ్రన్స్ ఏరినా థియేటర్‌లో సీజనల్ వ్యాధులపై ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డు సచివాలయ కార్యదర్శులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని జూలై నెల నుంచి డిసెంబర్ నెల వరకు ఈ ఆరు నెలలు దోమల వృద్ధికి కీలకమని, సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా, జపనీస్ మొదలైన వాటి నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలి, వారంలో ప్రతి మంగళవారం, శుక్రవారం మిగతా 11లో

# పూర్ణానంద స్వామిజీ రిమాండ్ పొడిగింపు

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)



భక్తి పేరిట కలరింగ్ ఇచ్చే పూర్ణానంద స్వామీజి బాలకను రెండేళ్ళ పాటు నిర్బంధించి లైంగికంగా వేధించడంతో అరెస్ట్ అయి ఊచలు లెక్కిస్తున్న సంగతి తెల్సిందే. ఈ నేపథ్యంలో ఈ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా పూర్ణానంద స్వామీజి రిమాండ్‌ను న్యాయస్థానం మరొకసారి పొడిగించింది. ఇదిలా ఉండగా ఇద్దరు మైనర్ బాలికలు పూర్ణానందను రాత్రి సమయంలో చూడటంతో గుర్తులు సరిగ్గా చెప్పలేకపోవడంతో కోర్టు ఉత్తర్వులతో ఈనెల 17న దిశ పోలీసులు ఐడెంటిఫికేషన్ టెస్ట్ పరేడ్ నిర్వహించనున్నారు. కాగా ఇద్దరు మైనర్లపై అత్యాచారం జరిగినట్టు ఫోరెన్సిక్ నివేదికలో వెల్లడయ్యింది. దిశ పోలీసులు ఈ కేసులో అన్ని సైంటిఫిక్ ఆధారాలను సేకరిస్తున్నారు.

# మావోయిస్టు ప్లాటూన్ కమాండర్ మడకం దేవ అలియాస్ భగత్

### జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఎదుట లొంగుబాటు

పాడేరు, జూలై 13, ప్రభాతవార్త

గుత్తికోయ తెగకు చెందిన సిపిఐ (మావోయిస్టు) పిఎల్‌జిఏ బెటాలియన్ 2వ కంపెనీ 2వ ప్లాటూర్ కమాండర్ అయిన సుక్మా జిల్లా చంతగుప్ప పోలీస్ స్టేషన్ పరిధిలోని దబ్బకుంట గ్రామానికి చెందిన మడకం దేవ అలియాస్ భగత్(42) మావోయిస్టు పార్టీ కమిటీ సభ్యులు,డివిజన్ కమిటీ సభ్యుడు అల్లూరిసీతారామరాజు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) తుహిన్ సిన్హా ఎదుట గురువారం జిల్లా ఎస్పీ పాడేరు కార్యాలయంలో లొంగిపోయాడు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లొంగిపోయిన మడకం దేవ అలియాస్ భగత్ వివరాలను వెల్లడించారు. లొంగిపోయిన మడకం దేవమావోయిస్టు పార్టీ కమిటీ సభ్యుడుగా, డివిజనల్ కమిటీ సభ్యుడుగా, పిఎల్‌జిఏ బెటాలియన్ 2వ కంపెనీ 2వ ప్లాటూన్ కమాండర్ దబ్బంకుంట గ్రామం చింతగుప్ప పోలీస్ స్టేషన్ పరిధిలోని సుస్మా జిల్లా చెందిన మావోయిస్టు అన్నారు. మావోయిస్టు దేవ సుమారు 17 సంవత్సరాలుగా మావోయిస్టు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ పలు సంఘటన నిందితుడుగా ఉన్నారని



మావోయిస్టు దేవ పై లక్ష రూపాయలు రివార్డు ఉందని ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. స్వచ్ఛంధంగా మావోయిస్టులు పోలీసులకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని ఆయన పిలుపు నిచ్చారు. సరెండర్, రిహామిలిటేషన్ పాలసీ ప్రకారం లొంగి పోయిన తర్వాత ప్రశాంతమైన జీవనాన్ని గడపడానికి మడకందేవ అలియాస్ హాగత్‌కు మొత్తం 5 లక్షల రూపాయలు, అతనికి అర్హత ఉన్న మేరకు అన్ని ఇతర సౌకర్యాలు అందజేయనున్నామని ఎస్పీ స్పష్టం చేశారు.

మావోయిస్టు మడకందేవ 2006 సంవత స్రరంలో 6వ తరగతి చదువుతున్నప్పుడు ఇతను తన గ్రామస్తులతో కలిసి సాల్వాజుడుమ్అనే మావోయిస్టు వ్యతిరేక సంస్థచే తీవ్ర అణచివేతను ఎదుర్కొన్నాడన్నారు. ఈ సమయంలో సత్తెన్న(లేట్) దోర్నపాల్ ఎల్ఒఎస్ కామాండర్ పార్టీ సిద్ధాంతంవైపు భగత్‌ను ప్రేరేపించి కుంట ఎల్ఒఎస్ నియమించారన్నారు. అప్పటినుంచి పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ 2వ ప్లాటూర్ కమాండర్‌గా పనిచేస్తున్నారన్నారు. మావోయిస్టు దేవ 2004 సంవత్సరం నుంచి 2020 సంవత్సరం వరకూ పలు సంఘటనల్లో పాల్గొన్నారన్నారు. 2020 సంవత్సరంలో సుకుమా జిల్లా చింతగుప్ప పిఎస్ సమీపంలో జర్మెట్ట గ్రామంలో 1వ బెటాలియన్మావోయిస్టులు చేసిన అంబుష్‌లో పాల్గొన్నాడని ఈ సంఘటనలో 17 మంది సిఆర్‌పిఎఫ్ కమాండర్లు మరణించినట్టు ఎస్పీ తుహిన్ సిన్హా వివరించారు. పార్టీ సిద్ధాంతాలను విసిగిపోయి, పార్టీలో ఆదివాసేతర నాయకుల నుండి వివక్షత, మావోయిస్టులపై ప్రజల్లో తగ్గిన ఆధరణ తదితరు మావోయిస్టు సిద్ధాంతాలను వ్యతిరేకిస్తూ దేవ పోలీసులకు స్వచ్ఛంధంగా లొంగిపోయినట్టు ఎస్పీ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎసిబి అదనపు ఎస్పీ అనీల్, జిల్లా అదనపు ఎస్పీ కెవి మహశ్వర్‌రెడ్డి, ఎఎస్పీ మీనా, చింతూరు సబ్‌డివిజన్ ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గజేంద్రకుమార్, 141 బెటాలియన్, సిఆర్‌పిఎఫ్ అల్లూరి జిల్లా పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జెట్టీ స్థలం పరిశీలన



నక్కపల్లి, జూలై 13 ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట రెవెన్యూ పరిధిలో ఉన్న రాజయ్యపేట బోయపాడు సముద్రతీరాలుఅనుకుని ఉన్న ప్రదేశంలో పిష్‌లాండింగ్ సెంటర్ జెట్టినిర్మాణానికి సంభందించిస్థలపరిశీలన బుధవారం మత్స్య శాఖ అధికారులు చేపట్టారు. ఈసెంటర్లకు ఏభూమిఅనుకూలంగా ఉందో ఆభూమిని డిప్యూటీ కలెక్టర్ జ్ఞానవేణి, పిషరీస్ ఇంచార్జిప్రసాద్, మైరైన్ బోర్డు ఏఈగోపీనాద్ మెరైన్ డిఈ వెంకట్రావు సంయుక్తంగా మత్స్యకారులు సమక్షంలో భూములు పరిశీలన చేశారు. అధికారులకు జెట్టి నిర్మాణానికి సంబందించిఅనుకూలమైన భూమిని రాజయ్యపేట మత్స్యకార నాయకులు పిక్కి సత్తియ్య, ఎరిపల్లినాగేష్,పిక్కి గంగరాజు, వైస్ ప్రెసిడెంట్ పిక్కికొండలరావు, పిక్కినూకరాజు, కారేవెంకటేష్,బొంది నూకరాజు. పిక్కి రమణ తదితరులు తెలియజేశారు.

## అడ్డురోడ్డులో మెగా జాబ్‌మేళా నేడు

నక్కపల్లి/పాయకరావుపేట జూలై 13 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగకల్పనలో భాగంగాఎస్‌విఎస్ డిగ్రీకళాశాల అడ్డురోడ్డునందు ఈనెల 14వ తేదీన సుమారు 15 కంపెనీలతో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు రాష్ట్రనైపుణ్యాభివృద్ది జిల్లాఅధికారి టి చాముండేశ్వరరావుతెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలను ఇంటర్, ఐటిఐ, డిప్లొమా అలాగే డిగ్రీ పిజి వరకూచదువుకుని 18 నుంచి 40 సంవత్సరాల లోపు యువతీయువకులు సద్వినియోగంచేసుకోవలసిందిగా తెలియజేశారు. సందేహనివృత్తికోసం 8247505171, 8309561123 నెంబర్లను సంప్రదించాల్సిందిగా తెలియజేశారు.

## 15న శ్రీప్రకాష్‌లో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్

పాయకరావుపేట రూరల్, జూలై 13 ప్రభాతవార్త

పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థల అనుభందసంస్థలైన స్పెసెస్‌డిగ్రీకాలేజీనందు ఈనెల 15వ తేదీన దిప్లేస్మెంట్‌పార్క్ విశాఖపట్నం వారిచే వివిధ సాఫ్ట్వేర్ కంపెనీలకుక్యాంఫస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవీరాజుతెలియచేసారు. అర్హులు ఆసక్తిగల విద్యార్దులు తమబయోడేటా, సర్టిఫికెట్ల జిరాక్సు కాఫీలతో హాజరుకావాలని, ఎంపికప్రక్రియలో ముందుగా రాతపరీక్ష తదుపరి ఇంటర్వ్యూ ఉంటుందనిఆయన తెలియచేసారు.

## రేవుపోలవరం గ్రామాన్ని దత్తత తీసుకున్న కోస్టల్ సెక్యూరిటీ డిఎస్పీ కాళిదాసు

### ఈనెల 23న యువకులకు క్రికెట్ వాలీబాల్ పోటీలు

### త్వరలో మెడికల్ క్యాంప్

నక్కపల్లి, జూలై 13 ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం రేవుపోలవరం మత్స్యకార గ్రామాన్ని కోస్టల్ సెక్యూరిటీ డిఎస్పీ కాళిదాసుదత్తత తీసుకున్నారు. విధి నిర్వహణలో భాగంగా అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నారు. రేవుపోలవరం గ్రామంలో నిరుద్యోగులు ఎక్కువగా ఉండటంతో పోటీపరీక్షలకు సరిపడేపుస్తకాలు డిఎస్పీ త్వరలో ఇవ్వనున్నారు. ఐదుగురు పేదవిద్యార్థులకు ఆర్థికసహాయంచేయనున్నారు. వైద్యనిపుణులతో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నారు. ఈనెల 23వ తేదీన రేవుపోలవరం గ్రామంలో యువకులకు క్రికెట్ వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నారు. రేవుపోలవరం గ్రామాన్ని దత్తత తీసుకున్న డిఎస్పీ కాళిదాసుకు గ్రామనాయకులుయువకులు కృతజ్ఞతలు తెలియచేసారు.

## ఉపమాక క్షేత్రం విశిష్టతలకు నిలయం

నక్కపల్లి, జూలై 13 ప్రభాతవార్త



ఉపమాక వెంకటేశ్వరస్వామి క్షేత్రాన్ని దర్శించుకున్న అనంతరం తనకు ఎంతో మధురానుభూతిని కలిగించిందని బ్రహ్మశ్రీ చాగంటికోటేశ్వరరావు అభిప్రాయపడ్డారు. సోమవారం నిజరూపానికినిత్యంఅభిషేకం చేయడం ఉత్సవమూర్తులకు ప్రధాన ఆలయాన్ని నిర్మించడం అనేకసేవలోపూజలను మూర్తులకే నిర్వహించడం చాలా అరుదుగా ఉంటుందన్నారు. కొండపై ఉన్న ధ్రువమూర్తి (నిజరూపం) అశ్వారూడై స్వామివారు లక్ష్మీసమేతంగా దర్శనమివ్వడంతో ఈ ప్రాంతప్రజలకు ఒక వరమన్నారు. ఇంద్రియాలను అశ్వాలతో పోలుస్తారని ఇంద్రియాలలలోకి మనిషి పాడైపోతున్నాడని అటువంటి ఇంద్రియాలను అదుపులో పెట్టి మనిషి ఉత్తమగతులను ప్రసాదించేది శ్రీమన్నారాయణుడేనని అన్నారు. అందుచేత ఉపమాకక్షేత్రాన్ని దర్శించుకోవడం వల్ల ఇంద్రియాలను జయించే భాగ్యం కలుగుతుందన్నారు. కలియుగంలో మనిషి కష్టాలను కడతేర్చి ఒడ్డుకు చేర్చే దైవమే వేంకటేశ్వరస్వామివారన్నారు. అవకాశం ఉన్నప్పుడు ఉపమాకలో భాగవతం సప్తాహం ప్రవచనాలు చెప్పాల్సిందిగా ఆలయ ప్రధానఅర్చకులు ప్రసాదాచార్యులు చాగంటిని కోరగా ఆయనసానుకూలిస్తానని హామీ ఇచ్చారు. ఇందులో శ్రీవారిసేవకులు నున్న సుభాష్, కొత్తభగవాన్, గోర్ల అప్పలాచారి, గురుభవానీ దవరశింగి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపమాక క్షేత్రంలో ఆలయమర్యాదలతో చాగంటికి స్వాగతం



నక్కపల్లి, జూలై 13 ప్రభాతవార్త

ప్రముఖ ప్రవచనకారుల ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గురువారం ఉదయంఉపమాక వేంకటేశ్వరక్షేత్రాన్ని దర్శించుకున్నారు. ఆలయ ప్రధానఅర్చకులు గొట్టుముక్కలవరప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, భాగవతంసాయి గోపాలాచార్యులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఉపమాకక్షేత్రవిశిష్టతను స్థలపురాణాన్ని ఆలయప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులువారుచాగంటికి వివరించారు. గరుడాద్రి పర్వతంపై వెలసిన స్వామివారి నిజరూపాన్ని నేరుగామెట్లెక్కి చాగంటి దర్శించుకున్నారు. ఆయన గోత్రనామాలతో అర్చకులు పూజా కార్యక్రమాలునిర్వహించారు. స్వామివారి శేషవస్త్రాన్ని చిత్రపటాన్ని చాగంటికి బహూకరించారు. ఆయన ఉపమాక క్షేత్రానికి వచ్చిన విషయం తెలుసుకున్న వెంటనే నిమిషాల్లో చుట్టుప్రక్కల గ్రామానికి చెందిన అనేకమంది భక్తులు ఆలయానికి వచ్చారు. కింద ఆలయంలోదర్శనం అనంతరం ఆయన ఆలయ ప్రాంగణంలోనే కాసేపు భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు.

## కలుషిత నీటిపై గ్రామస్తుల ఆందోళన

### ఎస్సై ఆదినారాయణరెడ్డి జోక్యంతో సద్దుమణిగిన ఆందోళన

కశింకోట, జూలై 13, ప్రభాతవార్త



మండలంలోని సుందరయ్యపేట గ్రామంలో స్థానిక విశాఖ డిస్టలరీ వదిలిన కలుషిత నీటి వలన గ్రామంలో తాగునీరు కలుషిమయిందని సర్పంచ్ బందారు వాసు, ఉపసర్పంచ్ రేఖా నాగరాజు, రేఖా లక్ష్మణరావు, మారిరెడ్డి ఆనందకుమార్,రేఖా రామకృష్ణ, ఉఈ శివ,పి.జి.రాజు, రేఖా గంగఅప్పారావు, ఉఈ జానమ్మ,మొల్లి సూరమ్మ, సర్వరెడ్డి అప్పాజీ ఆధ్వర్యంలో గురువారం విశాఖ డిస్టలరీ కంపెనీ ముందు ఆందోళన చేపట్టారు. కలుషిత నీరు వలన గ్రామంలో ఉన్న బోర్లలో కంపెనీలో వస్తుందని గ్రామస్తులు తెలిపారు. దీనికి ప్రత్యామ్నాయం గ్రామంలో తాగునీరు సరఫరా చేయాలని కంపెనీ ఎండి శ్రీనివాసరావును అడిగారు. ఈ ఆందోళన వద్దకు కశింకోట ఎస్సై ఎ.ఆదినారాయణరెడ్డి చేరుకొని కంపెనీలో గల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం గ్రామస్తులకు సీఎస్ఆర్ నిధుల నుంచి తాగునీరు ఏర్పాటు చేయాని సూచించారు. కంపెనీ నుంచి వచ్చిన నీరు తాగి మూగజీవాలు చనిపోతున్నాయని ఆ నీరు తాగకుండా పెన్సింగ్ వేయాలని గ్రామస్తులు కోరారు.అందుకు ఎండి శ్రీనివాసరావు సమాధానమిస్తూ కంపెనీ వలన ఎవరికైనా ఇబ్బంది ఉంటే నేరుగా గ్రామ పెద్దలు తెలియజేస్తే సమస్య సామరస్యంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఆందోళన వలన సమస్యలు పరిష్కారం కావని తెలిపారు. గ్రామంలో తాగునీరుకు సీఎస్ఆర్ నిధుల నుంచి ఆర్వో ప్లాంట్‌ను నిర్మించి తాగునీరు అందిస్తామని తెలిపారు. కలుషిత నీరు మూగజీవాలు తాగకుండా పెన్సింగ్ ఏర్పాటు చేస్తామని సర్పంచ్ బందారు వాసు సమక్షంలో చెప్పడంతో ఆందోళనకారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విధంగా ఎస్సై ఆదినారాయణరెడ్డి జోక్యంతో ఆందోళన సద్దుమణిగింది.



## పొలంబడిలో 'విత్తనశుద్ధి' కార్యక్రమం

కొయ్యూరు, జూలై 13, ప్రభాతవార్త

గురువారం మండలంలోని చిట్టింపాడు రైతుభరోసా కేంద్రపరిధిలో స్థానిక మండలవ్యవసాయాధికారిణి ఉమాదేవి సమక్షంలో డా.వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఇందులోభాగంగా విత్తనశుద్ధి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఏఓ ఉమాదేవి వివరించారు. ఇందులోభాగంగా 1కిలో విత్తనాలకు 8గ్రాముల సూడోమోనాస్ కలిపి విత్తనాన్ని శుద్ధిచేయడం ద్వారా విత్తనాలద్వారా వ్యాపించే వ్యాపించే తెగుళ్లను అరికట్టవచ్చునని ఎంఏఓ తెలిపారు. ఆదేవిధంగా క్షేత్రస్థాయిలో వరినారుమడులను పరిశీలించి రైతులకు పోలం దున్నినప్పుడు దుక్కిలో 28కిలోల యూరియా 28కిలోల పొటాష్, 6కిలోల సింగిల్ సి.సూపర్‌ఫాస్ఫేట్ వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక రైతుభరోసాకేంద్ర సిబ్బంది, వీఏఏ, వీహెచ్ఏ, ఎంపిఐ, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాద బాధితులకు అండగా 'లోకులగాంధీ ట్రస్టు'

### నాలుగునెలల పాటు నిత్యావసర సరుకుల పంపిణీకి నిర్ణయం

కొయ్యూరు, జూలై13, ప్రభాతవార్త



గతనెల రోడ్డుప్రమాదంలో గాయపడిన కుటుంబాలకు నాలుగునెలలపాటు నిత్యావసరసరుకులు అందించేందుకు నిర్ణయించామని లోకులగాంధీట్రస్టు జనరల్‌సెక్రటరీ మఠంమురళీకృష్ణ, ట్రస్టుచైర్మన్ డా.లోకులరమేష్, వైస్‌చైర్మన్ గౌరినాయుడు, గౌరవఅధ్యక్షులు లోకులకిరణ్‌మాస్టారు, బిజెపినేతలు రీమెలచంద్రరావు, అరిమెలరాజు గురువారం ఒకప్రకటనలో తెలిపారు. ఈమేరకు గురువారం ట్రస్టుసభ్యులు రోడ్డుప్రమాదబాధితులకు ఒకనెలకు సరిపడా నిత్యావససరుకులు పంపిణీచేసారు. మరోమూడు నెలలకు సరిపడా సరుకులు అందించడం జరుగుతుందని వారు వివరించారు. బాధితులు పూర్తిగా నయమయ్యేవరకు ట్రస్టు అండగా ఉంటుందని వారు వివరించారు.

## అరకు ఎంపి మాధవితో వైసిపి నేతల భేటీ



కొయ్యూరు, జూలై13, ప్రభాతవార్త

అరకుఎంపి శ్రీమతి గొడ్డేటిమాధవితో గురువారం మండలవైసిపినేతలు డౌనూరు ఎంపిటిసి బిడిజనఅప్పారావు, మండల పంచాయితీరాజ్‌శాఖ అధ్యక్షులు పొట్టికపోతురాజు, వార్డుమెంబరు లేగులప్రసాద్ విశాఖపట్నంలోని ఎంపి నివాసంలో భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగానే జరిగిన ఈ భేటీలో మండలంలోని పలుఅభివృద్ధిపనులు, పార్టీబలోపేతం తదితర అంశాలు చర్చకు వచ్చినట్టు తెలిసింది.

## పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలపై వాలంటీర్ల ఆందోళన

గొలుగొండ జూలై 13, ప్రభాతవార్త



జనసేనా పార్టీ అధ్యక్షడు పవన్‌కళ్యాణ్ గ్రామ వాలంటీర్లపై చేసిన అనుచిత వాఖ్యలను నిరసిస్తూ ఎఎల్ పురంలో గ్రామ వాలంటీర్లు ఆందోళన చేట్టారు. కూడలిలో నిరసన తెలుపుతూ ఫ్యాకేజ్ స్ధార్ పవన్ అని, చంద్రబాబుకు దత్త పుత్రుడు, ముగ్గురు పెళ్ళాల మెగుడు అంటూ నినదించారు. వాలంటీర్లపై చేసి వాఖ్యలకు తక్షణం క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంతటి చౌకమారు మాటలు తగ్గించుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నూకాలమ్మ ఆలయంలో చోరీ, నగదు స్వాధీనం

గొలుగొండ జూలై 13, ప్రభాతవార్త

లింగంపేట శ్రీనూకాలమ్మ అమ్మవారి అలయంలో హుండీ చోరీ నగదు స్వాధీనం చేసుకునద్నామని కృష్ణాదేవిపేట ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు. పూజారి గోలకొండ త్రీమూర్తులు అందించిన ఫిర్యాదుతో రామచంద్రానురం జంక్షన్‌లో వ్యక్తిని అదుపులోకి తీసుకోని విచారించగా తాను దొంగతనం చేసానని ఒప్పుకున్నారని అన్నారు. వి మాడుగుల మండలం,వంతర్లపాలెం గ్రామానికి చెందిన గంగుపాము శ్రీనివాసరావు అనే వ్యక్తిని దొంగతనం జరిగిన మరుసటి రోజు రామచంద్రాపుర ం జంక్షన్‌లో పోలీసులను చూసి తుప్పల్లోకి పారిపోవడంతో అనుమానించి పట్టుకోని విచారించగా తానే హుండీ దోగలించినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. చోరీనగదు పెద్దల సమక్షంలో స్వాదీనం చేసుకోని కేసునయెదు చేసినట్లు తెలిపారు.

## సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతకే ప్రాధాన్యత ఇవ్వాలి : పుర్రె సురేష్‌యాదవ్

గాజువాక, జులై13, ప్రభాతవార్త



సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతకే ప్రాధాన్యత ఇవ్వాలని 59వ వార్డు వైసీపీ ఇంచార్జి, ట్రేడ్ యూనియన్ నాయకులు పుర్రె సురేష్‌యాదవ్ అన్నారు. గురువారం హిమాచల్ నగర్‌లో కొత్తగా వేస్తున్న సీసీ రోడ్లను ఆయన పరిశీలించారు. అక్కడ ఉన్న కాంట్రాక్టర్లను, క్వాలిటీ, కంట్రోల్ వారికి వర్క్ ఇన్స్‌పెక్టర్‌లకు సూచనలు చేశారు. కార్యక్రమంలో నాయకులు గాలి సన్యాసిరావు, స్టూడెంట్ ఇంచార్జి జిలాని యూత్, నాయకులు ధర్మిరెడ్డి శ్రీను, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సతూపంత్ యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసిన గురుస్వామికి ఘనసత్కారం



గాజువాక, జులై 13, ప్రభాతవార్త

షీలానగర్ శ్రీ అయ్యప్ప సేవా సంఘం నుంచి గురుస్వామి అదపాక వెంకటరమణ హిమాలయాల్లో ఉన్న సతూపంత్ స్వర్గారోహినీ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘ ప్రతినిధులు ఆయనను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సతూపంత్ యాత్ర చేయడం అంత సులువు కాదని అటువంటి మహత్తర అవకాశం తమ గురుస్వామికి రావడం చాలా ఆనందంగా ఉందని వారన్నారు.

## దేదీప్యమానంగా శ్రీవిష్ణుసహస్రనామం పారాయణం

జగదాంబ, జూలై 13, ప్రభాతవార్త



వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీగీతా భవనంలో శ్రీగీతారపచార సమితి ఆధ్వర్యంలో శ్రీగీతా ప్రచార సమితి ప్రారంభించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా లోకకళ్యాణార్థం నిర్వమిస్తున్న కోటి శ్రీవిష్ణసహస్రనమా పారాయణం నిర్విరామంగా కొనసాగుతుంది. 9వరోజు శ్రీవిష్ణసహస్రనామ పారాయణ కార్యక్రమాన్ని శ్రీకనకమమాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూశ్రీవిష్ణు సహస్రనామం పారాయణం చేయడం వలన విశ్వం సుభిక్షంగా ఉంటుందన్నారు. సంస్థ అధ్యక్షులు చావలివిశ్వేశ్వరరావు 15వ తేదీ వేద సభతో కోటి శ్రీవిష్ణుసహస్రనామం పారాయణం ముగుస్తుందన్నారు. ఈ కార ్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్, సంస్థ గౌరవ అధ్యక్షులు వై.కృష్ణమూర్తి, కార ్యదర్శి ఎం.వ.జాదేవి, కోశాధికారి జివిఆర్‌ప్రసాద్, జి.లక్ష్మీనరసింహా, మహిళా సభ్యులు అధిక సంఖ ్యలో భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికి తీర్థప్రసాదాలు, మహాప్రసాదం అందచేసారు.

## లాగరాయి పిహెచ్‌సిని ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీ

రాజవొమ్మంగి, జూలై 13, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి ప్రభుత్వ ఆసుపత్రిని రాజవొమ్మంగి యంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు గురువారం ఆకస్మిక తనిఖీ చేసారు. స్టోర్ రూమ్, రోగులు గది, స్టాక్ రూమ్, స్టాఫ్ రూమ్‌లను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో జ్వరపీడితులు ఉంటే వెంటనే పిహెచ్‌సికి తీసుకుని వచ్చేలా అవగాహన కల్పించాలని వైద్యసిబ్బందికి సూచించారు. లాగరాయి గ్రామానికి చెందిన చోడి చిన్నాలుదొర (43) అనే గిరిజనుడు ఇటీవల మలేరియా బారినపడి వైద్యసేవలు అనంతనం కోలుకోవడం జరిగింది. అతని ఇంటికి సర్పంచ్ గణిలక్ష్మి, యంపిడిఓ వైద్యసిబ్బంది వెళ్ళారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని యంపిడిఓ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పాగింగ్ చేయడం జరిగిందని, 72 మంది నుండి రక్తపూత సేకరణ చేసి వైద్యపరీక్షలను చేసారని డా.సుష్మ యంపిడిఓకు తెలిపారు. వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని యంపిడిఓ సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మిరియాల గణిలక్ష్మి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, సిహెచ్‌ఓ దైవకృపాచార్యులు, వైద్యాధికారిణి డా.సుష్మ, బొడ్డు వెంకటరమణ, హెచ్‌వి చిన్నయ్యమ్మ, సచివాలయ ఎఎన్‌ఎమ్ డి.మంగరాజు, ఎల్ టి విశ్వారెడ్డి, ఫార్మాసిస్ట్ యం.అర్జున్, ఆశవర్కరు కె.సూర్యకుమారి పాల్గొన్నారు.

## అమోజాన్ ఫ్యాషన్‌తో ప్రైమ్ డే ఆనందాన్ని కనుగొని మీ ప్రతి క్షణాన్ని ఫ్యాషన్‌గా మార్చుకోండి

విశాఖపట్నం, జూలై 13, ప్రభాతవార్త

హ్యాండ్ బ్యాగ్‌లు బూట్లు, దుస్తులు, ఆభరణాలు మేకప్ ఫ్యాషన్ తదితర బ్యూటీ కేటగిరీలలోని టాప్ బ్రాండ్‌లపై 50శాతం నుంచి 80శాతం వరకు తగ్గింపు పొందండి. ప్రైమ్ డేలో మీకు ఇష్టమైన ఫ్యాషన్ బ్యూటీ బ్రాండ్‌ల నుంచి 80శాతం కొత్త ఉత్పత్తులతో పాటు మరెన్నో విడుదల నేషనల్ జూలై 2023 జూలై 15, 16 ఈ తేదీలను గుర్తుంచుకోండి అద్భుతమైన డీల్స్ కొత్త ఉత్పత్తులు విడుదల ఆఫర్‌ల శ్రేణిని అమోజాన్ ఫ్యాసన్ బ్యూటీ బ్రాండ్‌ల శ్రేణి అందించే ఈ అసాధారణ వేడుక కోసం ప్రైమ్ సభ్యులు వేచి చూడవచ్చు ప్రతి క్షణం ఫ్యాషన్‌గా ఉండేందుకు 40 లక్షలకు పైగా స్టైల్ ్సతో షాపింగ్ చేయండి తమకు ఇష్టమైన ఉత్పత్తులపై సులభమైన రాబడిని అందుకొవచ్చు కొత్త ప్రైమ్ వినియోగదారులు తమ మొదటి ఆర్డర్‌పై ఉచిత డెలివరీతో పాటు అద్భుతమైన క్యాస్‌బ్యాక్ ఆఫర్‌లను పొందవచ్చు.ఔత్సాహికులకు వారి స్టైల్, ఆందాన్ని పెంచుకునేందుకు అనువైన అవకాశాన్ని అందిస్తుంది. మీరు రోజు ప్రైమ్ మెంబర్ కావడం ద్వారా మీరు ఈ ఉత్తేజకరమైన షాపింగ్ ఈవెంట్‌ను మిస్‌కాకుండా ఆస్వాదిస్తూ ఫ్యాషన్ బ్యూటీతో కూడిన ఆనందాల ప్రపంచాన్ని అన్‌లాక్ చేసుకోండి.

## నేడు రాజవొమ్మంగిలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామసభ

రాజవొమ్మంగి, జూలై 13, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి సచివాలయం వద్ద 14 తేదీ శుక్రవారం ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామసభ జరుగుతుందని యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. ఈపంచాయతీలో 2022.23 మార్చి నెలాఖరు వరకూ 39 పనులకు 1,594 జాబ్‌కార్డులకు చెందిన 2,792 మంది వేతనదారులు పనులకు వచ్చారని ఎస్సార్పీ బి.సూర్య తెలిపారు. 28 మంది 100 రోజులు పనిదినాలను పూర్తి చేసుకున్నారన్నారు. వేతనదారులు, మెటీరియల్‌కు కలిపి రూ.2,32,95,149లు నిధులు ఖర్చు అయ్యాయని డిఆర్పీ యం.సూరిబాబు తెలిపారు.

## మూడు విద్యాలయాల్లో దోమలు నియంత్రణకు పాగింగ్ కార్యక్రమం



రాజవొమ్మంగి, జూలై 13, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగిలో గురువారం ప్రభుత్వ కళాశాల, ఎపిఆర్ పాఠశాల, గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమపాఠశాలల్లో సర్పంచ్ గొల్లపూడి రమణి ఆద్వర్యంలో దోమల నియంత్రణకు పాగింగ్‌ను వైద్యసిబ్బంది చేసారు. వసతిగృహాల్లో ఉండే విద్యార్థినీ, విద్యార్థులు అనారోగ్య సమస్యలు వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళాలని వెల్ఫేర్ ఆఫీసర్లుకు సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గొల్లపూడి రమణి, బాలికల వసతిగృహ వార్డెన్ నాగసుశీల, యంపిహెచ్ఇఓ గొడుగు నాగవాసు, యం.యల్.హెచ్.పి రామారావు, హెల్త్‌అసిస్టెంట్ సాగిన లక్ష్మయ్య, సచివాలయ ఎఎన్‌ఎమ్ టి.గంగాభవాని పాల్గొన్నారు.

## నేడు జగన్నన సురక్ష జరిగే పంచాయతీలు ఇవే

### ఎంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, జూలై 13, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత, జెడ్డంగి సచివాలయాలు వద్ద 14 తేదీ శుక్రవారం జగన్నన సురక్ష కార్యక్రమాలు జరుగుతాయని యంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు తెలిపారు. ప్రజలు అందరూ ఈకార్యక్రమంలో పాల్గొనాలని కోరుచున్నారు.

## గ్రీన్ మిలీనియంలో మొక్కల పంపిణీ

గొలుగొండ జూలై 13, ప్రభాతవార్త



ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పరిసరాలను పచ్చనదంతో నింపాలని ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ అన్నారు. ఐకేపి అధ్వర్యంలో డ్వాక్రా మహిళలు సమకూర్చిన నిధితో పండ్ల మెక్కలను మండల కేంద్రానికి రప్పించామన్నారు.పంపిణీలోపాల్గొని మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ ఒక్క ఇంటివద్ద పచ్చదనంతో పాటు పండ్ల మెక్కలు పెంచేలా ప్రోత్సాహిస్తు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మండలంలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మెదటి దశలో 15వేల మొక్కలు రాజమండ్రి నుండి తీసుకోచ్చామన్నారు. నాల్గు రకాలలై పండ్ల మొక్కలు జామ,మామిడి, కొబ్బరి, అరెంజ్, సీతాఫలం తీసుకోని వచ్చి గ్రామాలకు సిఎల ద్వారా అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కసిపల్లి అప్పారావు, ఎపియం మంగ,సిసి శ్రీరాంమూర్తి,ఎఫ్ఎసి సిబ్బంది నాగేశ్వరరావు,సిసిలు, సిబ్బంది పాల్గోన్నారు.

## ప్రతీ శుక్రవారం డ్రై డే పాటించి గ్రామాల నుంచి డెంగ్యూను తరిమేద్దాం



గొలుగొండ జూలై 13, ప్రభాతవార్త

వారంలో ప్రతీ శుక్రవారం డ్రై డే పాటించి గ్రామాల నుంచి డెంగ్యూను తరిమేద్దాం అనే నినాదంలో గొలుగొండ పిహెచ్‌సి డాక్టర్లు మదుసూదనరావు, దనుజయ్ అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వర్షాలు ప్రారంభం కావడంలో ప్రతీ ఇంటి వద్ద నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. వారంలో ప్రతీ శుక్రవారం డ్రై డేగా పాటించి నీటి నిల్వ ఉంచే పాత్రలను రోజంతా కాళీగా ఉంచాలన్నారు. సీజన్ వ్యాధుల నుండి మనలను మనమే రక్షించుకోనేలా ఆరోగ్యశాఖ సూచనలు,సలహాలు పాటించాలన్నారు. జోగంపేట కూడలి నుండి గొలుగొండ మండల కేంద్రం వరకు నిర్వహించిన ర్యాలీలో ఆరోగ్యపరమైన సూచనలను వివరిస్తు డ్రై డే పాటించాలి నినాదాలు చేసారు. ఇంటి పరిసరానలు శుభ్రంగా ఉంచుకోని,నీటి నిల్వలు వారం రోజులు దాటి ఉండకుండా దోమలు వ్యాప్తిని అరికట్టాలన్నారు. కుండీలు, గోళాలు పూర్తిగా అరబెట్టాలన్నారు. వాటర్ ట్యాంకులపై మూతులు ఉండేలా జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ కార్యమ్రంలో సిహెచ్ఓ బివి ప్రసాద్,సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గోన్నారు.

## ఉపాధ్యాయులపై బొత్స కక్ష సాధింపు చర్యలు అన్యాయం : బుద్ద నాగజగదీష్

అనకాపల్లి, జూలై 13, ప్రభాతవార్త



ఉమ్మడి విశాఖ జిల్లాలో 3200 మంది అన్ని కేటగిరిలకు చెందిన ఉపాధ్యాయులు ఉన్నారని, దీనిలో 2,200 మంది బదిలీలలకు దరఖాస్తు చేసుకున్నారని 1800 మందికి బదిలీలు జరిగాయని మిగతా వారందరూ కూడా నిరాశ నిస్రృహలకు గురయ్యారని, ప్రభుత్వ సిఫార్సు చేస్తున్న ఉపాధ్యాయ అక్రమ బదిలీల తక్షణమే నిలుపుదల చేయాలని అనకాపల్లి జిల్లా టిడిపి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ బుద్దనాగజగదీశ్వరరావు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలకుసుమారు 80 వేల మంది దరఖాస్తు చేసుకుంటే 52 వేల మందికిబదిలీలుజరిగాయని, కేటాయించిన స్థలంలో పోస్టులు ఖాళీ లేకపోవడం సాంకేతిక కారణాల వంటి ప్రభుత్వ వైఫల్యాలు వల్ల ఎప్పటికీ చాలా మంది ఉపాధ్యాయులకు పోస్టింగ్ ఇవ్వలేదని నాగజగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. మంత్రి బొత్స సత్యనారాయణ బదిలీలకు ముందు 200 ంది ఉపాధ్యాయులుకు ప్రభుత్వ సిఫార్సులతో బదిలీలు 500 మందికి బదిలీలుచేసినట్టుగా తెలుస్తుందని, ప్రభుత్వ సిఫార్సులతో బదిలీలు చేపట్టడం వల్ల మొత్తం బదిలీలు ప్రక్రియ అపహాస్యానికి గురైందని బదిలీల్లో అన్యాయంజరగిన వారికి ప్లేసులు కేటాయంపిఉలు విపరీత జాప్యం చేస్తున్న డిఇఒలు సిఫార్సుల బదిలీలకు మాత్రం వెంటనే పోస్టింగ్ ఇస్తున్నారని తక్కిన వారి విసయంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని నాగజగదీష్ విమర్శించారు. ఉద్యోగ విరమణకు సిద్ధ:గా ఉన్న 200 ంది మహిళా పురుష ఉపాధ్యాయులు ఏజెన్సీ ్రఆంతాలకుపోస్టింగ్లు ఇవ్వడం ఇది ముమ్మాటికి విద్యాశాఖ మంత్రి బొత్స ఉపాధ్యాయులపై కక్ష సాధింపుచర్యలకు పూనుకుంటున్నారని ఉదో ్యగం ఉపాధ్యాయ వర్గాలుఎలాగా వైసిపికి ఓట్లు వేయరు కాబట్టి వీళ్ళనివేధించిన ఫర్వాలేదని పత్రిక విలేకరుల సమావేశంలో బహిరంగంగామాట్లాడారని, వైసిపి ప్రభుత్వానిక వ్యతిరేకంగా విజయవాడలో నిర్వహించిన ఊరేగింపును దృష్టిలోపెట్టుకుని కక్ష సాధింపు చర్యలకు పూనుకున్నారని అనకాపల్లి జిల్లాలో ఏకోపధ్యాయ పాఠశాలల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని దీంతోఉపాధ్యాయులై ఒత్తిడి ఎక్కువ ఉందని అన్నారు.సింగిల్ టీచర్స్ స్కూళ్ళలో ఉపాధ్యాయులు అత్యవసరంగా సెలవుపెడితే ఆ పాటాల మూసివేత అవుతుందని కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ప్రతి పాఠశాలకు ఉండాలని నిబందనను ప్రస్తుత ప్రబుత్వం తుంగలో తొక్కుతుందని నాగజగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. పిల్లలుచదువు కోడానికి అవకాశాలు కల్పించకుండా విద్యాసంస్కరణలకుమధ్యాహ్నం భోజనం ఇతరయాప్‌ల గోలతో ఒత్తిడికి గురవుతున్నారని, బదిలీలో ఉపాధ్యాయులకు ఇప్పటికీ జీతాలు ఇవ్వకపోవడం ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యానికి నిదర్శనం బదిలీలలో పారధర్శకత సాటించాలని,బదిలీ ఉపాధ్యాయులకు వెంటనే జీతాలుచెల్లించాలని నాగజగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ చేశారు. విలేకరుల సమావేశంలో బొడి వెంకటరావు, కుప్పిలి జగన్,మల్లగణేష్, ,గుడాల సత్యనారాయణమల్ల శివన్నారాయణ భర్నికాన శ్రీనివాసరావు, పూడి త్రినాధ బుద్ద భువనేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద సంస్థలో ఉచిత బిపి, షుగర్ వ్యాధులకు వైద్యసేవలు

జగదాంబ, జూలై 13, ప్రభాతవార్త



స్నేహా సంధ్య ఏజ్‌కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్నేహసంధ్య ఏజ్‌కేర్ ఫౌండేషన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.ఎస్.రాజు నేబుత్వంలోప్రతి నెలా రెండో గురువారం, వన్‌టౌన్‌లో ఉన్న స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో ఉచిత బిపి,షుగర్‌కా ్యంపుల నిర్వహించారు. ఈ వారం క్యాంపులో డాక్టర్.సూర్య తేజ పేషెంట్లను పరీక్షించి సయానికి మందులు, తగిన వ్యాయామం అవసరమని డాక్టర్ సూచించారు. వివేకానంద సంస్థ అధ్యక్షులుసూరాడ అప్పారావు మాట్లాడుతూ ఉచిత బిపి,షుగర్ వైద్యసేవలు అందరూ వినియోగించుకోవాలని,ఉచితంగాపరీక్షలుచేసి, ఉచితంగా మదులు అందచేయబడతాయన్నారు. ఈ వైద్య శిబిరంలో స్నేహసంధ్య ఏజ్‌కేర్‌ఫౌండేషన్ వైద్య బృందం పుండరీ కాక్షయ్య , ప్రసాద్‌నాయుడు,సుమతి,లావణ్య,రత్నం, రవిలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్దే జగన్ లక్ష్యం

## శంకుస్థాపన కార్యక్రమంలో నగర మేయర్



ఆరిలోవ, జూలై 13, ప్రభాతవార్త

రాష్ట్రం అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. ఈ మేరకు గురువారం ఆరిలోవలో వివిధ ప్రాంతల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు పూజ కార్యక్రమాలతో శంకుస్థాపనలు నిర్వహించారు. 11వ వార్డు బాలాజీనగర్‌లో తారు రోడ్డు, ముస్తాఫాకాలనీలో రోడ్డు నిర్మాణానికి 34 లక్షలు, ముస్లిం కమ్యూనిటీ



హాలుకు 54 లక్షలు, భరత్‌నగర్, అప్పార్ కాలనీ రోడ్లకు 39 లక్షలతో జీవీఎంసీ నిధులతో శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆరిలోవ ప్రాంత ప్రజలు తనను నమ్మి అత్యంత మెజారిటీతో గెలిపించారని, జగనన్న ఆదేశాల మేరకు అన్ని వార్డుల అభివృద్ధి చేసే దిశగా ఆరిలోవలో ప్రతి వీధి అభివృద్ధి చేయాలనే ఆలోచనతో శంకుస్థాపనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పచ్చెనెలలో రైతు బజారు, ఆదేవిధంగా అందరికీ అందుబాటులో నూతన కళ్యాణ మండపానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెదేపా మేనిఫెస్టో ప్రచారం

ఆరిలోవ, జూలై 13, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ గురువారం స్థానిక 10వ వార్డు పరిధిలో గల గాంధీనగర్, శ్రీరామనగర్‌లో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్ళి మేనిఫెస్టోని వివరించారు. రానున్న ఎన్నికల్లో తెదేపాను గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, కార్యదర్శి కేతా సత్యనారాయణ, కర్రి వెంకటరామారావు, సి.హెచ్ అప్పలనాయుడు, చైతన్య, వరహాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత డెంటల్ క్యాంప్



ఆరిలోవ, జూలై 13, ప్రభాతవార్త

స్థానిక 11వ వార్డు ఆరిలోవ పరిధిలోగల అంబేద్కర్ నగర్‌లో గురువారం ఎంవీఎల్ వారి ఆధ్వర్యంలో గీతం డెంటల్ హాస్పటల్స్ సౌజన్యంతో మెగా డెంటల్ ఫ్రీ క్యాంప్‌ను నిర్వహించారు. ఫ్రీ డెంటల్‌లో సుమారు 100 మంది దంత పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యులు డా॥ సునీల్ కుమార్, డా॥ జెస్సియా, డా॥ ధరణి, డా॥ శారదా, ఎంవీఎల్ కార్యవర్గం సభ్యులు ఎస్వీ బాబా, వాసు, వాసు డిజిటల్స్, వై. శ్యామండ్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్‌రెడ్డి నీ అంత నీచుడు దేశంలో ఎవరూ లేరు

## జనవాణిలో సుందరపు

విశాఖపట్నం, జూలై 13, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నీ అంత నీచుడు దేశంలో ఎవరూ లేరని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలమంచిలి నియోజకవర్గం ఇంచార్జి సుందరపు విజయ్‌కుమార్ ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం పాలన కొనసాగుతుందని విమర్శించారు. రాష్ట్రం పాలనకు ఇంటికి పంపించే సమయం కొన్ని నెలల్లో ఉందని తెలిపారు. జనవాణి కార్యక్రమం పంపించే సమయం కొన్ని నెలల్లోనే ఉందని తెలిపారు. జనవాణి కార్యక్రమం మండలంలో తిరుగుతూ జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసును ప్రజలకు చూపిస్తూ ప్రచారం చేశారు. రానున్న ఎన్నికల్లో ఎలమంచిలి నుంచి జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను గెలిపించాలని కోరారు. గ్రామస్థులు సుందరపుకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినాష్ రెడ్డిని ఎంపీగా చేయడం కోసం సొంత బాబాయిని గొడ్డలితో చంపి గుండెపోటుగా చిత్రీకరించారని ఆరోపించారు. జగన్మోహన్‌రెడ్డి మీ పాలనలో జరుగుతున్నా కాల్పినేతలు ఇసుక కేసులు పెట్టడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు పైలా రామనాయుడు, పప్పల నూకన్నదోర, రవి, చొప్ప శ్రీను, బొడిపల్లి అప్పారావు, అన్నంబాబ్జి, పప్పల రమణ, లాలం సోమునాయుడు జాగారపు కేశవ, ఆగ్గాల భాస్కరరావు జన సైనికులు పాల్గొన్నారు.

# డిఆర్ఎం కప్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ పోస్టర్ విడుదల

## 22, 23 తేదీల్లో ఛాంపియన్‌షిప్



జగదాంబ, జూలై 13, ప్రభాతవార్త

డిఆర్ఎం కప్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌ను ఈస్ట్‌కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ వాల్తేరు ఈనెల 22 నుంచి 23వ తేదీ వరకు విశాఖపట్నంలోని రైల్వేస్టేడియంలోని రైల్వే స్విమ్మింగ్‌పూల్‌లో నిర్వహిస్తుంది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఎడిఆర్ఎం (ఆపరేషన్స్) మనోజ్‌కుమార్ సాహు, స్పోర్ట్స్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్ భాటి,సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (కో ఆర్డినేషన్) ఎకె మోహరానా, కోశాధికారి అవినాష్ శర్మ, ప్రధానకార్యదర్శి శ్రీరెడ్డి సమోంలో డిఆర్ఎం అనూప్‌సత్పతి ఆవిష్కరించారు. శ్రీనివాస్, ఇతర అధికారులు 4వ డిఆర్ఎం కప్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ 50 మీటర్ల ఫ్రీస్టయిల్, బ్యాక్ స్ట్రోక్, బటర్‌ఫ్లై ఈవెంట్‌లలో నిర్వహించబడుతుంది. ఈవెంట్‌లు ఆరు వయోసమూహాలలో జరుగుతాయి. అంటే18 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి ఓపెన్(గ్రూప్-15-17 సంవత్సరాల (గ్రూప్1,(గ్రూప్2, 12-14 సంవత్సరాలు, 10-11 సంవత్సరాల వయస్సు వారికి (గ్రూప్-3, 8-9 సంవత్సరాల వయస్సు వారికి (గ్రూప్ 4, 6-7 సంవత్సరాల వయస్సు వారికి (గ్రూప్ 5 పైన పేర్కొన్న అన్ని కేటగిరీలు బాలురు, బాలికల సమూహాలకు ఉంటాయి. ఛాంపియన్‌షిప్‌లో 180 మందికిపైగా పాల్గొనున్నారు. ఆసక్తి గలవారు సెక్రటరీ 9346256465, 8688406530. సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌ను సంప్రదించవచ్చు.

# హ్యాండ్ లూమ్ ఉత్పత్తులకు మరింత ఆదరణ



## నగర మేయర్ గొలగాని

విశాఖపట్నం, జూలై 13, ప్రభాతవార్త

విశాఖలో వీవ్స్ అండ్ క్రాఫ్ట్స్ హ్యాండ్ లూమ్ వస్త్ర ప్రదర్శన ఆరంభం. భారతీయ సంస్కృతిలో స్టైల్ హ్యాండ్ లూమ్ వస్త్ర ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని విశాఖ నగర మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ వెంకటహరికుమారి అన్నారు. నగరంలో బీచ్ రోడ్డు లో గల ద గ్రేట్ వే లో ఏర్పాటైన కృతి వీవ్స్ అండ్ క్రాఫ్ట్స్ హ్యాండ్ లూమ్ వస్త్ర ప్రదర్శన మేయర్ వెంకటహరి కుమారి ప్రారంభించారు గౌరవ అతిథులుగా డివిజనల్ మేనేజర్ గణపతి కాదే విరెళ్ ఇండస్ట్రీస్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ పద్మజా లు కూడా హాజరయ్యారు. మేయర్ వెంకటకుమారి పద్మజలతో కలిసి జక్కర్డ్ హాలులో కొలువుదీరిన చేనేత కారుల వస్త్రోత్పత్తులు తిలకిస్తూ వాటి తయారీ గురించి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలేదన్నారు. ఈ హ్యాండ్ లూమ్ ఉత్పత్తుల తయారీ చేనేత కారుల శ్రమ ఎంతో ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత కారుల కష్టానికి తగ్గ ఫలితం లభిస్తుందన్నారు. నేటి తరం యువత్ కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. డిజైనర్లు సైతం దేశంలో చేనేత కారులు నేస్తున్న ఈ హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా డిజైన్ చేస్తున్నారు మేయర్ అన్నారు. నిర్వాహకులు యలమంచిలి శ్రీలత మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శనలో దేశంలోని 14నగరాల నుంచి చేనేత కారుల చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 50వేల రకాల వస్త్రాల ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

# రక్తహీనత అవగాహనకు పీ అండ్ జీ నానా ఎనీమియా బస్సు యాత్ర ప్రారంభం

విశాఖపట్నం, జూలై 13, ప్రభాతవార్త



గత సంవత్సరం భారతదేశంలోని ఉత్తరాది ప్రాంతంలో నానా ఎనీమియా బస్సు యాత్రను విజయవంతంగా చేపట్టిన పీ అండ్ జీ హెల్త్ ఫాగ్సి సహకారంతో నా నా ఎనీమియా బస్సు యాత్ర 2.0ను విశాఖలో గురువారం ప్రారంభించింది. భారతదేశంలోని దక్షిణాధి ప్రాంతాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరించే ఉద్దేశంతో నా నా ఎనీమియా బస్సు యాత్ర చేపట్టినట్టు ఆ సంస్థ ప్రతినిధులు చెప్పారు. ఈ యాత్ర ఆంధ్రప్రదేశ్ తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక కేరళ మీదుగా సాగి బెంగళూరులో ముగుస్తుంది. ఈసందర్భంగా ప్రాక్టర్ అండ్ గ్యాంబుల్ హెల్త్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మిలింద్ ధాటే మాట్లాడుతూ ఈ ఏడాది నానా ఎనిమియా బస్సు యాత్ర 2.0ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. భారతదేశంలో ఐరన్ లోపంపై అవగాహన పెంచడానికి దీనిపై పూర్తి విజ్ఞానం అందించేందుకు పి అండ్ జి హెల్త్ అంకితమైందని ఇప్పుడు భారతదేశంలోని దక్షిణ ప్రాంతాలకు కూడా లక్షణాలను గుర్తించడానికి వాటిని అధిగమించడానికి చర్యలు తీసుకోవడానికి ప్రజలను శక్తివంతం చేయడానికి ఆ విజయం మమ్మల్ని ప్రోత్సహించిందని తెలిపారు.

# పర్యావరణ హితంగా జీవించాలి

## - ఎకో వైజాగ్ విజయానికి విద్యార్థులు కృషి చేయండి

## - ట్రాఫిక్ రూల్స్ పాటించండి : జిల్లా ఎన్జీవోస్ ఫోరం అధ్యక్షురాలు డాక్టర్ శశిప్రభ

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

పర్యావరణహితంగా జీవించాలని, ఒక్కసారి వాడి వదిలేసిన ప్లాస్టిక్ వినియోగించవద్దని, సమస్త జీవరాశులను కాపాడుకోవాలని జిల్లా ఎన్జీవోస్ ఫోరం అధ్యక్షురాలు డాక్టర్ శశిప్రభ పిలుపునిచ్చారు. కప్పరాడలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో సిఫా ఎన్జీవో, ఎస్‌బిసిసి సంస్థలు సంయుక్తంగా గురువారం ఉదయం పర్యావరణ పరిరక్షణ, రహదారి భద్రత, ఎకో వైజాగ్ తదితర అంశాల మీద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు కో వైజాగ్‌ను విజయవంతం చేయడానికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని కోరారు. ట్రాఫిక్ రూల్స్‌ను పాటించి, రహదారి ప్రమాదాలు నివారించడానికి పూర్తిస్థాయిలో కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు, అన్నదమ్ముల చేత ట్రాఫిక్ నిబంధనలు పాటింపజేయాలన్నారు. నిబంధనలు పాటించకపోవడం వలన రోడ్డు ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు వస్తాయని తద్వారా వారి కుటుంబం నిరంతరం బాధపడాల్సి వస్తుందని వివరించారు. అందుకే రహదారి ప్రమాదాలు నివారించడానికి కృషి చేయాలని ఇందుకు ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని, తమ కుటుంబాలకు నిరంతరంగా హెచ్చరిస్తూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిఫ్త్ టౌన్ ఏఎస్సై ఆదిరాజు, విజయమాలిని, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ మారణకాండపై కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కఠిన నిర్ణయం తీసుకోవాలి

## ముఖ్యఅతిథి చైర్మన్ డా.జాన్‌వెస్లీ



జగదాంబ, జూలై 13, ప్రభాతవార్త

మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూక్రిస్టియన్ జెఎసి విశాఖపట ్నం ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీవిగ్రహం నుంచి జైల్‌రోడ్డు డాబాగార్డెన్స్ జగదాంబ జంక్షన్ జడ్జికోర్టు సింగ్ హోటల్ జంక్షన్ మీదుగా ఆర్టీసి కాంప్లెక్స్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ పాల్గొన్నారు. క్రిస్టియన్ జాయింట్ యాక్షన్‌కమిటీ విశాఖపట్నం అధ్యక్షులు ఎంఎ పాల్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని పలు క్రైస్తవం సంఘాలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.జాన్‌వెస్లీ మాట్లాడుతూ ఇప్పటికే మణిపూర్‌లో రెండు నెలలుగా జరుగుతునన్న ఈ మారణ హోమంలో 122 మంది ప్రాణాలు కోల్పోయారని 60 వేల మంది నిరాశ్రయులయ్యారని ఎన్నో గ్రామాలు ప్రజలు తమ ఊర్లు విడిచి వెళ్లిపోవం జరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితి మునుపెన్నడు ఏ రాష్ట్రంలోను లేదని ఈ మారణహోమాన్ని ఆపే దిశగా కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మణిపూర్లో క్రైస్తవులకుచర్చిలపై, క్రైస్తవుల ఆస్తులపైనా జరుగుతున్న ఉద్దేశకరపూరిత దాడులను అరికట్టాలని కోరారు. ఇలాంటి చర్యలు భారతదేశంలో జరగడం వల్ల ప్రపంచదేశాల్లో భారతదేశం చులకన అవుతుందని అందువల్ల ప్రభుత్వాలు ఈ విషయంలో ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుని ఆనగాలోనిలోయ ప్రాంత ప్రజలు కుకీలు నాగాలకు మధ్యలో సయోధ్య కుదిర్చి శాంతిని, సమాధానాన్ని ఆ రాష్ట్ర ప్రజలకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహం నుంచి భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవ నాయకులు, పాస్టర్లు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారతీయ సంప్రదాయ నేత వస్త్రాలతో వివాహ వేడుకలు



జగదాంబ, జూలై 13, ప్రభాతవార్త

నగరవాసులు వివాహ సందర్భాలలోను మరియు పండుగ సమయాల్లో నేషనల్ సిల్క్ ఎకె స్పో వస్త్రాలు ఒకప్రత్యేక అనుభూతిని అందిస్తాయి. మీ శుభకార్యాలను మరింత ఆనందంగా జరుపుకోవడానికి మీరు ఎంతగానో ఎదురు చూస్తున్న నేషనల్ సిల్క్ ఎక్స్‌పో ఎగ్జివిషన్ కమ్ సేల్ మరోసారి మీ నగరానికి విచ్చేసింది. నేషనల్ సిల్క్ ఎక్స్‌పో దేశంలోని వివిధ రాష్ట్రాలలో అద్వితీయంగా మగ్గంపై రూపొందించిన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించు వస్త్రాలను అన్నింటిని ఒకేచోట అందుబాటులో ఉంచుతుంది. నేషనల సిల్క్ ఎక్స్‌పోనుదర్శించడం అంటే భారతీయ చేనేత సంప్రదాయ వస్త్రాల యాత్ర చేసినట్టే. నేషనల్ సిల్క్ ఎక్స్‌పో ప్రదర్శన మరియు అమ్మకాలు నోవాటెల్ హోటెల్, బీచ్‌రోడ్డులో 13 నుంచి 17వ తేదీ వరకు ఐదురోజులపాటు నిర్వహిస్తున్నారు. దేశంనలుమూలల నుండి వచ్చిన నేత కార్మికులు వేలాది రకాల సిల్క్ మరియు కాటన్ వస్త్రాలు, డిజైనర్‌బ్లౌజులు, కుర్తీలు వగైరా ఎన్నెన్నో అన్నింటిని ఒకేచోట 50 శాతం వరకు తగ్గింపు ధరలలో మీకోసం అందిస్తున్నారు.ఈ ప్రదర్శనలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండితెచ్చిన మహారాష్ట్ర పైథాని సిల్క్ చీరలు, కర్ణాటక నుంచి బెంగుళూరు సిల్క్ వస్త్రాలు, పశ్చిమ బెంగాల్‌కు చెందిన బలూచారి, జమ్దానీ, టాంగైల్, ఢకాయ్ మాస్లిన్ సిల్క్, లినెన్ వంటి ఎన్నో విభిన్న సాంప్రదాయ దుస్తులు దర్శించవచ్చు. ఇవన్నీ దేశంలోని తయారీదారులు నుండినేరుగా సేకరించి మీకు తక్కువ ధరలకు అందచేస్తున్నారు. ఇంకా ఈ నేషనల్ ఎక్స్‌పోలోచీరలు, దుప్పట్లు, సల్వార్ దుస్తులు వివిధ డిజైన్‌లలో లభిస్తాయి. వీటిలో బీహార్‌కు చెందిన టస్సార్, మట్కా, భ్రాగలూ ఎర్ సిల్క్, గుజరాత్‌కు చెందదిన సాంప్రదాయ బంధిని, కచ్ ఎంబ్రాయిడరీ, పటోలా, తమిళనాడుకు చెందిన పేరొందిన కంజీవరంలతోపాటుగా జమ్ము కాశ్మీర్ నుండి తెచ్చిన ఎంబ్రాయిడరీ సిల్క్ అండ్ తాబీ సిల్క్ చీరలున్నాయి. అలాగే ఉత్తరప్రదేశ్ నుండి బనారసీ పట్టుచీరలు, జమ్ధానీ, షిఫాన్ చీరలు, లక్నవి చికాన్ వర్క్ చీరలు మరియురాజస్థాన్ నుండి బంధిని,బంధేజ్, హ్యాండ్-బ్లాక్ ప్రింట్లు లభిస్తాయి. నగర వాసులు ఈ అవకాశం వినియోగించుకుని,తమకు నచ్చిన వస్త్రాలను కొనుగోలు చేయాల్సిందిగా నిర్వాహకులు కోరారు. ప్రవేశం ఉచితం. అన్ని రకాల కార్డుల చెల్లింపులు స్వీకరిస్తారు. ప్రదర్శన ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉంటుంది.

# విద్యాప్రమాణాలు మరింత మెరుగుపర్చాలి

## -ఎస్ఎస్సీ పరీక్షల్లో శతశాతంఉత్తీర్ణత లక్ష్యంగా పనిచేయాలి:

## -సాంఘిక విషయాలపై విద్యార్థులలో అవగాహన కలిగించాలి

## -జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి



అనకాపల్లి, జూలై 13, ప్రభాతవార్త

పాఠశాలల్లో విద్యాప్రమాణాలు మరింత మెరుగుపరిచే దిశగా ఉపాధ్యాయులు, అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి ఆదేశించారు. గురువారం గుండాలు దగ్గర గల సచివాలయ సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులుతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కూల్ ఆవరణ మరియు తరగతిగదులలో ఆహ్లాదకర వాతావరణం ఉండేలా మరియు పారిశుధ్యం-పరిశుభ్రత పక్కాగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యాభోధనలో అవసరమైన మార్పులుచేసి విద్యార్థులలో జిజ్ఞాసను కలిగించడం, ఆసక్తిపెంచడం ద్వారా ప్రజ్ఞను వెలికితీయాలన్నారు. విద్యార్థులలో అవగాహన స్థాయిని తెల్సుకునేందుకు 3 నుంచి 10వ తరగతి విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులలో డిజిటల్ టెక్నాలజీ వినియోగం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులుకు వీలైనత సహాయం అందించాలన్నారు. రానున్న సంవత్సర పదోతరగతి పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పనిచేయాలన్నారు. బాల్యవివాహాలు, బాలకార్మికులు ముందస్తు గర్భం మొదలైన వాటివల్ల జరిగే నష్టాలను తెలియచేస్తూ సాంఘిక విషయాలపై విద్యార్థులలో అవగాహన కలుగచేయాలన్నారు. నాడు-నేడు కింద చేపడుతున్న పనులను త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశవలో జిల్లా విదా ్యశాఖాధికారి వెంకటరమణమ్మ,ఎడి రవిబాబు, మండల విద్యాశాఖ అధికారులు, ఎపిడబ్ల్యుఐడిసి జెఇ ప్రసాద్, సర్వశిక్షాఅభియాన్, ఇఇ నారాయణరావు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్లమ్ డాగ్ హస్బెండ్ చిత్ర యూనిట్ సందడి

విశాఖపట్నం, జూలై 13, ప్రభాతవార్త



స్లమ్ డాగ్ హస్బెండ్ చిత్ర పేక్షకులు చూస్తున్నంసేపు ఎంతో నవ్వుతూ బాగా ఎంజాయ్ చేస్తారని చిత్ర హీరో సంజయ్ అన్నారు. స్లమ్ డాగ్ హస్బెండ్ చిత్ర యూనిట్ ప్రయోషన్‌లో భాగంగా గురువారం బీచ్ రోడ్లో సందడి చేశారు. ఈ సందర్భంగా చిత్ర హీరో సంజయ్ మాట్లాడుతూ తన తండ్రి నటుడు బ్రహ్మాజి ఆశీస్సులతో తాను ఈ చిత్రంలో నటించమన్నారు. మైక్ యూవీస్ బ్యానర్ అప్పిరెడ్డి ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్ర విషయానికి వస్తే హీరోకి జాతకాలు అంటే ఎంతో విశ్వాసం అన్నారు. హీరోయిన్ ప్రణవి మాట్లాడుతూ తాను ఒక స్లమ్‌లో ఉండే మౌనిక అనే పాత్రలో నటించామన్నారు. ఎంతో హాస్యాస్పదంగా ప్రతి ఒక్కరూ నవ్వుకునేలా ఈ చిత్ర కధాంశం ఉంటుందన్నారు. ఈనెల 21న స్లమ్ డాగ్ హస్బెండ్ చిత్రం విడుదల అవుతుంది అని ప్రేక్షకులందరికీ ఆదరించాలని కోరారు. నటుడు జబర్ధస్ కమెడియన్ యాదమరాజు మాట్లాడుతూ ఈ చిత్రానికి ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహించగా అప్పిరెడ్డి నిర్మాతగా వ్యవహరించారు. సప్తగిరి, తన కామెడీ చాలా అద్భుతంగా ఉంటుంది అన్నారు. ప్రేక్షకులు అందరూ ఆదరించాలని కోరారు. ఆనన్ ఫ్లిక్స్ డిజికాగ్ ప్రమోషన్ పార్టనర్స్‌గా వ్యవహరించారు. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా యూనిట్ ఓ ప్రైవేట్ కాలేజీలో సందడి చేశారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆశీలమెట్ట బ్రాంచ్
డి.నెం. 10-4-18/A, గ్రౌండ్ ఫ్లోర్, విమల కాంప్లెక్స్, ఆశీలమెట్ట, రామ్‌నగర్, విశాఖపట్నం, ఫోన్: 0891-2740464. ఇ-మెయిల్ ఐడి: ubin0813435@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To:

**(1). శ్రీమతి కిలారి లక్ష్మీ జగదీశ్వరీ (సహ-అభ్యర్థి & కె. నాగేశ్వరరావు యొక్క చట్టబద్ధమైనవారసురాలు)**, డి.నెం. 4-6/12, లక్ష్మీపురం గ్రామం, వేపగుంట దగ్గర, పెందుర్తి మండలం, విశాఖపట్నం-530047. **(2) మాస్టర్. కిలారి పి. రామ్‌చరణ్ (కుమారుడు మరియు కె. నాగేశ్వరరావు యొక్క చట్టబద్ధమైనవారసుడు)**, డి.నెం. 4-6/12, లక్ష్మీపురం గ్రామం, వేపగుంట దగ్గర, పెందుర్తి మండలం, విశాఖపట్నం-530047. **(3) శ్రీ కిలారి మేఘన ప్రసన్న (కుమార్తె మరియు కె. నాగేశ్వరరావు యొక్క చట్టపరమైనవారసురాలు)**, డి.నెం. 4-6/12, లక్ష్మీపురం గ్రామం, వేపగుంట దగ్గర, పెందుర్తి మండలం, విశాఖపట్నం-530047.

డియర్ సర్ / మేడమ్

**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా ఆశీలమెట్ట బ్రాంచ్ నందలి **శ్రీ కిలారి నాగేశ్వరరావు మరియు శ్రీమతి కిలారి లక్ష్మీ జగదీశ్వరీ** అనే పేరు గల మీ లోన్ ఖాతాను తేది **16.01.2023**న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 30.04.2023 నాటికి క్రింద చూపిన విధముగా **రూ. 26,28,955.41 (అక్షరాల ఇరవై ఆరు లక్షల ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల యాభై ఐదు రూపాయలు మరియు నలభై ఒకటి పైసలు)** మరియు ఛార్జీలు కలిపి మొత్తం బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| హోమ్ లోన్ | రూ. 20.00 లక్షలు | రూ. 19,61,438.94 |
| మార్టుగేజ్ లోన్ | రూ. 8.00 లక్షలు | రూ. 6,67,516.47 |
| | మొత్తం | రూ. 26,28,955.41 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ. 26,28,955.41 (అక్షరాల ఇరవై ఆరు లక్షల ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల యాభై ఐదు రూపాయలు మరియు నలభై పైసలు)** మరియు తేది. 01.05.2023 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

**(పెందుర్తి జాయింట్ ఎస్ఆర్ఒ, రిజిస్టర్డు సేల్‌డీడ్ నెం. 1418/2014 ప్రకారం శ్రీ కిలారి నాగేశ్వరరావు మరియు శ్రీమతి కిలారి లక్ష్మీ జగదీశ్వరీ పేరున గల ఆస్తి).** విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, పెందుర్తి ఎస్ఆర్ఒ, లక్ష్మీపురం గ్రామం, ఎస్. నెం. 27/6, 27/5A, అసెస్‌మెంట్ నెం. 100009/71960, డి.నెం. 4-12/6 లోని మొత్తం 118.41 చ॥గ॥ లేదా 99.00 చ॥మీ॥ స్థలంతో అందులోని గ్రౌండ్ ఫ్లోర్ 800 చ॥అ॥, 1వ అంతస్తు 800 చ॥అ॥ కలిగిన ఆర్‌సిసి శ్లాబ్ ఇల్లు. హద్దులు: తూర్పు: ఎస్ఎస్ఎస్ఎల్‌డి భవాని ఇల్లు (డి.నెం. 4-12/5), దక్షిణం: శ్రీ ఎస్‌కెఎస్ బాపురావు స్థలం, పడమర: శ్రీ ఎస్‌కెఎస్ బాపురావు స్థలం, ఉత్తరం: వేపగుంట నుండి పినగాడి ఆర్ఒబి వరకు 40 అ॥ రోడ్డు.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

**తేది: 24.05.2023, స్థలం: విశాఖపట్నం** సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
ఆర్ ఓ స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, రీజినల్ ఆఫీస్: 10-1-44/10&11, 4వ అంతస్తు, పీజే ప్లాజా, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం-03, . e-mail: sarvis@bankofbaroda.com

అధీకృత అధికారి పేరు : శ్రీ పంకజ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 7995565212

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన**

అపెండిక్స్- IV – A (రూల్ 6 (2) & 8(6) చూడుము)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారు **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు** చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము + వడ్డీ, ఇతర ఖర్చులు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ "** మరియు **" అక్కడ ఏమున్నదో అదే "** **పద్ధతి** పై విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులకు** ఇందుమూలముగా సూచించటమైనది. **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు, బకాయిలు, ఆస్తుల వివరాలు, ఇ-వేలం తేది, సమయం, రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్డు పెంచు మొత్తం వివరములు దిగువ తెలుపబడినవి.**

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: **1) మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ఇన్‌ఫ్రాటెక్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్స్**, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **2.జగుపిల్ల సాయి సిరి లాస్య,** తండ్రి : జగుపిల్ల వెంకటేశ్వరరావు, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **3) జగుపిల్ల దూండి ప్రియ,** తండ్రి : శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు రావు, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **4.శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు,** తండ్రి: పోతన్న, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **5.జగుపిల్ల ఉమామహేశ్వరి,** భర్త : జగుపిల్ల వెంకటేశ్వరరావు, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **6. శ్రీ పిల్లా సింహాచలం,** తండ్రి: పిల్లా రాంబాబు, డి.నెం.9-68-22, కాటన్ ఫ్యాక్టరీ, కొత్తపేట, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520001, **7.పిల్లా సత్యవతి,** భర్త: పిల్లా సింహాచలం, డి.నెం.9-68-22, కాటన్ ఫ్యాక్టరీ, కొత్తపేట, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520001, **8. సోమనాథ్ నాగోతి,** తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం.6-21-24, కె.టి.రోడ్డు, టైలర్ పేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520009, **9.నాగోతి అశోక్ కుమార్,** తండ్రి: లేటు శ్రీ రామమూర్తి, 15-7-37/ఎ, ఇస్మాయిల్ వీధి, రామకృష్ణ పేట, కాకినాడ రూరల్, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533001, **10.నాగోతి వెంకట నాగేశ్వరరావు,** తండ్రి: నాగోతి ఆంజనేయ దాస్, డి.నెం.1-3-26-11ఎ, పార్థసారధి వీధి, విద్యాధరపురం, కామకోటినగర్, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520012, **11.నాగోతి సీతారామాంజనేయులు,** తండ్రి: నాగ నరసింహరావు, డి.నెం.11-148/1, శ్రమశక్తి నగర్, శారదా పీఠం ఎదురుగా, చినముషిడివాడ, వార్డు నెం.70, పెందుర్తి, సుజాతనగర్, విశాఖపట్నం, **12.నాగోతి పాండురంగారావు,** తండ్రి: నాగోతి ఆంజనేయదాస్, డి.నెం.9-3-30, బ్రాహ్మణ వీధి, కొత్తపేట, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520001.

బ్యాంక్‌కు రావలసిన మొత్తం బకాయి: **తేది.31.03.2021 నాటికి రూ.3,56,87,042/-** (అక్షరాల మూడు కోట్ల యాభై ఆరు లక్షల ఎనభై ఏడు వేల నలభై రెండు రూపాయలు మాత్రమే) + **తేది.01-04-2021** నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

ఆస్తుల వివరములు (స్వాధీనత స్వభావం : భౌతిక):

**ఐటమ్ నెం.1:** సమాన తనఖాలో గల కృష్ణా జిల్లా, డిఆర్ఓ, విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, లంబాడిపేట, విద్యాధరపురం గ్రామ పోర్షన్, బ్లాకు నెం.16, ప్రస్తుత రెవెన్యూ వార్డు నెం.13, మున్సిపల్ వార్డు నెం.5/బి, ఎన్‌టిఎస్ నెం.29, అసెస్‌మెంట్ నెం.3845బి మరియు 3845సి, కొత్త అసెస్‌మెంట్ నెం.40857 మరియు 40858, ఆర్.ఎస్.నెం.40ఎ/1బిలో 484 చ॥గ॥ల విస్తీర్ణంలో డోర్ నెం.4-1-133తో గల ఆర్‌సిసి ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు 1) జగుపల్లి దూండి ప్రియ మరియు 2) జగుపల్లి సాయి శ్రీ లాస్య గార్ల పేరున కలదు. **హద్దులు: తూర్పు:** లింగుపల్లి రామకృష్ణ గారి ఆస్తి, **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు, **పడమర:** ఆళ్ళ రామస్వామి గారి ఆస్తి, **ఉత్తరం:** 30.0 అ॥ల వెడల్పు రోడ్డు.

**రిజర్వు ధర : రూ.2,01,59,000/- (అక్షరాల రెండు కోట్ల ఒక లక్షా యాభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)**
**ధరావత్తు : రూ.20,15,900/- (అక్షరాల ఇరవై లక్షల పదిహేను వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే)**
**బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు మాత్రమే)**

**ఐటమ్ నెం.2:** సమాన తనఖాలో గల ఆంధ్రప్రదేశ్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్టర్డ్ ఆఫీస్ ఏరియా, కృష్ణా జిల్లా, విద్యాధరపురం, కె.టి.రోడ్డు దగ్గర, సమీప డి.నెం.5-6-60, పాత ఆర్.ఎస్.నెం.142/2, కొత్త ఆర్.ఎస్.నెం.142/2బిలో 255.01 చ॥గ॥ల ఖాళీ స్థలం 1) నాగోతి అశోక్ కుమార్ మరియు 2) నాగోతి సోమనాథ్ గార్ల పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ఆంజనేయస్వామి వారి గుడి దారి, **దక్షిణం:** శ్రీ ఆంజనేయస్వామి వారి గుడి, **పడమర:** కె.టి.రోడ్డు, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు.

**రిజర్వు ధర : రూ.1,25,63,000/- (అక్షరాల ఒక కోటి ఇరవై ఐదు లక్షల అరవై మూడు వేల రూపాయలు మాత్రమే)**
**ధరావత్తు : రూ.12,56,300/- (అక్షరాల పన్నెండు లక్షల యాభై ఆరు వేల మూడు వందల రూపాయలు మాత్రమే)**
**బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు మాత్రమే)**

**ఐటమ్ నెం.3:** సమాన తనఖాలో గల ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, విజయవాడ, విద్యాధరపురం, కె.టి.రోడ్డు దగ్గర, సమీప డి.నెం.5-6-60, పాత ఆర్.ఎస్.నెం.142/2, కొత్త ఆర్.ఎస్.నెం.142/2బిలో 382.43 చ॥గ॥ల ఖాళీ స్థలం 1) నాగోతి వెంకట నాగేశ్వరరావు, 2) నాగోతి పాండురంగారావు మరియు 3) నాగోతి సీతారామాంజనేయులు గార్ల పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ఇతరుల ఆస్తి, **దక్షిణం:** ప్రసాద్ థియేటర్ యొక్క ఆస్తి, **పడమర:** కె.టి.రోడ్డు, **ఉత్తరం:** శ్రీ ఆంజనేయ స్వామి వారి గుడి ఆస్తి.

**రిజర్వు ధర : రూ.1,86,57,000/- (అక్షరాల ఒక కోటి ఎనభై ఆరు లక్షల యాభై ఏడు వేల రూపాయలు మాత్రమే)**
**ధరావత్తు : రూ.18,65,700/- (అక్షరాల పద్దెనిమిది లక్షల అరవై ఐదు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే)**
**బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు మాత్రమే)**

**ఇ-వేలం తేది మరియు సమయం : 01-08-2023 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు వేలం ముగిసేవరకు ప్రతీ 10 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్సన్ ఉండును.**

పై ఆస్తులను **తేది.29-07-2023 ఉ॥11.00** నుండి **సా॥ 04.00 గం॥ల** వరకు తనిఖీ చేసుకోగలరు.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్ :**https://www.bankofbaroda.in/e-auction.htm and https://ibapi.in.** లింక్‌ను రీఫర్ చేయండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క **మొబైల్: 7995565212** ను సంప్రదించగలరు.

**తేది : 12-07-2023, ప్రదేశం : విశాఖపట్నం** సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

## సబ్సిడీ రాజ్‌మా విత్తనాలను ప్రభుత్వం సకాలంలో సరఫరా చేయాలి

### మాజీ జిల్లా టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి



గూడెంకొత్తవీధి, జూలై 13 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యంలో గిరిజన రైతాంగం ఎక్కువ శాతం మంది వాణిజ్య పంటలుగా రాజ్మా చిక్కుళ్లను సాగు చేస్తూ జీవనం సాగిస్తూ ఉంటారని గత కొంతకాలంగా రాజ్మా చిక్కుళ్ళ పంట సరిగా పండక పండినా పంటకు గిట్టుబాటు ధర లేక రాజ్మా పండించే గిరిజన రైతులు నష్టాలు పాలవుతున్నారని జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి అన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాలలో రాజ్మా పంటకు ఉన్న గిరాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యంలో గిట్టుబాటు ధర రాజ్మా పంటకు లభించకపోవడంతో రాజ్మా రైతులు నష్టాల బారిన పడుతున్నారని కావున ప్రభుత్వం రాజ్మా రైతులు ఇబ్బందులు గుర్తించి సబ్సిడీపై రాజ్మా విత్తనాలను సకాలంలో సరఫరా చేసి గిరిజన రైతులకు వివిధ బ్యాంకుల ద్వారా వ్యవసాయ రుణాలు మంజూరు చేసి గిరిజన రైతుల వ్యవసాయ అభివృద్ధికి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

## వంచుల పంచాయతీ చామగడ్డ గ్రామంలో మొక్కల పంపిణీ

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలతో జైలు పాలు కావద్దు : జీకేవీధి సిఐ అశోక్ కుమార్

గూడెంకొత్తవీధి, జూలై 13, ప్రభాతవార్త



మండలంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు చింతపల్లి అడిషనల్ ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ సూచనల మేరకు ఆపరేషన్ పరివర్తన కార్యక్రమం లో భాగంగా గురువారం జీకేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జీకేవీధి మండలం వంచుల పంచాయితీ చామగడ్డ గ్రామంలో రైతులకు నిమ్మ, తీపి ఆరెంజ్ మొక్కలు పంపిణీ చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మొక్కలు పంపిణీ చేసిన రైతు లకు మూడు సంవత్సరాల పాటు మొక్కల సంరక్షణ కొరకు రైతుల బ్యాంకు ఖాతాకు సుమారు రూ.30 వేలు సంవత్సరానికి జమ కాబడుతుందని తెలిపారు. కావున రైతులకు పోలీసు డిపార్ట్‌మెంట్, ఉపాధి హామీ పథకం ద్వారా అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలను పొంది గంజాయి వంటి చట్ట వ్యతిరేక పంటలకు దూరంగా ఉండాలన్నారు. అంతేకాకుండా ప్రలోభాలకు లోనై సులభంగా డబ్బు సంపాదించవచ్చు అనే నెపంతో గంజాయి రవాణాకు వెళ్లి జైలు పాలై బెయిల్ తెచ్చు కొనే నిమిత్తం లక్షల రూపాయలు ఖర్చుపెట్టి నెలలు సంవత్సరాలు పాటు జైలులో చాలామంది గిరిజ నులు మగ్గుతున్నారని కావున యువత ఎవరు కూడా గంజాయి రవాణా వైపు వెళ్ళకుండా అదేవిధంగా సాంప్రదాయ పంటల వైపు వెళ్లి సన్మార్గంలో నడవాలని యువతకు అవగాహన కల్పించారు. ఏపీఎస్పీ ఆర్ ఎస్ఐ ప్రసాద్, వంచుల మహిళా పోలీస్ శాంతి, విఆర్పి, అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## భారత విద్యార్థి ఫెడరేషన్ నూతన మండల కార్యవర్గం ఎన్నిక

గూడెంకొత్తవీధి, జూలై 13, ప్రభాతవార్త




మండలంలో భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ సభ్యులు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బుజ్జిబాబు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్య క్షుడు, పాంగి జీవన్‌కృష్ణ ఆధ్వర్యంలో నూతన ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బుజ్జి బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులంతా ఒకే బాట పట్టాలని అదే చదువు బాటని చదువు అనేది చాలా ప్రాముఖ్యమైనదని అన్నారు. జీవితంలో మనిషికి ఆయుధమన్న ఆస్తి అన్న అది చదువు మాత్రమేనని ఇలా విలువైనటువంటి విద్యకు ప్రతి ఒక్క విద్యార్థి ప్రాధాన్యత ఇవ్వాలని దిశా నిర్దేశం చేశారు. జీవన కృష్ణ విద్యార్థుల సమస్యల పట్ల నూతనంగా ఎన్నుకోబడినటువంటి ఎస్ఎఫ్ఐ మండల కమిటీలు విద్యా ర్థుల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపి పని చేయాలని సూచించారు. అలాగే మండల కేంద్రంలో గల ఏకలవ్య పాఠశాలల ప్రహరి గోడ లేకపోవడం వలన క్యాంపస్ వరకు సిసి రోడ్డు లేకపోవడం వలన విద్యార్థులు తమ ఆవేదనను ఎస్ఎఫ్ఐ సభ్యులకు తెలియజేశారు. దీనిపై సభ్యులు స్పందిస్తూ ఐటీ డీఏ అధికారులు, ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని లేనిపక్షం లో ఐటీడీఏ కార్యాలయంలో విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపడుతా మని అధికారులకు ప్రభుత్వానికి హెచ్చరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీ మం డల అధ్యక్షుడిగా లోకేష్ కుమార్, రాంబాబు, మండల సెక్రెటరీగా విద్యాచరన్, భాస్కరరావు, ఎస్ఎఫ్ఐ కమిటీ కార్యవర్గ సభ్యులుగా భాను సంజయ్, హర్ష సాయిని నూతన ఎస్ఎఫ్ఐ కమిటీగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మామిడి, ప్రసాద్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పెదవలస నూతన వైద్యాధికారిగా కిముడు పృద్విష



గూడెంకొత్తవీధి, జూలై 13, ప్రభాతవార్త

మండలంలో పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన వైద్యాధికారినిగా కిముడు పృద్విషను ప్రభుత్వం నియమించడం జరిగింది. గతంలో పెదవలస ప్రాథమిక వైద్యాధికారిగా విధులు నిర్వహించిన కేఎం సురేఖ బదిలీపై కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లడంతో ఆమె స్థానంలో నూతన వైద్యాధికారిగా పృద్విష బాధ్యతలు స్వీకరించారు.

## ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) మీద ప్రజా ప్రతినిధులుగా మీ స్పందనేంటీ? : ఆదివాసీ జెఏసి



గూడెంకొత్తవీధి, జూలై 13, ప్రభాతవార్త

ఉమ్మడి పౌర స్మృతి మీద ప్రజా ప్రతినిధులుగా మీ స్పందనేం టని ఆదివాసీ ప్రస్తుత మాజీ ఎంపీ, ఎమ్మెల్యేలను, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్‌చైర్మన్ మొట్టడం రాజబాబు, మండల కన్వీనర్ కొర్రబలరాం, కో-కన్వీనర్ కొర్ర నీలకంఠం ప్రశ్నిం చారు. ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫామ్ సివిల్ కోడ్ (యూసీ సీ) అంటే ఒకే దేశం ఒకే చట్టం అంటూ ముందు కొన్ని అంశాలు పెడుతున్నారని తర్వాత మరికొన్ని అంశాలు జోడించి ఆదివాసీలకు ఉన్న హక్కులు తొలగిస్తున్నారని అందులో భాగంగా కాశ్మీర్ ఆర్టికల్ 370, జిఓ 3 రద్దుచేసి తర్వాత మణిపూర్, 5వ, 6వ షెడ్యూల్ హక్కులను తొలగించే కుట్ర చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్దపడుతుంటే ఆదివాసీ ప్రజా ప్రతినిధులుగా మీరేమీ స్పందించడం లేదని యూసిసి కానీ అమలైతే ఆదివాసీ సమాజానికి పెద్ద నష్టం జరుగుతుందని, ఒకే చట్టం పేరుతో ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలు దెబ్బతింటాయని, ఆదివాసీ ఉపతెగలలో వివాహాలు వివిధ పద్దతులలో జరుగుతున్నా యని ఒకే చట్టం పేరుతో వివిధ సంస్కృతి, సాంప్రదాయ వివాహాలు మాని ఒకే రకంగా వివాహం ఉండాలని నిర్ణయాలు తీసుకుంటారని అప్పుడు ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలతో పాటు వివిధ మతాల సంస్కృతి, సాంప్రదాయాలు దెబ్బతిని ఆచార, వ్యవహారాలు, సంస్కృతి, సాంప్రదాయాలే కాకుం డా మిగిలిన అన్నింటి మీద ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు. అలాంటి యూసీసీ మీద అభ్యంతరాలు అభ్యర్థనలు ఉంటే ఈ నెల14 వరకు కేంద్ర ప్రభుత్వానికి తెలపాల్సి ఉండగా బాధ్యత గల ఆదివాసీ ప్రజా ప్రతినిధులుగా కేంద్ర ప్రభుత్వానికి ఏమి తెలిపారో చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## గిరిజనుల్లో చైతన్యం- జాగృతితో మార్పుకు శ్రీకారం

### అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానంతో ప్రజలకు అందుబాటులో పోలీసు యంత్రాంగం -గిరిజనుల సమస్యల పరిష్కారానికి మా వంతు కృషి చేస్తాం -మార్పులతో గ్రామాల అభివృద్ధి ఖాయం : సిఐ అశోక్ కుమార్

గూడెంకొత్తవీధి, జూలై 13, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా ఆదేశాల మేరకు చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ సూచనల మేరకు దారకొండ పంచాయితీ చిన గంగవరం గ్రామంలో జీకేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, సీలేరు సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో జాగృతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు యంత్రాంగం గ్రామంలో ప్రొజెక్టర్, తెరను ఏర్పాటు చేసి వాటి ద్వారా గంజాయి పంట, రవాణా వలన కలిగే అనర్థాలు, క్షణికావేశంలో హత్యలు వంటి నేరాలు వలన కలిగే దుష్పరిణామాలు, నాటు సారా కాయడం, త్రాగడం వలన కలిగే దుష్పరిణామాలు మూఢ నమ్మకాలు వలన కలిగే అనర్థాలు, బాల్యవివాహాలు అరికట్టడం, ఆన్‌లైన్ లింక్ ద్వారా జరుగుతున్న మోసాలు, ఉద్యో గాలు కల్పిస్తామని డబ్బులు తీసుకొని చేస్తున్న మోసాలు మొదలగు వాటి గురించి వీడియో, ఆడియో, రూపంలో ప్రజలకు చూపించి అవగాహన కల్పించడం కల్పించారు. అదేవిధంగా అసాంఘిక శక్తులు దూరంగా ఉండమని, వారి వల్ల కలుగుతున్న అనర్థాలను వివరిస్తూ అపరిచిత వ్యక్తులు ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు గ్రామాలకు వచ్చినప్పుడు వెంటనే సమాచారాన్ని పోలీసు వారికి తెలియజేయాలని అదేవిధంగా గ్రామాలలో ఎటువంటి సమస్యలు ఉన్న తమకు సమాచారం అందించాలన్నారు. చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు దూరంగా ఉంటూ గ్రామ అభివృద్ధికి సహకరించుకోవాలని మార్పుతో అభివృద్ధి సాధ్యమే నని సిఐ అశోక్ కుమార్ అన్నారు. గిరిజన ప్రజలనుద్దేశించి గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలతో మమేకంగా ఉంటూ స్నేహభావంతో పోలీసు యంత్రాంగం అన్నివేళల ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా మన గ్రామాన్ని మనం కాపాడుకోవాలని బాధ్యత మనపై ఉందని అవగాహన కల్పించారు.

## ప్రతి గడపలోనూ సమస్యలు పరిష్కారమే లక్ష్యం



చోడవరం, జూలై 13, ప్రభాతవార్త

ప్రతి గడపలోనూ ఎదురైన సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా గురువారం ఆయన చోడవరం నియోజకవర్గ పరిధిలో గల రావికమతంలో నిర్వహిం చిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భం గా గ్రామంలో ఆయనకు గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు కోలాట నృత్య ప్రదర్శనలతో స్వాగతం పలికారు. అనంతరం గడపగడపకి తిరిగిన ఆయన ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల నుండి స్వీకరిస్తున్న సమస్యలను పరిష్కారా నికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వ పరంగా ప్రతి కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందో వివరిస్తూ ఇలాంటి సంక్షేమ పథకాలు మరిన్ని పొందాలంటే జగనన్నకు అండగా నిలవాలని కోరారు. అలాగే గ్రామాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పనకు తగినన్ని నిధులు మంజూరు చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు.

## గంజాయి తరలిస్తున్న నలుగురు అరెస్టు



నర్సీపట్నం, జూలై 13,ప్రభాతవార్త

గంజాయికి అలవాటు పడిన కేరళ రాష్ట్రంకు చెందిన నలుగురు ఆర్టీసి బస్సులో గంజాయిని తరలిస్తుండగా అరెస్టు చేసినట్లు నర్సీపట్నం టౌన్ సిఐ నమ్మి గణేష్ తెలిపారు. కేరళా రాష్ట్రానికి చెందిన అల్బిన్(20), కన్నన్(23), ఆదర్శ్(20), అనే వ్యక్తులు జి.రవి(23) అనే వ్యక్తి ద్వారా 21.5 కేజీల గంజాయి కొనుగోలు చేశారని తెలిపారు. గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారని, వీరిని అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు.

## సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీల ఆందోళన చేస్తే దాడులా..?: మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, జూలై 13, ప్రభాతవార్త



ఈ నెల 10న రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు వర్కర్లు డిమాండ్ల కోసం ధర్నా చేపడితే వారిని పోలీసులు, అధికారులు వారిపై దాడి చేయడం ఎంత వరకు సమంజసమని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింత కాయల అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు. గురువారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. వారి హక్కుల కోసం పోరాడే హక్కు లేదా అన్నారు. ఎన్నికల ముందు అంగన్వాడీ టీచర్లు, పర్కర్లకు ఎన్నో వాగ్దానాలు ఇచ్చి మర్చిపోయారన్నారు. నాలుగున్నర సంవత్సర కాలంలో వారిని ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. న్యాయం కోసం ధర్నా చేస్తే పోలీసులతో కొట్టించారన్నారు. ధర్నా చేస్తే ఉద్యోగాలు: తీసేస్తామని జిల్లా ఆఫీసర్లు, సిడిపిఒ, సూపర్‌వైజర్లు అంగ న్వాడీలు, వర్కర్లను బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. వారి హక్కుల కోసం వారు పోరాడుతున్నార న్నారు. చంద్రబాబు హయాంలో రూ.10500 జీతం ఇచ్చేవారని, తాను వస్తే తెలంగాణా కంటే 1000 రూపాయలు అధిక ఇస్తానని, అన్ని నదుపాయాలు ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందికి పైగా అంగన్వాడీ టీడర్లు, వర్కర్లు ఉన్నారని, ఎన్నికల హామీ ప్రకారం తెలంగాణా కంటే అధికంగా 1000 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని తెలంగాణాలో రూ.13500లు జీతం ఇస్తున్నారని, అయితే దానికి రూ.1000 రూ.1500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు హయాంలో ఎస్సీ, ఎస్టీ అంగన్వాడీ టీచర్లు, వర్కర్లకు 200 యూనిట్లు కరెంట్ ఉచితంగా ఇచ్చారని, ఇప్పుడు అది కూడా రద్దు చేశారన్నారు. టిఎ, డిఎలు కూడా ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. మెడికల్ ఎరియర్స్ కూడా ఇవ్వలేదన్నా రు. ఇవన్నీ ఇవ్వకుండా వీరందరిని ఇబ్బంది పెట్టడం. సమంజసం కాదన్నారు. వలంటరీ వ్యవస్థ కంటే జంగన్వాడీ వ్యవస్థ చాలా మంచి వ్యవస్థ అన్నారు. వలంటరీ వ్యవస్థ గుణాధారి వ్యవస్థ అని ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీనిపై అన్ని పార్టీల వారు అంగన్వాడీలకు అండగా ఉండాలన్నారు.

## లక్ష పండ్ల మొక్కలు నాటడమే లక్ష్యం : నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, జూలై 13, ప్రభాతవార్త



గ్రీన్ మిలీనియంలో భాగంగా లక్ష పండ్ల మొక్కలు నాటడమే లక్ష్యమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరర్ గణేష్ అన్నారు. గ్రీన్ మిలీనియం ప్రోగ్రాంలో భాగంగా గురువారం నర్సీపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే పండ్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ సభ్యులు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లక్ష పండ్ల మొక్కలు నాటుతున్నామని తెలిపారు. ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, ఎంపిడిఒ జయమాధవి, వేములపూడి ఎంపిటిసి బోళెం వెంకటేష్, ఉపాధి హామీ పథకం ఏపిఒ నానిబాబు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, యువజన నాయకుడు శేఖర్, వెలుగు ఏపిఎం పార్వతిబాయి పాల్గొన్నారు.

## ఓటర్ల ఇంటింటికి సర్వే నిర్వహించాలి : నర్సీపట్నం ఆర్డీవో జయరాం

నర్సీపట్నం, జూలై 13, ప్రభాతవార్త



ఈ నెల 21వ తేదీ నుంచి ఓటర్ల ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిం చాలని నర్సీపట్నం ఆర్డీవో జయరాం తెలిపారు. గురువారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో బిఎల్ ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఓటర్లపై ఇంటింటి సర్వేను పగడ్బందీగా చేయాలన్నారు. ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా పారదర్శకంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## శాఖాంబరి అవతారంలో భక్తులకు దర్శనమించిన మరిడిమాంబ అమ్మవారు



మాడుగుల, జూలై 13, ప్రభాతవార్త

మాడుగుల గ్రామదేవత శ్రీ మరిడిమాంబ అమ్మవారు ఆషాడ బహుళ ఏకాదశి పురస్కరించుకొని గురువారం శాకంబరీ అవతారంలో భక్తులకు దర్శనమి చ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వివిధ రకాల కూరగాయలు పళ్ళు ఆకుకూరలతో అమ్మ వారిని అందంగా అలంకరించారు. ఆషాడ మాసంలో అమ్మవారిని శాకంబరీ దేవిగా దర్శించుకుంటే అన్ని సత్ఫలితాలు చేకూరుతాయని ప్రజల భావిస్తారు. కాబట్టి ఆషాడ మాసంలో అమ్మవార్లను కూరగాయలతో శాకంబరీ దేవిగా తీర్చిదిద్ది ప్రజల దర్శనార్థం ఏర్పాటు చేస్తారు. దీంతో గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## రోడ్లు నిర్మించాలంటూ జనసేన ధర్నా


మాడుగుల, జూలై 13, ప్రభాతవార్త



మాడుగుల మండలంలో అధ్వానంగా రహదారులు వెంటనే నిర్మించాలని కోరుతూ జనసేన ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేపట్టారు. దీనిలో భాగంగా ఎం.కోటపాడు గ్రామంలో జనసేన వార్డ్ మెంబర్ పిల్లా నాయుడు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు ఉదయం నుంచి సాయంత్రం వరకు నియో జకవర్గంలో గల ముఖ్య నాయకులు మండల జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యంగా మాడుగుల నుంచి వడ్డాది వెళ్ళే రహదారిలో ఎం.కోటపాడు రోడ్డు ఎంతో అధ్వానంగా ఉందని చిన్నచినుకుబడిన రోడ్డు చెరువుగా మారుతుందని వాహనాలు రాకపోకలకు ఇబ్బంది ఏర్పడు తుందని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి వెంటనే ఈ రహదారిని నిర్మించాలని కోరుతు న్నారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షం వల్ల ఈ రోడ్డంతా చెరువును తలపించే విధంగా ఉండడం తో పాటు లారీ గుంతలో కూరుకుపోయి రాకపోకలు నిలిచిపోయయని మరలా అలాంటి పరిస్థితి రాకుండా చూడాలన్నారు. ఎటువంటి అధికారం లేకుండానే పవన్ కళ్యాణ్ కోట్ల రూపాయలు రైతులకు ఇతర వర్గాలకు సహకార అందిస్తున్నారని మరి అధికారంలో ఉండి వైసిపి కానీ గత తెలుగుదేశం ప్రభుత్వం కానీ రైతుల గురించి పట్టించుకోలేదని మండిపడ్డారు. ముఖ్యంగా గ్రామాలకు రహదారి రవాణా సౌకర్యాలు కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని నియోజకవర్గ నాయకులు రాయపు రెడ్డి కృష్ణ, గుమ్మడి శ్రీరామ్ కోరుతున్నారు.

## అందరి సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన రోడ్ల నిర్మాణ పనులు

### 48 గంటల్లో కోటపాడు రోడ్డు పూర్తి చేయాలి -అధికారుల సమీక్ష లోమంత్రి ముత్యాల నాయుడు ఆదేశం



మాడుగుల, జూలై 13, ప్రభాతవార్త

మాడుగుల మండలంలో ప్రధాన సమస్యగా మారిన ఎం.కోటపాడు, కింతలి రహదారి పనులు వెంటనే చేపట్టి రాకపోకులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం ఆయన మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వివిధ విభాగాల అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మాడుగుల వడ్డాది రహదారిలో గల ఎం.కోటపాడు రోడ్డుపై ప్రత్యేక దృష్టి సారించి 48గం.ల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇటీవల కాలంలో ఈ రోడ్డు వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కాబట్టి సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా పనులు జరగడం లేదని దీంతో కనీసం గుంతలైన పూడ్చి వేసి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని లక్ష్యంతో అత్యవసర చర్యలు చేపడుతున్నామని చెప్పారు. మాడుగుల నుంచి వడ్డాది వరకు గల గుంతలన్నీ పూర్తి చేయాలని సూచించారు. ఈ పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా స్థానిక తహశీల్దార్ పివి రత్నం దృష్టిచారించాలని ఆదేశించారు. ఈ రోడ్డుపై జిల్లా కలెక్టర్ కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నందున అధికారులు తగు చొరవ చూపాలని అన్నారు. అలా అని పనులు నాణ్యతలో రాజీ పడవద్దని చెప్పారు ఇందుకు కావలసిన సహకారం సంబంధిత వర్గాలు అందజేయాలని కోరారు. అలాగే ఘాటి రోడ్డు నుంచి కింతలి వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కాలేదని, కానీ ప్రజా ప్రయోజనాలు ప్రజల అవస్థలు చూసి సమస్య పరిష్కారానికి తానే స్వయంగా ఈ రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. అందరి సమన్వయంతో రోడ్డు నిర్మాణం జరగాలని కాబట్టి తొలితుగా రోడ్డుకి ఇరువైపులా ఉన్న తుప్పులు, డొంకలు, చెట్లు చిన్నపాటి ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు మొత్తం ఏడున్నర మీటర్ల మీద రోడ్డు వెడల్పు చేపట్టి ఎంత మేరా అవకాశం ఉంటే అంతమేర రోడ్డు నిర్మాణం జరుగుతుందని మిగిలినది కాలిబాటుగా వాహనాలు రాకపోకలకు అణువుగా ఉంటాదన్నారు. అలాగే రోడ్లపై ట్రాక్టర్లతో కూడిన దమ్ము సెట్లు వెళ్లకుండా చూడాలని ఎస్ఐని ఆదేశించారు. అలాకాకుండా అతిక్రమించిన వారిపై చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకు సంబంధించి గ్రామాల సర్పంచులు ముఖ్య నాయకులు అవసరమైతే సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రి చెప్పారు. ఘాటి రోడ్డు నుంచి రోడ్డు పోల్చుతూ కింతలి నుంచి రోడ్డు నిర్మాణం ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సమయంలో కావలసిన సహకారాన్ని ఆయా గ్రామాల వద్ద అందజేయాలని వివిధ గ్రామాల సర్పంచ్లను మంత్రి కోరారు ముఖ్యంగా రహదారుల దెబ్బతనందుకు కారణమైన క్వారీ యజమానులతో కూడా మంత్రి సమావేశమై మీ వాహనాలు మూలంగానే రోడ్లు దెబ్బతింటున్నాయని భవిష్యత్తులో ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని సూచించారు రోడ్ల నిర్మాణం కూడా మీ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఓఎస్‌డి పోలినాయుడు, నర్సీపట్నం మైన్స్ ఏడి రవికాంత్, తహశీల్దార్ పివి రత్నం, ఎండిఓ మీనా కుమారి, మైన్స్, పిఆర్, రెవెన్యూ, మండల పరిషత్, పోలీస్ అధికారులతో పాటు మండల ఉపాధ్యక్షులు టీవీ రాజారాం, కే.శ్రీనివాస్, మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేజే పురం మోదకొండమ్మ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి బూడి



మాడుగుల, జూలై 13, ప్రభాతవార్త

మండలం కే జే పురం గ్రామంలో ఈనెల 16న గ్రామ దేవత శ్రీ మోదకొండమ్మ వారి పండగ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఉత్సవ పోస్టర్ను గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పొంగలిపాక ఆంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో మంత్రి బూడి ముత్యాల నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమ్మవారి జాతరకు రావలసిందిగా కమిటీ వారు మంత్రిని ఆహ్వానించారు. పండుగ ఘనంగా జరపాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కాళ్ళ అప్పలనాయుడు సహకార సంఘ అధ్యక్షుడు కాళ్ల రాము గ్రామ సర్పంచ్ జామి రమణబాబు, మల్ల కన్నబాబు, అమ్మతల్లి నాయుడు, సన్యాసినాయుడు కే.చల్లమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే గడపగడప లక్ష్యం : మంత్రి ముత్యాల నాయుడు

మాడుగుల, జూలై 13, ప్రభాతవార్త



గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారమే గడపగడపకు మన ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మాడుగుల మండలంలో గల పొంగలిపాక పి.శివరాంపురం గ్రామంలో జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని గడపగడపకు తిరిగారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకున్న ఆయన వాటి పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఈ నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వ పరంగా వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఏ కుటుంబానికి ఎంత మేర లబ్ధి చేకూరిందో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపలోను నెలకొన్న సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ఇలాంటి కార్యక్రమాలు రూపొందించడం జరిగిందని చెప్పారు ఇది ఒక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే చెల్లిందని చెబుతూ అందరి క్షేమం కోరే ముఖ్యమంత్రికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో పేరుపేరునా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి పొంగలీపాక గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారానికి జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయిలు వేసేందుకు రూ.50లక్షలు మంజూరు చేసినట్టు చెప్పారు. అలాగే ఈ శివరాంపురం గ్రామానికి మరో ఏడు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని మంత్రి చెప్పారు. గ్రామంలో రూ.21.80 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి ఈ సందర్భంగా ప్రారంభించారు. అలాగే 18 లక్షల పదిహేడు వేల రూపాయలతో చేపట్టిన నాడు నేడు అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని కూడా ఆయన ఆవిష్కరించారు. గ్రామ అవసరాలు తీర్చేందుకు రెండు గ్రామాలకు 10 లక్షల రూపాయలు చొప్పున మంజూరు చేస్తున్నట్టు మంత్రి చెప్పారు. ఇవే కాకుండా అవసరమైన చోట్ల రహదారులు కాలువలు ఇతర అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదన తయారు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాన్ని పాఠశాలను సందర్శించిన ఆయన అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించి చిన్నారులతో ముచ్చటించారు అసంపూర్తిగా నిలిచిపోయిన పాఠశాల భవనాన్ని పరిశీలించిన మంత్రి నిర్మాణాల్లో ఉన్న సచివాలయ భవనాన్ని, ఆరోగ్య కేంద్ర భవనాన్ని పరిశీలించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు టీవీ రాజారాం, కే శ్రీనివాస్, జడ్పిటిసి కె రమణమ్మ, తహశీల్దార్ పీవీరత్నం, ఎండిఓ మీనా కుమారి, గ్రామ సర్పంచ్ నాయిని దేవుడమ్మ సత్యనారాయణ, నాయని ధనాజీ, ఎంపీటీసీ మయిచెర్ల సన్యాసిరావు, గ్రామ కార్యదర్శి పి సతీష్, పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష



చోడవరం, జూలై 13, ప్రభాతవార్త

జగనన్న సురక్ష పథకం ప్రజలకు నిజంగా శ్రీరామరక్షని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చెప్పారు. గురువారం అయినా చోడవరం నియోజకవర్గం పరిధిలో గల రోలుగుంట, కొవ్వూరు గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని వెయ్యి మంది విద్యార్థులకు వివిధ రకాల ధృవ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజలు ఎటువంటి వ్యయ ప్రయాసలకు గురి కాకుండా ఇంటి వద్దకే 11 రకాల ధృవపత్రాలను అందిస్తున్నారంటే ఈ ప్రభుత్వం ఈ ముఖ్యమంత్రి ప్రజల సంక్షేమం కోసం ఏ విధంగా ఆలోచిస్తున్నారో ఒకసారి ఆలోచించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గతంలో ఒక ధృవపత్రం కావాలంటే రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేయడంతో పాటు ఎంతోకొంత ముట్టజెప్పక తప్పేది కాదని, కానీ ఈ ముఖ్యమంత్రి అవన్నీ గ్రహించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఇంటివద్దకే ధృవపత్రాలు అందించే విధానానికి శ్రీకారం చుట్టారని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగించుకోవా లని కోరారు. అధికారులు అందరూ ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామాల్లో ఉంటూ కావలసిన వారికి పత్రాలు అందజేస్తారని కాబట్టి ఇంకా ఎవరికైనా అవసరమైతే అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐఐటి ఎంపికలో మెరిసిన ఆణిముత్యాలు

### అభినందించిన ప్రజాప్రతినిధులు, ఎంఈఓ నరేష్ -నక్కపల్లి బాలికల పాఠశాల నుండి ఇద్దరు -గొడిచర్ల ఉన్నత పాఠశాల నుండి ముగ్గురు ఎంపిక

నక్కపల్లి, జూలై 13, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం గురువారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలచేసిన ట్రిపుల్ ఐఐటి ప్రవే శాలకు నక్కపల్లి మండలం నుంచి ఐదు విద్యార్థిని, విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ జాబితాలో నక్కపల్లి మండలం నుండి 5 గురు విద్యార్థులకు అవకాశం దక్కిందని మండల విద్యాశాఖాధి కారి కె.నరేష్ స్థానిక విలేకరులకు తెలియ జేశారు. ఎంపికైన అయిదురిలో గొడిచర్ల ఉన్నత పాఠశాల నుండి ఎన్.వెంకట దుర్గ (580), కర్రి లహరి (576), జక్కా ఆదిత్య (564) మార్కులతో ఎంపికకాగా, నక్కపల్లి బాలికోన్నతపాఠశాల నుండి బి.సత్య పావని(575) గుతకాల బిందు(566) మార్కులతో ఈ ప్రవేశాలకు ఎంపికయినట్లు మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ పేర్కొన్నారు. వీరిని ప్రజా ప్రతినిధులు వీసం రామకృష్ణ, ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, వీసం నానాజీ వెలగా ఈశ్వరరావు, గుడిచర్ల సర్పంచ్ అల్లు పార్వతి, ఎంపీటీసీ రాము, నక్కపల్లి సర్పంచ్ నేతల జయరత్నకుమారి, ఎంపీటీసీ వీసందేవి, డొంకాడ సర్పంచ్ చెందిన కొండల రావులతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రామ ప్రతాప్, సుందరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

## అంగన్వాడీల అరెస్టులు దారుణం.. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్

నక్కపల్లి, జూలై 13, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో అంగన్వాడీలు చేపట్టిన 36గం.ల మహాధర్నా సందర్భంగా అంగన్‌వాడీల అక్రమ అరెస్టులు తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అప్పల రాజు అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, రెచ్చగొట్టేలా వ్యవహరించడం సరైనది కాదన్నారు. ఐసిడిఎస్ పరిరక్షణ, అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, ఇఎస్ఐ, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలు చేయాలని, అంగన్‌వాడీ కేంద్రాలను బలహీనపర్చే కుట్రలకు స్వస్తిచెప్పి బలోపేతానికి చర్యలు చేపట్టాలని తక్షణమే 11 డిమాండ్లు పరిష్కారానికి చొరవచూపాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మర్చిపోయారా ఎద్దేవా చేశారు. తెలంగాణా ప్రభుత్వం కంటే అదనంగా జీతం చెల్లిస్తా మని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. మీకు ఏమైనా చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీని నిలబెట్టుకుని అంగన్వాడీలు న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరారు.



## జలజీవన్ పనులు ప్రారంభం

నక్కపల్లి, జూలై 13, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట గ్రామంలో గురువారం జల జీవన పనులు సర్పంచ్ పిక్కి అప్పలనరస ప్రారంభించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహేష్ నిర్దేశిత స్థలంలో పనులు ప్రారంభమయ్యేటట్లు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పీక్కి కామేశ్వరరావు, మైలపల్లీ మహేష్ బాబు, నాయకులు పీక్కి సత్తియ్య, యాజ్ఞాల అప్పలరాజు, మైలాపల్లి సూరిబాబు, పీక్కి పైడితల్లి, బోందలపు అప్పలరాజు, కోడ కాశీరావు, కోత్వల కాశీ ఉన్నారు.

## రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం సంతకాల సేకరణ

ఎస్.రాయవరం, జూలై13, ప్రభాతవార్త




అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు నుండి నర్సీపట్నం వెళ్ళే ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని సిపిఎం పార్టీ సంతకాల సేకరణ చేపట్టింది. గురువారం ఉదయం పెదగు మ్ములూరు శివారు నీలాద్రిపురం వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు నేతృత్వంలోని సిపిఎం పార్టీ సభ్యులు వాహనదారుల నుండి సంతకాలు సేకరణ చేపట్టారు. అనంతరం అప్పలరాజు మాట్లాడుతూ ఏజెన్సీ ముఖద్వారమైన నర్సీపట్నంకు అడ్డురోడ్డు నుండి రోజు వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయన్నారు. అనునిత్యం ఆటోలు బస్సులు లారీలు బైక్‌లు ఇతర వాహనాలు ప్రయాణించే ఈ మార్గం పెద్ద పెద్ద గోతులతో వాహనదారులకు చుక్కలు చూపిస్తుందన్నారు. గతుకుల రోడ్డు మూలంగా అనేక మంది వాహనదారులు ప్రమాదాలకు గురయ్యా రన్నారు. ఎన్నిమార్లు ఈ ప్రభుత్వానికి మొర పెట్టినా ఫలితం శూన్యమన్నారు. చెవిటోడి ముందు శంఖం ఊదినట్లు, దున్నపోతు మీద వాన కురిసినట్లు ఈ ప్రాంత ప్రజానిధుల పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. సంతకాల సేకరణ చేసి జిల్లా కలెక్టరుకు పంపుతామని, స్పందన లేకపోతే ఉద్యమరూపంలో కార్యాచరణ చేపడతామన్నారు. సిపిఎం మండల కార్యదర్శి ఎం.సత్యన్నారాయణ, ఎం.రాజేష్, జి.డేవిడ్ రాజు, బి.నాగేశ్వరావు, వి.అప్పన్న, కె.గోవిందరావు, సిహెచ్ మాధవస్వామి, పిరాజుబాబు, టి.రమేష్ జి.రాజుబాబు పాల్గొన్నారు.

# పంచకర్ల రమేష్‌బాబు పార్టీకి రాజీనామా

7వ పేజీ తరువాయి

విజయసాయిరెడ్డి చెప్పడంతో తాను వైసిపీకి వచ్చానని పంచకర్ల గుర్తు చేశారు. వైసీపీ సామాజిక వర్గ సమావేశాల్లో వద్దని అధిష్టానం చెప్పడంతో తానే సమావేశానికి వెళ్లలేదన్నారు. అదే విధంగా తనకు వైవి సుబ్బారెడ్డికి వ్యక్తిగత ఇబ్బందులేవీ లేవని, అయితే ఏ నియోజకవర్గానికి వెళ్లే అక్కడి నాయకులకు అనుకూలంగా మాట్లాడుతుండడం రాజకీయంగా మాకుమానేని పంచకర్ల రమేష్‌బాబు తెలిపారు. ఇటీవల జరిగిన పలు పరిణామాలపై విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన ఓపిగ్గా సమాధానమిచ్చారు. టీడీపీలో కీలక నేత ఆదేశాలతోనే ప్రెస్‌మీట్ పెట్టారా అని ఒకరు అడగ్గా ఆయన సీరియస్ అయ్యారు. ప్రతి రాజకీయ పార్టీ ఆప్పుడు సర్వేలపై ఆధారపడుతోందని తనకు రాజకీయ విమర్శలు చేయడం తప్పితే వ్యక్తిగత విమర్శలు చేయడం రాదని తేల్చి చెప్పారు. అధ్యక్ష పదవి అంటే స్వేచ్ఛాయుత పరిస్థితులుండాలని కానీ అక్కడ అవి లేవని చెప్పారు.ఏ నియోజకవర్గంలోకి వెళ్లిన అక్కడి ఎమ్మెల్యేకు అనుకూలంగా సుబ్బారెడ్డి మాట్లాడుతారని తెలిపారు. నాకు సుబ్బారెడ్డికి ఏ విధమైన విభేదం లేదని వివరించారు.

# వైసీపీ పార్టీకి రాజీనామా చేసిన పంచకర్ల

7వ పేజీ తరువాయి

ఉన్న పార్టీ పెద్దలు దృష్టి సారించకపోతే భారీమూల్యం తప్పదు బలమైన సామాజిక వర్గం నుంచి పంచకర్ల రమేష్‌బాబు రాజీనామా చేయడంతో ఆ వర్గంలో అనేకమంది నాయకులు కూడా వెళ్ళిపోతారా అన సందేహాలు వస్తున్నాయి. ఇప్పటికైనా వైసీపీ పార్టీ పెద్దలు మాజీ ఎమ్మెల్యేకు నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వకపోతే పార్టీకే నష్టం వాటిల్లిందని రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు.

# ప్రజల ముంగిటకే పాలనను తెచ్చిన ఏపీ వలంటీర్ల వ్యవస్థ

7వ పేజీ తరువాయి

సామాన్య ప్రజానీకానికి ఈ వలంటీర్ల వ్యవస్థ ఎనలేని మేలు చేస్తోందని అన్నారు. దీంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై పేద మధ్యతరగతి ప్రజల్లో సానుకూలాభిప్రాయం బలపడుతోందని అన్నారు. ప్రతి 50కుటుంబాలకు ఒక వలంటీర్ చొప్పున పనిచేసే ఈ వినూత్న వ్యవస్థను నడపడానికి వారి వేతనాలు కింద ఏటా రూ 1200కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తోందని అన్నారు. కనీస విద్యార్హతతో పారితోషికంతో పనిచేసే వలంటీర్ల వ్యవస్థను వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది మాసాలకే 2019 ఆగస్టు 15న ప్రవేశపెట్టిందని వచ్చేనెల 15తో ఈ వ్యవస్థ ప్రవేశపెట్టి నాలుగేళ్లు పూర్తవుతుందని అన్నారు. ఈ 4 సంవత్సరాల్లో ఈ కొత్త వ్యవస్థ పనితీరును నిష్పక్షపాతంగా సమీక్షిస్తే వలంటీర్లకు మంచి మార్కులే వస్తాయని అన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే గ్రామ వార్డు వలంటీర్ల ప్రజలకు నిజమైన సేవలందించే డెలివరీ సిస్టంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రజలకు కూతవేటు దూరంలో ఉండే వలంటీర్ల ప్రజాసేవకులుగానే వ్యవహరిస్తున్నారు. కానీ, ప్రతిపక్షాలు నిందిస్తున్నట్టు పాలకపక్షం ప్రతినిధులుగా కాదని అన్నారు. రెండున్నర లక్షల మందికి పైగా ఉన్న వలంటీర్ల పనితీరును గుర్తించి ఏపీ సర్కార్ అర్హులైన వారికి నగదు బహుమతులు అందిస్తోందని సామాన్య జనానికి వారి సేవలకు గుర్తింపుగా ఏపీ సర్కారు అర్హులైన వారికి నగదు బహుమతులు అందిస్తోందని సామాన్య జనానికి వారి సేవలకు గుర్తింపుగా దాదాపు రెండు వందల యాభై కోట్ల విలువైన నగదు అవార్డులు ఇస్తోందని అన్నారు. 2019 అక్టోబర్‌లో ప్రారంభించిన గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను ముందుకు నడిపించే సిపాయిలుగా ఈ వలంటీర్లు పనిచేస్తున్నారని అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వాధికారులు వ్యూహాలు రూపొందిస్తుంటే వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నది వలంటీర్లేనని విజయసాయిరెడ్డి తెలిపారు.

**ప్రవేశపెట్టిన వెంటనే పట్టాలెక్కిన కొత్త వ్యవస్థ**

అధికార వికేంద్రీకరణ ప్రజల ముంగిటకే పాలన అన్న గొప్ప లక్ష్యంతో ప్రవేశపెట్టిన వెంటనే పట్టాలెక్కి గ్రామ, వార్డు వాలంటీర్ల ఆశించిన దాని కన్నా ఎక్కువ వేగంతో ముందుకు సాగిందని అన్నారు. గ్రామ వార్డు సచివాలయాల్లో కీలకంగా వ్యవహరించే దాదాపు పదిహేను వేల మందికి పైగా గ్రామ వార్డు కార్యదర్శులు తోడు కావడంతో వలంటీర్ల వ్యవస్థ మరింత చలనశీలంగా సాగుతోందని అన్నారు. ఈ సచివాలయం వలంటీర్ల వ్యవస్థలను కనీవినీ ఎరగని రీతిలో ఎన్నో రకాల సేవలను ప్రజల గుమ్మం ముందుకే తీసుకొచ్చాయని అన్నారు. పేదలు దిగువ మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వోద్యోగుల కాళ్లావేళ్లా పడే అవసరం లేకుండా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ఫలాలు అందుకోవడం కొత్త వ్యవస్థలు విజయవంతమయ్యాయని చెప్పడానికి గొప్ప నిదర్శనమని అన్నారు. ప్రతి వేయి కుటుంబాలకు సేవలందించే సచివాలయ వ్యవస్థకు వలంటీర్ల వ్యవస్థ తోడవడంతో అచిరకాలంలోనే ఆశించిన ఫలితాలు వచ్చాయని అన్నారు. వాటికి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు లభించిందని అన్నారు. తెలంగాణలో కూడా అధికార వికేంద్రీకరణకు ఇలాంటి వ్యవస్థను ప్రవేశపెట్టాలనే ఆలోచన వచ్చిందని తెలుస్తోందని అన్నారు. తమిళనాడు సైతం గ్రామ సచివాలయాల ఫక్కీలో గ్రామీణ ప్రాంతాల్లో 600కి పైగా కార్యాలయాలు ఏర్పాటు చేయాలనే ఉద్దేశం ఉన్నట్టు 2022లో ప్రకటించిందని తెలిపారు. వాటిలో పాలన సౌకర్యాలు సమావేశ మందిరాలు ఉండేలా చూడాలని తమిళ సర్కార్ యోచిస్తోందని చెప్పారు.ఎవరెన్ని వివాదాలు లేవనెత్తినా పాతికకు పైగా ఉన్న ఏపీ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వలంటీర్ల కీలకపాత్ర పోషిస్తున్నారనేది తిరుగులేని వాస్తవమని అన్నారు. పూర్తిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులు కాకపోయినా ప్రజల అవసరాలు తీర్చడంలో వలంటీర్లు ముందుంటున్నారని అన్నారు. జనం ఇవే అవసరాల కోసం ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన దుస్థితిని వలంటీర్ల వ్యవస్థ ద్వారా వైఎస్సార్సీపీ సర్కారు తప్పించిందని అన్నారు. సామాన్య ప్రజానీకానికి సాధికారత లభించిందని విజయసాయిరెడ్డి వివరించారు.

# పాలనను ప్రజల ముంగిటకు తెచ్చిన ఏపీ వలంటీర్ల వ్యవస్థ

7వ పేజీ తరువాయి

ప్రజల్లో సదాభిప్రాయం బలపడుతోంది. ప్రతి 50 కుటుంబాలకు ఒక వలంటీర్ చొప్పున పనిచేసే ఈ వినూత్న వ్యవస్థను నడపడానికి వారి వేతనాలు కింద ఏటా రూ.1200 కోట్లు వెచ్చిస్తున్నారు. కనీస విద్యార్హతతో పారితోషికంతో పనిచేసే వలంటీర్ల వ్యవస్థను వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది మాసాలకే 2019 ఆగస్టు 15న ప్రవేశపెట్టింది. కొత్త వ్యవస్థ వచ్చేనెల 15తో నాలుగేళ్లు నిండుతాయి. ఈ 4 సంవత్సరాల్లో ఈ కొత్త వ్యవస్థ పనితీరును నిష్పక్షపాతంగా సమీక్షిస్తే వలంటీర్లకు మంచి మార్కులే వస్తాయి అనడంలో అతిశయోక్తి లేదు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే గ్రామ వార్డు వలంటీర్లు ప్రజలకు నిజమైన సేవలందించే డెలివరీ సిస్టంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రజలకు కూతవేటు దూరంలో ఉండే వలంటీర్లు ప్రజాసేవకులుగానే వ్యవహరిస్తున్నారు. కానీ ప్రతిపక్షాలు నిందిస్తున్నట్టు పాలకపక్షం ప్రతినిధులుగా కాదు రెండున్నర లక్షల మందికి పైగా ఉన్న వలంటీర్ల పనితీరును గుర్తించి ఏపీ సర్కారు అర్హులైన వారికి నగదు బహుమతులు అందిస్తోంది సామాన్య జనానికి వారి సేవలకు గుర్తింపుగా దాదాపు రెండొందల ఏభై కోట్ల విలువైన నగదు అవార్డులు ఇస్తోంది. 2019 అక్టోబర్‌లో ప్రారంభించిన గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను ముందుకు నడిపించే సిపాయిలుగా ఈ వలంటీర్లు పనిచేస్తున్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలుచేయడానికి ప్రభుత్వాధికారులు వ్యూహాలు రూపొందిస్తుంటే వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నది వలంటీర్లేనని ప్రవేశపెట్టిన వెంటనే పట్టాలెక్కిన కొత్త వ్యవస్థ అధికార వికేంద్రీకరణ ప్రజల ముంగిటకే పాలన అనే గొప్ప లక్ష్యంతో ప్రవేశపెట్టిన వెంటనే పట్టాలెక్కి గ్రామ, వార్డు వాలంటీర్ల వ్యవస్థ పట్టాలెక్కి ఆశించిన దాని కన్నా ఎక్కువ వేగంతో ముందుకు సాగింది. గ్రామ వార్డు సచివాలయాల్లో కీలకంగా వ్యవహరించే దాదాపు పదిహేను వేల మందికి పైగా గ్రామ వార్డు కార్యదర్శులు తోడు కావడంతో వలంటీర్ల వ్యవస్థ మరింత చలనశీలంగా సాగుతోంది కనీవినీ ఎరగనీ రీతిలో ఎన్నో రకాలు సేవలను ప్రజల గుమ్మం ముందుకే తీసుకొచ్చాయి ఈ సచివాలయం వలంటీర్ల వ్యవస్థలు పేదలు దిగువ మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వోద్యోగులు కాళ్లా వేళ్లా పడే అవసరం లేకుండా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఫలాలు అందుకోవడం కొత్త వ్యవస్థలు విజయవంత మయ్యాయని చెప్పడానికి గొప్ప నిదర్శనం ప్రతి వేయి కుటుంబాలకు సేవలందించే సచివాలయ వ్యవస్థకు వలంటీర్ల వ్యవస్థ తోడవడంతో అచిరకాలంలో ఆశించిన ఫలితాలు వచ్చాయి. వాటికి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు లభించింది. తెలంగాణలో కూడా అధికార వికేంద్రీకరణకు ఇలాంటి వ్యవస్థన ప్రవేశపెట్టాలనే ఆలోచన వచ్చిందని తెలుస్తోందని తమిళనాడు సైతం గ్రామ సచివాలయాలు ఫక్కీలో గ్రామీణ ప్రాంతాల్లో 600కి పైగా కార్యాలయాలు ఏర్పాటుచేయాలనే ఉద్దేశం ఉన్నట్టు 2022లో ప్రకటించింది. వాటిలో పాలనా సౌకర్యాలు సమావేశ మందిరాలు ఉండాలా చూడాలని తమిళ సర్కారు యోచిస్తుంది. ఎవరెన్ని వివాదాలు లేవనెత్తినా పాతికకు పైగా ఉన్న ఏపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలులో మాత్రం వలంటీర్లు కీలకపాత్ర పోషిస్తున్నారనేది తిరుగులేని వాస్తవం. పూర్తిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులు కాకపోయినా ప్రజల అవసరాలు తీర్చడంలో వలంటీర్లు ముందుంటున్నారు. జనం ఇవే అవసరాల కోసం ప్రభుత్వం ఆఫీసులు చూట్టూ తిరగాల్సిన దుస్థితిని వలంటీర్ల వ్యవస్థ ద్వారా వైఎస్సార్సీపీ సర్కారు తప్పించింది సామాన్య ప్రజానీకానికి సాధికారత లభించింది.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండండి

7వ పేజీ తరువాయి

వాలంటీర్లు, కార్యదర్శులు, హెల్త్ అసిస్టెంట్లు, మలేరియా సిబ్బంది, ప్రతి ఇంటికి వెళ్లి సీజనల్ వ్యాధులకు కారణమైన దోమల ఉత్పత్తిపై అవగాహన కల్పించడంతో పాటు ఆ ఇంటి, పరిసరాల్లో ఎయిర్ కూలర్లు, డ్రమ్ములు, జాడీలు, కుండీలలో నీటి నిలువలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జీవిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, జీవిఎంసి ప్రధాన వైద్యాధికారి నరేష్‌కుమార్, జిల్లా వైద్యాధికారి జగదీశ్వరరావు, జీవిఎంసి బయాలజిస్ట్ సాంబమూర్తి, డిస్ట్రిక్ మలేరియా ఆఫీసర్, మలేరియా ఇనస్పెర్లు, మలేరియా సిబ్బంది, వార్డు సచివాలయ శానిటరీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గంగవరం పోర్టు కార్మికుల దీక్షకు వైసీపీ మహిళల సంఘీభావం

గాజువాక, జులై 13, ప్రభాతవార్త

గంగవరం పోర్టు కార్మికుల దీక్ష శిబిరాన్ని గాజువాక వైసీపీ మహిళలు గురువారం సంఘీభావం తెలిపారు. ముఖ్యఅతిధిగా గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా తిప్పల దేవన్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికులు కష్టాలు పోర్టు యాజమాన్యం తెలుసుకోవాలని 10 రోజులుగా దీక్ష చేపట్టిన దీక్షలో ఉన్నటువంటి వారిని విధులు నుంచి తొలగించారని వారిని విధులకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూములు తీసుకొని పోర్టు ఈ రోజు నిర్వాసితులకు అన్యాయం చేస్తుందని 22వేల రుపాయల బేసిక్ పెంచాలని 36వేలు జీతం పెంచాలని అలాగే నిర్వాసితుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భూపతిసుజాత, యువశ్రీ, రోజారాణి, లలిత, అన్నపూర్ణ, రామలక్ష్మి, ఉమ, స్వాతి, విమలథామస్, ఎస్ఎండీ గౌస్, బొడ్డ గోవిండ్, విజయలక్ష్మీ, పల్లా పెంటారావు, లావణ్య, పావని, లక్ష్మి, రమ, పల్లా చినతల్లి పాల్గొన్నారు.

# ఈ ప్రైమ్ డేకి అమేజాన్ పేతో డిస్కవర్ జాయ్ ప్రత్యేక ఆఫర్స్

విశాఖపట్నం, జూలై 13, ప్రభాతవార్త

ప్రైమ్ డే కి ఆమేజాన్ పేతో డిస్కవర్ జాయ్ ప్రత్యేకమైన ఆఫర్స్ ఉత్తేజరభరితమైన రివార్డ్స్ సాటిలేని సౌకర్యం అనుభవించండి. ఎన్నో రకాల ప్రయోజనాలు క్యాష్ బ్యాక్స్ సులభంగా క్రెడిట్ పొందకలిగే అవకాశం ఇస్తుంది. ఆనందపు ప్రయాణం చేయడానికి నిరంతరంగా చెల్లింపులు చేయడానికి సాటిలేని ఆదాలు కోసం సిద్ధంగా ఉండండి. కొత్తగా ఆరంభించిన అంతర్జాతీయ ఫ్లైట్ బుక్కింగ్ అనుభవం ఆనందించండి 110,000కి పైగా అంతర్జాతీయ హోటల్స్, హోమ్ స్టేస్, విల్లాస్ ఇంకా ఎన్నోవిల్లాస్ ఎంచుకోవాడానికి బ్రౌజ్ చేయండి. విమానాలు వసతి, పై ప్రత్యేకమైన డీల్స్ పొందండి ప్రైమ్ డేలో భాగంగా సభ్యులు డొమేస్టిక్ విమానాలు పై 25శాతం, అంతర్జాతీయ విమానాలు 17శాతం వరకు మరియు హోటల్ 100,000 స్టేస్ పై 50 శాతం సాటిలేని డీల్స్ ఆనందించవచ్చు నాన్-ప్రైమ్ సభ్యులు కూడా డొమేస్టిక్ విమానాలు పై 18శాతం అంతర్జాతీయ విమానాలు పై 13 శాతం, హోటల్ స్టేస్ పై 43శాతం వరకు తగ్గింపు పొందవచ్చు ప్రతి బుకింగ్‌పై ఈ ఆఫర్స్ ఆనందించవచ్చు కేవలం అమేజాన్ తోనే ప్రయాణ అనుభవాన్ని పెంచుకోండి సభ స్కిప్షన్స్ పై రూ. 2,500 వరకు తగ్గింపుకు ప్రతినెల గరిష్టంగా 10 లావాదేవీలుపై డిజిటల్ గోల్డ్ పై కనీసం రూ. 300తో రూ. 5వేల వరకు 5శాతం పొందవచ్చు.

# జగనన్న సురక్ష వాడవాడలా ఉద్యమంలా సాగుతుంది : మాజీ మంత్రి అవంతి



భీమునిపట్నం, జూలై 13, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి జోన్ చేపలు ఉప్పాడలో అవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. భీమిలి ఆర్.డి.ఓ. భాస్కరరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం అర్హత కలిగి పలు కారణాలు చేత పథకాలు అందని వారికి మంచి ఉపయోగకరంగా ఉంటుంది అని, ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ఎప్పుడూ నియోజకవర్గం భూముల సమస్యలు నా దృష్టిలో పెట్టి పరిష్కారం చేయాలని భీమిలిని అభివృద్ధి పథంలో నడుపడానికి నాతో పాటు మీ సహాయ సహకారాలు కావాలని అడిగేవారని, జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకొని పని చేయాలని మాట్లాడారు. అనంతరం అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత పాలన వేరు వైసిపి ప్రభుత్వ పాలన వేరు, గత పాలనలో దళారి వ్యవస్థతో కూడిన మధ్యవర్తిత్వం నేటి పాలనలో వాలంటీర్‌లతో సేవలు అందించే విధానం పాదయాత్ర లో ఇచ్చిన హామీలకు గానూ మాట తప్పకుండా మడం తిప్పకుండా నాలుగేళ్లు పాలనలో వివక్ష చూపకుండా వాలంటీర్లు ద్వారా నేరుగా మీలో అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేసినా సంతృప్తి చెందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇంకా ఎవరికైనా సంక్షేమ పథకాలు అందలేదేమో అనుకుని గడప గడపకు వెళ్ళి ప్రజలు సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని మమ్మల్ని మీ వద్దకు పంపారని ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకునే గొప్ప మనసున్న నాయకుడు జగనన్న అని ప్రజలకు సేవలు అందించడానికి తండ్రి ఒక అడుగు వేస్తే జగనన్న పది అడుగులు వేసి సుభిక్షమైన పాలన అందిస్తున్నారని ఆయన ప్రజల పక్షపాతి పేదలు కళ్ళలో ఆనందం చూడటమే జగనన్న లక్ష్యమని మాటలతో కోటలు కట్టడం జగనన్న రాదు చేతలతో మంచి పాలన చేసి చూపించడమే ఆయనకు తెలుసునని వాలంటీర్లు అందించే సేవలను కూడా చూసి ఓర్వలేని ఏమి మాట్లాడుతాడో తెలియని జనసేన అదినేత పవన్ కళ్యాణ్ వీరి వలన నేరాలు ఘోరాలు జరుగుతున్నాయని అనడం చాలా హాస్యాస్పదంగా ఉందని ప్రజల్లో తిరిగితే తెలుస్తుందని కారులో ఊరేగింపుగా పిల్లలను వెనకేసుకుని తిరిగితే ఏమి తెలుస్తుందని చంద్రబాబు నాయుడుకే జగనన్న అందించే సంక్షేమ పథకాలు అమలు పాలన కోసం తెలుసుకోవడానికి నాలుగు ఏళ్ళు పుట్టిందని మీవి మాటలైతే మావి మంచి పాలనతో పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరించి మెచ్చుకునే పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనను ఓర్వలేక ఇలాంటి చౌకబారు ప్రచారాలు చేస్తే రాబోయే ఎన్నికల్లో ప్రజలు మీకు గట్టి బుద్ది చెబుతారన్నారు. జగనన్న సురక్షలో ఇంకా సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై నాయ కులు దృష్టి సారించి నా దృష్టికి తీసుకురావాలని, అలాగే జగనన్న సురక్షను వేదికగా మలిచి ఇంకా మిగిలిన సమస్యలను గుర్తించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు అవంతి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.అవంతి శ్రీనివాసరావు ఆర్.డి.ఓ. చేతులు మీదుగా లబ్ధిదారులకు సర్టిఫికెట్‌లు అందివ్వడం జరిగింది. ప్రభుత్వ అధికారులు జీవీఎంసీ జోనల్ కమీషనర్ బి.రాము, జీవిఎంసి 3వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, వైసిపి నాయకులు నాగోతి సింగన్న, తొత్తిడి అప్పన్న, అప్పల రెడ్డి, సచివాలయం కన్వీనర్‌లు, గృహ సారథులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధృవపత్రాలు మంజూరు-10,465, పంపిణీ 4,368 : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూలై13, ప్రభాతవార్త

శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 4,368 ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 11 మండలాల పరిధిలోని 18 సచివాలయాల్లో జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. 15,764 గృహల నుంచి వాలంటీర్ల యాప్‌లో వివిధ సర్టిఫికెట్ల కోసం 15,118 వినతులు రాగా, 13,601 టోకెన్లు నమోదు చేయడం జరిగింది. 10,465 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని, అందులో 4,368 సర్టిఫికెట్లు పంపిణీ చేశామని, 59 దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా మిగిలిన 6,038 సర్టిఫికెట్లు రానున్న రెండు, మూడు రోజుల్లో వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

# పలు గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాలకు శంకుస్థాపనలు....



నక్కపల్లి, జూలై 13, ప్రభాతవార్త

మండలంలోని వెదుళ్ళపాలెం చిన్న దొడ్డిగల్లు నక్కపల్లి గ్రామాల్లో లక్షలాది రూపాయలతో నిర్మించే అంగన్వాడీ నూతన భవనాల నిర్మాణాలకు గురువారం ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబురావు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ముందుగా ఆ గ్రామాలకు వచ్చిన శాసనసభ్యులు గొల్ల బాబురావుకు పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, గాలింకచంద్రావు, ఎంపీటీసీ తోట సత్తిబాబు, తోటమణి, వెదుళ్ళ వరలక్ష్మి, రమణ, పాపారావు, సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, ఉప సర్పంచ్ వీసం అచ్చి రాజు, వార్డు సభ్యులు గొడుగులు బంగారాజు, కొల్లాటి దుర్గాప్రసాద్, అల్లాడ కొండబాబు, కర్రి బాబ్జి, కొల్లాట నానాజీ, తదితరులు స్వాగతం పలికారు. అనంతరం పూజా కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ప్రభుత్వ రంగ సంస్థలకు పక్కా భవనాలు ఉండాలని అనేదే ఈ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. అందులో భాగంగా నిధులకు వెనకాడకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిధులు కేటాయిస్తూ వస్తున్నారని చెప్పారు. చేస్తున్న అభివృద్ధిని ప్రజలు మర్చిపోకుండా జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షులు పోడగట్ల పాపారావు, పిఏసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, సూర కాసులు గోవిందు, మండల కో-ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రావు, పార్టీ సీనియర్ నాయకులు సీరం నరసింహమూర్తి, మెరుగు కొర్లయ్య, ఎరుపల్లి ముసలయ్య, మన బాల తాతారావు, తల్లా భార్గవ్, మాజీ జెడ్పిటిసి నీలాద్రి ఈశ్వరరావు, సకుర రమణ, అల్లాడ రమణబాబు హనుమంతుడు తదితరులు ఉన్నారు.

# తీరప్రాంత రక్షణకై పోలీసుల కవాతు



ఎస్.రాయవరం, జూలై 13, ప్రభాతవార్త

తీరప్రాంత రక్షణలో తమవంతు పాత్రను పోషించేందుకు పోలీసులు కవాతును నిర్వహించారు. గడచిన రెండు రోజులుగా మండలంలోని తీరప్రాంత గ్రామమైన రేవు పోలవరంలో నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణరావు నేతృత్వంలో స్థానిక పోలీసులు, మెరైన్ పోలీసులతో కలసి తీరప్రాంతంలో రక్షణ ఏర్పాట్లను నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న సాగర్ కవచ్‌లో భాగంగా తీరప్రాంతంలో విధులు ఏ విధంగా నిర్వహించాలనే అంశంపై సమగ్ర అవగాహన కల్పించారు. సముద్రం నుండి తీవ్రవాదుల రాకను నిరోధించే దిశగా సాగర్ కవచ్ ఆపరేషన్ చేపట్టినట్లు సిఐ నారాయణరావు తెలిపారు.

# నేడు మెగా జాబ్ మేళా

ఎస్.రాయవరం, జూలై 13, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా, మండలంలోని అడ్డురోడ్డులో గల ఎస్‌విఎస్ డిగ్రీ కళాశాలలో నేడు సుమారు 15 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తునట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి టి.చాముండేశ్వరరావు తెలియజేశారు. పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబురావు ముఖ్య అతిధిగా పాల్గొనే ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటర్వ్యూలకు ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, పిజి వరకు చదువుకొని 18 నుండి 40సం.ల లోపు యువతీ, యువకులు పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంపై ఏవైనా సందేహాలు, సూచనలు కావాల్సినవారు ఎస్వీఎస్ కళాశాల వద్ద సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.

# బాలికల వసతి గృహంలో ఏ.సి.ఎం ద్రావణం పిచికారి



ఎస్.రాయవరం, జూలై 13, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లింగరాజుపాలెం గ్రామంలో గల మహాత్మా జ్యోతిబా పూలే బాలికల వసతి గృహం నందు జిల్లా మలేరియా అధికారి కె.వరహాలు దొర ఆదేశాలు మేరకు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ పి.జె.ఎం.అర్.పి.నాయుడు సూచనలతో ఆరోగ్య విస్తరణ అధికారి తంటపు రెడ్డి నాగేశ్వరరావు పర్యవేక్షణలో కీటక నాశిని అయిన ఏ.సి.ఎం ద్రావణాన్ని పిచికారి చేశామని మలేరియా ఇంఛార్జి నోడల్ పర్సన్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు. అలాగే బాలికలకు డెంగీ నివారణ మాసోత్సవాలను పురస్కరించుకొని కీటక జనిత వ్యాధులపై అనగా ఏడిస్ ఈజిప్ట్ అనే దోమ కాటు వలన డెంగీ, చికెన్ గున్యా, అడ ఎనపిలిస్ దోమ కాటు వలన మలేరియా, క్యూలెక్స్ దోమ కాటు వలన ఫైలేరియా, మెదడు వాపు జ్వరాలు రాకుండా దోమల వృద్ధిని అరికట్టాలని అలా చేయాలంటే ముందుగా ప్రతి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ డ్రమ్ములు, సిమెంట్ గోళాలు, పూలకుండిలు, కొబ్బరి బొండాలు, డ్రింక్ సీసాలు, ఓవర్ హెడ్ ట్యాంకులలో నీరు నిల్వ నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమ తెరలు వాడాలని తద్వారా దోమల ఉత్పత్తిని పెంపొందించకుండా లార్వాదశలోనే నిర్మూలించవచ్చునని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దాసరి రమాదేవి, స్థానిక సచివాలయం హెల్త్ సెక్రటరీ జి.బేబీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



విజయవాడ కేంద్ర కార్యాలయంలో గురువారం పాయకరావుపేట టిడిపి నాయకత్వంతో టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత సారధ్యంలో ప్రత్యేక చర్చలో వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పాల్గొన్న దృశ్యం. (నక్కపల్లి, ప్రభాతవార్త)

# మండల సమస్యలను అరకు ఎంపికి వివరించిన రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు



చింతపల్లి, జూలై 13, ప్రభాతవార్త

మండలంలో ఉన్న ముఖ్యమైన సమస్యలను ఎంపికి తెలిపామని ట్రైకార్ డైరెక్టర్ లోవరాజు తెలిపారు. గురువారం ఆయన విశాఖపట్నంలో ఉన్న ఎంపిని కలవడం జరిగిందిని ఆమెకు మారుమూల ప్రాంతంలో ఉన్న రహదారులకోసం, త్రాగునీరు కోసం, ఋణాలకోసం చర్చించి వివరించడం జరిగిందన్నారు. ఎంపి ఈసమస్యలపై సానుకూలంగా స్పందించారన్నారు. ఆయన వెంట సుర్ల అప్పరావు, కిటుమల ఉప సర్పంచ్ పూజారి మెహన్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను ప్రపంచ స్థాయిలో తీర్చిదిద్దాలి



భీమునిపట్నం, జూలై 13, ప్రభాతవార్త

తరగతి గదులలో సాంకేతికను వినియోగించి ప్రభుత్వ పాఠశాలలను ప్రపంచ స్థాయిలో తీర్చిదిద్దాలని కోర్సు కో-ఆర్డినేటర్ జిల్లా విద్యా శిక్షణ సంస్థ వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి అన్నారు. దాకమర్రిలో గల రఘు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు జూలై 3 నుంచి విడతల వారీగా ఆరు విడతలలో జరిగిన సాంకేతిక శిక్షణా కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. భారత దేశంలోనే డిజిటల్ విప్లవానికి నాంది పలికిన ఇంటరెక్టు ప్లాట్ ప్యానెల్స్, బైజూస్ కంటెంట్ వినియోగంపై ఉపాధ్యాయులు పూర్తి అవగాహనతో అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయులు మారుతున్న సమాజ అవసరాలు సాంకేతిక వనరులు ప్రకారం ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలన్నారు రఘు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థి మాత్రమే 13 అని విద్యార్థి అభిరుచుల మేరకు విద్యను బోధించాలి అంటే తప్పనిసరిగా సాంకేతికతను జోడించాలని ఆ విషయాలలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి రఘు ఇంజనీరింగ్ కళాశాలకు అధ్యాపకులకు ప్రభుత్వం అవకాశం ఇవ్వడం ఆనందదాయకమని అన్నారు. జిల్లా కామన్ పరీక్షల విభాగం కార్యదర్శి కృష్ణ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులపై ఉంచిన ఈ బాధ్యత విద్యా విప్లవానికి దోహద పడుతుందని దీనిని సంతోషంగా నిరవేర్చాలని అన్నారు. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు శిక్షణ సర్టిఫికెట్లను ఎన్.సి.సి. ప్రోగ్రామ్ ఆఫీసర్, టెక్నికల్ ట్రయినర్ వెంకటరెడ్డి ప్రధానం చేశారు. ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమార్, పాత్రుడు, కొండబాబు, శారద, అప్పలరాజు పాల్గొన్నారు.

# విద్యార్థులు జీవన నైపుణ్యాలు అలవర్చుకొని విజయం సాధించాలి



భీమునిపట్నం, జూలై 13, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు జీవన నైపుణ్యాలు అలవర్చుకొని విజయం సాధించాలని ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మేజిక్ బస్సు సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని రానున్న మూడు సంవత్సరాలలో ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు అధునాతన జీవన నైపుణ్యాలు సాధించే విధంగా చేయడానికి నాంది పలికామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధనా సంస్థ అధ్యాపకురాలు రాష్ట్ర జనాభా విద్యా కార్యక్రమాలకు ఆర్డినేటర్ హేమారాణి అన్నారు. విశాఖపట్నం జిల్లాలో 50 పాఠశాలలలో ఒక ఫిజికల్ డైరెక్టర్‌కు, ఒక చురుకైన ఉపాధ్యాయునకు డైట్ ఆధ్వర్యంలో భీమిలి సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో మూడు రోజుల శిక్షణను ఆమె గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ ప్రతీ పాఠశాలలో ఒక విద్యా సంవత్సరంలో 28 కృత్యాలను విద్యార్దులు ఆలోచనా విధానం, సామాజిక సహకారం, సమస్యా సాధన, స్వయం క్రమశిక్షణ అభివృద్ధి చెందేవిధంగా నిర్వహించాలన్నారు. డైట్ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్ మాట్లాడుతూ విద్యార్దులలో జీవన నైపుణ్యాలను ప్రేరేపించగలవారు ఉపాధ్యాయులేనని, మారీ ముఖ్యంగా వ్యాయామ ఉపాధ్యాయుల పట్ల పిల్లలు ఆకర్షితులవుతారని, అందుచేత వారిలో మంచి లక్షణాలు ఆటల ద్వారా అందించవచ్చని ఆ బాధ్యత నెరవేర్చి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమం శనివారం వరకు వంద మంది ఉపాధ్యాయులతో జరుగుతుంది. మీరు మరలా పాఠశాల స్థాయిలో మ్యాజిక్ బస్సు వాలంటీర్ల సహకారంతో అమలు చేయవలసి ఉంటుంది. విద్యార్థులు ఒక సంవత్సరంలో సాధించవలసిన నైపుణ్యాలను వారి ప్రగతిని మ్యాజిక్ బస్సు అకాడమీ ఆప్ ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతుంది అని మాజిక్ బస్ రీజనల్ కో-ఆర్డినేటర్ కిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు జె.మాధవి, పి.హరిణి, వెంకటరావు, యామిని పద్మప్రియ, మాజిక్ బస్ విశాఖ కో-ఆర్డినేటర్ పి.దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన కార్యకర్త కుటుంబానికి భరోసానిచ్చిన

# భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం, జూలై 13, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం పరిధి ఆనందపురం మండలం వేములవలస కాపురస్తులు పట్నాల ప్రసాద్ కుటుంబం తీర్థయాత్ర నుండి తిరిగి వస్తుండగా నక్కపల్లి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యారన్న విషయం తెలిసి వారికి చికిత్స జరుగుతున్న తగరపువలస ఎన్ఆర్ఐ హాస్పిటల్‌కి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరి గాయాల పాలైన కుటుంబ సభ్యులకు భరోసా కల్పించిన భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు. వీరితోపాటు కోరాడ వేణు, కోరాడ వైకుంఠం తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

# 'కొయ్యూరు'పైనే ఫోకస్.. విపక్షాలకు తప్పదా' మైనస్'

## 'ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి' టూర్‌లు అధికమవడం వెనక ఆంతర్యమేమిటో



కొయ్యూరు, జూలై13, ప్రభాతవార్త

మండలపైనే పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి ఎక్కువగా ఫోకస్ పెట్టినట్టు కనిపిస్తోందని, ఇదితప్పకుండా విపక్షాలకు మైనస్ అవుతుందన్న రాజకీయచర్చ సాగుతోంది. మండలంలో ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి కార్యక్రమాలు అధికమవడం వెనక ఆంతర్యమేమిటోనంటూ? మరికొంత ఆసక్తికరచర్చ సాగుతోంది. ఇటీవల ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మండలంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం పేరుతో మండలంలోని యు.చీడిపాలెం, అంతాడ, బూదరాళ్ల పంచాయితీల పరిధిలోని అతిమారుమూల గ్రామాలను సైతం చుట్టేశారు. స్థానిక సమస్యలను తెలుసుకుంటూ వాటిని ఉన్నతాధికారుల దృష్టికి చేరవేస్తూ, వాటిని ఎలాగైనా పరిష్కరించాలని ఒత్తిడితీసుకురావడంలో ప్రత్యేకశ్రద్ధ కనబర్చుతున్నారు. గిరిజన భవన్ శంకుస్థాపన, పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలతో పాటు మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలోనూ పాల్గొని మండలంపై తనకున్న ప్రత్యేకశ్రద్ధను చాటుకున్నారు. ఇటీవల జగనన్నసురక్ష కార్యక్రమాలపేరుతో మండలంలోని రేవళ్ల, ఎం.మాకవరం, కొయ్యూరు తదితర పంచాయితీలను చుట్టిముట్టేశారు. మొత్తంమీద పాడేరు నియోజకవర్గంలో పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి, జికెవీధి, కొయ్యూరు మండలాలుండగా, వీటిలో కొయ్యూరుపై ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అధిక ఫోకస్ పెట్టినట్టు కనబడుతోంది. మండలంలో టిడిపి తదితర విపక్షాలు కాస్తబలంగా ఉండటంతో వాటిని నిర్వీర్యం చేయటానికే ఎమ్మెల్యే మండలంపై ఫోకస్ పెట్టిఉంటారని కొంతమంది భావిస్తుండగా, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే టికెట్ ఆశావహులు మండలంలో ఉన్నారన్న ప్రచారంతోనే తన ప్రభావం ఎక్కువగా చూపించాలన్న ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మండలంలో ఎక్కువగా అధికారిక కార్యక్రమాలు ఉండేలా ప్రణాళిక రచిస్తున్నారని మరికొంతమంది గుసగుసలాడుకుంటున్నారు. అయితే ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పర్యటనలు మండలంలో ఎక్కువగా ఉండేలాచేయటంలో ఎంపిపి బదుగురమేష్, వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ తదితరనేతలు సఫలమవుతున్నారంటూ మరికొంతమంది భావిస్తున్నారు. కారణంఏదైనా ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి మాత్రం మండలంపై ఎక్కువ ఫోకస్ పెట్టారనడంలో సందేహంలేదు. అంతేగాక మండలవైసిపిలో గ్రూపులు లేకుండాచేయడంలో ఎమ్మెల్యే తనమార్కు చూపిస్తున్నట్టు కనబడుతోంది. గతంలో కొన్ని కార్యక్రమాల్లో అంటీఅంటనట్టు ఉండే కొంతమందినేతలను కూడా ఎమ్మెల్యే తన ఫాలోవర్స్‌గా మార్చుకోవడంలో సఫలీకృతులయ్యారంటూ కొంతమంది అభిప్రాయపడుతున్నారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కార్యక్రమాలు మండలంలో ఎక్కువగా సాగుతూ, ఆమె తన ప్రసంగాలతో ఉతికిఆరేస్తున్నాసరే ప్రధానప్రతిపక్షమైన టిడిపిలో కౌంటర్‌ఇచ్చే నేతలే కరువయ్యారు. దీనితో విపక్షాలను నిర్వీర్యంచేయడంలో కూడా ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి కొంతవరకు సఫలీకృతులవుతున్నారన్న చర్చ స్థానికంగా సాగుతుంది. కాగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మండలంనుండే అధికమెజార్టీ వచ్చేలా స్థానిక మండలవైసిపినేతలు కూడా కసిగా పనిచేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రధానప్రతిపక్ష టిడిపికి సంభంధించి మండలంలో రెండు గ్రూపులుండటం కూడా అధికార వైసిపికి మండలంలో కలిసివచ్చే అంశమని పలువురు పరిశీలకులు అంచనావేస్తున్నారు. ఏదిఏమైనా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రత్యేక ఫోకస్ మండలంలో ప్రతిపక్షాలకు, స్వపక్షంలోని విపక్షవర్గాలకు మైనస్ అవుతుందంటూ ప్రస్తుతం ఆసక్తికరచర్చఆసగుతోంది. మరి ఇది ఎంతవరకు నిజమవుతుందో? వేచిచూడాల్సిందే.

# తలారివానిపాలెం రైల్వే అండర్‌గ్రౌండ్ పాత్‌వే విస్తరణ చేయాలని డిఆర్‌ఎంకు అఖిలపక్షం వినతి

అగనంపూడి, జూలై 13, ప్రభాతవార్త

జివిఎంసి 79,85,88 వార్డులకు అనుసంధానంగా ఉన్న ప్రజానీకానికి తలారివానిపాలెం వద్ద ఉన్న రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జిపాత్‌వే విస్తరణ అతిప్రాముఖ్యత కలిగి ఉన్నదని దీన్ని విస్తరణచేయాలని వాల్తేరు డివిజన్ రైల్వేమేనేజర్ అనూప్‌కుమార్ సత్పతి కి అఖిలపక్ష నాయకులు వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా అనూప్‌కుమార్‌సత్పతి మాట్లాడుతూ వేలాదిమంది ప్రజలకు ప్రయోజనమైన తలారివానిపాలెం అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పాత్‌వే విస్తరణ అవసరాన్ని గుర్తించి ఎంపి ఎమ్మెల్యే కార్పొరేట్లో ప్రజా సంఘాలు మా దృష్టికి తీసుకురావడంజరిగిందని ప్రజా ప్రయోజనాలు ఉపయోగపడే పనులుచేయడమే మా రైల్వే శాఖ ధ్యేయమని అన్నారు. తక్షణమే ఆ బ్రిడ్జిపాత్‌వే త్విరణ కోసం మా రైల్వే శృాఖ ఇంజనీర్లను ఇన్‌స్పెక్షన్‌కి పంపుతానని అన్నారు. దేశంలోని అతిపెద్ద ప్రజలను సరుకులను రవాణా సంస్థ రైల్వే అని అన్నారు. రైల్వేప్రయాణికుల కోసం ఆధునికంగా రైల్వేలో ఎన్నో సాంకేతిక మార్పులుచేయడం జరిగింది. రైల్వేసంస్థ మీద చేస్తున్న తప్పుడు ప్రచారం తోసిపుచ్చారు. రైల్వేప్రయాణికులు కూడా రైల్వే శాఖ భద్రతా నిబంధనలకు అనుగుణంగా ప్రయాణించాలని రైల్వేసిబ్బందికిసహకరించాలన్నారు. అనంతరం డిఆర్‌ఎంను మర్యాదపూర్వకంగా అఖిలపక్ష నాయకులు అభినందించారు. ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ రైల్వే కన్సల్టేటివ్ మెంబర్స్ కొప్పల రామకుమార్ (బిజెపి) కొలిపాక అప్పారావు గ్లోబల్‌హ్యుమన్ రైట్స్ ఎవర్నెస్ అసోసియేషన్ విశాఖచైర్మన్ మోటూరు వెంకటరమన వెఎస్సార్‌సిపి నాయకులు తోకాడ రాము, టిడిపి నాయకులు డివి అప్పారావు,జనసేనపార్టీ నాయకులు మజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటి ఫలితాల్లో సత్తా చాటిన దళిత విద్యార్థి రేగిడి అక్షిత



రాజాం, జూలై 13, ప్రభాతవార్త

గురువారం నాడు విడుదలైన ట్రిబుల్ ఐటీ ఫలాతాల్లో రాజాం పట్టణానికి చెందిన రేగిడి అక్షిత ఓపెన్ కేటగిరిలో రెండవస్థానం సాధించింది. గతంలో వెలువడిన 10వ తరగతి ఫలితాల్లో 600 మార్కులకు 584 మార్కులు సాధించి జిల్లాలో రెండవస్థానంలో నిలిచింది. ప్రాథమిక విద్య నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి ఎదిగినందుకు ముందుగా తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి తల్లిదండ్రులు రాజాం పట్టణంలో పెద్ద హరిజనవీధిలో నివాసం ఉన్నారు. మోహనరావు వెంకటలక్ష్మి నిరుపేద దళిత కుటుంబానికి చెందిన వారు కావడంతో అక్షితను కాయకష్టంతో చదివించి ఈ స్థాయికి చేరుకుందని గర్వంగా చెబుతున్నారు. ఈ కార క్రమంలో దళితపెద్దలు గొండేల అప్పలరాము, జామి అప్పలస్వామి, అలికాన కరుణాకరరావు, గొల్ల రాంబాబు, దుంగ రాము, గొండేల కృష్ణ, ముత్యాలు, త్రినాధ్, ఇతర దళిత పెద్దలు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## ధర్మవరం హైస్కూల్ ప్లస్‌కు చెందిన విద్యార్థినులు ట్రిపుల్ ఐటికి ఎంపిక



శృంగవరపుకోట, జూలై 13, ప్రభాతవార్త

దర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పరీక్షలలో పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన మిడతాన లిఖిత, ద్వితీయస్థానం పొందిన కరగాన జాహ్నవి శ్రీకాకుళం ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు ఇన్‌చార్జి హెచ్.ఎం ఎస్.శిరామకృష్ణ తెలిపారు. ఈ సందర ్భంగా ఈ ఇద్దరు విద్యార్థినిలకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏప్రిల్‌లో జరిగిన పదోతరగతి పరీక్షలో 569 మార్కులు సాధించి పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన దర్మవరం గ్రామానికి చెందిన కరగాన జాహ్నవి శ్రీకాకుళం ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు తెలిపారు. పదోతరగతి పరీలలో ఉత్తమ మార్కులు సాధించిన ఈ ఇద్దరు విద్యార్థినులు దర్మవరం హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్‌లో ఇంటర్మీడియట్ ఎంపిసి గ్రూపులో చేరినట్లు తెలిపారు. ఈ రోజు వెలువడిన ట్రిపుల్ ఐటి మెరిట్ లిస్టులో ఇద్దరు విద్యార్థినీలు శ్రీకాకుళం ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర ్భంగా ఈ ఇద్దరు విద్యార్థినిలను కళాశాల అధ్యాపకులు, పాఠశాల పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇన్‌చార్జి హెచ్ఎం ఎస్.శివరామకృష్ణ, హై స్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ కళాశాల అధ్యాపకులు రహీం షేక్‌లాల్, పొట్నూరు శివాజీ, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## దిశా మహిళ పోలీస్‌స్టేషన్ ఎస్పీ దీపిక సందర్శన

విజయనగరం క్రైం, జూలై 13, ప్రభాతవార్త

దిశా మహిళ పోలీస్టేషన్‌ను ఎస్పీ ఎం.దీపిక గురువారం ఆకస్మికంగా సందర్శించారు. స్టేషనంతా కలియ దిరిగారు. రికార్డులు, రెసెప్షన్ రికార్డులు, సీడి ఫైల్స్‌ను నిశితంగా పరిశీలించారు. మహిళల రక్షణ, భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించిన దిశ యాప్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అక్కడ అధికారులు, సిబ్బందికి సూచించారు. న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను తెలుసుకుని చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, సత్వర న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో దిశ ఇన్‌చార్జి డిఎస్పీ ఆర .శ్రీనివాసరావు, సి.ఐ బి.నాగేశ్వరరావు ఎస్.ఐలు ఉన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకే సురక్ష కార్యక్రమం

పాచిపెంట, జూలై 13, ప్రభాతవార్త

అర్హత ఉండి సంక్షేమ ఫలాలు అందని అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందించడానికి జగనన్న సురక్ష కార్యక్రమం చేపడుతున్నారని ఎంపిపి ప్రతినిధి పాచిపెంట వీరనాయుడు అన్నారు. మండలంలో పెద్దాపురం గ్రామ సచివాలయ పరిధిలో గురువారం గ్రామ వాలంటీర్లు గృహసారథులు ఇంటింటికి వెళ్ళి ప్రజల యోగక్షేమం తెలుసుకుని సంక్షేమ ఫలాలు అందని వారికి చర్యలు చేపడుతున్నారు. సర్పంచ్ బి.వీరయ్య, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, ఎంఎల్ఒ భరత్ సచివాలయ సిబ్బందికి వాలంటీర్లకు జగనన్న సురక్ష కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం వాలంటీర్లు సచివాలయ సిబ్బందితో కలిసి పద్మాపురంలో ఇంటింటికి పర్యటించి జగనన సురక్ష కార్యక్రమం గొప్పతనాన్ని వివరిస్తూ ప్రజలతో మాట్లాడి వారి బోగోగులు అడిగి తెలుసుకున్నారు.

## బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షురాలకు శుభాకాంక్షలు తెలిపిన అల్లూరి



గుర్ల, జూలై 13, ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ నూతన అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టిన దగ్గుపాటి పురందేశ్వరిని గుర్ల మండలం జిల్లా సీనియర్ నాయకులు అల్లూరి రామకృష్ణ రాజు తన అనుచరుల తో గురువారం విజయవాడ ఆమె మాట్లాడుతూ పార్టీ బలో పేతానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపు నిచ్చారు. అలాగే రానున్న ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ కలిపి మెలసి ఉంటూ పార్టీకి నిస్వార్థంగా సేవలు అందించాలని కోరారు. పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థినిని సత్కరిస్తున్న ఐటిడిఎ పీఓ విష్ణుచరణ్



మక్కువ, జూలై 13, ప్రభాతవార్త

గురువారం విడుదల చేసిన ట్రిబుల్ ఐటిలో ఎర్రసామంతవలస గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలకి చెందిన విద్యార్థి మర్రి చందు 552 మార్కులు సాధించారు. ఒంగోలులో ట్రిబుల్ ఐటి కళాశాలలలో ప్రవేశ పొందాడు. దీనిపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి పుష్పనాథం, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థికి అదే పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఎమ్మెస్సార్ ఫౌండేషన్ అధినేత మరడ శ్రీనివాసరావు విద్యార్థి పేద విద్యార్థి కావడడం వల్ల విద్యార్థి ఐదు సంవత్సరాల కాలంలో అయిన ఖర్చులన్నీ ఎమ్మెస్సార్ ఫౌండేషన్ రిస్తుందని మరడ శ్రీనివాసరావు ప్రకటించారు.

## చేరికలను జీర్ణించుకోలేక తప్పుడు వ్యాఖ్యలు

### వైసీపీ నాయకులపై టీడీపీ నాయకుల మండిపాటు



నెల్లిమర్ల, జూలై 13, ప్రభాతవార్త

మండంలోని పెదబూరాడపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే తిరిగి ఆ పార్టీలో చేరారని వైసిపి నాయకులు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని ఆ పార్టీ నాయకులు చింతపల్లి రామకృష్ణారావు, మక్కువ రాజారావు అన్నారు. ఆ గ్రామంలో గురూరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామానికి చెందిన సుమారు 20 కుటుంబాలు వైసిపిని వీడి, టిడిపిలోనికి చేరారని, పార్టీ నియోజక వర్గ పెద్దల సమక్షంలో పార్టీ కండువాలు బహిరంగంగా స్వీకరించారని అన్నారు.ఈ పరిణామాన్ని వైసిపి నాయకులు తట్టుకోలేకపోతున్నారని వారు విమర్శించారు. వైసిపి పెద్దలకు సమాధానం చెప్పలేక, వారిని తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని రామకృష్ణారావు, రాజారావు పేర్కొన్నారు. గతంతో పోలిస్తే తమ పెదబూరాడపేట గ్రామంలో టిడిపి బలోపేతం అయిందని అన్నారు. వైసిపి నాయకుల తీరును, ప్రభుత్వ పాలనను ప్రజలు తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారని వారు తెలిపారు.అలాగే గ్రామంలో అభివృద్ధి శూన్యమని అన్నారు. మురుగనీటి వ్యవస్థ, తాగునీటి వ్యవస్థ దారుణంగా ఉన్నాయని అన్నారు. పది రోజులకు ఒకసారి కుళాయి నీరు ఇస్తున్నారని, ఈ సమస్యను పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడికక్కడ కాలువల్లో మురుగుతో పాటు చెత్త, చెదారం నిలిచిపోయి ఉందని, దీని వల్ల గ్రామస్తులకు వ్యాధుల బారిన పడతారేమోననే ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో రామకృష్ణారావు,రాజారావులతో పాటు మక్కువ అప్పలనాయుడు (పెద్దయ్యలు),మక్కువ సూర్యనారాయణ, తోంద్రంగి బంగారాజు, దువ్వ పైడితల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి రూ.50వేలు విరాళం

### టీడీపీ నేత కంది చంద్రశేఖర్ ఉదారత



నెల్లిమర్ల, జూలై 13, ప్రభాతవార్త

మండలంలోని మధుపాడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు 50 వేల రూపాయిలు విరాళం ఇచ్చారు. ఈ మొత్తాన్ని ఆలయ కమిటి ప్రతినిధులకు ఆయన గురువారం చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెరగాలని అన్నారు. ఆలయాలు జాతీయ సమగ్రతకు దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖరరావుకు గ్రామ సర ్పంచ్ నల్లం అప్పారావు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ప్రతినిధులు నల్లం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రకు ఘన స్వాగతం పలికిన పద్మశాలి ప్రతినిధులు



నెల్లిమర్ల, జూలై 13, ప్రభాతవార్త

టిడిపి బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లు రవీంద్రకు గురువారం డెంకాడ మండలం నాతవలస వద్ద పద్మశాలి సాధికారత కమిటి ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వెళ్తున్న రవీంద్రను పద్మశాలి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మాడిమి దేవే ంద్రనాథ్, కమిటి సభ్యులు నీలంశెట్టి భాస్కరరావు, విజయనగరం జిల్లా పద్మశాలి కన్వీనర్ వానపల్లి వీరభద్రరావు, పొన్నగంటి శంకరరావు,సూరిశెట్టి సూరిబాబు, నీలంశెట్టి సత్యారావు కలిసి ఘనస్వాగతం పలికారు. కొద్ది సేపు పలు విషయాలపై చర్చించారు.

## జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పరామర్శ



పార్వతీపురం, జూలై 13, ప్రభాతవార్త

జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తండ్రి మజ్జి నర్సింగరావు మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన పార్థీవ దేహానికి టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుని కలిసి పరామర్శించి తమ ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

## అర్హులకు జగనన్న సురక్షతో మేలు



బలిజిపేట, జూలై 13, ప్రభాతవార్త

అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అవసరమైన సేవలన్నింటినీ అందజేసి మేలు చేకూర్చాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార అధికారులను ఆదేశించారు. మండలంలోని చిలకలపల్లి, నూకలవాడ గ్రామ సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష శిబిరాలను గురవారం పరిశీలించారు. జగనన్న సురక్ష దృవపత్రాలను అందజేశారు. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం

దత్తిరాజేరు, జూలై 13, ప్రభాతవార్త

జగనన్న సురక్షా కార్యక్రమంలో ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంపిపి సింహాద్రప్పలనాయుడు అన్నారు. ఇంగిలాపల్లి, వి.కృష్ణాపురం, సచివాలయాల వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులకు వివిధ రకాలైన దృవపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రడ్డి నాలుగేళ్ళలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి చేశారని ప్రజలకు కావాల్సిన ఉచిత సేవలను ప్రభుత్వం ఒదిస్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్న దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇన్ని సంక్షేమ పథకాలు పెట్టలేదని జగన్మోహన్‌రెడ్డి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి సచివాలయ వ్యవస్థ పెట్టి వాలంటీర్ ద్వారా నేరుగా ఇంటి వద్దకే అందించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఎన్ని ప్రభుత్వాలు చూశాం గాని ఇటువంటి పరిపాలన ఎప్పుడు చూడలేదని ప్రజలు అదరించి వైసిపి ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. కార్యక్రమలో వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, పిఎసిఎం చైర్మన్ సమల శ్రీనివాసరావు, ఎఎంసివైస్ చైర్మన్ మండల ఎనివాసరావు, జెసిఎస్ కన్వీనర్ మహాదేవ ఫణీంద్ర, సర్పంచ్ విజయలక్ష్మి, శ్రీనివాసరావు, తహశీల్దార్ గురుమూర్తి, వైఎస్సార్ నాయకులు గోవింద్‌రెడ్డి, సింహాచలం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



గరుగుబిల్లి, జూలై 13, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం లో గురువారం శ్రీ అనగాదేవి సహిత జై గురుదత్త హోమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఉదయం సుప్రభాతసేవ, కాకడ హారతి, తదితర పూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా షిర్డీ సాయిబాబాకు విశేష అర్చనలు, అభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగకర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎన్.వి.ఎల్.ఎన్.శర్మయాజి సంపూర్ణ సహాయసహకారాలతో ఆలయ అర్చకులు నల్ల కాంతారావు, శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీ అనగా దేవి సమిత జై గురదత్త హోమాలను నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా ఈ హోమాలు చేయించుకోవటం వల్ల ఈతి బాధలు తొలగడంతో పాటు మనసులో కోర్కెలు నెరువేరుతాయని అర్చకులు తెలిపారు. ఈ హోమంలో కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు దీక్ష వస్త్రాలను కమిటీ సభ్యులు అందజేశారు. అలాగే దాతలచే దాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదములను అందజేయడం జరిగిందని తెలిపారు.

## ట్రిబుల్ ఐటీ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థినులు



దత్తిరాజేరు, జూలై 13, ప్రభాతవార్త

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విజయవాడలో ట్రిబుల్ ఐటీ ఫలితాలను విడుదల చేశారు. మన మండలంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో పదోతరగతిలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులు ట్రిబుల్ ఐటిలో సీట్లు సాధించారు. మరడాం జిల్లా పరిషత్ హైస్కూల్లో చదవిని వాలేటి గాయత్రి 584 మార్కులతో నూజీవీడులో ట్రిబుల్ ఐటీ కాలేజీలో సీటు సాధించింది. సుంకరి రాహుల్ శ్రీనివాసనాయుడు 570 మార్కులతో శ్రీకాకుళం ట్రిఉల్ ఐటి కాలేజీలో సీటు సాధించారు. పెంకి వరలక్ష్మి 525 మార్కులతో, శ్రీకాకుళం కళాశాలలో సీటు సాధించారని స్కూల్ హెచ్ఎం బంగారాజు తెలిపారు. గురుకుల పాఠశాలలో ముగ్గురు విద్యార్థులకు సీట్లు వచ్చాయని ప్రిన్సిపాల్ సీతారాం అన్నారు. మోడల్ స్కూల్ ఇద్దరి అమ్మాయిలకు ట్రిబుల్ ఐటీ సీట్లు వచ్చాయని ప్రిన్సిపల్ ప్రసన్న లక్ష్మి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించినందుకు ట్రిబుల్ ఐటిలో సీట్లు వచ్చినందకు ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## సురక్ష పథకంను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్సీ రఘురాజు



శృంగవరపుకోట, జూలై 13, ప్రభాతవార్త


ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన జగనన్న సురక్ష పథకంను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. గురువారం మండలంలోని ఆలుగుబిల్లి గ్రామంలో జరుగు తున్న సురక్ష పథకం శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ సురక్ష పథకం కింద 11 రకాల సేవలను అందిస్తున్నామని తెలిపారు. సీఎం జగన్ ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రజాసంక్షేమం కోసం సీఎం జగన్ ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం పలువురుకు ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్మంలో ఎంపిపి సోమేశ్వరరావు, వైస్ ఎంపిపి సుధారాజు, మాజీ ఎంపిపి ఒంటి అప్పారావు, ఎస్.కోట సర్పంచ్ సంతోసికుమారి, తహశీల్దార్ శ్రీనివాసరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లోకి టీడీపీ మినీ మ్యానిఫెస్టో

గజపతినగరం, జూలై 13, ప్రభాతవార్త

గజపతినగరంలో టీడీపీ మ్యానోఫెస్టో కరపత్రాలను పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ పంపిణీ చేశారు. మండలంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ మినీ మ్యానఫెస్టోలోని హామీలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదతరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంతో అర్హులకు మేలు



గరుగుబిల్లి , జూలై 13, ప్రభాతవార్త

అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అవసరమైన సేవలన్నింటినీ అందజేయడం జరుగుతుందని మండల తహశీల్దార్ గేదెల వెంకట జనార్థన అన్నారు. మండలంలోని కొత్తూరు సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలను అందజయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా అవసరమైన ధృవపత్రాలను ఇంటి వద్దకే వచ్చి అందజేయ డం జరుగుతుందన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సేవలను, అందించడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి ఇంటికి వెళ్ళి సమస్యలను తెలుసు కుని పరిష్కార దిశగా చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఒక్క ఇంటిని కూడా విడిచి పెట్టకుండా కుటుంబం సర్వే చేయాలన్నారు. అవసరమైన ధృవపత్రాలు లేక ప్రభుత్వ పథకా లకు అర్హులైన ఏ ఒక్కరూ దూరం కాకూడదని, అర్హులు మిగలకుండా సంక్షేమ, అభివృద్ధి పథకాలు లబ్ధిపొందాలనన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం జగనన్న సురక్ష పథకం ద్వారా మంజూరు చేసిన ధృవపత్రాలను తహశీల్దార్ జి.వి.జనార్ధన్ తదతరులు అందజేశారు. మాజీ ఎంపిపి ద్వారపురెడ్డి ధనంజయరావు, గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు ద్వారపురెడ్డి రజిని, రాయలపోలమ్మ, గుంట్రెడ్డి శంకరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు బంటు అప్పారావు, అంబటి ప్రసాదరావు, రాయల పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధరల నియంత్రణకు సహకరించండి

పార్వతీపురం, జూలై 13, ప్రభాతవార్త

ప్రజలపై ధరల భారం పడకుండా మార్కెట్‌లోని నిత్యావసర సరుకులు బియ్యం, కంది పప్పు, మినప పప్పు దరలు నియంత్రణకు వ్యాపారులు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు కోరారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రైస్‌మిల్లర్ల అసోసియేషన్, కేటర్ డీలర్స్‌లతో ధరల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్కెట్‌లో నిత్యావసర సరుకులధరలు నియంత్రించేందకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 15వతేదీ నుంచి నిర్దేశించిన ధరలు ప్రకారం దుకాణాలలో సరుకులు విక్రయించాలని ఆదేశించారు. దుకానాల వద్ద ధరల పట్టిను వినియోగదారులకు కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమలో పౌరసరఫరాల అధికారి ఆర్.శివప్రసాద్, డిఎం దేవులనాయక్, మార్కెటింగ్ సహాయ సంచాలకులు ఎల్.అశోక్‌ఉమార్, తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## రోటరీ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



నెల్లిమర్ల, జూలై 13, ప్రభాతవార్త

నెల్లిమర్లలోని ఆదిత్య విద్యాలయం పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. విజయనగరం రోటరీ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ కృష్ణశాంతి ఆధ్వర ్యంలో కంటి స్క్రీనింగ్ కా ్యంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిజిఇ డాక్టర్ వెంకటేశ్వరరావు క్యాంప్‌ను లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని చిన్నమాంబ సేవా యువజన సంఘం ప్రతినిధులు నిర్వహించారు. శిబిరానికి హాజరైన సుమారు 500మందికి వైద్యులు పరీక్షలుచేసి అవసరమైన వారికి రోటరీ క్లబ్ ప్రతినిధులు ఉచితంగా మందులు అందజేశారు. సుమారు 300 మందికి బిపి,షుగర్, ఇసిజీ పరీక్షలుచేశారు. స్వామి కంటి ఆసుపత్రి అధినేత డాక్టర్ మంచు కుమార స్వామి ఆధ్వర్యంలో సుమారు 200 మందికి ఉచిత కంటి పరీక్షలుచేశారు. అవసరమైన వారికి ఆరోగ్య శ్రీ ద్వారా శస్త్రచికిత్సలు చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వసాది సూరిబాబు, ప్రిన్సిపాల్ వి.అమృత, వైద్యులు నాగసంతోష్, శ్రవన్‌కుమార్, కళ్యాణి, రోటరీ ప్రతినిధులు సెక్రటరీ నీతా విజ్యాని, డాక్టర్ రాజశేఖర్, సూర్యలక్ష్మి, గోవింద, జ్యోతి బచావత్ తదతరులు పాల్గొన్నారు

## ప్రకాశరావు మాస్టారికి ఐరావతం అవార్డు



నెల్లిమర్ల, జూలై 13, ప్రభాతవార్త

నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు, ప్రముఖ చిత్రకారుడు కడలి ప్రకాశరావు మాస్టారికి జాతీయ ఐరావతం అవార్డు లభించింది. హైదరాబాద్‌కు చెందిన ఆదర్శ కళా నిలయం ప్రతినిధులు డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళా మందిర్‌లో నిర్వహించిన జాతీయ అవార్డుల ప్రధానోత్సవంలో ప్రకాశరావు మాస్టారికి ఈ అవార్డును అందజేశారు. దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళా నిలయం వ్యవస్థాపక అధ్యక్షుడు చేరాల ప్రకాష్, నూరు చిత్రాల నిర్మాత డాక్టర్ రామ్ సత్యనారాయణ,న్యూమరాలజిస్టు దైవజ్ఞశర్మ, మూవీ టివి ఆర్టిస్ట్ డాక్టర్ ఆర్ మల్లిక్, సినీ నటులు మలక్‌పేట శైలజ, అశోక్‌కుమార్, డాక్టర్ దివ్యవాణి తదితరులు పాల్గొన్నారు. అవార్డు సాధించిన ప్రకాశరావు మాస్టార్ని గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రజలకు అవసరమైన సేవలన్నీ అందజేస్తాం



బొబ్బిలి, జూలై 13, ప్రభాతవార్త

ప్రజలకు అవసరమైన సేవలన్నీఅందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి శంబంగి లక్ష్మిఅన్నారు. గురువారం పక్కిగ్రామంలో జగనన్న సురక్షా కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి జగన్నసురక్షా ఇంటి వద్దే అందజేసిన ప్రభుత్వం మాదని అన్నారు.ప్రజలకు అన్నిరకాలు సేవలు అందించడమే మా యొక్క సచివాలయ సిబ్బంది లక్ష్యంగా చేసుకొన్నారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించాలని ఎంపిపి సచివాలయ ఉద్యోగులను అదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రవికుమార్ ఇఓఆర్‌డి అల్లుబాస్కరరావు, తాహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలిసిన మరిశర్ల బ్రదర్స్



బొబ్బిలి, జూలై 13, ప్రభాతవార్త

నియోజకవర్గ బిజేపి ఇన్‌చార్జి మరిశర్లరామారావు నాయుడు, అతని సొదరడు మరిశర్ల కృష్ణమూర్తినాయుడు లు కలసి రాష్ట్ర బిజేపి ఇన్‌చార్జీ దగ్గుపాటి పురందేశ్వరీ మర్యాదపూర్వకంగా కలిసారు.నేడు కొత్తగా పదవీ బాద్యతలు స్వీకరించిన సందర్బంగా మరిశర్ల బ్రదర్సు వెళ్ళి పుష్పగుచ్ఛంగా అందజేసారు.అనంతరం ఆమెతో మాట్లాడుతూ మీసారద్యంలో బీజేపికి నూతన ఉత్తేజంవస్తుందని అన్నారు. మన రాష్ట్రంలో బిజేపి జండా రెపరెపలాడేవిధంగా అందరం కృషిచేస్తామని వినయ పూర్వకంగా తెలియజేసారు. మా బొబ్బిలి కొత్త కార్యాలయం ప్రారంభానికి రావాలని మర్యాదపూర్వంగా స్వాగతించారు.

## సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం : జెడ్పీ చైర్‌పర్సన్ విజయ సాయిరాజ్



కవిటి, జూలై 13, ప్రభాతవార్త

సంక్షేమ పాలన బడుగు, బలహీన వర్గాలకు సమన్యాయం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ విజయసాయిరాజ్ అన్నారు. గురువారం మండలం బల్లిపుట్టుగ పంచాయతీ కేంద్రంలో జగనన్న సురక్ష కార్యక్రమం స్థానిక సర్పంచ్ శ్రీకన్య రజనీకుమార్‌దొళాయి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయసాయిరాజ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హతే కొలమానంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నదే అన్నారు. ఇంకను సంబంధిత ధృవపత్రాలు అందక సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న వారికి నేడు సురక్ష పథకం ద్వారా అందిస్తున్న అర్హత ధృవపత్రాలతో సంక్షేమ పథకాలకు దగ్గరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కడియాల పద్మ ప్రకాష్, మాజీ ఎఎంసి ఉపాధ్యక్షులు రజనీకుమార్‌దొళాయి, ఎఎంసి ఉపాధ్యక్షులు యలమంచి నీలయ్య, డిటీ రామచంద్రరావులతో పాటు పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

बैंक ऑफ़ बड़ौदा
Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
ఆర్ ఓ స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, రీజనల్ ఆఫీస్: 10-1-44/10&11, 4వ అంతస్తు, పీజే ప్లాజా, వివిపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం-03., e-mail: sarvis@bankofbaroda.com
అధీకృత అధికారి పేరు : శ్రీ పంకజ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.7995565212

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన**
అపెండిక్స్- IV – A (రూల్ 6 (2) & 8(6) చూడుము)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)
సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారు **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు** చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము + వడ్డీ, ఇతర ఖర్చులు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ "** మరియు **" అక్కడ ఏమున్నదో అదే " పద్ధతి** పై విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులకు** ఇందుమూలముగా సూచించటమైనది. **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు, బకాయిలు, ఆస్తుల వివరాలు, ఇ-వేలం తేదీ, సమయం, రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్డు పెంచు మొత్తం వివరములు దిగువ తెలుపబడినవి.**
**ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: శ్రీ రెడ్డిపల్లి త్రినాధరావు,** డి.నెం.23-9-19, సాయి నిలయం, పొట్టూరు వారి వీధి, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్-535001.
**బ్యాంక్‌కు రావలసిన మొత్తం బకాయి: రూ.14,03,589/-** (అక్షరాల పద్నాలుగు లక్షల మూడు వేల ఐదు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + **తేది.04-02-2017** నుండి చెల్లింపుచేయు తేది వరకు వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.
**ఆస్తుల వివరములు (స్వాధీనత స్వభావం : భౌతిక):**
**1వ షెడ్యూల్:** విజయనగరం జిల్లా, విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్, కొత్తపేట ఉత్తర వార్డు, ఎంసి వార్డు నెం.13, కురెళ్ళవారి వీధి, సర్వే నెం.1142లో 425.15 చ॥గ॥లలో 40 చ॥గ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో ప్రతిమ టవర్స్ అపార్ట్‌మెంట్ మూడవ అంతస్తు నందు 1100 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో డి.నెం.13-5-1తో గల ఫ్లాట్ నెం.403. **మొత్తం స్థలంనకు హద్దులు: తూర్పు:** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు, **పడమర:** చందూరి సీతారామయ్య గారి ఇల్లు, **ఉత్తరం:** ఇతరుల ఆస్తి.
**2వ షెడ్యూల్: మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.403కు హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** చందూరి సీతారామయ్య గారి ఇల్లు, **ఉత్తరం:** మెట్లు.
**రిజర్వు ధర : రూ.15,75,000/- (అక్షరాల పదిహేను లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు మాత్రమే)**
**ధరావత్తు : రూ.1,57,500/- (అక్షరాల ఒక లక్ష యాభై ఏడు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)**
**బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/- (అక్షరాల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)**
**ఇ-వేలం తేది మరియు సమయం : 01-08-2023 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు వేలం ముగిసేవరకు ప్రతీ 10 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్సన్ ఉండును.**
పై ఆస్తులను తేది.29-07-2023 ఉ॥11.00 నుండి సా॥ 04.00 గం॥ల వరకు తనిఖీ చేసుకోగలరు.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్ :https://www.bankofbaroda.in/e-auction.htm and https://ibapi.in. లింక్‌ను రీఫర్ చేయండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్: 7995565212 ను సంప్రదించగలరు.
తేది : 12-07-2023, ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

## పతి గ్రామంలో మీరు అతి జాగ్రత్తగా పని చేయాలి

### సి.ఐ తిరుపతిరావు



రామభద్రపురం, జూలై 13 ప్రభాతవార్త

రామభద్రపురం పోలీస్‌స్టేషన్‌లో సి.ఐ తిరుపతిరావు అధ్యక్షతన ఎస్.ఐ సురేంద్రనాయుడు ఆధ్వర్యంలో మండలంలో గల అన్ని సచివాలయ మహిళా కానిస్టేబుల్‌కు అవెర్నెస్ మీటింగ్ నిర్వహించారు. సి.ఐ తిరుమలరావు మాట్లాడుతూ మహిళలకు దిశా చట్టం ఆఫ్ పైన అవగామన కలిగి ఉండాలని భూతగాదాలను కుటుంబ కలహాలను,అనుమతి లేని మత్తు పదార్థాలను విక్రయించడం నిరోధించడంపై విషయాలన్ని మాకు సమాచారం అందించి గ్రామాలలో శాంతికరమైన వాతావరణం ఉండాలని సి.ఐ తిరుపతిరావు చెప్పారు. అలాగే గురువారం ఎస్పీ ఆదేశాలు మేరకు మెయిన్ రోడ్డులో ట్రాఫిక్ అంతరాయం కలిగించే పండ్ల దుకాణాలను, తోపుడు బళ్లను పూర్తిగా వేరోక చోటకుతరలించుకోమని ఆటంకంగా ఉంటే తగిన చర్యలు తీసుకుంటామని సి.ఐ తిరుమలరావు హెచ్చరించారు.

## ఘనంగా ఎమ్మెల్యే కడుబండి జన్మదిన వేడుకలు

శృంగవరపుకోట, జూలై 13 ప్రభాతవార్త



ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు గురువారం ఎస్.కోటలోని శిరికి రిసార్ట్స్‌లో ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే శోభాహైమావతి, జీసీసీ చైర్మన్ శోభాస్వాతి రాణి, రాష్ట్ర కొప్పల వెలమ సంఘం చైర్మన్ నెక్కలనాయుడుబాబు, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబులు ఎమ్మెల్యే కడుబండికు పుష్పగుచ్ఛాలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎస్.కోట, వేపాడ, కొత్తవలస, లక్కవరపుకోట, జామి మండలాల వైసీపీ పార్టీఅధ్యక్షుడు, వైసిపి నాయకులు, ఎంపిపి,జడ్పీటీసీలు, వైస్ ఎంపిపిలు, సర్పంచ్, ఎంపిటిసిలు, తహశీల్దార్, ఎంపిడిఒలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వార్డుమెంర్లు, తదతరులు ఎమ్మెల్యే కడుబండికు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## పవన్ ఫ్లెక్సీలకు జనసైనికులు క్షీరాభిషేకం

గరివిడి, జూలై 13 ప్రభాతవార్త



జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ని వైకాపా శ్రేణులు విమర్శించడంపై జనసేన నాయకులు తీవ్రంగా ఎదురుదాడి చేశారు. వాలంటీర్లు ముసుగులో వైకాపా నాయకులు జనసేన అధినేతపై అసత్య ఆరోపణలు చేయడం, ఆయన దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం హేయమైన చర్య అంటూ చీపురుపల్లి నియోజకవర్గ జనసేన నాయకులు తుమ్మగుంట సూరినాయుడు, విసినిగిరి శ్రీనివాసరావు అన్నారు. వాలంటీర్లు వైకాపా కార్యకర్తలుగా పని చేయడం, డేటా సేకరించి వైకాపాకి అందివడం దారుణమని తుమ్మగుంట,విసినిగిరి ఆందోళన వ్యక్తం చేశారు. పవన్‌కల్యాణ్‌కి మద్దతుగా తుమ్మగుంట, విసినిగిరిల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. హలో ఏపి బైబై వైసిపి అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలు మిన్నంటాయి. జగన్ పోటోలకు రోడ్డుపై వేసి కాలుతో తొక్కి తమ వ్యతిరేకతను జనసైనికులు చాటుకున్నారు. పవన్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పవన్‌కల్యాన్‌ని ఎదుర్కొలేక వైకాపా నాయకులు వాలంటీర్ల ముసుగులో దిష్టి బొమ్మలు దగ్ధం చేసి నీచ సంస్కృతికి తెరలేపుతున్నారని, జగన్ సర్కార్‌కి ప్రజలు తరిమికొట్టే రోజులు అసన్నమయ్యాయని వారు విమర్శించారు.

## ఉచితంగా 11 రకాల సేవలు

### అర్హులందరికీ ధృవపత్రాలు

మెరకముడిదాం, జూలై 13 ప్రభాతవార్త



జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న అర్హులకు ధృవపత్రాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఇంటింటి సర్వే నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు పథకాలపై ఆరా తీయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన 11 రకాల సేవలను ఉచితంగా అందజేయాలని చెప్పారు. మెరకముడిదాంలో మండలంలో ఆమె గురువారం విస్తృతంగా పర్యటించారు. అభివృద్ధి పనులను పరిశీలించి మండల అధికారులకు పలు సూచనలు చేశారు. పోషకాహార పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం అమలు, అంగన్వాడీ సెంటర్ నిర్వహణ, ఎనీమియా,పోషకాహార లోపం, సంపూర్ణ పోషణ, పిల్లలకు ఆరోగ్య తనిఖీలు తదితర అంశాలపై ఆరా తీశారు. గరుగుబిల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఇంటింటి సర్వేపై ఆరా తీశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కిచెన్‌షెడ్‌ను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని, రాగిజావ రుచి చూశారు. పదోతరగతి విద్యార్థుల పాఠ్యపటనా స్థాయిని పరిశీలించారు. భవనాలను వెంటనే ప్రారంభించాలి. నిర్మాణం పూర్తయిన సచివాలయం, ఆర్బికె, వెల్నెస్ సెంటర్ భవనాలను ఈ నెలాఖరులోగా ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. సాతంవలస గ్రామంలో నిర్మాణంలో ఉన్న సచివాలయాన్ని తనిఖీ చేశారు. పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. చిన్నారుల అభ్యసనా స్థాయిని తెలుసుకున్నారు. వారికి అందజేస్తున్న పోషకారం, విద్యబోధన, ఆరోగ్య తనిఖీలు, గర్భిణీలకు అందజేస్తున్న పోషకాహారం తదితర అంశాలపై ఆరా తీశారు. వివిధ రికార్డులను తనిఖీ చేశారు.

### రీ సర్వే త్వరగా పూర్తి చేయాలి

భూముల రీ సర్వే ప్రక్రియను మండలంలో త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని ఎంపిడిఒ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ప్రతి గ్రామాన్ని సంపూర్ణంగా సర్వే చేసి రికార్డు పనులను త్వరగా పూర్తి చేయాలని ఏ గ్రామంలో కూడా పెండింగ్ ఉండకూడదని స్పష్టం చేశారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపిడిఒ కార్యాలయంలో సమీక్షించారు. పాత తహశీల్దార్ కార్యాలయం మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. బుదరాయవలస గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలు, బిపి, రక్తహీనత కేసులు తదితర అంశాలపై ఆరా తీశారు. మందులు సరఫరా, వైద్య పరికరాల పనితీరును తెలుసుకున్నారు. పిహెచ్‌సిల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని, రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని కలెక్టర్ కోరారు. ఈ పర్యటనలో చీపురుపల్లి ఆర్డీఒ ఎం.అప్పారావు, డిఎల్‌డిఒ నిర్మలాదేవి, డిప్యూటీ ఈవో బ్రహ్మాజీ, దుమా ఏవో లక్ష్మణ్, తహశీల్దార్ విజయబాస్కర్, ఎంపిడిఒ రత్నం, ఏవో శ్రావణితేజ, ఎంఇఒలు ఇంజనీరింగ్ అధికారులు డాక్టర్లు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, సచివాలయ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పిదాలు లేకుండా రీసర్వే వవరాలను నమోదు చేయాలి

బొండపల్లి, జూలై 13 ప్రభాతవార్త

అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రీ సర్వే ప్రక్రయిలో వివరాల నమోదులో అధికారులు, సిబ్బంది జాగ్రత్తలు వమించాలని, తప్పిదాలు జరగకుండా వివరాలు నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక పేర్కొన్నారు. గురువారం బొండపల్లిలో పర్యటించిన ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వెకొట్‌రైజేషన్ ప్ర క్రియను పరిశీలించారు. సర్వేయర్, విఆర్ఒ, తహశీల్దార్ లాగిన్‌లో పెండింగి నివేదికలను ఎప్పకప్పటుడు సరి చేసుకోవాలని సూచించారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకుని మరింత పురోగతి సాధించాలని ఆదేశించారు. అనంతరం రైతుభరోసా కేంద్రాన్ని సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతులకు విత్తనాలను అందజేశారు. ఆయన వెంట స్థానిక రెవెన్యూ అధికారులు, సర్వే విభాగపు అధికారులు తదతరులు ఉన్నారు.

## పవన్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం దారుణం

సాలూరు, జూలై 13 ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేశారని పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని నిరసిస్తూ గురువారం ఉదయం జనసేన నాయకులు రేగు మహేశ్వరరావు ఆధ్వర్యంలో జనసైనికులు దర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ వాలంటీర్‌లపై చేసిన వ్యాఖ్యలు సమర్థిస్తున్నామని, వాలంటీర్లు వ్యవస్థ రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. వాలంటీర్లు ప్రతి ఇంటికెళ్ళి వారి డేటా తీసుకుని ప్రభుత్వానికి అందిస్తున్నారని అలాగే పవన్ కల్యాణ్ అందరి వాలంటీర్‌లపై మాట్లాడలేదని అసాంఘిక కార్యకలాపాలకు చేసి వాలంటీర్లలపై వ్యాఖ్యానించారన్నారు. నిన్న పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి కార్యక్రమంలో ప్రభుత్వానికి సంబంధించిన ఎక్కు మంది కౌన్సిలర్లే ఉన్నారని తెలియజేశారు. శివకృష్ణ, నవీన్, సంతోష్, ప్రద్యమ్నా, చంటి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19 నాటికి ఏర్పాట్లు పూర్తి కావాలి!

### ఆర్మీ రిక్రూట్‌మెంటు ర్యాలీ విజయవంతం కావాలి : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



విజయనగరం, జూలై 13 ప్రభాతవార్త

ఈ నెల 20 నుంచి జిల్లాలో నిర్వహించే ఆర్మీ రిక్రూట్‌మెంటు ర్యాలీకి లైన్ డిపార్టుమెంటు అధికారులంతా తమ శాఖలకు అప్పగించిన ఏర్పాట్లను ఈ నెల 19 నాటికే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. రోజుకు కనీసం వెయ్యి మంది అభ్యర్థులు హాజరయ్యే అవకాశం ఉందని, ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా ర్యాలీని విజయవంతం చేయాలని సూచించారు. ఆర్మీ రిక్రూట్‌మెంటు అధికారి వారితో సమన్వకం చేసుకుంటూ అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధికారులతో ఏర్పాట్లు, నిధుల సమీకరణ, ఖర్చులపై సమీక్షించారు. ఈ ర్యాలీకి అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. పిటిసిలో జరిగే ఈ ర్యాలీకి అవసరమైన బారికాడింగ్, రన్నింగ్‌ట్రాక్, రైన్‌ప్రూఫ్‌షెల్టర్స్, షామియానాలు ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులకు ఆదేశించారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పోలీస్ అధికారులకు, విద్యుత్ ఏర్పాట్లను చేయాలని, విద్యుత్ అధికారులకు, సిసిటివిలను, ఐటికు సంబంధించిన కార్యక్రమాలను డిఐఒ చూడాలని సూచించారు. తాగునీరు, స్నాక్స్, తాత్కాలిక మరుగు దొడ్లు, అందరికీ ఆహారం, అల్పాహారం చూడాలని విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌కు ఆదేశించారు. అవసరమైన వాహనాలను, బస్సులను ఏరాపటు చేయాలని జిల్లా రవాణాధికారికి సూచించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీషు మూడు భాషాల్లో మాట్లాడగల ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని డిఈఓకు సూచంచారు. సెట్విజ్ సీఈఒ అందరి అధికారలతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ సమన్వం చేసుకోవానలి అన్నారు. అధికారులంతా పిటిసి గ్రౌండ్స్‌ను సందర్శించి అవసరమైన ఏర్పాట్లను ఆర్మీ అధికారులతో మాట్లాడుతూ చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా ఎస్పీ దీపికా పాటిల్, సెట్విజ్ సీఈఒ ఇ.రాంగోపాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీరాములునాయుడు, డిఎస్పీ శేషాద్రి, డీఈఒ లింగేశ్వరెడ్డి, ఆర్.అండ్.ఇ ఈఈ వెంకటరమణ, అన్నిశాఖల అధికారులు, పోలీసు, ఆర్మీ అధికారులు పాల్గొన్నారు.

## సార్వత్రిక టీకా కార్యక్రమం డిజిటలైజేషన్

పార్వతీపురం, జూలై 13 ప్రభాతవార్త



సార్వత్రిక టీకా కార్యక్రమం డిజిటలైజేషన్‌పై, తట్టు, రుబెల్ల నిర్మూలనకు మిషన్ ఇంద్రదనుష్ పొగ్రాంపై శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఇ.జగన్నాథరావు అధ్యక్షతన వైద్యాధికారులకు, సూపర్‌వైజర్లకు గిరిమిత్ర సమావేశ భవనంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ శిక్షణ ఇవ్వడానికి డబ్ల్యుహెచ్ఒ సర్వేలెన్స్ వైద్యాదికారి డాక్టర్ జిసి హర్షిత్, స్టేట్ పొగ్రాం అధికారి డాక్టర్ జాషువా అబిషేక్‌లను విజయవాడ నుంచి వైద్యారోగ్యశాఖ, ఇమ్యునైజేషన్ విభాగం నియమించడం జరిగింది. మీరు పవన్ ప్రజంటెషన్ ద్వారా పూర్తిస్థాయిలో ఈ శిక్షణకు సంబంధించిన అంశాలను వివరించారు. ఈ శిక్షనను ఉద్దేశించి డాక్టర్ జగన్నాథరావు మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమానిన డిజిటలైజేషన్ చేయడంలో భాగంగా యూనియన్ (యు-విన్) పోర్టల్ ప్రవేశపెట్టారని ఫలితంగా షెడ్యూల్ ప్రకారం పూర్తిస్థాయిలో టీకా వేసిన పిల్లలకు ఆన్‌లైన్ ద్వారా టీకా సర్టిఫికేట్ జనరేట్ అయి డౌన్‌లోడ్ చేయవచ్చునన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తట్టు, రుబెల్లా నిర్మూలకు విషయన్ ఇంద్రదనుష్ 5.0పొగ్రాంను వైద్య ఆరోగ్యశాఖ ప్రవేశ పెట్టడం జరిగిందని, వీటికి సంబంధించిన సర్వే ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో జరుగుతుందని, వైద్య సిబ్బంది ఐదు సంవత్సరాలోపు పిల్లల ఇంటింటి సర్వేజరిపి దద్దుర్లుతో కూడిన జ్వర లక్షణాలు గుర్తించడం ఈ కార్యక్రమం ప్రదాన ఉద్దేశ్యమన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు మాట్లాడుతూ అన్ని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు వారికి ఇచ్చిన మొబైల్ నంర్లను ఉపయోగించిన పోర్టల్‌కు సంబంధించి లాగిన్ అవ్వాలని, నంతరం వారి పరిధిలో ఉన్న సచివాలయ వారీగా వైద్య సిబ ్బంది పోర్టల్ లాగిన్ అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఒ జి.వెంకటరమణ, పొగ్రాం అధికారులు డాక్టర్ నవీన్, డాక్టర్ వినోధ్, డిఎస ఒ శంకర్, డిపిఒ లీలారాణి, సిబ్బంది జయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడుబండికి పుట్టినరోజు శుభాకాంక్షలు

లక్కవరపుకోట, జూలై 13 ప్రభాతవార్త



ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పుట్టిన రోజు గురువారం కావడంతో నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు తమ అభిమానాన్ని చాటుతూ పలు రూపాలలో శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ఎల్.కోట మండలం నుంచి ఎంపిపి గేదెల శ్రీనివాసరావు, జడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి,వైస్ ఎంపిపిలు ఆవాల శ్యామల శ్రీనివాసరాజులు, మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ, ఎ.ఎం.సి డైరెక్టర్స్ కొట్యాడ శ్రీనివాసరావు, ఎర్రా శ్రీనివాసరావు, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మదీనా, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ రాంబాబు అన్ని గ్రామాల ఎంపిటిసిలు, వైసిపి సర్పంచ్‌లు, ఎస్.కోటలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కడుబండిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ముఖ్య నాయకులై కూరాకుల సూర్యారావు, యడ్ల సత్యారావు, గనివాడ శాంత జగ్గన్న దొర తదితరులు శుభాకాంక్షలు ఎలిపారు. అలాగే ఎంపిడిఒ జ్ఞానేశ్వరరావు, సిబ్బంది , తహశీల్దార్ ఆదిబా సిబ్బంది ఇతర మండల అధికారులు ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపారు.

## హార్టికల్చర్ ప్లాంటేషన్ పెంచాలి : పీవో కల్పనకుమారి

సీతంపేట, జూలై 13 ప్రభాతవార్త



ఉపాధిహామి పథకం ద్వారా చేపడుతున్న హార్టికల్చర్ ప్లాంటేషన్‌ను పెంచాలని ఐటిడిఎ పీవో కల్పనకుమారి అన్నారు.గురువారం ఐటిడిఎ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో 20సబ్‌ప్లాన్ మండలాలకు చెందిన ఏపిడి,ఏపీవో,ఈసీలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పీవో మాటా ్లడుతు అటవీహక్కుపత్రాలు కలిగి ఉన్న లబ్ధిదారులకు 150రోజులు పనిదినాలు కల్పించాలన్నారు.దీనికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ప్రతీ మండలంలో 100ఎకరాల వరకు హార్టికల్చర్ ప్లాంటేషన్ చేయాలన్నారు.ఐటిడిఎ పరిధిలోని అన్ని పాఠశాలలు,ఆసుపత్రుల్లో,ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాంటేషన్ చేపట్టాలన్నారు.ఈ వర్షాకాలంలో కూడ ఉపాధిపనులు జరిగేలా చూసి,అందుకు తగ్గ పనులను గుర్తించాలని ఆదేశించారు.ఉపాధిహామి సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఏపిడి శ్రీహరిరావు,ఏపీవోలు,ఈసీలు పాల్గొన్నారు.

## ఐఐఐటీకి ఎంపిక..

సీతంపేట, జూలై 13 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఐఐఐటీకి ఎంపికయ్యారు. సీతంపేటకు చెందిన బుడ్డి సిద్దు,దూబ హర్షవర్ధన్,దొంకాడ రేణుక,చుక్కల సుష్మశ్రీ,కె చందనలు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రదానోపాధ్యాయులు వై హేమ సుందరరావు తెలిపారు.గురువారం విలేఖరులతో వారు మాట్లాడుతు ఈ ఏడాది పదవతరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభకనబరిచిన ఈ విద్యా ర్థులు ఐఐఐటీకి ఎంపికవ్వడం పట్ల హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తంచేసారు.

## మన్యంలో మెగా జాబ్ మేళా

పార్వతీపురం, జూలై 13 ప్రభాతవార్త

మన్యం జిల్లాలో మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా స్కిల్ డెవలప్‌మెంటు అధికారి యు.సాయికుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఈ నెల 21న పార్వతీపురం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళాను ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందన ఆనరు. ఈ మేళాలో 20 ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని వివరించారు. సుమారు 1042 ఉద్యోగలను ఈ మేళాలలో భర్తీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## జడ్పీచైర్మన్‌కు ఉపముఖ్యమంత్రి రాజన్నదొర పరామర్శ

విజయనగరం టౌన్, జూలై 13 ప్రభాతవార్త



విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావును, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజనశాఖ మంత్రి పీడిక రాజన్నదొర పరామర్శించారు. శ్రీనివాసరావు తండ్రి మజ్జి నర్సింగరావు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న రాజన్నదొర గురువారం సాయంత్రం చిన్న శ్రీను స్వగృహానికి వచ్చారు. నర్సింగరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. చిన్నశ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాడ సానుభూతి తెలిపారు.

## మేనమామ మజ్జి నర్సింగరావుకు మంత్రి బొత్స నివాళి

విజయనగరం, జూలై 13 ప్రభాతవార్త

తన మేనమామ, జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) తండ్రి అయిన మజ్జినర్సింగరావుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఘనంగా నివాళులు అర్పించారు. మంత్రి బొత్ససత్యనారాయణ, మాజీ ఎంపి బొత్స ఝాన్సీలక్ష్మి గురువారం సాయంత్రం చినశ్రీను ఇంటికి వెళ్ళి, నర్సింగరావు చిత్రపటానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, నర్సింగరావు మృతి పట్ల తమ ప్రగాడ సంతాపాన్ని తెలిపారు.

## మండలం నుంచి ఆరుగురు విద్యార్థులు ట్రిబుల్ ఐటీకి ఎంపిక

సంతకవిటి, జూలై 13 (ప్రభాతవార్త)

మండలంలో ఆరుగురు విద్యార్థులు ట్రిబుల్ ఐటికి ఎంపికయ్యారు. వాసుదేవపట్నం కస్తూరిభా పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు సిరిపురం జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు, మందరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తెలిపారు. కేజీబివి వావిలపల్లి గౌతమి శ్రీకాకుళం, పైడి స్వాతి నూజివీడు, సిరిపురం పాఠశాలకు చెందిన లావేటి కీర్తన శ్రీకాకుళం, పాలవలస పల్లవి నుజివీడు, మందరాడ పాఠశాలకు చెందిన ఘుడియ ఝాన్సీ నూజివీడు, డి.చాందిని సాయి శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీలకు ఎంపికైనట్లు తెలిపారు. కేజీబివి విద్యార్థులు ఎంపిక పట్ల ఎస్ఓ అలుగోలు ప్రభ అభినందనలు తెలిపారు. గతంలో ఇక్కడ ఎస్ఓగా పనిచేసిన శోభారాణి కృషి అభినందనీయమని ఆమె వల్లేఇద్దరు విద్యార్థులు సాధించడం జరిగిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. పేద విద్యార్థులు ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించినందుకు ఆనందంగా ఉందని వారి తల్లిదండ్రులు ఆయా గ్రామాల అలాగే మందరాడ, సిరిపురం ఉన్నత పాఠశాలలో ఎంపికైన విద్యార్థులకు ఆయా పాఠశాలలు హెచ్‌ఎంలు రవిశంకర్, వెంకటరావుతో పాటు ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, సహచర విద్యార్థులు అభినందనలు తెలిపారు. కేజీబీవీ పాఠశాలలో అకౌంటెంట్ కృషి మరువలేదని ఎస్ఓలు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వాసుదేవపట్నం కేజీబీవీ ఎస్ఓగా అలుగోలు ప్రభ

సంతకవిటి, జూలై 13 (ప్రభాతవార్త)

వాసేదేవపట్నం కేజీబీవీ పాఠశాల ఎస్ఓగా అలుగోల ప్రభ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె రణస్థలం కేజీబీవీలో ఎస్ఎస్ఎస్ ఎన్ఎస్ అసిస్టెంట్‌గా పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడ ఎస్ఓగా నియామకమయ్యారు. ఇక్కడ ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వర్తించిన శోభ వార్షిపట్నం కేజీబీవిలోనే తన సబ్జెక్టుకు బోధకురాలుగా పని చేస్తున్నారు. ప్రభను ఎస్‌గా నియామకం చేపట్టడంతో సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో ప్రతి ఒక్క విద్యార్థిని ఉత్తమంగా,ఉన్నతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆమె అన్నారు. నూతనంగా విధుల్లో చేరిన ఎస్ఓ ప్రభకు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు సాదరంగా స్వాగతం పలికి తమను జాగ్రత్తగా చూసుకోవాలని కోరుకున్నారు.

## వీరఘట్టం మండలానికి 8 ట్రిపుల్ ఐటీ సీట్లు

వీరఘట్టం, జూలై 13 (ప్రభాతవార్త)

వీరఘట్టం మండలంలో ఇటీవల పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చిన 8 మంది విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ కళాశాలల్లో సీట్లు సాధించారు. బిటివాడ హైస్కూల్ నుంచివంజరాపు కార్తీక్ (నూజివీడు), చైడాడ గోపిచంద్ (శ్రీకాకుళం), ఎస్.వెంకటలక్ష్మి (శ్రీకాకుళం)లకు కేటాయించారు. అలాగే తలవరం హైస్కూల్ నుంచిపేర్ల చైతన్య (నూజివీడు), బెజ్జిపురం శివసాయి (శ్రీకాకుళం)లు అలాగే నీలానగరం హైస్కూల్ నుంచి జి.జోగేంద్ర (శ్రీకాకుళం), కత్తుల కవిటి హైస్కూల్ నుంచి పాలవలస సారిక (శ్రీకాకుళం) తెట్టంగి హైస్కూల్ నుంచి నగిరి ఝాన్సీరాణి (శ్రీకాకుళం)లలో ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారు. వీరిని ఎంతో తీర్చిదిద్దిన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చిలకలపల్లి రత్నాకరరావు, ఉప్పాడ అప్పారావు, గుంట్రెడ్డి రవిప్రసాద్, దూసి నాగమణి, పి.సుధారాణిలను పలువురు అభినందనలతో ముంచెత్తారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

వీరఘట్టం, జూలై 13 (ప్రభాతవార్త)



గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలం బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నితీష అన్నారు. గురువారం మండలంలోని ఆడారు గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు మారిన కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఇందుకు ముందస్తుగానే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తమ వైద్య ఆరోగ్యశాఖ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని ఆమె అన్నారు. తమ సిబ్బంది ఇంటింటికి వెళ్లి రోగులను గుర్తించి వారికి ఉచితంగా మందులను కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు. ఏమైనా పెద్దపెద్ద రోగాల బారిన పడిన వారిని ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరుగుతుందని నితీష అన్నారు. ఈ శిబిరంలో సుమారు 50 మంది రోగులకు సాధారణ వైద్యపరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను అందజేశారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎన్‌బి ఇందిరాదేవి, హెచ్‌ఎస్ చినబాబు, ఎఎన్‌ఎం లక్ష్మీతో పాటు ఆశా వర్కర్లు, ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లే కీలకం




నందిగాం, జూలై 13 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో జరుగుతున్న సంక్షేమ పథకాలు అమలులో సచివాలయ సిబ్బంది వాలంటీర్లే కీలకమని నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శివప్రసాద్ ఆధ్వర్యంలో కల్లాడ, కవిటి అగ్రహారం సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో జగనన్న సురక్షపై జరిగిన సమీక్ష సమావేశంలో ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు బాధ్యతతో మెలిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా నిరుపేద లబ్ధిదారులందరికీ అందేలా చూడాలని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సమస్యలు గుర్తించడంతో పాటు సర్టిఫికేట్లు పంపిణీ విషయంలో లబ్ధిదారులను చైతన్యపర్చాలని ఎంపిపి శ్రీరామ్మూర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, వైస్ ఎంపీపీ ఆర్.లక్ష్మీకాంతం, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావుయాదవ్, సర్పంచ్‌లు మడపాల సంజీవరావు, దట్టి తనూజ, బార్నాన బాబూరావు, ఈఓఆర్‌డి రాజారావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం అయిన జగనన్న సురక్ష



జలుమూరు, జూలై 13 ప్రభాతవార్త

మండలంలోని సుబ్రహ్మణ్యపురం, తలతర్యా సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం దిగ్విజయంగా జరుగుతున్నట్లు ఎంపీపీ వానగోపి, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం తెలిపారు. ఈ కార్యక్రమంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో రక్షణ కలిగిస్తుందని, ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం అయిన జగనన్న సురక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని బిసి సెల్ మూడు జిల్లాల జోనల్ ఇన్‌చార్జ్, పోలాకి జెడ్పీటీసీ , యువకులు ధర్మాన కృష్ణచైతన్య పేర్కొన్నారు. లబ్ధిదారులను ఉద్దేశించి ప్రసంగించారు. సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు వైసీపీ ప్రభుత్వ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సచివాలయంలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ శిబిరాలు ధృవపత్రాలను పంపిణీ చేయడానికి, పౌరుల సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించడానికి ఒక వేదికగా పని చేస్తున్నట్లు ఆయన అన్నారు. సుబ్రహ్మణ్యపురం తలతర్య సచివాలయ పరిధిలో ఎంపిడిఓ అప్పారావు, ఎంఆర్ఓ బి.సత్యం రెండు టీంల పర్యవేక్షణలో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యపురం సర్పంచ్ కూన వెంకటరమణ, తలతర్యా సర్పంచ్ షన్ముఖరావు, అధికారులు డిటి శ్రీనివాసరావు, ఇఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు, ఎఇ వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఎఇ ప్రసాదరావు, ఆర్ఎఒ సురేష్, ఎంఇఒ బమ్మిడి మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# నాని 30వ చిత్రం టైటిల్ 'హాయ్ నాన్న'

నేచురల్ స్టార్ నాని డిఫరెంట్ జోన్‌లోఉన్నారు.. ప్రతిసారీ తన సినిమాల ఎంపికతో సర్‌ప్రైజ్ చేస్తున్నారు.. ప్రస్తుతం చేస్తున్న పాన్‌ఇండియా చిత్రానికి కోర్‌పాయింట్‌గా తండ్రీ కూతురు భావోద్వేగాలతో కూడిన ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ఎంచుకున్నారు.. నానికి జోడీగా మృణాల్ ఠాకూర్ నటిస్తున్న ఈచిత్రంతో శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ముందుగా చెప్పినట్టు తాజాగా గురువారం మేకర్స్ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్, గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈచిత్రానికి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో హాయ్ నాన్న అనే టైటిల్ పెట్టారు. హిందీలో హాయ్ పాపా.. అనే టైటిల్‌ను లాక్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ చాలా ఆకట్టుకుంటోంది.. నాని భుజాలపై కూర్చున్న పాప, వెనుక నిలబడిన మృణాల్‌కి ఫ్లయింగ్ కిస్ ఇస్తుంది.. నాని,



మృణాల్ ఇద్దరూ చేతిలో మొబైల్‌ఫోన్లు పట్టుకుని కన్పిస్తున్నారు.. నాని బిజీబిజీగా కన్పిస్తుండగా, మృణాల్ తన ముఖంపై అందమైన చిరునవ్వుతో ముద్దును క్యాచ్ చేస్తూ కన్పిస్తోంది. నాని లిటిల్ ప్రిన్సెస్‌లుక్స్ చాలా అందంగా ఉంది.. క్యాజువల్ డ్రెస్సింగ్‌లో గిరజాల జుట్టు, లేత గడ్డంతో క్లాసీ లుక్ నాని కన్పించారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల ఈచిత్రాన్ని భారీఎత్తున నిర్మిస్తున్నారు. కోటి పరుచూరి సిఒఒగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం ఈ ఏడాది డిసెంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మా బేబికి విపరీతమైన బజ్

ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటించిన తాజా చిత్రం బేబీ. మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని ఎస్‌కెఎన్ నిర్మించారు.. సాయి రాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 14న విడుదల కానుం ది ఈనేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ, ప్రీమియర్స్ ఓపెన్ చేయగానే ఫుల్ అయ్యాయని అన్నారు. కొత్త వాళ్లు కలిసి ఈసినిమాను చేశామన్నారు కానీ మా సినిమాకు



విపరీతమైన బజ్ వచ్చిందన్నారు. కంటెంట్ బాగుంది కాబట్టి ఇలాంటి క్రేజ్ వచ్చిందన్నారు. పక్కిం టి అబ్బాయిలా కన్పించే చిత్రాలు, కంటెంట్ సినిమాలే ఎందుకు చేస్తావ్ . మాస్ చేయొచ్చుగా అని అందరూ అడుగుతుంటారని, ప్రేమలో నిజాయితీగా ఉండటమే నా దృష్టిలో మాస్ అన్నారు. ఓ మెట్టు దిగి సారీ చెప్పటం కూడా మాస్ అన్నారు. ఆ కోణంలో బేబీ మంచి మాస్ మూవీఅన్నారు. యూత్ అందరికీ కనెక్ట్ అవుతుంద న్నారు. ప్రేమంటే ఏంటి? అని చెప్పే క్రమంలో దర్శకుడు సాయి రాజేష్ అన్న ఈకథను రాసుకున్నారని అన్నారు. ఆయన కోణంలోనే ప్రేమను చూపించబో తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ తదితరులు మాట్లాడారు.

# డాక్టర్ శివరాజ్‌కుమార్ 'ఘోస్ట్' టీజర్



కరుణడ చక్రవర్తి డాక్టర్ శివరాజ్‌కుమార్ తన తాజా చిత్రం హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ ఘోస్ట్‌తో పాన్‌ఇండియా బరిలో దిగనున్నారు.. కన్నడ బీర్బల్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలు రూపొందించి తనకుంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్న దర్శకుడు శ్రీని ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ రాజకీయనేత, నిర్మాత సందేశ్ నాగరాజ్ తన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తు న్నారు.. ఈచిత్రానికి సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన ప్రతి ప్రచార చిత్రం అంచనాలు పెంచేసింది. . మేకర్స్ ఈచిత్రం నుంచి బిగ్ డాడీ టీజర్‌ను డాక్టర్ శివరాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా తాజాగా విడుదల చేశారు. శివరాజ్‌కుమార్ తన టెర్రిఫిక్ స్క్రీన్, ప్రెజెన్స్‌తో సూపర్ స్వాగ్‌తో ఆకట్టుకున్నారు. అర్జున్ జన్య అందించిన పవర్‌ఫుల్ బ్యాగ్రౌండ్ స్కోర్, యాక్షన్ ఫిల్మ్‌కు తగ్గట్టుగా లైటింగ్ మూడ్‌ను అందించిన సినిమాటోగ్రాఫర్ మహేష్ సింహా పని తనం ఆకట్టుకుంది. నిర్మాత సందేశ్ నాగరాజ్ అత్యంత భారీ వ్యయంతో ఈచిత్రాన్ని టాప్‌లెవల్‌లో నిర్మిస్తున్నారు. అనుపమ్‌ఖేర్,జయరామ్, ప్రశాంత్ నారాయణ్, అర్చన జాయిన్, సత్యప్రకాష్, దత్తన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు కన్నడ, తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ఈచిత్రం దసరాకు ప్రేక్షకుల ముందుకు రానుంది.


# 'స్లమ్‌డాగ్ హజ్బెండ్' గీతం



సంజయ్‌రావు, ప్రణవి మానుకొండ జంటగా నటిస్తున్న చిత్రం ' స్లమ్ డాగ్ హజ్బెండ్' చిన్న సినిమాగా మొదలైన ఈచిత్రాన్ని రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ లాంటి పెద్ద సంస్థ రిలీజ్ చేయబోతోంది.. మైక్ మూవీస్ బ్యానర్ నిర్మిస్తు న్న ఈచిత్రానికి డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ శిష్యుడు డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహిస్తు న్నారు. కంప్లీట్ కామికల్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈచిత్రంలో బ్రహ్మాజీ, సప్తగిరి, కీలక పాత్రల్లో నటిస్తున్నా రు. ఈమూవీని జూలై21న రిలీజ్ చేయబోతున్నారు. సినిమా ప్రమోషన్లలో భాగంఒగా ఈమూవీ నుంచి అదిరిపోయే పాటను మేకర్స్ రిలీజ్ చేయశారు. యూఆర్‌మై డిపీ అంటూ సాగే ఈ పాటను నేషనల్ క్రష్ రష్మిక మంద´న్న రిలీజ్ చేశారు.. ఈ పాటను శ్రోతలను ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. సురేష్ గంగుల రాసిన ఈపాట, భీమ్స్ ఇచ్చిన బాణీ ఎంతో క్యాచీగా ఉంది. సాయిమాధవ్, స్వాతిరెడ్డి ఆలపించారు. ఈ పాటలో సంజయ్‌రావు స్టైలింగ్, ఆయన వేసిన స్టెప్పులు , ప్రణవి మానుకొండ లుక్స్ బాగున్నాయి.. చూస్తుంటే ఈ లిరికల్ వీడియోలో యూట్యూబ్‌లో కచ్చితంగా ట్రెండ్ అయ్యేట్టుగా ఉందని అంటు న్నారు.




# శ్రీసింహా కోడూరి 'ఉస్తాద్' గీతం




యంగ్ హీరో శ్రీసింహా కోడూరి హీరోగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్'.. ఆగస్టు 12న గ్రాండ్ రిలీజ్ కానుంది.. వారాహి చలనచిత్రం, క్రిష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ల పై ఈచిత్రాన్ని మణిదీప్ దర్శకత్వం వహిం చారు.. రజనీ కొర్రపాటి, రాకేష్‌రెడ్డి గడ్డం, హిమాంక్ రెడ్డి దువ్వూరు నిర్మిస్తున్నారు.. తాజాగా చిత్రం నుంచి 'ఆకాశం అదిరే..' అనే వీడియో సాంగ్‌ను రిలీజ్ చేశారు. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ఈ పాటను విడు దల చేశారు. సాంగ్ ఎనర్జిటిక్‌గా ఉంది.. ఎవరైతే బైక్స్‌న ఇష్టపడతారో వారందరికీ ఈ సాంగ్ నచ్చుతుందని అంటున్నారు. ఉస్తాద్ అనే తన బైక్‌న ఇష్టపడి హీరో గురించి ఈ పాటలో చూపించారు. అతను బైక్ రైడ్ ఎలా నేర్చుకున్నాడు? అతని జీవితంలో ఉస్తాద్ అనే బైక్ ఎలాంటి పాత్ర పోషించిందనే విషయాలను చక్కగా ఎలివేట్ చేశారు. లక్ష్మీ ప్రియాంక రాసిన ఈ పాటను కాలభైరవ, ఆదిత్య శ్రీరామ్ పాడారు.. ఇందులో శ్రీసింహా కోడూరి మూడు డిఫరెంట్ షేడ్స్‌లో కన్పించనున్నారు బలగం ఫేం కావ్యా కళ్యాణ్ రామ్ హీరోయిన్‌గా నటించింది. డిఫరెంట్ మూవీ , పరిమిత బడ్జెట్‌తో రూపొందుతున్న సినిమాలకు అద్భుతమైన స్పందన వస్తున్న నేపథ్యంలో ఉస్తాద్ నిర్మాతలు అదే నమ్మకంతో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఇంకా ఈచిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, అను హాసన్, రవీంద్ర విజయ్, వెంకటేష్ మహా, రవి శివ తేజ, సాయికిరణ్ ఏడిద కీలకపాత్రల్లో నటించారు..

# 'గాంఢీవధారి అర్జున' టీజర్

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్..కెరీర్ ప్రారంభం నుంచి వైవిధ్యమైన సినిమాలు చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న హీరో.. తనదైన శైలిలో మరోసారి మరో డిఫరెంట్ మూవీతో మన ముందుకు రాబోతున్నారు.. ఈసినిమాయే గాంఢీవధారి అర్జున.. ప్రవీణ్‌సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో వరుణ్‌తేజ్ పక్కా యాక్షన్ మోడ్‌లో ఆకట్టుకో బోతున్నారు. సాక్షి వైద్య హీరోయిన్‌గా నటిస్తోంది..



ఇటీవల షూటింగ్ పూర్తి చేసుకున్న ఈచిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులను పూర్తి చేసుకోవటంలో బిజీగా ఉంది.. ఆగస్టు 25న సినిమాను విడుదల చేస్తున్నారు.. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రీటీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే వరుణ్‌తేజ్ మునుపెన్నడూ చేయని భారీయాక్షన్ సన్నివేశాల్లో నటించి నట్టు స్పష్టమవు తోంది.. ఆ యాక్షన్ సన్నివేశాలన చూస్తుం టే మహాభారతంలోని అర్జునుడి రథంలోని అశ్వాల శక్తి సామ ర్థ్యాలను తెలియ జేసేలా ఉంది.. అర్జునుడి రథ, ఓ పాత కారుని ప్రీటీజర్ లో గమనించవచ్చు. దాన్ని కంటిన్యూ చేస్తూ కొన్ని సన్నివేశాలను ప్లాషప్ రూపంలో చూపించారు. చివరిగా ఓ రైఫిల్ పట్టుకుని పొగలో ఎంట్రీ ఇస్తారు.. ఈ సీన్ కచ్చితంగా థియేటర్‌లోని ఆడియెన్స్‌కు ఓ విందులా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. వరుణ్‌తేజ్ కెరీర్‌లో అత్యంత భారీ చిత్రంగా యూరోపియన్ దేశాలతోపాటు యుఎస్‌లోనూ షూటింగ్‌ను హ్యూజ్ బడ్జెట్‌తో ఎస్వీసీసీ పతాకంపై బివిఎస్ఎన్ ప్రసాద్, బాపినీడు నిర్మిస్తున్నారు.

# 'హాస్టల్ డేస్' అంటేనే..అల్లరి..:



హాస్టల్ డేస్ ఫ్రాంచైజీ యొక్క హిందీ, తమిళ వెర్షన్‌లకు విస్తృత ప్రశంసలు లభించిన తర్వాత, ప్రైమ్ వీడియో మరియు టివిఎఫ్ హాస్టల్ డేస్ పేరుతో తెలుగులో సిరీస్‌ను తీసుకురావటానికి సిద్ధంగా ఉంది.. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు వీక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. మళ్లీ మన స్కూల్‌డేస్ జ్ఞాప కాలను దగ్గర చేయటానికి ఈ సిరీస్ మన ముందుకు రాబోతోంది.. ఆదత్య మండల దర్శకత్వం వహించిన , ఐదు ఎపిసోడ్‌ల సిరీస్ భావోద్వేగాలు, నాటకం వినోదం, నవ్వు మరియు అమూల్యమైన జీవిత పాఠాలతో కూడిన కథను చూపి స్తుంది.. ఈ కథను రాయటానికి తన హాస్టల్ అనుభూతులను గురించి చెప్పారు. నాకు కూడ హాస్టల్ రోజులు ఎలా ఉంటాయో తెలుసు.. ఆ ఎక్స్‌పీరియన్స్ చాలా ఇష్టపడ తాను.. అని అన్నారు.. హాస్టల్ అంటేనే గుర్తుకొచ్చేది గ్యాంగ్ అన్నారు. నేటితరం విద్యార్థులు ఉన్నత విద్యా ప్రపంచంలోని ట్రెండ్ సెట్టర్స్, ఫ్రెండ్‌షిప్, బ్రదర్ హుడ్, సిస్టర్ హుడ్‌ను ఈ సిరీస్ స్పొట్రై చేస్తూ కాలేజీ అనుభూతులకు చాలా దగ్గరగా ఉంటుందన్నారు. ఇదివరకే గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన నాలాంటి వారికి ఇది ఈసిరీస్ మళ్లీ ఆ బెస్ట్ డేస్‌కి తీసుకెళ్తుందన్నారు.

# 'నాయకుడు' యూనివర్సల్ అప్పీల్ ఉన్న కథ: హీరో ఉదయనిధి స్టాలిన్



ఉదయనిధి స్టాలిన్ పొలిటికల్, యాక్షన్ డ్రామా మూవీ మామన్నన్.. రెడ్ జెయింట్ మూవీస్ పతాకంపై ఉదయనిధి స్టాలిన్ స్వయంగా నిర్మించారు. ఈచిత్రానికి మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే తమిళనాడులో విడుదలై బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. తెలుగులో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రైజలి., సురేష్ ప్రొడక్షన్స్ ఈచిత్రాన్ని నాయకుడు పేరుతో విడుదల చేస్తున్నారు. ఈనెల 14న ఈచిత్రం తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా స్టాలిన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. ఈచిత్రాన్ని మల్టీ లాంగ్వేజెస్ కోసం రూపొందించాలని ప్లాన్ చేయలేదు. తమిళంలో ఓ సినిమా చేయాలనుకున్నాం. తెలుగులో నా గత చ్త్రిరాలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు.. అందుకే ఈచిత్రాన్ని తమిళంలో మాత్రమే విడుదల చేయాలనుకున్నాం.. ఈచిత్రం తమిళంలో మంచి వసూళ్లను సాధించటంతో తెలుగు హక్కుల కోసం మమ్మల్ని సంప్రదించినపుడు తెలుగులో కూడ మంచి వసూళ్లు సాధిస్తుందని భావించాం.. ఇది చాలా మంచి కథ.. సమాజంలో సామాజిక న్యాయం , ప్రజల మధ్య సమానత్వం గురించి ఇందులో చర్చించాం.. పొలిటికల్ డ్రామా యూనివర్సల్ అప్పీల్ ఉన్న కథ, తెలుగు ప్రేక్షకులకు కూడ బాగా కనెక్ట్ అవుతుందని భావిస్తున్నాం.. ఈ రోజుల్లో సోషల్ మీడియా కారణంగా సినిమా అభిమానులందరికీ అన్ని భాషల కంటెంట్ గురించి బాగా తెలుసు.. ఒక భాషలో పాజిటివ్ టాక్ వస్తే ఇతర భాషల సినిమాలను చూసేందుకు ప్రేక్షకులు ఉత్సాహం చూపుతున్నారు. ఈసినిమా డబ్బింగ్ కోసం తెలుగు నుంచి చాలా ఆఫర్లు వచ్చాయి.. తెలుగులో అగ్ర నిర్మాతలు,డిస్ట్రిబ్యూటర్లుగా ఉన్న ఏషియన్,సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా సినిమాను విడుదల చేయటం చాలా ఆనందంగా ఉంది. మొదట్లో కథ వినగానే చాలా ఆసక్తి కలిగింది. నా గత చిత్రాలన్నీ కామెడీ, డ్రామా అంశాలతో కూడిన కమర్షియల్ ఎంటర్‌టైనర్లు. కమల్‌హాసన్‌గారి ప్రొడక్షన్‌లో నేను ఓసినిమా చేయాల్సి ఉంది.. ఆ సమయంలో సినిమాల గురించి తప్పుకునే ఆలోచన లేదు. కర్మన్ విడుదలయ్యాక మారి సెల్వరాజ్‌కి ఫోన్ చేసి ఆయనతో కలిసి పనిచేయాలనుకుంటున్నానని చెప్పాను. తనకు చాలా కమిట్‌మెంట్స్ ఉన్నాయని చెప్పారు. నేను సినిమాల నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నపుడు నా చివరి సినిమాను బలమైన కథతో మారితో చేయాలనుకున్నాను.

# జిఎ2 పిక్చర్స్ కొత్త చిత్రం ప్రారంభం

బాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన జిఎ2 పిక్చర్స్ యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహించటంలో ఎపుడూ ముందుంటుందనే సంగతి తెలిసిందే.. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో వరుస హిట్ చిత్రాలను సొంతం చేసుకుంటున్నారు నిర్మాత బన్నీవాసు.తాజాగా జిఎ2



పిక్చర్స్ ప్రొడక్షన్ నెం9 మూవీ అన్నపూర్ణ గ్లాస్‌హౌస్‌లో లాంఛనంగా ప్రారంభమైంది..పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈమూవీలో నార్నే నితిన్ హీరోగా నటిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి అల్లు అరవింద్ క్లాప్ ఇచ్చారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు కెమెరా స్విచ్చాన్ చేశారు.. ప్రముఖ దర్శకుడు చందు మొండేటి గౌరవ దర్శకత్వం వహించారు. డైరెక్టర్ మారుతి స్క్రిప్టును మేకర్స్‌కు అందించారు. పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈచిత్రంలో ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు వర్క్‌చేయబోతున్నారు. నార్నే నితిన్ హీరోగా నటిస్తున్న రెండో సినిమా ఇది..నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తోంది.. అంజిబాబు కంచిపల్లి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. రామ్ మిర్యాల సంగీతం అందిస్తున్నారు.



## అర్హులైన వారు మిగిలిపోకూడదు



ఇచ్ఛాపురం, జూలై 13, ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిరుపేదలైన అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే మిగిలిపోకూడదని అందరికీ పథకాలు అందాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఆమె 14, 15 వార్డుల సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష శిబిరం హరిజనవీధి కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ అర్హులైన వారు 1902 నెంబరుకు ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు. 11 రకాల ధృవపత్రాలు ఉచితంగా అందిస్తున్నారని అన్నారు. నాలుగేళ్ల క్రితం అప్పటి పరిస్థితులు గత ప్రభుత్వానికి, ఇప్పటి ప్రభుత్వానికి తేడా గమనించాలని, లంచం లేకుండా పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి, వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, కౌన్సిలర్ నీలాపు లక్ష్మి, ఆదిరెడ్డి, మాజీ కౌన్సిలర్ నీలాపు ఢిల్లీ, కమిషనర్ ఎన్.రమేష్, సీనియర్ అసిస్టెంట్ చిరంజీవిసాహు పాల్గొన్నారు. అలాగే మండలం బాలకృష్ణాపురం సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ బోరపుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, ఉప్పాడ రాజారెడ్డి, ఇన్‌చార్జ్ తహశీల్దార్ గురుప్రసాద్, ఎపిఓ శ్రీనివాస్, వ్యవసాయాధికారి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు వంద యూనిట్లు ఉచిత కరెంట్ ఇవ్వాలి



ఇచ్ఛాపురం, జూలై 13, ప్రభాతవార్త

గత తెలుగుదేశం ప్రభుత్వంలో మాదిరిగానే బీసీలకు వంద యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సాధికారిక సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రం బాపూజీ కళామందిరంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని రెడ్డిక కులస్తుల సమస్యలపై మాట్లాడారు. నియోజకవర్గంలో రెడ్డియన్ స్కూల్‌లో రెడ్డిక కులస్తులకు సామాజిక భవనం ఏర్పాటు చేయాలని 10లక్షల రూపాయల వరకు బిసి రుణాలు అందజేయాలని, 40శాతం సబ్సిడీ అందజేయాలని, మహిళలకు సముచిత స్థానం కల్పించాలని చెప్పారు. అనంతరం కొల్లు రవీంద్రను ఘనంగా సన్మానించారు.

## కోటేరు బంద ఆక్రమణలు తొలగించాలి



ఇచ్ఛాపురం, జూలై 13, ప్రభాతవార్త

బెల్లుపడ కోటేరుబంద ఆక్రమణలు తొలగించాలని బెల్లుపడ ఉప్పాడవీధి రైతులు కోరారు. ఈ మేరకు జామి ఎల్లమ్మ ఆలయం వద్ద సమావేశమై ఇన్‌చార్జ్ తహశీల్దార్ గురుప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఆశి చిరంజీవులురెడ్డి,దుర్గాశి పాపారావు, పిలక సంతు, తిప్పన కూర్మారావు, దక్కత విస్సు, బచ్చు జగన్, ఉప్పాడ చినబాబు, ఉప్పాడ చిన్న, అనపాన పితాంబర్, చాట్ల లోహిదాస్, బడే దొర, అనపాన జానకిరావు, ఆశి మోహన్, ఆశి లీలారాణి పాల్గొన్నారు.

## సీజ్ చేసిన వాహనలు వేలం



ఇచ్ఛాపురం, జూలై 13, ప్రభాతవార్త

స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో దాడుల్లో సీజ్ చేసిన వాహనాలను వేలంపాట నిర్వహించారు. రూరల్ ఎస్సై ఎ.రమేష్, ఎస్ఇబి ఎస్సై గురు మూర్తి, సమక్షంలో వాహనాల వేలంపాట జరిగింది. రెండు ద్విచక్ర వాహనాలకు వేలంపాట నిర్వహించారు.

## ఘనంగా ఆర్జేఈవైఎస్ ఇన్ఫినిటీ సొల్యూషన్స్ వార్షికోత్సవం

ఎచ్చెర్ల, జూలై 13, ప్రభాతవార్త

ఇన్నోవేషన్, ఉద్యోగాల కల్పన, ఆర్థికవృద్ధికి స్టార్టప్‌లు చోదకశక్తి అని తెలంగాణ ఐటి శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ అన్నారు. నగరంలో జరిగిన ఆర్జేఈవైఎస్ ఇన్ఫినిటీ సొల్యూషన్స్ రెండో వార్షికోత్సవంలో జయేశ్ రంజన్ మాట్లాడుతూ స్టార్టప్‌లు కొత్త దృక్పథాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, సమస్య పరిష్కారానికి చురుకైన విధానాలను తీసుకొస్తాయన్నారు. ప్రభుత్వాలు, పారిశ్రామిక దిగ్గజాలు, సమాజం స్టార్టప్‌ల అపార సామర్థ్యాన్ని గుర్తించి మద్దతు ఇవ్వడం చాలా ముఖ్యం, రన్‌ఫర్‌ది సక్సెస్ అనే ఆర్జేఈవైఎస్ కార్నివాల్ ట్యాగ్ లైన్ లనను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నారు.

## తీర ప్రాంత రక్షణలో సాగర్ కవాతు



సంతబొమ్మాళి, జూలై 13, ప్రభాతవార్త

దేశ తీర ప్రాంత రక్షణలో భాగంగా మండలంలోని భావనపాడు తీరంలో మెరైన్ సిఐ దేముళ్లు ఆధ్వర్యంలో సాగర్ కవాతు23ను వరుసగా రెండు రోజుల పాటు నిర్వహించారు. ఈ కవాతులో ఇండియన్ నేవీ, అక్టోపస్, సిఐఎస్ఎఫ్, ఇండియన్ కోస్టగార్డ్, ఆంధ్రప్రదేశ్ మెరైన్ పోలీసు, స్థానిక పోలీసులు, మత్స్యశాఖ డిపార్ట్‌మెంట్, లా, ఆర్డర్ పోలీసులు,అటవీశాఖ సిబ్బంది లిసి తీర ప్రాంత రక్షణ నిఘా కోసం ఈ ప్రత్యేక కార్యక్రమం ప్రతి సంవత్సరం భారత తీర ప్రాంత రక్షణ కోసం నిర్వహిస్తున్న కార్యక్రమం అని మెరైన్ సిఐ దేముళ్లు తెలిపారు. తీర ప్రాంత ప్రజలు, సాధారణ ప్రజలు పాల్గొన్నారు. పాల్గొన్నవారు వారి బాధ్యతలను నిర్వహించి ఈ కవాతులో మరుకుగా పాల్గొని సహకరించి తీర ప్రాంత రక్షణలో పోలీసులకు సహకరించి ఇదే విధంగా ప్రజలు దేశ రక్షణ విషయంలో ఎల్లప్పుడు సహకరించుటకు సిద్ధంగా ఉండాలని వారు తెలిపారు.

## శ్రీనీలమణి దుర్గ అమ్మవారి హుండీ ఆదాయం రూ.4,96,638లు



పాతపట్నం, జూలై 13, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రుల ఇలవేల్పు పాతపట్నంలో వెలసియున్న శ్రీనీలమణి దుర్గ అమ్మవారి ఆలయ హుండీ ఆదాయ లెక్కింపు కార్యక్రమం ఆలయ ఈఓ టి.వాసుదేవరావు ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ ఆలయాల ప్రాంగణంలో జరిగిన హుండీ ఆదాయ లెక్కింపులో శ్రీనీలమణి దుర్గ అమ్మవారి ఆలయ హుండీ 28 రోజులకు గాను రూ.4,96,638లు వచ్చినట్లు ఆలయ ఈఓ టి.వాసుదేవరావు మీడియాకు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ శ్రీకాకుళం సహాయ కమీషనర్ కార్యాలయ సీనియర్ సహాయకులు జీవీవీఎస్ రవికుమార్, ఆలయ రికార్డ్ అసిస్టెంట్ కె.సుదర్శనరావు, ఆలయ చైర్మెన్ నాటు ఈశ్వరరావు, సభ్యులు సవిరిగాన కృష్ణారావు, పద్మ నేజాక్ రిటైర్డ్ స్టేట్‌బ్యాంక్ బిబి నాయుడు గానుగుల సంతోష్‌కుమార్, (ఎక్స్‌ఆఫీషియో) మెంబర్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. మధ్యాహ్నం జరిగిన తలనీలా బహిరంగ వేలంలో అమ్మవారికి భక్తులు సమర్పించిన తలనీలాలను పాలకొండకు చెందిన పి.నాగేశ్వరరావు రూ.17,500లకు హెచ్చుపాట పాడుకున్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష



కోటబొమ్మాళి, జూలై 13, ప్రభాతవార్త

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశ్యమని టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. గురువారం మండలంలోని చీపుర్లపాడు సచివాలయం వద్ద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 11 రకాల వివిధ ధృవపత్రాలు లబ్ధిదారులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు మరింత చేరువ చేయాలన్న ధ్యేయంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు. లబ్ధిదారులకు వివిధ ధృవపత్రాలు అందజేశారు. ఎంపీటీసీ మండల విప్ బొద్దు అప్పన్న మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో పక్షపాతంగా లబ్ధి చేకూరేదని, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. అనంతరం సమస్యలను వాణికి విన్నవించగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి నేతింటి అప్పలస్వామి, మండల ఉపాధ్యక్షులు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, కవిటి రామరాజు, సచివాలయ కన్వీనర్ హనుమంతు దాలయ్య, బొద్దు వెంకటరమణ, బమ్మిడి శ్రీనివాస్, ఎస్.జనార్ధనరావు, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం, తహశీల్దార్ జామి ఈశ్వరమ్మ, ఎంపీడీఓ ఏ.ఫణీంద్రకుమార్, ఉపతహశీల్దార్ ఆర్.మధు, ఈఓపిఆర్డీ ఇన్‌ఛార్జ్ చైతన్య, కార్యదర్శి బి.నరేష్, పిఆర్ఎఇ లతాశ్రీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కావ్యశ్రీ, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బమ్మిడిలో మద్యం సీసాలు స్వాధీనం



కొత్తూరు, జూలై 13, ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని బమ్మిడి గ్రామానికి చెందిన అన్నెపు కేశవ రావు వద్ద ఉన్న అక్రమ మద్యం నిల్వలను గురువారం ఎస్ఇబి పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబీ ఎస్ఐ ప్రభాకరరావు స్థానిక విలేకర్లకు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే బమ్మిడి గ్రామానికి చెందిన అన్నెపు కేశవరావు వద్ద నిల్వ ఉన్న రూ.5వేలు విలువ చేసే 38 మద్యం సీసాలు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రభాకరరావు తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది వివిఎస్.నాయుడు, రాజశేఖర్, శ్రీనివాసరావు, రామారావు పాల్గొన్నారు.

## పురందేశ్వరికి అభినందనలు తెలిపిన హనుమంతు ఉదయ్‌భాస్కర్



సంతబొమ్మాళి, జూలై 13, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ నూతన అధ్యక్షురాలుగా దగ్గుపాటి పురందేశ్వరి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా విజయవాడ పార్టీ కార్యాలయంలో టెక్కలి నియోజకవర్గం బిజెపి నాయకులు డాక్టర్ హనుమంతు ఉదయ్‌భాస్కర్ అభినందనలు తెలిపారు. నేషనల్ లేబర్ బోర్డు చైర్మెన్ వల్లూరి జయప్రకాష్, బిజెపి రాష్ట్ర పొలిటికల్ ఫీడ్ బ్యాక్ డిపార్ట్‌మెంట్ ప్రముఖ్ లంక దినకర్ సమేతంగా పాల్గొన్నారు. అతి త్వరలోనే పార్టీ బలోపేతానికి దిశా నిర్దేశం చేస్తామని త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన చేపట్టనున్నట్లు నూతన అధ్యక్షురాలు అన్నారని ఉదయ్‌భాస్కర్ తెలియజేశారు.

## ప్రజల ముంగిటకే ప్రభుత్వ పథకాలు : టెక్కలి ఇన్‌చార్జి దువ్వాడ వాణి



సంతబొమ్మాళి, జూలై 13, ప్రభాతవార్త

జగనన్న సురక్ష ద్వారా ప్రజల ముంగిటకే ప్రభుత్వ పథకాలు, ధృవపత్రాలు అందించే భాగ్యం లభించిందని టెక్కలి నియోజక వర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి అన్నారు. మండలంలో కె.లింగూడు సచివాలయం వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ముంగిటకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారం చేసేందుకు చక్కని వేదిక జగనన్న సురక్ష అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని వారి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురికి ధృవపత్రాలు దువ్వాడ వాణి అందించారు. సర్పంచ్ నారాయణ అధ్యక్షతన అలాగే హెచ్‌ఎన్‌పేట సచివాలయంలో సర్పంచ్ పాల మహాలక్ష్మిల అధ్యక్షతన ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ సమావేశంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పా రావు పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), వైస్ ఎంపీపీ నక్క చింతామణి, భీమారావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి పొందల రామకృష్ణ, మండల ప్రత్యేకాధికారి పి.వి.శ్రీనివాసరావు, ఎంపీడీఓ ప్రేమలీల, తహాశీల్దార్ చలమయ్య, మోడి భాస్కర్‌రెడ్డి, పలువురు వైసీపీ నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

## గ్రావెల్ అక్రమ తరలింపును అడ్డుకున్న సర్పంచ్



సంతబొమ్మాళి, జూలై 13, ప్రభాతవార్త

సంతబొమ్మాళి పెద్దకొండ గ్రావెల్‌ను మూలపేట పోర్టు కోసం అక్రమ తరలింపు గురువారం గ్రామ పంచాయతీ సర్పంచ్‌తో పాటు పలువురు పంచాయతీ పెద్దలు అడ్డు కున్నారు. దీంతో చేసేది ఏమి లేక పోర్టు నిర్మాణ బాధ్యతలు చేపట్టిన విశ్వసముద్రం గ్రూప్ అధికారులు వెనుదిరిగిపోయారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నారు. మండలంలోని మూలపేటలో నిర్మాణం కానున్న గ్రీన్‌ఫీల్డ్ పోర్టు కోసం సంతబొమ్మాళి పెద్దకొండ గ్రావెల్‌ను విశ్వసముద్రం గ్రూప్ సభ్యులు తరలించేందుకు ప్రయత్నం చేశారు. మండలంలోని వైసీపీకి చెందిన నాయకుడు ఈ గ్రావెల్ తరలించే కార్యక్రమంకు కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు, మరికొందరు గ్రామ పెద్దలు అక్కడకు వెళ్లి వారితో మీకు ఎవరు అనుమతి ఇచ్చారు గ్రావెల్ తరలిస్తున్నారని అడిగి నిలిపివేశారు. గ్రామప ంచాయతీ అనుమతి అవసరం లేదా అని ప్రశ్నించారు. దీంతో అక్కడ సిబ్బంది సదరు కంపెనీ మేనేజర్‌కు సమాచారం ఇవ్వడంతో మేనేజర్ వచ్చి ప్రభుత్వం అనుమతులు ఉన్నాయని చెప్పినా చూపించండి అని సర్పంచ్ పట్టు బట్టారు. ఈ పంచాయతీలో ఇంకొకరి పెత్తనం ఏంటని వారితో వాదనకు దిగారు. ఒక దశలో సర్పంచ్ వర్గానికి తరలించే వారికి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. మాపంచాయతీ సభ్యులు తీర్మానం ఇచ్చే వరకు గ్రావెల్ తరలించేది లేదని సర్పంచ్ వర్గం పట్టుబట్టడంతో గ్రావెల్ తరలించే వాహనాలు వెనుదిరిగి పోయాయి. ఈ మేరకు పంచాయతీ తరపున ఈ అక్రమ తరలింపు ఆపాలని తహాశీల్దార్‌కు సర్పంచ్ వినతి పత్రం అందించారు. కాగా విషయం తహాశీల్దార్ చలమయ్య వద్ద ప్రస్తావించగా జిల్లా వ్యాప్తంగా మైన్స్ అనుమతి కోసం సదరు కంపెనీ ధరఖాస్తు చేశారని ఈ మేరకు తాత్కాలిక అనుమతులు వచ్చాయని మైన్స్ అధికారులు అంటున్నారని చెప్పారు. గ్రావెల్ తరలింపు అడ్డుకునే కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు గ్రామ పంచాయతీ మెంబర్ రెయ్యి ఆనందరావు, కళింగపట్నం నాగరాజు, వాదాల దుర్గారావు, పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం



ఆముదాలవలస, జూలై 13, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడిన మాటలను తప్పుగా ప్రచారం చేస్తూ వైకాపా నాయ కులు గ్రామ వాలంటీర్లను రెచ్చగొడుతున్నారని నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్ అన్నారు. గురువారం పవన్‌కళ్యాణ్ చిత్రపటానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రావు మాట్లాడుతూ అభివృద్ధిపై ఏ మాత్రం చిత్తశుద్ధి లేకుండా అవినీతే లక్ష్యంగా నైపుణ్యం కలిగిన లక్షలాది మంది యువతను కేవలం 5వేలు ఇచ్చి వెట్టిచాకిరి చేయిస్తూ యువతను వైకాపా కార్యకర్తలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని పవన్ పేర్కొన్నట్లు గుర్తు చేశారు. ఏ ఒక్క సిద్ధాంతాలపైన మాట్లాడలేని వైకాపా నాయకులు వ్యక్తిగత దూషణలకు దిగడంతో పాటు యువతను పక్కదోవ పట్టిస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం యువతకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం హల్లో ఏపీ, బైబై వైసీపీ, హల్లో ఏపీ వెల్‌కమ్ జెఎస్‌సీ నినాదాలతో హోరెత్తించారు. ఈ నేపథ్యంలో పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. కార్యక్రమంలో సరుబుజ్జిలి మండల అధ్యక్షుడు పైడి మురళీమోహన్, నియోజకవర్గం నాయకులు కొంచాడ సూర్యుడు, రమణ, అప్పలరాజు, రాంబాబు, కోటేష్, ఫణికుమార్, చంద్రమౌళి, శ్రీధర్, హర్ష, శ్రీనివాస్, తేజ, సురేష్, సతీష్, గణేష్, రాజు, కరుణసాగర్, యశ్వంత్, హేమసుందర్, రామకృష్ణ, తవిటినాయుడు, రాజుకుమార్, జనసైనికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో ప్రజలకు భరోసా



ఆముదాలవలస, జూలై 13, ప్రభాతవార్త

జగనన్న సురక్ష వలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి అన్నారు. మండలంలో కొరపాం గ్రామ సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ధృవీకరణపత్రం కావాలన్నా క్షణాల్లో గ్రామ సచివాలయాల ద్వారా అందించే కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రభుత్వం ద్వారా 11 సేవలను ఉచితంగా అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ప్రజలను ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మండల ప్రత్యేకాధికారి కాళేశ్వరరావు, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, తహాశీల్దార్ గణపతి, పంచాయతీ కార్యదర్శి ఎస్.ధర్మారావు, పార్టీ నాయకులు చేపాన కృష్ణ, బగ్గు కుమార్, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

## కలిగాం వద్ద గులిరాగి విధానాన్ని పరిశీలించిన ఏడిఏ రాజగోపాల్



కొత్తూరు, జూలై 13, ప్రభాతవార్త

కొత్తూరు మండలం కలిగాం గ్రామానికి చెందిన వెంకటరావు అనే రైతుతో ఏపీ సిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మేరకు అగ్రికల్చర్ ఏడిఏ రాజగోపాల్ కలిగాం వద్ద జరుగుతున్న కార్యక్రమానికి హాజరై గులిరాగి విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలో గులిరాగి విధానం చేస్తున్న రైతులు ఎంత మంది ఉన్నారని అలాగే ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారని మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణను అడిగి తెలుసుకున్నారు. కొత్తూరు డివిజన్‌లో సుమారు 50 మంది రైతులతో గులిరాగి విధానం ఈ ఖరీఫ్‌లో వేస్తున్నట్లు ఎంటి సూర్యనారాయణ సమాధానమిచ్చారు. గులిరాగి రైతులకు గట్లుపైన బోర్డర్ క్రాప్‌గా కంది ఉడిపించాలని ఆయన సూచించారు. దీంతో పాటు కొర్రలు వేసే రైతులకు విత్తనాలు సరఫరా చేస్తున్నట్లు ఏడిఏ రాజగోపాల్ తెలిపారు. ప్రధానంగా గిరిజన ప్రాంతాల్లో కూడా ఈ విధానాలు చేయించాలని సూచిస్తూ గిరిజన రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. ఏడిఏ రాజగోపాల్ వివిఎ పూర్ణిమ ఎంటి సూర్యనారాయణ, ఈసిఆర్‌పి సంజీవరావు, ఐసిఆర్‌పి గోవిందరావు, చిన్నమ్మి, ముఖలింగం, రైతు వెంకటరావు ఉన్నారు.

## జాతీయ మానవహక్కుల కమిటీ పలాస అధ్యక్షునిగా అంబటి



పలాస, జూలై 13, ప్రభాతవార్త

జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్‌హెచ్‌ఆర్‌సి పలాస నియో జకవర్గం అధ్యక్షునిగా పలాసకు చెందిన సంఘ సేవకుడు మానవ హక్కుల కార్యకర్త అంబటి ఆనందరావు నియమితుల య్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కులకమిటీ అధ్యక్షుడు కదిరి రాము ఆదేశాల జారీ చేశారు. పలాసలోని ఎన్‌హెచ్‌ఆర్‌సి కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కొమర దేవరాజు నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అంబటి ఆనందరావు మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పదవిలో నియమింపజేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు కదిరి రాముకి, రాష్ట్ర కార్యదర్శి కొమర దేవరాజుకు, కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పలాస నియోజక వర్గంలో కమిటీ బలోపేతం చేస్తూ మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది కదిరి రాము మాట్లాడుతూ సమాజంలో హక్కుల హరణ, సామాన్యులపై హక్కుల పీడన పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజల్లో మానవ హక్కులపై అవగాహన చేసి చైతన్యం తీసుకు రావడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. రాష్ట్ర కార్యదర్శి కొమర దేవరాజు మాట్లాడుతూ మనిషి జీవితంలో ప్రతిక్షణం హక్కులతో ముడిపడి ఉంటుందని హక్కులను నిరంతరాయంగా కాపాడుకోవల్సిన బాధ్యత వ్యక్తిగతమైందని చెప్పారు. ఎన్‌హెచ్‌ఆర్‌సి సభ్యులు, కార్యకర్తలు తామాడ తులసి, మహేష్, గురుమూర్తి, కొవిరి దేవరాజు, మహిళా కార్యకర్తలు, యువకులు పాల్గొని అంబటి ఎంపికై హర్షం వ్యక్తం చేశారు.

## మంగళగిరి పార్టీ కార్యాలయంలో చంద్రబాబు నాయుడును కలిసిన ఎంజీఆర్

### నియోజకవర్గ సమస్యలు, పార్టీ స్థితిగతులను అధినేతకు తెలియజేసిన ఎంజీఆర్



శ్రీకాకుళం, జూలై 13, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మంగళగిరి ప్రధాన కార్యాల యంలో పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పాతపట్నం నియో జకవర్గంలో గల సమస్యలను తెలియజేస్తూ పార్టీ స్థితిగ తులను అధినేతకు వివరించారు. అలాగే రానున్న ఎన్నికల్లో తనకు ఒక అవకాశం కల్పిస్తే గత మూడుసార్లు పార్టీ ఓటమిని పక్కనపెట్టి భారీ మెజార్టీతో గెలిచి తన ముందకు వస్తానని విన్నవించారు.

## పలాసలో చాపకింద నీరులా పట్టు బిగిస్తున్న గౌతు



పలాస, జూలై 13, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లాలోనే కాకుండా ఉత్తరాంధ్రలోనే రాజకీ యంగా ప్రత్యేకమైన స్థానం ఉన్న నియోజకవర్గం 'పలాస'. ఇక్కడ ప్రతిదీ సంచలనమే. రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు ప్రాతినిధ్యం వహి స్తున్న నియో జకవర్గం కావడంతో ఈ నియోజకవర్గంపై అంచనాలు చర్చలు విపరీతంగా ఉంటాయి అనడంలో సందేహం లేదు. అయితే స్థానిక వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకుల ఆగడాలు పెచ్చుమీరడంతో అంతే ధీటుగా ప్రతిపక్ష స్థానిక నేత రాష్ట్ర టీడీపీప్రధాన కార్యదర్శి గౌతు శిరీష మొదటి నుంచి ధీటుగా ఎదుర్కొంటూ వస్తున్నారు. ఒకవైపు శిరీష మరో వైపు మాజీ మంత్రి శివాజీ అవకాశం ఉన్న ప్రతి కార్యక్రమంలో పాల్గొని స్థానికంగా లేరనే అపవాదు తొలగించారనడం గమనార్హం. పలాసలో విపరీతంగా పెరుగుతున్న భూకబ్జాలను మంత్రి కనుసన్నల్లోనే జరుగుతున్నాయని గౌతు శిరీష ప్రధానంగా ఆరోపణాస్త్రాలు సంధిస్తూ వస్తున్నారు. గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల్లో మమేకమై రాజకీయాల్లో దూకుడు పెంచారు. గౌతు శిరీష తండ్రి మాజీ మంత్రి గౌతు శివాజీ మచ్చ లేని రాజకీయాలు చేసి మంచి పేరు సంపాదించుకోవడం అందరికీ తెల్సిందే. ప్రజల కోసం పాలక పక్షాన్ని కూడా ఎదిరించి నియోజక వర్గంలో పనులు చేయించుకోవడం శివాజీకే దక్కింది. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ఆఫ్‌షోర్ పనులు అధికారుల నిర్లక్ష్యంతో నత్తనడకన సాగుతున్న విషయం గమనించిన శివాజీ అనేకసార్లు అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి చివరకు నిరసన గళం ఎత్తారు. గడ్డందీక్ష చేపట్టి అధిష్టానం దృష్టిని ఆకర్షించి ఆఫ్‌షోర్‌కు 466.28 కోట్లు సాధించారు. దీనిలో సుమారు 290 కోట్లు నిర్వాసితుల పునరావాసానికే కేటా యించారు. అందులో భాగంగా కొసంగిపురం వద్ద జాతీయ రహదారికి ఆనుకుని ఆఫ్‌షోర్ నిర్వాసితుల కాలనీ ఏర్పాటు చేయబడింది. కిడ్నీవ్యాధి పట్ల అపారమైన కృషి చేసి దీనికి నీరు ఒక ప్రధాన కారణం అని అప్పట్లోనే గుర్తించి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఫైలెట్ ప్రాజెక్టుగా కుప్పంలో చేపట్టిన శుద్ధజల ప్లాంటులను గమనించిన మాజీమ ంత్రి శివాజీ ఉద్దానం వాస్తవ పరిస్థితిని చంద్రబాబుకు వివరించి ఉద్దానం లో శుద్ధజల స్థాపనకు యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసి ఉద్దానం ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. తమ తండ్రి స్వాత ంత్ర్య సమరయోధులు స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న పేరుతో స్థాపించిన సొంత గ్లో చారిటబుల్ ట్రస్టు మరియు పోర్టు ట్రస్టు సౌజన్యంతో కిడ్నీ మొబైల్ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటికీ ఉచిత అంబులెన్స్ సేవలు కొనసా గిస్తున్నారు. రక్తదాన శిబి రాలు, పాఠశాలలకు విద్యార్థులకు బెంచీలు, క్రీడాకారులకు ప్రోత్సాహంతో వారికి అవసరమైన క్రీడా సామా గ్రిని, ఉద్దానంలో ఎన్నో శుద్ధజల కేంద్రాలు గ్లో సంస్థ ద్వారా ఏర్పాటు చేసి ప్రజ ల మన్ననలు పొందారు. సదరన్ క్యాంప్‌లలో ఉచిత బస్సులు వేసి విభిన్న ప్రతిభావంతులకు సర్టిఫికేట్స్ ఇప్పించిన ఘనత శివాజీ, శిరీషలకు దక్కింది. ఇప్పటికీ నిరుపేద విద్యార్థులకు ప్రోత్సాహం, ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. అటువంటి కుటుంబం నుంచి వచ్చిన గౌతు శిరీష అన్న ఎన్టీఆర్ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే సూక్తితో ఏ మాత్రం తీసిపోకుండా రాజకీయాలు చేస్తున్నారు. శిరీష పోరాట దూకుడుతో రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు సాధించారు. రక్తదాన శిబిరాలు నిర్వహణలో జిల్లా కలెక్టర్‌తో ఉత్తమ సేవా పతకాలు పొందారు. రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శిగా అటు రాష్ట్రంలో ఇటు నియోజక వర్గంలో వైసీపీతో అవిశ్రాంత పోరాటం చేస్తున్నారు. తాత పోరాట పటి మను, తండ్రి కార్యదీక్షను అందిపుచ్చుకుని ధైర్యంగా ముందుకు వెళ్తున్నారు. తమకు నమ్ముకుని ఉన్న కార్య కర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ప్రతి కార్యకర్త సమస్య లో ముందుండి పోరాడుతూ నియో జకవర్గంలో తెలుగుదేశం బలం పెంచుకుంటూ ముందుకు వెళ్తున్నారు. ఏ కార్యక్రమం చేపట్టినా అధికార పక్షానికి ధీటుగా సమాధానం చెబుతూ కార్యకర్తల్లో మనోధైర్యం నింపుతున్నారు. అధికారపక్షం అవినీతి ఆరోపణలను ప్రజల్లోకి బలంగా తీసుకుపోయి టీడీపీ బలాన్ని మరింత పెంచుతున్నారు. స్థానిక అధికార పక్షం అధికార యంత్రాంగంతో ఎన్ని కుయుక్తులు పన్నినా కార క్రమాల్లో దూకుడు తగ్గలేదు. రోజురోజుకు ప్రజల్లో శిరీషకు ఆదరణ పెరిగి ఎప్పుడు ఎన్నికలు జరిగినా శిరీష విజయం ఖాయంగా కనిపిస్తుంది.

## నాణ్యమైన పశుగ్రాసాలు పండించి అధిక పాల ఉత్పత్తి సాధించవచ్చు



కోటబొమ్మాళి, జూలై 13, ప్రభాతవార్త

నాణ్యమైన పశుగ్రాసాలు పండించి శాస్త్రీయపద్ధతుల్లో పశువులకు మేపినట్లయితే అధిక పాల ఉత్పత్తులు సాధించవచ్చని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మంద లోకనాథం అన్నారు. శుక్రవారం మండలంలోని ఊడికలపాడు గ్రామంలో పాడిరైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుగ్రాసాలు సులభంగా జీర్ణమవుతాయని కాల్షియం, భాసరం వంటి ఖనిజ లవణాలు మరియు ఎడిఇ వంటి విటమిన్లు మెండుగా ఉంటాయన్నారు. అలాగే మాంసపుకృత్తులు, కొవ్వుపదార్థాలు అధికంగా లభ్యమవుతాయని ఆయన అవగాహన కల్పించారు. అవగాహన కార్యక్రమంలో కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్, సర్పంచ్ ప్రతినిధి నేతింటి అప్పలస్వామి, ఎంపీటీసీ బొడ్డు అప్పన్న, పశువైద్య సిబ్బంది ముకుందరావు, రైతులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## మంగళగిరి బయలుదేరిన టీడీపీ మహిళా నాయకులు



కోటబొమ్మాళి, జూలై 13, ప్రభాతవార్త

నేడు శుక్రవారం మంగళగిరిలో జరగబోయే చంద్రన్న సూపర్ సిక్స్ మహాశక్తి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమానికి కోటబొమ్మాళి మండలానికి చెందిన పలువురు టీడీపీ మహిళా నాయకులు గురువారం బయలుదేరారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు వెలమల విజయలక్ష్మి, హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ మరియు టెక్కలి నియోజకవర్గం మహిళా విభాగం టీడీపీ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, వాన లక్ష్మి, కోటబొమ్మాళి మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రి తదితరులు ఉన్నారు.

## నూతన అధ్యక్షురాలను మర్యాదపూర్వకంగా కలుసుకున్న బీజేపీ నాయకులు

కోటబొమ్మాళి, జూలై 13, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతాపార్టీ నూతన అధ్యక్షురాలుగా విజయవాడ పార్టీ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన దగ్గుపాటి పురందేశ్వరిని పలువురు బిజెపి నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలిపారు. ఈ మేరకు టెక్కలి నియోజకవర్గం బిజెపి నాయకులు డాక్టర్ హనుమంతు ఉదయ్‌భాస్కర్ జాతీయ లేబర్‌బోర్డు చైర్మన్ వల్లూరి జయప్రకాష్, బిజెపి రాష్ట్ర పొలిటికల్ ఫీడ్‌బ్యాక్ డిపార్ట్‌మెంట్ ప్రముఖ్ లంక దివాకర్‌లు కలుసుకున్నారు. ఈసందర్భంగా ఉదయ్‌భాస్కర్ మాట్లాడుతూ అతిత్వరలో పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం చేస్తామని త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటన చేపట్టనున్నట్లు నూతన అధ్యక్షురాలు తెలిపినట్లు ఆయన అన్నారు.

## డెకాయిట్స్‌ని ఒక్కరోజులో పట్టుకున్న పోలీసులు

పలాస, జూలై 13, ప్రభాతవార్త

అర్ధరాత్రి ఓ క్వారీలో ఐదుగురు దొంగతనానికి పాల్పడి 24 గంటల్లోనే పోలీసులకు చిక్కిన ఘటన పలాసలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పలాస మండలం రాజగోపాలపురం గ్రామంలో ఉన్న ఓ క్వారీలో అర్ధరాత్రి ఐదుగురు డెకాయిట్స్ ప్రవేశించి వాచ్‌మెన్‌ను చిదకబాది తాళ్లతో కట్టి ఆఫీసు బీరువాలో ఉన్న లక్షా 40వేల రూపాయలను దొంగిలించారు. సిసి కెమెరాలను తొలగించి పకడ్బందీగా దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు చెబుతున్నారు. క్వారీ యజమాని ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన కాశీబుగ్గ పోలీసులు చాకచక్యంగా ఐదుగురు డెకాయిట్స్‌ను పట్టుకుని వారి వద్ద నుంచి దొంగిలించిన లక్షా 40వేల రదూపాయలతో పాటు మూడు బైక్‌లు దొంగతనానికి ఉపయోగించిన పనిముట్లును స్వాధీనం చేసుకున్నట్లు కాశీబుగ్గ డిఎస్‌పి నాగిరెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. డెకాయిట్స్‌ను చాకచక్యంగా పట్టుకోవడంలో సిఐ శ్రీనివాసరావుకు సహకరించిన కానిస్టేబుల్స్‌కు డిఎస్పీ అభినందిస్తూ రివార్డులు అందజేశారు. సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్‌పి మరియు డిఎస్పీ గైడ్‌లైన్స్‌తో పాటు సిబ్బంది పూర్తి సహకారం అందించడం వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. అందుకు ఎస్‌పికి మరియు డిఎస్పీకి కృతజ్ఞతలు తెలుపుతూ తమ సిబ్బందికి అభినందించారు.

## ట్రిపుల్ ఐటికి ఎంపికైన గూనభద్ర ఆర్ అండ్ ఆర్ విద్యార్థులు



కొత్తూరు, జూలై 13, ప్రభాతవార్త

మండలంలోని గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి చెందిన ఇద్దరు విద్యార్థులు లోతుగెడ్డ తిరుమల (577), పెదకోట దిలీప్ (571) ట్రిపుల్‌ఐటికి ఎంపికైనట్లు గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు స్థానిక విలేకర్లకు గురువారం వెల్లడించారు. ఈ ఇద్దరు విద్యార్థులు మెట్టూరు జిల్లాపరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి చదివి ట్రిపుల్ ఐటికి ఎంపిక కావడం పట్ల విద్యార్థులను వారి తల్లిదండ్రులను అలాగే జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎంకి, ఉపాధ్యాయ సిబ్బందికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

14-7Pg10:Layout 1 7/14/23 12:23 AM Page 1



# అత్యధిక పరుగులు చేసిన ఐదో క్రికెటర్‌గా రోహిత్

**పోర్టాఫ్ స్పెయిన్:** వెస్టిండీస్‌తో తొలిటెస్టులో తొలిరోజే టీమిండియా పైచేయి సాధించింది. రవిచంద్రన్ అశ్విన్ ఐదు వికెట్లతో చెలరేగితే రవీంద్రజడేజా మూడు వికెట్లు తీసాడు. ఇక పేసర్లు మహ్మద్‌సిరాజ్, శార్దూల్‌ఠాకూర్ ఒక్కోవ ఇకెట్ తమ ఖాతాలో వేసారు. టీమిండియా ధాటికి విండీస్ బ్యాటర్లు విలవిల్లాడారు. 150 పరుగులకే తొలి ఇన్నింగ్స్ ముగించింది.

ఈ క్రమంలో ఆట ప్రారంభించిన భారత్‌కు తొలిరోజు గంటకుపైగా ఆడింది. అరంగేట్ర ఓపెనర్ యశస్విజైస్వాల్ 73 బంతుల్లో ఆరు



ఫోర్లసాయంతో 40 పరుగులు కెప్టెన్ రోహిత్‌శర్మ 65 బంతుల్లో మూడు ఫోర్లతో 30 పరుగులతోక్రీజులో నిలిచారు. తొలిరోజు ఆటముగిసేసరికి 80 పరుగులు స్కోరు చేసింది. అదే రెండోరోజు 104 పరుగులకు పెరిగింది. అయితే విండీస్ తొలిటెస్టుతో రోహిత్‌శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఐదో క్రికెటర్‌గా నిలిచాడు. కివీస్ వెటరన్ బ్యాటర్ టెస్టుల్లోప్రస్తుత నెంబర్ వన్ కేన్ విలియమ్సన్‌ను అధిగమించి టాప్‌ఫైవ్‌లో చోటు సాధించాడు. ఈమ్యాచ్‌లో 30 పరుగులుసాధించిన హిట్‌మ్యాన్ ఇంటర్నేషనల్ క్రికెట్‌లో17,145 పరుగులు చేసాడు. విరాట్‌కోహ్లీ 25,385పరుగులు చేస్తే, క్రిస్‌గేల్ 19,593, జోరూట్ 18వ, 336, డేవిడ్ వార్నర్17,267, రోహిత్‌శర్మ 17,145 పరుగులుచేసి వరుస 5స్థానాల్లో నిలిచారు.

ఆట



# కోహ్లీ, ఛెత్రీల మధ్య విడదీయలేని మైత్రీ బంధం

**న్యూఢిల్లీ:** క్రికెట్ రంగంలో రారాజుగా వెలుగొందుతున్న విరాట్‌కోహ్లీ, భారత ఫుట్‌బాల్‌టీమ్ ఛాంపియన్ సునీల్‌ఛెత్రీలకు విడదీయరాని అనుబంధం ఉంది. ఈ స్టార్ ఆటగాళ్లు కలుసుకుంటేచాలు ఎంతో లోతైన విషయాలు చర్చించుకుంటారు. ఒత్తిడికి గురయిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలన్న అంశాలను కూడా ఇరువురు పరస్పరం ప్రస్తావించుకుంటారు. చాలా సరదాగా ఉంటామని, జోక్స్ వేసుకుంటామని కోహ్లీ అన్నాడు. అర్థవంతమైన చర్చలుంటాయని, 24 గంటలు మాట్లాడుకోలేమని, ఒక్కోసారి నెలల తరబడి మాట్లాడుకోని రోజులున్నాయని అయితే ఎందుకు జరిగిందనేది ఇద్దరం పరస్పరం అర్థంచేసుకుంటామని చెప్పాడు. గతంలో ఎక్కడముగించామో అక్కడినుంచే మళ్లీప్రారంభిస్తామని ఒక్కోసారి ఆవేశంగా మాట్లాడతా. కొన్నిసార్లు విరాట్‌కూడా అదేస్థాయిలో స్పందిస్తాడని అయితే వ్యక్తిగతంగా తీసుకోమని ఛెత్రీ అన్నాడు.

ఎవరికైనా కలల జీవితంపై పుస్తకం రాసే అవకాశం వస్తే నాకు నచ్చినవిధంగా మాత్రం కచ్చితంగా రాయలేరు. ఎందుకంటే సునీల్ చెత్రి అనేవాడు ఒకే ఒక్కడున్నాడు. అయితే నేను ఇప్పుడుఎలా ఉన్నానో జీవితాంతం అలాగే ఉండటంనాకు గౌరవంగా అనిపిస్తుందని, కొన్నేళ్లుగా సాధించిన లక్ష్యాలు, ఆడిన మ్యాచ్‌లు, డ్రెస్సింగ్‌రూమ్‌లో పంచుకున్న అనుభవాలు ఇప్పటికీ నమ్మశక్యంగా లేవన్నాడు. ఇలాంటి అవకాశం ఇచ్చిన అభియమానేలకు థ్యాంక్స్ అంటూ సునీల్ చెప్పాడు. వచ్చే ఏడాదిజనవరిలో ఆసియాకప్ ఉంది. తర్వాత సునీల్‌చెత్రి ఆటకు దూరం అవుతాడన్న గుసగుసలు కూడాపెరిగాయి.



# భారత్‌కు తప్పని ఓటమి

## అయినా 2-1తో సిరీస్ సాధించిన ఉమన్ ఇండియా

**మీర్పూర్:** బంగ్లాదేశ్‌పర్యటనలో ఉన్న భారత మహిళల జట్టుకు తొలి ఓటమి తప్పలేదు. మూడు టి20ల సిరీస్‌లోభాగంగా గురువారం జరిగిన మూడో టి20లో బంగ్లాదేశ్ నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌చేసిన భారత మహిలల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 102 పరుగులుచేసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ 41 బంతుల్లో మూడు ఫోర్లు సిక్స్‌తో 40, జెమీమా రోడ్రిగ్స్ 26 బంతుల్లో నాలుగు ఫోర్లతో 28పరుగులుచేసింది. మిగిలిన బ్యాటర్లంతా విఫలం అయ్యారు. స్మృతి మంధాన ఒకటి, షెఫాలివర్మ 11తోనే ఔట్‌కాగా యస్తికాభాటియా 12, అమన్‌జోత్‌కౌర్ 21, పూజావస్త్రాకర్ రెండు, దీప్తిశర్మ నాలుగు, మిన్నుమణి ఒకే ఒక్కపరుగుచేసి నిరాశపరిచారు. బంగ్లా బౌలర్లలో సుల్తానా ఖాతున్ 17 పరుగులకు రెండు, రబేయా ఖాన్ 16 పరుగులకు మూడు, వికెట్లు తీసారు. నహీదా అక్తర్, ఫహిమా ఖాతున్, షోర్నా అక్తర్‌తలో వికెట్‌తీసారు. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన బంగ్లాదేశ్ 18.2 ఓవర్లలోనే ఆరు వికెట్లకు 103 పరుగులుచేసింది. షమీమా సుల్తానా 46 బంతుల్లో మూడు ఫోర్లతో 42పరుగులు, నహీదా అక్తర్ పదిపరుగులతో నాటౌట్‌గా రాణించారు. భారత్ బౌలర్లలో మిన్నుమణి, దేవికా వైద్య రెండేసి వికెట్లు తీయగా జెమీమా రోడ్రిగ్స్ ఒక వికెట్‌తీసింది. ఈ మ్యాచ్‌లో ఓడినా సిరీస్‌ను టీమిండియా కైవసంచేసుకుంది. వరుసగా రెండు టి20ల్లో విజయం సాధించిన భారత్ 2-1తోసిరీస్‌ను గెలిచింది.

# విండీస్ సిరీస్‌లో రికార్డులు తిరగరాసిన అశ్విన్

**రోసావు(డొమినికా):** వెస్టిండీస్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో వెటరన్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చెలరేగిపోయాడు. అద్భుతమైన బౌలింగ్‌తో ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెట్టాడు. ఈమ్యాచ్‌లో అశ్విన్ అందరి ప్రశంసలు అందుకున్నాడు. పిచ్‌నుంచి సహకారం లేకపోయినా తాను ఎంత ప్రమాదకరమో ప్రత్యర్థులకు తెలియజేసాడు. వరుసగా నేటికి 33 సార్లు ఐదు వికెట్లుకూల్చిన రికార్డుసాధించాడు. విండీస్ ఓపెనర్లతో పాటు ఆ టీమ్ మిడిలార్డర్‌ను కూడా అశ్విన్ దెబ్బకొట్టాడు. డొమినికా వేదికగా జరుగుతున్న ఈమ్యాచ్‌లో తన తొలివికెట్‌గా టగనరైన్ చందర్‌పాల్‌ను క్లీన్‌బౌల్డ్‌చేసాడు. ఈమ్యాచ్‌లో చందర్‌పాల్‌ను క్లీన్‌బౌల్డ్‌చేసిన అశ్విన్ బౌల్డ్‌గా అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ప్రస్తుతం ఉన్న యాక్టివ్ బౌలర్లలో బౌల్డ్‌గా ఎక్కువసార్లు ఐదు వికెట్లు సాధించిన రికార్డు అశ్విన్‌కే దక్కింది. ఇది వరుసగదా 33వ ఐదు వికెట్ల మార్కు అని రుజువయింది. అంతర్జాతీయ క్రికెట్‌లో 700కిపైగా వికెట్లుతీసిన మూడవ భారతీయ బౌలర్‌గా అవార్డుసాధించాడు. ఈ జాబితాలో కుంబ్లే 966, హర్భజన్‌సింగ్ 711 వికెట్లు తీసారు.

మూడోస్థానంలో అశ్విన్ నిలిచాడు. వెస్టిండీస్‌పై అత్యధికసార్లు ఐదు వికెట్లు తీసినఘనత అనిల్‌కుంబ్లేదే. సుభాష్ గుప్తే, ఇషాం త్‌శర్మ రికార్డులను ఇపుడు అశ్విన్‌సమంచేసాడు. అలాగే ఇప్పటివరకూ 95 మందిని క్లీన్ బౌల్డ్‌చేసాడు. ఈక్రమం లో అనిల్‌కుంబ్లే 94 రికార్డును అశ్విన్ దాటేసాడు.



# తొలిటెస్టులో విండీస్‌పై భారత్‌దే పైచేయి

## రెండోరోజు 45.6 ఓవర్లకు 128స్కోరుతో భారత్

**రోసేరు(డొమినికా):** వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలిటెస్టులో భారత్ పైచేయి సాధించింది. ఓవర్‌నైట్ స్కోరు 80తో భారత్‌రెండోరోజు ఆటను కొనసాగిస్తోంది. తొలిరోజు ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 150 పరుగులకే ఆలౌట్ అయింది. 45.6 ఓవర్లు పూర్తయ్యేసరికి భారత్ స్కోరు 128 పరుగులకు చేరింది. ఆతిథ్య జట్టుపై ఆధిక్యం సాధించాలంటే ఇంకా 22 పరుగుల దూరంలో ఉంది. క్రీజులో రోహిత్‌శర్మ 50 పరుగులతోను, యశస్విజైస్వాల్ 55 పరుగులతోను నిలిచారు. తొలిటెస్టు రెండోరోజు టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ దూకుడు పెంచాడు. 30 పరుగుల ఓవర్‌నైట్‌స్కోరుతో బ్యాటింగ్‌చేసిన రోహిత్ 106 బంతుల్లో అర్థశతకం చేసాడు. మరోవైపు యశస్వి అర్థసెంచరీదాటేసి విండీస్ బౌలర్లకు సవాలుగా నిలిచాడు. కార్న్‌వాల్‌వేసిన 36వ ఓవర్‌లో విండీస్ తీసిన డిఆర్‌ఎస్ వృధా అయింది. యంగ్ బ్యాటర్ యశస్వి తనతొలి టెస్ట్‌మ్యాచ్‌లోనే అదరగొట్టాడు. 104 బంతులతో అర్థశతకం సాధించాడు. 33 ఓవర్లు పూర్తయ్యేసరికే యశస్విజోరుతో భారత్ 104 పరుగులకు చేరింది. విండీస్ పిచ్‌లపై అవగాహనపెంచుకుపన్న యశస్వి మరింత సొంత వ్యూహంతో చెలరేగుతున్నాడు. మంచి ఫుట్‌వర్క్‌తో కచ్చితమైన టైమింగ్‌తో జైస్వాల్ కొట్టిన షాట్లు భారత్ మాజీ కెప్టెన్ గంగూలీ బ్యాటింగ్ శైలిని గుర్తుకు తెస్తున్నాయి. ఇప్పటివరకూ జట్టు దూకుడుగానే సాగిస్తున్నది. ఒక్క వికెట్‌కూడా నష్టపోకుండా టీమ్ కెప్టెన్ ఆటను వ్యూహాత్మకంగా ముందుకు నడుపుతున్నాడు. ఇదే తీరు కొనసాగితే తొలిటెస్ట్‌ను టీమిండియాకైవసం చేసుకోవడం మరింత సులువని ఫ్యాన్స్ ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

# ముగ్గురు విదేశీఆటగాళ్లకు లక్నో గుడ్‌బై!



**లక్నో:** ఐపిఎల్ సీజన్‌లో ట్రోఫీ సాధన లక్ష్యంగా దిగిన లక్నోసూపర్‌జెయింట్స్ ఆశించిన ఫలితాలు రాబట్టలేకపోవడంతో వచ్చే సీజన్‌కు పలు మార్పులకు తెరతీసింది. ఆర్సీబీతో ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓడి టోర్నీనుంచి నిష్క్రమించింది. ఈసారి కూడా ఎలిమినేటర్ మ్యాచ్‌లోనే ముంబయి ఇండియన్స్‌చేతిలో ఓటమి పాలయింది. కెఎల్ రాహుల్‌తోపాటు కీలకమైన ఆటగాళ్ల గాయాలతో జట్టుకు దూరం కావడం, యువ ఆటగాళ్ల వైఫల్యం స్టార్ ఆటగాళ్ల ఫామ్ కోల్పోవడం లక్నో టైటిల్‌ఛాన్స్‌లను దెబ్బతీసింది. 14 మ్యాచ్‌ల్లో ఎనిమిది గెలిచిన లక్నో మయూడో స్థానంలో నిలిచింది. ఈ సీజన్ వైఫల్యం నేపథ్యంలో జట్టును మరింత శక్తివంతంచేసేందుకు మరింత చర్యలు చేపట్టింది. జట్టుకు అవసరం లేనివారనికి గుడ్‌బై చెప్పాలని నిర్ణయించింది. ముగ్గురు విదేశీ ఆటగాళ్లను వదులుకుంటోంది. నవీన్ ఉల్‌హక్ మంచిప్రదర్శన చేసినా విరాట్‌కోహ్లీతో జరిగిన ఘర్షణ ఫ్రాంచైజీ ప్రతిష్టకు భంగం కలిగించింది. లక్నో మెంటార్ గౌతమ్ గంభీర్‌కూడా ఈ గొడవకు ఆజ్యం పోయడంతో ఆ ఫ్రాంచైజీని అభిమానించేవారికంటే ద్వేషించేవారే ఎక్కువ ఉన్నారు. దీనికోసం ఫ్రాంచైజీ దిద్దుబాటను ప్రారంభించింది. ఇందుకోసం హక్‌తోపాటు మెంటార్ గౌతమ్‌గంభీర్‌ను కూడా వదిలేస్తోంది. అలాగే కైల్‌మేయర్స్ కీలక మ్యాచ్‌లో దారుణంగా విఫలం అయ్యాడు. ఆతని కారణంగా క్వింటన్ డీకాక్‌ను బెంచ్‌కు పరిమితంచేసి లక్నో మూల్యం చెల్లించుకుంది. అందువల్లనే ఇపుడు మేయర్స్‌ను వదులుకుంటున్నది. రొమారియో షెఫర్డ్‌ను బ్యాకప్ ప్లేయర్‌గా తీసుకుంది. ఒకే ఒక్క మ్యాచ్ ఆడిన రొమారియోకు బ్యాటింగ్, బౌలింగ్‌చేసే ఛాన్స్‌రాలేదు. ఇతర లీగ్‌లతోపాటు అంతర్జాతీయ క్రికెట్‌లోకూడా రొమారియో విఫలం అవుతుండటంతో ఆతడినివదిలేయాలని లక్నో మేనేజ్‌మెంట్ భావిస్తోంది.

# ఎన్‌ఎస్‌ఇ ట్రేడింగ్‌లో మార్పులు

**ముంబై, జులై 13:** గత కొన్ని నెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్ల పనితీరును మెరుగుపరిచేందుకు ఎన్‌ఎస్‌ఇ అనేకమార్పులకు నాంది పలుకుతోంది. ఈ క్రమంలో ఇటీవల ఎస్‌జిఎక్స్ నిఫ్టీని 'గిఫ్ట్ నిఫ్టీ'గా పేరు మార్చడంతో పాటు ట్రేడింగ్ వేళల్లోనూ మార్పులు తీసుకొచ్చింది. అయితే తాజాగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ బ్యాంకు నిఫ్టీ, నిఫ్టీ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కాంట్రాక్టుల ఎక్స్‌పైరీ విధానంలో కొత్త మార్పులను తీసుకొచ్చింది. సెప్టెంబర్ 4, 2023 నుంచి బ్యాంకు నిఫ్టీ వీక్లీ ఎఫ్‌అండ్‌ఒ కాంట్రాక్టులు గురువారం కాకుండా బుధవారాలతో ముగియనున్నాయి. దీనిలో భాగంగా మొదటి బుధవారం వీక్లీ ఎక్స్‌పైరీ సెప్టెంబర్ 6, 2023కి షెడ్యూల్ చేయబడింది. ఒకవేళ బుధవారం ఏదైనా కారణాల వల్ల సెలవు దినం అయినా ముందరి రోజు కాంట్రాక్టుల గడువు ముగుస్తుందని ఎన్‌ఎస్‌ఇ స్పష్టం చేసింది. అయితే బ్యాంకు నిఫ్టీ నెలవారీ, క్వార్టర్లీ కాంట్రాక్టుల గడువు ముగింపు రోజుల్లో ఎటువంటి మార్పు లేదని తన సర్క్యులర్‌లో ఎన్‌ఎస్‌ఇ వెల్లడించింది. ఈ ఒప్పందాల గడువు మాత్రం ప్రతి నెల లేదా త్రైమాసికంలో చివరి గురువారం ముగుస్తుంది. 'ట్రేడింగ్ సైకిల్‌లో ఎటువంటి మార్పులేదు అంటే నిఫ్టీ బ్యాంకు 4 వీక్లీ ఎక్స్‌పైరీ కాంట్రాక్ట్‌లు, 3 నెలవారీ గడువు కాంట్రాక్టులు, 3 త్రైమాసిక గడువులు కొనసాగుతుంది' అని ఎన్‌ఎస్‌ఇ తెలిపింది. ఇదే క్రమంలో నిఫ్టీ మిడ్‌క్యాప్ విషయానికి వస్తే, వారాంతపు, నెలవారీ ఎక్స్‌పైరీ ఇకపై బుధవారానికి బదులుగా సోమవారానికి మార్చబడినట్లు ఎన్‌ఎస్‌ఇ తెలిపింది.



మొదటి సోమవారం గడువు ఆగస్టు 21, 2023న ముగుస్తుంది. కొత్త షెడ్యూల్ ప్రకారం, సోమవారం-నిఫ్టీ మిడ్‌క్యాప్ ఆప్షన్స్, మంగళవారం-నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్, బుధవారం- బ్యాంకు నిఫ్టీ, గురువారం- నిఫ్టీ 50 ఎక్స్‌పైరీ కానున్నాయి. అలాగే బిఎస్‌ఇ రీలాంచ్ చేసిన సెన్సెక్స్ బ్యాంకెక్స్ ఎఫ్‌అండ్‌ఒ కాంట్రాక్టుల గడువు శుక్రవారంతో ముగుస్తుంది.

# భారత్‌లో రూ.20లక్షలకే టెస్లా!

**న్యూఢిల్లీ, జులై 13:** భారత్ మార్కెట్లోకి వీలైనంత త్వరగా అడుగుపెట్టేందుకు ఎలక్ట్రానిక్ కార్ల దిగ్గజం టెస్లా ప్రయత్నాలు మరింత ముమ్మరం చేసింది. దేశంలో కార్ల ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు అవసరమైన పెట్టుబడి ప్రతిపాదనల కోసం భారత ప్రభుత్వంతో టెస్లా చర్చలు ప్రారంభించినట్లు తెలిసింది. యేటా ఐదులక్షల విద్యుత్ వాహనాల ఉత్పత్తి చేసే సామర్థ్యం గల ప్లాంట్‌ను ఏర్పాటుచేయాలని టెస్లా భావిస్తుంది. ఈ యూనిట్‌లో ఉత్పత్తి చేసిన కార్లను ఇండో-పసిఫిక్ ప్రాంతంలోని దేశాలకు భారత్ నుంచే ఎగుమతి చేయాలని ఎలాన్‌మస్క్ కంపెనీ ప్రణాళికలుచేస్తోంది. ఈ మేరకు ప్రభుత్వంలోని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. ఇక భారత్‌లో విద్యుత్ వాహనాల ప్రారంభధర రూ.20లక్షలుగా ఉండనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ వార్తలపై టెస్లాగానీ, అటు కేంద్ర ప్రభుత్వం నుంచి గానీ ఎలాంటి స్పందనారాలేదు. గత నెల ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమెరికా పర్యటన సందర్భంగా టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఆయనతో భేటీ అయిన విషయం విదితమే. ఆ తర్వాత మస్క్ మాట్లాడుతూ, భారత్‌లో టెస్లా కార్యకలాపాలు వీలైనంత త్వరగా ప్రారంభమవుతాయని, త్వరలోనే దీనిపై ప్రకటన ఉండే అవకాశముందని తెలిపారు. ఈ భేటీ తర్వాతే భారత్ ప్రభుత్వంతో టెస్లా సంప్రదింపులు మొదలైనట్లు తెలుస్తోంది.



భారత మార్కెట్లోకి టెస్లా ప్రవేశంపై ఎప్పటి నుంచో చర్చ జరుగుతోంది. అయితే భారత్‌లోకి దిగుమతి చేసుకునే విలాసవంతమైన కార్లపై ప్రభుత్వం భారీ ఎత్తున సుంకం విధిస్తోంది. 'కాస్ట్ ఇన్సూరెన్స్ ఫ్రైయిట్' విలువ 40వేల డాలర్లు దాటిన కార్లపై 100 శాతం సుంకం వర్తిస్తోంది. టెస్లా మోడళ్లన్నీ దాదాపు ఈ కేటగిరీలోకే వస్తున్నాయి. దీంతో పన్నులను తగ్గించాలని టెస్లా సిఇఒ ఎలాన్‌మస్క్ ఇక్కడి ప్రభుత్వాన్ని కోరారు. తర్వాత విక్రయాల తీరును బట్టి స్థానికంగా తయారీపై ఆలోచిస్తామని తెలిపారు. దీనికి ప్రభుత్వం అంగీకరించలేదు. ఇతర వాహన తయారీ సంస్థల తరహాలోనే టెస్లాను కూడా పరిగణిస్తామని తేల్చి చెప్పారు. భారత్‌లోనే తయారీని చేపట్టడం వల్ల ఖర్చు చాలా తగ్గుతుందని, అప్పుడు కార్లకు డిమాండ్ ఉంటుందని చెప్పింది. కనీసం విడిభాగాలుగా తీసుకొచ్చి భారత్‌లో అసెంబుల్ చేసే విధానంపైనైనా దృష్టిసారించాలని టెస్లాకు భారత ప్రభుత్వం సూచించింది. ఈ క్రమంలోనే గతంలో కొంతకాలం పాటు ఈ ప్రణాళికలను టెస్లా నిలిపివేయగా, ఈ యేడాది నుంచి మళ్లీ ప్రయత్నాలు మొదలు పెట్టింది.

# వాణిజ్యం

## ఆభరణాల దిగుమతుల పై కేంద్రం ఆంక్షలు

**న్యూఢిల్లీ, జులై 13:** కేంద్రప్రభుత్వం ట్రేడ్ డెఫిసిట్ తగ్గించుకునే క్రమంలో బంగారం దిగుమతులపై ఓ కన్నేసి ఉంచుతూనే ఉంటుంది. తాజాగా మరోసారి గోల్డ్ ఆర్నమెంట్స్ దిగుమతులపై కేంద్రం ఆంక్షలు విధించింది. అవసరం లేని వస్తువుల దిగుమతిని తగ్గించేందుకు కేంద్రం కొన్ని బంగారు ఆభరణాలు, వస్తువులపై దిగుమతి పరిమితులను పెంచేసింది. తాజా నిర్ణయం తర్వాత కొన్ని బంగారు వస్తువులను దిగుమతి చేసుకోవాలంటే ప్రభుత్వం నుంచి అనుమతి లేదా లైసెన్స్ తీసుకోవాల్సి ఉంటుందని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ ఒక నోటిఫికేషన్ జారీచేసింది. అయితే భారత్-యుఎఇ సిఇపిఎ టిఆర్‌క్యూ కింద ఎటువంటి దిగుమతి లైసెన్స్



లేకుండానే ఉచితంగా దిగుమతులు అనుమతించబడతాయని డిజిఎఫ్‌టి తెలిపింది. అలాగే భారత్-ఆసియాన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ప్రకారం ఇండోనేషియా నుంచి దిగుమతులు పెరగడంతో కొత్త ఆంక్షలు విధించబడ్డాయి. ఇందులో కొన్ని గోల్డ్ వస్తువులు టాక్స్ లేకుండా వస్తాయి. ఆభరణాలను తయారు చేయడానికి భారత దేశంలో వాటిని తిరిగి వ్యాపారులు కరిగిస్తారని తెలుస్తోంది. కొత్త యేడాది ఏప్రిల్-మే మధ్యకాలంలో ఇండియా 112.09 మిలియన్ డాలర్లు విలువైన గోల్డ్ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంది. వీటిలో 76.28 మిలియన్ డాలర్లు ఇండోనేషియా నుంచి వచ్చాయి. ఈ దిగుమతులపై 15శాతం సుంకం విధించబడింది. ఇండోనేషియా ఇండియాకు గోల్డ్ సరఫరాదారు కానప్పటికీ, గత కొన్ని నెలలుగా ఇక్కడి బులియన్ ట్రేడర్లు ఎటువంటి దిగుమతి పన్నులు చెల్లించకుండా 3-4 టన్నుల గోల్డ్ ఇంపోర్ట్ చేసుకున్నట్లు ముంబైకి చెందిన ఒక ప్రైవేట్ బులియన్ దిగుమతి బ్యాంకు డీలర్ వెల్లడించారు. లొసుగులను వినియోగించి బంగారాన్ని దిగుమతి చేసుకుంటున్నట్లు వెల్లడైంది. ఇదే సమయంలో జనవరి-ఫిబ్రవరి మధ్యకాలంలో విలువైన రాళ్లు, ముత్యాల దిగుమతి 25.36 శాతం మేర తగ్గింది. అలాగే గోల్డ్ దిగుమతులు కూడా 40శాతం మేర పడిపోయాయి.

# 66వేల మార్క్ టచ్ చేసిన సెన్సెక్స్

**ముంబై, జులై 13:** దేశీయస్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. అమెరికా సహా ఆసియా స్టాక్ మార్కెట్లు పుంజుకోవడంతో ఆ ప్రభావం దేశీయ మార్కెట్లపై పడింది. దీంతో ఓ దశలో 66వేల మార్కును అందుకున్న సెన్సెక్స్, చివర్లో అమ్మకాల ఒత్తిడితో స్వల్ప లాభాలతో సరిపెట్టుకుంది. నిఫ్టీ కూడా 19,400 పాయింట్ల ఎగువన ముగిసింది. చివరికి సెన్సెక్స్ 164.99 పాయింట్లు పెరిగి 65,558.89 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 29.45 పాయింట్ల లాభంతో 19,413.75 పాయింట్ల వద్ద నిలిచింది. టిసిఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐబ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, మారుతి సుజుకి, ఎన్‌టిపిసి, రిలయన్స్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



బ్యాంకు, మెటల్, రియాల్టీ, ఐటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించగా, ఆటో, కేపిటల్ గూడ్స్, ఎఫ్‌ఎంసిజి, హెల్త్‌కేర్, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్ సెక్టార్ షేర్లలో అమ్మకాలు కనిపించాయి.

# 200 మందికి నవీ టెక్నాలజీస్‌లో గుడ్‌బై

**ముంబై, జులై 13:** ఫ్లిప్‌కార్ట్ వ్యవస్థాపకుడు సచిన్ బన్సల్ నేతృత్వంలోని ఫిన్‌టెక్ స్టార్టప్ నవీ టెక్నాలజీస్ ఉద్యోగులకు షాకిచ్చింది. ఐపిఒ సన్నాహాల్లో ఉన్న ఆ కంపెనీ తాజాగా 200 మంది ఉద్యోగులపై వేటు వేసింది. అన్ని విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.




కొన్ని వారాల క్రితమే ఈ ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిసింది. ప్రధానంగా ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, మేనేజ్‌మెంట్ విభాగాల నుంచి 60-70 శాతం తొలగింపులు ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఉద్యోగుల తొలగింపుపై నవీ టెక్నాలజీస్ స్పందించలేదు. రానున్న రోజుల్లో మరిన్ని తొలగింపులు ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. తొలగింపుల కంటే ముందు కొత్త హెచ్‌ఆర్ పాలసీ కింద రెండు అప్రైజల్స్ రౌండ్స్‌ను కంపెనీ నిర్వహించినట్లు తెలిసింది. మరోవైపు నవీ టెక్నాలజీస్ ఐపిఒకు సన్నద్ధమవుతోంది. రూ.3,350 కోట్లు సమీకరించేందుకు ఇప్పటికే సెబీకి దరఖాస్తు చేసింది.

# ఇకపై ఫ్రాన్స్‌లోనూ భారత్ యుపిఐ

**ప్యారీస్, జులై 13:** దేశంలో యుపిఐ సేవల వినియోగం రాకెట్ వేగంతో దూసుకుపోతోంది. ఈ విధానం ఎంతో సులభంగా, సురక్షితంగా ఉండడంతో వివిధ దేశాలు కూడా యుపిఐ నెట్‌వర్క్‌లో భాగస్వామ్యం కావడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ లిస్టులో యూరోపియన్ దేశం ఫ్రాన్స్ కూడా ఉండడం విశేషం. ఫాస్ట్‌పేమెంట్ సర్వీస్ యుపిఐని కేవలం దేశానికే పరిమితం చేయకుండా అంతర్జాతీయంగా విస్తరించాలని మోడీ ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉంది. రక్షణ రంగానికి సంబంధించి చర్చల నిమిత్తం భారత ప్రధాని రెండు రోజుల పాటు ఫ్రాన్స్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలోనే అక్కడ యుపిఐ సేవలు ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇరు దేశాల డిజిటల్ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఇదొక గొప్ప ముందడుగుగా భావిస్తున్నారు. ఈ యేడాది ఫిబ్రవరిలోత సింగపూర్‌లోనూ యుపిఐ సేవలు ప్రారంభించారు. భారత్‌కు చెందిన ఎన్‌పిసిఐతో అక్కడి పేనౌ జతకట్టడంతో ఇరు దేశాల మధ్య క్రాస్ బోర్డర్ ట్రాన్సాక్షన్స్ ఊపందుకున్నాయి. ఫ్రాన్స్ ప్రభుత్వం కూడా ఇందుకు సహకరిస్తే యుపిఐ సేవలను కలిగిన మొదటి ఐరోపా దేశంగా అవతరించనుంది.



అన్ని ఒప్పందాలు సకాలంలో పూర్తయితే మోడీ రెండు రోజుల పర్యటనలోనే ఈ సేవలను ఫ్రాన్స్‌లో ప్రారంభించే అవకాశం ఉంది. తద్వారా సింగపూర్ మాదిరిగానే ఫ్రాన్స్‌కు కూడా మొబైల్ అప్లికేషన్స్ ద్వారా మనీ ట్రాన్స్‌ఫర్ చేసుకునే వీలు కలుగుతుంది. ఇది ఇండియాలోని ఫిన్‌టెక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిలో ఓ గొప్ప మైలురాయిగా నిలుస్తుందని అంచనా.

# హెచ్‌సిఎల్ చేతికి ఎసాప్ గ్రూప్

**ముంబై, జులై 13:** దేశీయ మూడోఅతిపెద్ద ఐటిసేవల సంస్థ హెచ్‌సిఎల్ టెక్ జర్మన్ ఆటోమోటివ్ ఇంజినీరింగ్ సేవల సంస్థ ఎసాప్ గ్రూప్‌లో 100శాతం ఈక్విటీ వాటాను కొనుగోలుచేసింది. హెచ్‌సిఎల్‌టెక్ యూకే అనుబంధ సంస్థ ద్వారా జరిగే ఈ ఒప్పందం సెప్టెంబర్ 2023 నాటికి ముగియనుంది. ఇది ఇప్పుడు రెగ్యులేటరీ ఆమోదానికి లోబడి ఉంటుందని సంస్థ గురువారం ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. అటానమస్ డ్రైవింగ్, ఇ-మొబిలిటీ, కనెక్టివిటీ రంగాలలో భవిష్యత్తు-ఆధారిత ఆటోమోటివ్ టెక్నాలజీలో తమ పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేయడంలో ఈడీల్ తోడ్పడుతుందని కంపెనీ భావిస్తోంది. అలాగే ఐరోపా, అమెరికా, జపాన్‌లోని కీలకమైన ఆటోమోటివ్ మార్కెట్లలో విస్తరణకు ఈ కొనుగోలు సాయపడుతుందని పేర్కొంది. హెచ్‌సిఎల్ టెక్ ఈ ఆర్థిక సంవత్సరం తొలిత్రైమాసికానికి ఆసక్తికర ఫలితాల్లోకన్నా లిడేటెడ్ ప్రాతిపదికన మొదటి త్రైమాసికంలో నికర లాభం వార్షికంగా 7శాతం పెరిగి రూ.3,534 కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో రూ.3,324 కోట్లు సాధించింది. అయితే గతేడాది నాలుగవ త్రైమాసికంలో సాధించిన రూ.3,983 కోట్లతో పోలిస్తే లాభాలు 11శాతం తగ్గాయి. ఇక మొత్తం ఆదాయం 12శాతం పెరిగి రూ.26,296 కోట్లకు చేరింది. గతేడాది మొదటి త్రైమాసికంలో రూ.23,464 కోట్ల ఆదాయం నమోదైంది. కంపెనీ బోర్డు వాటాదారులకు షేరుకు రూ.10 చొప్పున మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. డివిడెండ్ చెల్లింపునకు ఈ నెల 20 రికార్డు డేట్‌గా నిర్ణయించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.